అనుదినం... జనస్వరం

నవతెలంగాణ

www.navatelangana.com
సంపుటి : 10 సంచిక : 327
14 పేజీలు వెల : 6.50

మంగళవారం 26-11-2024

సమగ్ర తెలుగు దినపత్రిక

Published from Hyderabad, Rangareddy, Khammam, Karimnagar



అదానీ వంద కోట్ల విరాళం

తిరస్కరణ

ఆ మేరకు లేఖ రాశాం



సీఎస్ఆర్ కిందే ఆ గ్రూప్ విరాళాన్ని ప్రకటించింది

- నాపైనా, మంత్రులపైనా దుష్ప్రచారం
- అనవసర వివాదాల్లోకి సర్కారును లాగొద్దు
- ప్రభుత్వ ఖాతాల్లోకి ఎవరి నుంచీ డబ్బులు రాలేదు : సీఎం రేవంత్‌రెడ్డి స్పష్టీకరణ

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

రాష్ట్రంలో ఏర్పాటు చేయబోయే యంగ్ ఇండియా స్కిల్ యూనివర్సిటీకి అదానీ గ్రూప్ ప్రకటించిన రూ.100 కోట్ల విరాళాన్ని తమ ప్రభుత్వం తిరస్కరిస్తోందని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి స్పష్టం చేశారు. దాన్ని స్వీకరించబో మని ఆయన తెలిపారు. ఈ మేరకు ఆ గ్రూప్‌నకు లేఖ రాశామని వెల్లడించారు. అదానీ గ్రూప్‌పై అవినీతి, లంచాలు తదితర ఆరోపణల నేపథ్యంలో ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకుందని ప్రకటించారు. సోమవారం హైదరాబాద్ జూబ్లీహిల్స్‌లోగల తన నివాసంలో మంత్రులు ఎన్.ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, దుద్దిళ్ల శ్రీధర్‌బాబు, పొంగులేటి శ్రీనివాసరెడ్డి, ఎమ్మెల్యే మందుల సామేలు, ప్రభుత్వ సలహాదారు వేం నరేందర్‌రెడ్డి తదితరులతో కలిసి సీఎం మాట్లాడారు. అదానీ గ్రూప్‌నకు సంబంధించి దేశవ్యాప్తంగా చర్చ కొనసాగుతున్న నేపథ్యంలో...ఆ గ్రూప్ నుంచి తమ ప్రభుత్వం నిధులు స్వీకరించిందంటూ పలువురు ఆరోపిస్తున్నారని రేవంత్ ఈ సందర్భంగా వ్యాఖ్యానించారు. అయితే తాము ఏ టెండర్లయినా, ఎలాంటి ప్రాజెక్టులయినా నిబంధనల మేరకే ఆయా సంస్థలకు కేటాయిస్తున్నామని ఆయన తెలిపారు. ఆ క్రమంలోనే రాజ్యాంగబద్ధంగా, చట్టబద్ధంగా అదానీ నుంచి పెట్టుబడులను ఆహ్వానించా మని చెప్పారు. ఈ రకంగా ఒక్క అదానీయే కాదు, అంబానీ, టాటా... ఇలా ఎవరికైనా తెలంగాణలో వ్యాపారం చేసుకునే హక్కుందని వివరించారు. ఎంతో గొప్ప సంకల్పంతో తాము స్కిల్ యూనివర్సిటీని ఏర్పాటు చేయబోతున్నామని అన్నారు. తద్వారా లక్షలాది మంది నిరుద్యోగులకు సాంకేతిక నైపుణ్యాలను అందిస్తామని చెప్పారు. సదుద్దేశంతో ప్రారంభించిన ఈ యూనివర్సిటీ వివాదాల పాలవటం తమకు ఇష్టం లేదన్నారు. అందుకే అదానీ గ్రూప్ ఇచ్చిన విరాళాన్ని తిరస్కరిస్తున్నామని వెల్లడించారు. ఆ గ్రూప్ వర్సిటీకి ఇచ్చిన విరాళాన్ని తనకు, మంత్రులకు ఇచ్చినట్టు కొందరు దుష్ప్రచారం చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. కార్పొరేట్ సోషల్ రెస్పాన్సిబిలిటీ (సీఎస్ఆర్) ఫండ్ కిందే అదానీ గ్రూప్ విరాళాన్ని ప్రకటించిందని వివరించారు. ఆ మొత్తాన్ని ప్రభుత్వ ఖాతాలోకి బదిలీ చేయొద్దంటూ లేఖలో పేర్కొన్నామని వెల్లడించారు. సర్కారు ఖాతాల్లోకి ఎవరి నుంచి ఎలాంటి డబ్బూ రాలేదని స్పష్టం చేశారు. అందువల్ల ప్రభుత్వాన్ని అనవసర వివాదాల్లోకి లాగొద్దంటూ సీఎం ఈ సందర్భంగా ప్రతిపక్షాలకు హితవు పలికారు.

అంటకాగింది కేసీఆర్ సర్కారే...

అదానీకి సంబంధించిన అంశాలపై బీఆర్ఎస్ నేతలు ఇప్పుడు తెగ మాట్లాడుతు న్నారనీ, వాస్తవానికి కేసీఆర్ సర్కారు గతంలో ఆ గ్రూప్‌నకు ఎన్నో ప్రాజెక్టులను ఇచ్చిందని సీఎం గుర్తు చేశారు. ఆ రకంగా అదానీతో బీఆర్ఎస్ ప్రభుత్వం అంటకాగిందని విమర్శించారు. ఆ పార్టీకి చెందిన నేతలు అదానీ వద్ద కమిషన్లు దండుకున్నారని ఆరోపించారు. గతంలో అదానీకి చెందిన ప్రత్యేక విమానంలో ఆడంబరంగా తిరిగింది బీఆర్ఎస్ నేతలేనని గుర్తు చేశారు. పెట్టుబడుల విషయంలో తాము ఎవరికీ అయాచిత లబ్ధి చేకూర్చబోమని స్పష్టం చేశారు.

'జైలుకెళ్లేందుకు కేటీఆర్ తహతహలాడుతున్నారు. అలా వెళితే సీఎం అవ్వొచ్చని ఆయన భావిస్తున్నారు. అయితే కేసీఆర్ కుటుంబం నుంచి మొదట జైలుకెళ్లింది కవిత కాబట్టి, ఆ ప్రకారంగా ఆమే తొలుత సీఎం అవుతారు. సీఎం కుర్చీ కోసం కేసీఆర్ కుటుంబంలో విపరీతమైన పోటీ నెలకొంది'

మాజీ సీఎం కేసీఆర్ కుటుంబంపైనా, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌పైనా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సెటైర్లు

ఢిల్లీకి ఎన్నిసార్లయినా వెళతా...

తాను ఢిల్లీ వెళ్లినప్పుడల్లా... ఆరోపణలు గుప్పించటం బీఆర్ఎస్‌కు అలవాటుగా మారిందని రేవంత్ విమర్శించారు. ఆ పార్టీ నేతల మాదిరిగా మోడీకి మోకరిల్లేందుకో, కేసుల నుంచి తప్పించుకోవటానికో, గవర్నర్ అనుమతి ఇవ్వకుండా ఆపేందుకో, పైరవీల కోసమో, బెయిల్ కోసమో తాను అక్కడికి వెళ్లటం లేదని అన్నారు. కేంద్రం నుంచి తెలంగాణకు రావాల్సిన నిధులను రాబట్టుకునేందుకే వెళుతున్నానని వివరించారు. అందుకోసం ఎన్నిసార్లయినా ఢిల్లీకి పోతానని వ్యాఖ్యానించారు. రాష్ట్రానికి బీజేపీ తన ట్రెజరీ నుంచి నిధులేమీ ఇవ్వటం లేదు. కేంద్ర ప్రభుత్వ ఖజానా నుంచే ఇస్తోంది. అందువల్ల రాజకీయ పక్షపాతం చూపకుండా తెలంగాణకు నిధులివ్వాలని డిమాండ్ చేశారు. సోమవారం కూడా తాను అక్కడికి వెళుతున్నాననీ, అయితే ఆ పర్యటనకు రాజకీయాలతో ఎలాంటి సంబంధమూ లేదని ఆయన స్పష్టం చేశారు. లోక్‌సభ స్పీకర్ ఓం బిర్లా కూతురు వివాహానికి హాజరయ్యేందుకే తాను వెళుతున్నట్టు తెలిపారు. పార్లమెంటు సమావేశాలకు సంబంధించి మంగళవారం మన రాష్ట్ర ఎంపీలతో చర్చిస్తానని అన్నారు. అందుబాటులో ...5లో

అదానీతో ఒప్పందాల సంగతేంటి?

మాజీమంత్రి హరీశ్‌రావు

వివరాలు 13లో

పార్లమెంట్‌ను కుదిపేసిన

అదానీ లంచావతారం

ఉభయసభల్లో వాయిదాల పర్వం.. రేపటికి వాయిదా

వక్ఫ్ బిల్లుపై జేపీసీ, సంభాల్ హింస గురించి లోక్‌సభ స్పీకర్‌తో ప్రతిపక్ష ఎంపీల భేటీ

నవతెలంగాణ-న్యూఢిల్లీ బ్యూరో

అదానీ ముడుపుల వ్యవహారం పార్లమెంట్‌ను కుదిపేసింది. ఈ వ్యవహారంపై జేపీసీ వేయాలని, పార్లమెంట్ చర్చించాలని ప్రతిపక్షాలు పట్టుబట్టాయి. ఇందుకు ప్రభుత్వం సిద్ధపడకపోవడంతో ప్రతిపక్షాల ఆందోళన నేపథ్యంలో పార్లమెంట్ ఉభయ సభలు వాయిదాల పర్వం తొక్కాయి. సోమవారం ప్రారంభమైన పార్లమెంట్ శీతాకాల సమావేశాల్లో అదానీ అంశంపై ప్రతిపక్ష సభ్యుల నినాదాలతో ఉభయ సభలూ అట్టుడికాయి. ఈ అంశంపై చర్చించాలని ప్రతిపక్ష పార్టీలు వాయిదా తీర్మానం ఇచ్చాయి. అయితే వీటిని లోక్‌సభలో స్పీకర్ ఓం బిర్లా, రాజ్యసభలో చైర్మెన్ జగదీప్ ధన్కర్ తిరస్కరించారు.తొలుత లోక్‌సభ ప్రారంభం కాగా మొదటగా ఇటీవల మృతి చెందిన సభ్యులకు సంతాపం తెలిపారు. అనంతరం ప్రతిపక్ష సభ్యులు అదానీ వ్యవహారంపై చర్చకు పట్టుబట్టారు. ప్రభుత్వం అంగీకరించకపోవడంతో ఆందోళనకు దిగారు. దీంతో సభ ప్రారంభమైన నాలుగు నిమిషాలకే వాయిదా పడింది. తిరిగి ప్రారంభమైనా సభలో ఇదే పరిస్థితి కొనసాగింది. ఒక్క నిమిషం లోనే రేపటి (బుధవారం)కి వాయిదా పడింది. అటు రాజ్యసభలోనూ ఇదే పరిస్థితి నెలకొంది. అదానీ ముడుపుల వ్యవహారంపై ప్రతిపక్ష నేత మల్లికార్జున ఖర్గే ప్రస్తావించారు. అదానీ అవినీతి అంశంపై చర్చించాలని పట్టుబట్టారు. దీంతో రాజ్యసభలో గందరగోళ పరిస్థితులు ఏర్పడ్డాయి. అదానీ అవినీతి అంశం దేశాన్ని ప్రభావితం చేస్తోందని ఖర్గే అన్నారు. అదానీకి ప్రధాని మోడీ మద్దతుగా నిలుస్తున్నారని ఆయన ఆరోపించారు. కేంద్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా సభలో ప్రతిపక్ష పార్టీల నేతలు నినాదాలు చేశారు. దీంతో రాజ్యసభ ...13లో



రోజుకు 140 మంది

మహిళల హత్య

ఇల్లే వారికి ప్రాణాంతక ప్రదేశం : ఐక్యరాజ్య సమితి నివేదిక వెల్లడి



వివరాలు 5లో

అదానీ అల్లుడు, సోదరుల కోసమే

సీఎం ఆరాటం

రాష్ట్రవ్యాప్తంగా లగచర్ల ఘటనపై ఉద్యమం

సీఎం లగచర్లపోతే ఉరికించి కొట్టేవాళ్లు : మానుకోటలో బీఆర్ఎస్ మహా ధర్నాలో కేటీఆర్



వివరాలు 6లో



ఎలక్ట్రానిక్ రంగంలో రూ.250 కోట్ల పెట్టుబడులు

1,000 మందికి ఉద్యోగాలు : ఐటీ పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు

వివరాలు 5లో

సెక్యులరిజం, సోషలిజం


రాజ్యాంగంలో అంతర్భాగం

పీఠిక అసలు సిద్ధాంతాలు లౌకికధర్మాన్ని ప్రతిబింబిస్తాయి

సోషలిజమంటే అందరికీ సమానావకాశాలు, సమానత్వం

వీటిని తొలగించాలన్న పిటిషన్ తిరస్కరణ

పిటిషన్‌ను విచారించాల్సిన అవసరం లేదు : సుప్రీం కోర్టు కీలక తీర్పు



నవతెలంగాణ-న్యూఢిల్లీ బ్యూరో

భారత రాజ్యాంగ ప్రాథమిక నిర్మాణంలో లౌకికవాదం అంతర్భాగమని అత్యున్నత న్యాయస్థానం నొక్కి చెప్పింది. పీఠిక అసలు సిద్ధాంతాలు ...5లో

సుప్రీం షాక్

6లో..

జీహెచ్ఎంసీ పరిధిలో హౌసింగ్ సొసైటీలకు భూ కేటాయింపులు రద్దు

వికలాంగులకు రూ.6 వేలు పింఛన్ ఇవ్వాలి

ఎన్నికల హామీలు అమలు చేయకుంటే ఉద్యమం : ఎన్‌పీఆర్‌డీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి యం అడివయ్య,అధ్యక్షులు కె. వెంకట్

రాష్ట్రవ్యాప్తంగా కలెక్టరేట్ల ఎదుట వికలాంగుల ధర్నాలు, వినతులు

నవతెలంగాణ-మెదక్ ప్రాంతీయ ప్రతినిధి/విలేకరులు

అసెంబ్లీ ఎన్నికల్లో ఇచ్చిన హామీలన్నింటినీ అమలు చేయాలని, వికలాంగులకు రూ. 6 వేల పింఛన్ వెంటనే అమలు చేయాలని, లేని పక్షంలో ఉద్యమాన్ని మరింత ఉధృతం చేస్తామని ఎన్‌పీఆర్‌డీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి యం.అడివయ్య, అధ్యక్షులు కె.వెంకట్ తెలిపారు. పెన్షన్లు ఇచ్చేందుకు, పెంచేందుకు డబ్బులు లేవని చెబుతూనే మరో వైపు కమిషన్లు వచ్చే ప్రాజెక్టులకు రూ.లక్షల కోట్లు ఎలా కేటాయిస్తున్నారని ప్రశ్నించారు. అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ వికలాంగులకు ఇచ్చిన హామీలను అమలు చేయాలని డిమాండ్ చేస్తూ ఎన్‌పీఆర్‌డీ రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో సోమవారం రాష్ట్రవ్యాప్తంగా పలు జిల్లాల్లో కలెక్టర్ కార్యాలయాల ఎదుట ధర్నా



నిర్వహించి, జిల్లా కలెక్టర్లకు వినతి పత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా సంగారెడ్డి జిల్లాలో కలెక్టరేట్ ఎదుట జరిగిన ధర్నాలో అడివయ్య మాట్లాడారు. అసెంబ్లీ ఎన్నికల్లో ...13లో

చపాతీ రోల్ గొంతులో ఇరుక్కుని

విద్యార్థి మృతి

సికింద్రాబాద్‌లో విషాదం



(ఫైల్)

నవతెలంగాణ-బేగంపేట

చపాతీ రోల్ గొంతులో ఇరుక్కుని విద్యార్థి ప్రాణం కోల్పోయాడు. ఈ విషాద ఘటన హైదరాబాద్ బేగంపేట్ పోలీసుస్టేషన్ పరిధిలో సోమవారం జరిగింది. బేగంపేట ఇన్‌స్పెక్టర్ చిర్రా రామయ్య తెలిపిన వివరాల ప్రకారం.. సికింద్రాబాద్ పాత బోయిగూడలో నివాసముండే గౌతమ్ జైన్ వ్యాపారం చేస్తున్నాడు. అతనికి కుమారుడు వీరేన్ జైన్(11), నిర్వి అనే ఏడేండ్ల కుమార్తె ఉన్నారు. వీరేన్ జైన్ సికింద్రాబాద్ పరేడ్ గ్రౌండ్ సమీపంలోని అక్షర వాగ్దేవి ఇంటర్నేషనల్ పాఠశాలలో ఆరో తరగతి చదువుతున్నాడు. రోజు మాదిరిగానే సోమవారం స్కూల్‌కు ...13లో



సీఎన్‌జీ ధరల బాదుడు

కిలోకు రూ.2 పెంపు

బీజేపీ ఎన్నికల రిటర్న్ గిఫ్ట్

వివరాలు 13లో

ముందున్నది మొసళ్ల పండగే !


పశ్చిమ దేశాల్లో మూసుకుపోతున్న అదానీ దారులు

ఇక విదేశీ రుణాలు కష్టమే

ఆర్థిక వనరులకు కటకటే

అగమ్యగోచరంగా భారీ ప్రాజెక్టుల భవితవ్యం

అంతర్జాతీయ మార్కెట్‌లో దెబ్బతిన్న పరువు ప్రతిష్టలు



న్యూఢిల్లీ : లంచం, మోసం ఆరోపణలపై అమెరికా న్యాయస్థానంలో, సెక్యూరిటీస్ అండ్ ఎక్స్ఛేంజ్ కమిషన్ (ఎస్ఈసీ)లో అభియోగాలు ఎదుర్కొంటున్న అదానీల పరువు ప్రతిష్టలు ప్రపంచవ్యాప్తంగా గంగలో కలిసిపోయే పరిస్థితి ఏర్పడుతోంది. ఇదంతా భారత్ పురోభివృద్ధిని దెబ్బతీసేందుకు విదేశీ హస్తం పన్నిన కుట్ర అంటూ బీజేపీ చేస్తున్న వాదనలు అంతర్జాతీయ మార్కెట్లలో నిలిచేవి కావు. ఎందుకంటే అమెరికా ఎస్ఈసీపై కార్పొరేట్ సంస్థలు, ఇతర ఆర్థికవేత్తలకు అపారమైన గౌరవం ఉంది. అమెరికా న్యాయస్థానాలు, మార్కెట్ సంస్థలు భారత్ అభివృద్ధిని దెబ్బతీసేందుకు ప్రయత్నిస్తున్నాయని బీజేపీ ఆరోపణలు చేసినా ఆశ్చర్యపోవాల్సిన అవసరం లేదు. ఎందుకంటే హిండెన్‌బర్గ్ నివేదిక బయటపడిన తర్వాత కూడా ఇదే తప్పిదం జరిగింది.

ఆర్థిక వనరులకు ఇబ్బందే

ఈ కేసును చట్టపరంగా ఎదుర్కోవడం మినహా అదానీలకు ఇప్పుడు మరో మార్గం లేదు. వారి అధికారిక ప్రకటనలో కూడా ఇదే విషయాన్ని తెలియజేశారు. న్యాయపరమైన పోరాటం సాగించే క్రమంలో అమెరికా చట్టాలకు లోబడి అదానీలు ఓ పరిష్కారానికి వచ్చే అవకాశం ఉంది. ఏదేమైనా కొద్ది కాలం పాటు అంతర్జాతీయ మార్కెట్ల నుండి ఆర్థిక వనరులు సమకూర్చుకోవడం అదానీలకు సాధ్యం కాకపోవచ్చు. కనీసం కేసు ముగింపు దశకు వచ్చే వరకైనా అదానీలకు ఈ ఇబ్బంది తప్పదు. భారీ మౌలిక సదుపాయాల ప్రాజెక్టుల కోసం నిధుల సేకరణ జరపడం కష్టమవుతుంది. ఎందుకంటే అలాంటి ప్రాజెక్టుల వ్యయంలో నాలుగింట మూడు వంతుల వరకూ రుణమే ఉంటుంది. సీఎస్‌బీసీ టీవీ 18 ఛానల్ కథనం ప్రకారం ప్రస్తుతం అదానీ గ్రూప్ రుణభారం అక్షరాలా రూ.2,47,000 కోట్లు. ఇందులో చాలా వరకూ విదేశీ వనరుల నుండి పొందినదే.

హిండెన్‌బర్గ్ నివేదిక బహిర్గతమైన తర్వాత అదానీ గ్రూప్ ఓ ప్రకటన చేస్తూ తన మొత్తం రుణంలో సుమారు 70 శాతం విదేశాల నుండి పొందినదేనని తెలిపింది. గత సంవత్సరం ఈ దామాషా కొంత మారి ఉండవచ్చు కానీ తన విస్తరణ కార్యకలాపాల కోసం అదానీ గ్రూప్ ఎక్కువగా విదేశీ రుణాల పైనే ఆధారపడుతోంది. అమెరికా న్యాయస్థానంలో ఛార్జిషీటు దాఖలైన తర్వాత విదేశీ రుణాలు పొందడం అదానీ గ్రూపునకు అంత సులభం కాకపోవచ్చు. అమెరికా మార్కెట్ నుండి 600 మిలియన్ డాలర్లు సమీకరించాలన్న ప్రణాళికను ఇప్పటికే అదానీ గ్రూప్ రద్దు చేసుకుంది.

విదేశీ ప్రాజెక్టులే అధికం

అదానీ గ్రూప్ ప్రాజెక్టుల్లో చాలా వరకూ విదేశాలలోనివే. వాటిలో అనేకం ప్రధాని మోడీ విదేశీ విధాన లక్ష్యాలతో ముడిపడినవి. యూరప్‌కు భారత్ మధ్యప్రాచ్య మౌలిక సదుపాయాల కారిడార్‌ను, ఇజ్రాయిల్‌లో హైఫా ఓడరేవును అదానీలే అభివృద్ధి చేస్తున్నారు. న్యూఢిల్లీలో జరిగిన జీ-20 సదస్సు సందర్భంగా భారత్-మధ్యప్రాచ్యం-యూరప్ కారిడార్‌ను మోడీ, బైడెన్ ప్రకటించారు. చైనా చేపట్టిన బెల్ట్ రోడ్ పనులకు ఇది వ్యతిరేకమన్న ప్రచారం జరిగింది. యూరప్ దిశగా రైలు, సముద్ర సంబంధాలను నెలకొల్పేందుకు ఈ కారిడార్‌లో అదానీలు మరిన్ని పెట్టుబడులపై ప్రణాళికలు రూపొందించి ఉండవచ్చు. దీనికి ...13లో

అదానీతో విద్యుత్ ఒప్పందంపై సమీక్ష

బంగ్లా ప్రభుత్వం నిర్ణయం

కమిటీ ఏర్పాటు

వివరాలు 13లో

సంభాల్..పొలిటికల్ టర్న్

ఎస్‌పీ ఎంపీ జియాఉర్ రహ్మాన్‌పై కేసు



గుంపును ఉసిగొల్పారన్న పోలీసులు

హింస సమయంలో బెంగళూరులో ఎంపీ

సర్వే విషయంలో సరిగ్గా వ్యవహరించలేదు

ప్రభుత్వ పథకం ప్రకారమే అల్లర్లు : అధికార బీజేపీ, పోలీసు, జిల్లా యంత్రాంగంపై ఎస్‌పీ చీఫ్ అఖిలేశ్ ఆగ్రహం

బీజేపీ ఎదురుదాడి

లక్నో : యూపీలో చోటు చేసుకున్న సంభాల్ హింస రాజకీయ రంగు పులుముకుంటున్నది. రాష్ట్రంలోని ప్రధాన ప్రతిపక్షమైన సమాజ్‌వాదీ పార్టీ(ఎస్‌పీ) ఎంపీ జియాఉర్ రహ్మాన్ బార్క్‌పై పోలీసులు కేసు నమోదు చేశారు. జియాఉర్ రహ్మాన్‌తో పాటు ఎమ్మెల్యే కుమారుడు గుంపును రెచ్చగొట్టారని పోలీసులు ఆరోపించారు. అధికార బీజేపీ, పోలీసులు, జిల్లా యంత్రాంగం తీరుపై ఎస్‌పీ అధినేత, యూపీ మాజీ ముఖ్యమంత్రి అఖిలేశ్ యాదవ్ ఆగ్రహాన్ని వ్యక్తం చేశారు. ఘర్షణ సమయంలో అసలు ఎంపీ ఇక్కడ లేడనీ, ఆయన బెంగళూరులో ఉన్నాడని తెలిపారు. ఇక బీజేపీ కూడా ఈ విషయంలో ప్రత్యారోపణలకు దిగింది. ఎస్‌పీతో పాటు ఇతర ప్రతిపక్షాలపై ఆరోపణలు చేసింది. ఈ పార్టీలే హింసను ప్రేరేపించాయని తెలిపింది. ఎలాంటి ముందస్తు నోటీసులూ ఇవ్వకుండానే సర్వే బృందం ఆదివారం వచ్చిందని ముస్లిం వర్గం, ఎస్‌పీ నేతలు ఆరోపించారు. అయితే, ఈ ...3లో

కనీస పెన్షన్ రూ.9 వేలివ్వాలి

- కరువు భత్యం చెల్లించాలి
- హయ్యర్ పెన్షన్ ఆప్షన్ కటాఫ్ తేదీని రద్దు చేయాలి
- ఈపీఎఫ్ ఫండ్‌ను ప్రయివేటుకు అప్పగించొద్దు : బర్కత్‌పురా పీఎఫ్ ఆఫీసు ఎదుట టాప్రా ధర్నాలో వక్తలు



నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

కనీస పెన్షన్ తొమ్మిది వేల రూపాయలివ్వాలనీ, పెరుగుతున్న నిత్యావసర సరుకుల ధరలకు అనుగుణంగా కరువు భత్యం చెల్లించాలని తెలంగాణ ఆల్ పెన్షనర్స్ అండ్ రిటైర్డ్ పర్సన్స్ అసోసియేషన్(టాప్రా) రాష్ట్ర అధ్యక్షులు పి.నారాయణరెడ్డి, ప్రధాన కార్యదర్శి పి.కృష్ణమూర్తి డిమాండ్ చేశారు. పెన్షనర్ల సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ సోమవారం హైదరాబాద్‌లో బర్కత్‌పురలో గల పీఎఫ్ కార్యాలయం ఎదుట టాప్రా ఆధ్వర్యంలో రిటైర్డ్ ఉద్యోగులు ధర్నా నిర్వహించారు. అనంతరం రీజినల్ పీఎఫ్ కమిషనర్‌కు వినతిపత్రాన్ని అందజేశారు. ధర్నానుద్దేశించి వారు మాట్లాడుతూ..7.8 లక్షల కోట్ల ఈపీఎఫ్ కార్పస్ ఫండ్‌పై వచ్చే వడ్డీతో ప్రతి నెలా పెన్షనర్లకు సగటున రూ.5,800 వేతనం ఇవ్వొచ్చని సూచించారు. కానీ, ప్రస్తుతం రూ.1486 మాత్రమే చెల్లించడాన్ని తప్పుబట్టారు. కేవలం 25 శాతం ఇచ్చి మిగతా సొమ్ములో ప్రయివేటులో పెట్టుబడి పెట్టడం ఏంటని ప్రశ్నించారు. ప్రొ-రాటా పద్ధతిని రద్దు చేసి దానివల్ల నష్టపోయిన వారికి ఏరియర్స్ చెల్లించాలని డిమాండ్ చేశారు. హయ్యర్ పెన్షన్ ఆప్షన్ ఇవ్వడానికి కటాఫ్ తేదీని రద్దు చేయాలని కోరారు. పీఎఫ్ ఫండ్స్‌ను ప్రయివేటు వారికి అప్పగించడాన్ని తక్షణమే ఆపేయాలని డిమాండ్ చేశారు. ఇప్పటికే చెల్లించిన వారికి ప్రభుత్వం కౌంటర్ గ్యారెంటీ కల్పించాలని కోరారు. కేంద్ర కార్మిక, ఉపాధి శాఖ మంత్రి మన్‌సుఖ మాండవీయ పెన్షనర్ల సమస్యలను పరిష్కరించే విధంగా చర్యలు తీసుకోవాలని విన్నవించారు. ఈపీఎఫ్ పెన్షనర్లకు, జీవిత భాగస్వామికి ప్రయాణాల్లో రాయితీ ఇవ్వాలనీ, ఆరోగ్య రక్షణ కల్పించాలని డిమాండ్ చేశారు. పెన్షనర్లకు చౌకధరల దుకాణాల ద్వారా సరుకులను అందించాలని విన్నవించారు. ధర్నాలో డిప్యూటీ జనరల్ సెక్రెటరీ ఎన్.బ్రహ్మాచారి, కోశాధికారి నాగేశ్వరరావు, రాష్ట్ర నాయకులు మోత్కూరి నరహరి, పీఎస్.ఎన్.మూర్తి, మస్తాన్ రావు, జనార్ధన్‌రెడ్డి, వైకుంఠరావు, రాధాకృష్ణ, కృష్ణారావు, సాంబశివరావు, మచ్చారంగయ్య, ఎన్.సోమయ్య, బాల గంగాధర్, విజయ్‌కుమార్, చెన్నకేశవులు, లక్ష్మీనర్సయ్య, దివ్యాంభరి, ఈశ్వరీ, తదితరులు పాల్గొన్నారు.

వెయ్యి మెగావాట్ల
సోలార్ ప్లాంట్ల ఏర్పాటు బాధ్యత

- మహిళాసంఘాలకు అప్పగింత
- డిసెంబర్ 10 వరకు టెండర్ల ఆహ్వానం : టీజీరెడ్కో ఎండీ

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

రాష్ట్రంలో వెయ్యి మెగావాట్ల సోలార్‌ప్లాంట్ల ఏర్పాటు బాధ్యతను ఇందిరా మహిళాశక్తి పథకం కింద ప్రభుత్వం మహిళా సంఘాలకు అప్పగించింది. అర్హులైన మహిళా సంఘాల నుంచి వచ్చేనెల పదో తేదీ వరకు టెండర్లను ఆహ్వానిస్తున్నామని టీజీరెడ్కో ప్రకటించింది. ఈ మేరకు టీజీరెడ్కో వీసీ, ఎండీ వావిల్ల అనిల సోమవారం ఒక ప్రకటన విడుదల చేశారు. సోలార్ ప్లాంట్ల ఏర్పాటులో మహిళా సంఘాలకు భాగస్వామ్యం కల్పించాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయం తీసుకున్నదని తెలిపారు. అందులో వెయ్యి మెగావాట్ల సోలార్ ప్లాంట్ల ఏర్పాటును మాత్రమే మహిళా సంఘాలకు కేటాయించిందని పేర్కొన్నారు. పీఎం కుసుమ్ పథకంలో కాంపోనెంట్-ఏలో భాగంగా నాలుగు వేల సోలార్ విద్యుత్తు ఉత్పత్తికి ఇటీవలే విద్యుత్ శాఖ అనుమతి ఇచ్చిందని వివరించారు. అందులో వెయ్యి మెగావాట్ల విద్యుత్తు ప్లాంట్ల ఏర్పాటు బాధ్యతలను స్వశక్తి సంఘాలకు అప్పగించారని తెలిపారు. మిగతా మూడు వేల మెగావాట్ల విద్యుత్తు ప్లాంట్ల ఏర్పాటు బాధ్యతను రైతులకు అప్పగిస్తారని పేర్కొన్నారు. ఒక్కో మహిళా సంఘం ఒక మెగావాట్ సామర్థ్యం గల ప్లాంట్‌ను ఏర్పాటు చేసుకోవచ్చని సూచించారు. ఇలా వెయ్యి గ్రూపులకు ఈ ప్లాంట్లను ఏర్పాటు చేసుకునే అవకాశముందని వివరించారు. వారికి స్థలాలు అందుబాటులో లేకుంటే ప్రభుత్వ స్థలాలను లీజుకు తీసుకుని ఈ ప్లాంట్లను నెలకొల్పాలని కోరారు. టెండర్ దక్కించుకున్న సంస్థ ప్లాంట్ల డిజైన్, సామాగ్రి సరఫరా, ఇన్‌స్టాలేషన్, టెస్టింగ్, ఏడాదిపాటు నిర్వహణను చేపట్టాల్సి ఉంటుందని తెలిపారు.

తెలంగాణ ప్రభుత్వం
మహిళా, శిశు, వికలాంగుల మరియు వయో వృద్ధుల సంక్షేమ-శాఖ హైదరాబాద్ జిల్లా

నియామక ప్రకటన

No. 1080/B/2018 Dt. 22-11-2024

స్త్రీ, శిశు, వికలాంగులు మరియు వయో వృద్ధుల శాఖ ద్వారా హైదరాబాద్ జిల్లాలో, సఖి కేంద్రం చార్మినార్ ప్రస్తుతం సైదాబాద్ లో నడుపబడుచున్నది. అట్టి కేంద్రమునకు అర్హత కలిగిన స్వచ్ఛంద సంస్థల నుండి కొ-మేనేజ్మెంట్‌తో నడుపుట కొరకు దరఖాస్తు కోరనైనది. అర్హత, నియమావళి మరియు ఇతర వివరాల కొరకు శాఖ http://wdcw.tg.nic.in చూడండి. పూర్తి చేసిన దరఖాస్తులను అవసరమగు డాక్యుమెంట్లు జత కలిపి జిల్లా సంక్షేమ అధికారి కార్యాలయము, మహిళా, శిశు, వికలాంగుల మరియు వయో వృద్ధుల సంక్షేమ శాఖ హైదరాబాద్ జిల్లా కలెక్టర్ కార్యాలయము, స్నేహ సిల్వర్ జూబ్లీ భవన్, 4వ అంతస్తు లకడీకాపూల్, హైదరాబాద్, పిన్ కోడ్-500004 వద్ద దాఖలు చేయాలి దరఖాస్తుల స్వీకరణ తేదీలు 26-11-2024 నుండి 04-12-2024 5.00 గం.వరకు అందచేయవలెను. పూర్తి వివరాలకు ఈ క్రింద నంబర్‌ను సంప్రదించండి. సెల్: 9848255302

సం/- జిల్లా సంక్షేమ అధికారి మహిళా, శిశు, వికలాంగుల మరియు వృద్ధుల సంక్షేమ శాఖ హైదరాబాద్ జిల్లా

DIPR R.O.No.7061-PP/CL/ADVT/1/2024-25, Dt:25.11.2024

Chola Enter a better life

చోలమండలం ఇన్వెస్ట్‌మెంట్ అండ్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్

కార్పొరేట్ కార్యాలయం: 'చోల క్రెస్ట్' సి 54& 55, సూపర్ బి-4, తిరు వి కా ఇండస్ట్రియల్ ఎస్టేట్, గిండీ, చెన్నై-600032.
బ్రాంచ్ చిరునామా: చోళ మండలం ఇన్వెస్ట్‌మెంట్ & ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్, మొదటి అంతస్తు, ప్లాట్ నెం.5, శ్రీ రాజరాజేశ్వరి క్యాసిల్, సర్వే నెం.2, తిరుమల ఎన్‌క్లేవ్, పోతిరెడ్డిపల్లి , సంగారెడ్డి (టిఎస్)-502285.

స్వాధీనతా ప్రకటన (రూల్ 8(1)ప్రకారం) (స్థిరాస్తి కొరకు)

ఇందుమూలంగా తెలియజేయునది ఏమనగా మెసర్స్ చోలమండలం ఇన్వెస్ట్‌మెంట్& అండ్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్ యొక్క అధీకృత అధికారి సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్ 2002 ఇప్పటి నుంచి ద యాక్ట్‌గా పిలుస్తారు మరియు పైన పేర్కొన్న చట్టంలోని సెక్షన్ 13(12) ద్వారా సంక్రమించిన అధికారాలు మరియు దీనితో పాటు చదవదగిన సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్)రూల్స్,2002లోని రూల్ 3 ప్రకారం రుణగ్రహీతలకు బకాయిలు చెల్లించమని కోరుతూ డిమాండ్ నోటీసులు పంపడం జరిగింది. సదరు నోటీసులో రుణగ్రహీతల పేర్లు కాలమ్(బి)లో డిమాండ్ నోటీసు తేదీ కాలమ్ (సి)లో బకాయి వున్న మొత్తాన్ని కాలమ్(డి)లో పొందుపర్చబడినవి. డిమాండ్ నోటీసు ముట్టిన తేదీ నుంచి బకాయిని 60రోజుల్లోపు చెల్లించాలని కోరడమైనది. రుణగ్రహీలు బకాయిలను తిరిగి చెల్లించడంలో విఫలమయ్యారు, ఇందుమూలంగా రుణగ్రహీతలకు ప్రత్యేకించి మరియు సాధారణ ప్రజానీకానికి తెలియజేయునది ఏమనగా పైన పేర్కొన్న చట్టంలోని సెక్షన్13(4) తో పాటు చదవదగిన నిబంధన 8 ప్రకారం సంక్రమించిన అధికారాలను వినియోగించుకొని దిగువ పేర్కొన్న అధీకృత అధికారి దిగువ పేర్కొన్న తనఖాపెట్టిన స్థిరాస్తిని కాలమ్(ఇ)లో పొందుపర్చిన తేదీలో స్వాధీనం చేసుకున్నారు. ఇందుమూలంగా రుణగ్రహీతలకు ప్రత్యేకించి మరియు సాధారణ ప్రజానీకానికి హెచ్చరించడమేమనగా దిగువ పేర్కొన్న అస్తులకు సంబంధించి ఎలాంటి లావాదేవీలు నిర్వహించొద్దు మరియు సదరు అస్తి మెసర్స్ చోలమండలం ఇన్వెస్ట్‌మెంట్& అండ్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్ యొక్క ఛార్జ్‌కు లోబడి వుంటుందని తెలియజేయనైనది. కాలమ్(డి)లో పొందుపర్చిన బకాయిల చెల్లింపున వీటి యొక్క వడ్డీ మరియు ఇతర ఛార్జీలకు లోబడి వుంటుందని తెలియజేయనైనది. సదరు యాక్ట్‌లోని సెక్షన్13(8)ప్రకారం, తనఖాపెట్టిన అస్తులను విడిపించుకునేందుకు లభ్యమయ్యే కాలపరిమితి, పూర్తి బకాయి చెల్లింపులు బనగా కాస్ట్, ఛార్జీలు, వ్యయాలను విక్రయ ప్రకటన చెల్లింపు లోబడి వుంటుంది.

క్ర. సం	రుణగ్రహీత పేరు మరియు చిరునామా & లోన్ అకౌంట్ నెంబర్ (బి)	డిమాండ్ నోటీసు తేది	బకాయి ఉన్న మొత్తం	స్వాధీనత తేదీ
[A]	[B]	[C]	[D]	[E]
1	లోన్ అకౌంట్ నెంబర్లు : X0HESRE00003419230:- కమ్మరి మల్లికార్జున్, తండ్రి: కమ్మరి బ్రహ్మయ్య (దరఖాస్తుదారు), ఇంటి నెం.12-80/43/3, శ్రీ సాయి నగర్ కాలనీ, రోడ్ నెం.13, రాజంపేట్, సంగారెడ్డి, తెలంగాణ-502001. కమ్మరి మంగ, భర్త: కమ్మరి మల్లికార్జున్ (సహ-దరఖాస్తుదారు), ఇంటి నెం.12-80/43/3, శ్రీ సాయి నగర్ కాలనీ, రోడ్ నెం.13, రాజంపేట్, సంగారెడ్డి, తెలంగాణ-502001.శ్రీ సద్గురు ఫుడ్ వర్క్స్ (సహ-దరఖాస్తుదారు), ఇంటి నెం.12-80/43/3, శ్రీ సాయి నగర్ కాలనీ, రోడ్ నెం.13, రాజంపేట్, సంగారెడ్డి, తెలంగాణ-502001.	09-08-2024	రూ.44,35,237/- తేదీ:09-08-2024 నాటికి వడ్డీతో కలుపుకొని	22-11-2024

స్థిరాస్తికి సంబంధించిన వివరాలు: ఆస్తికి సంబంధించి ఓపెన్ ప్లాట్ నెం.281/ఉత్తర భాగం, సర్వే నెం.224/1& 225, విస్తీర్ణం 184చ.గ. సాయి నగర్ కాలనీ, మల్కాపూర్ గ్రామం మరియు గ్రామ పంచాయతీ, కొండాపూర్ మండలం, మెదక్ జిల్లా, తెలంగాణ. హద్దులు: ఉత్తరం: ప్లాట్ నెం.283, దక్షిణం: ప్లాట్ నెం.281 యొక్క భాగం, తూర్పు: సంగారెడ్డి నుంచి మల్కాపూర్‌కు బిటి రోడ్డు, పడమర: ప్లాట్ నెం.280/భాగం.

తేది: 26-11-2024 సం/- అధీకృత అధికారి
ప్రదేశం: సంగారెడ్డి మెసర్స్ చోలమండలం ఇన్వెస్ట్‌మెంట్ అండ్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్

లాంఛనప్రాయంగా స్వాధీనతా ప్రకటన

ICICI Bank బ్రాంచ్ కార్యాలయం: ఐసిఐసిఐ బ్యాంక్ లిమిటెడ్., 4/10, మైత్రీ టవర్, బొమ్మనహళ్లి హెసూర్ మెయిన్ రోడ్, బెంగళూరు- 560068.

ICICI బ్యాంక్ యొక్క అధీకృత అధికారిగా, సెక్యూరిటైజేషన్, రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 క్రింద మరియు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002 యొక్క రూల్ 3తో చదవగల సెక్షన్ 13(12) క్రింద సంక్రమించిన అధికారాలతో సదరు నోటీసు స్వీకరణ తేదీ నుండి 60 రోజుల్లోగా నోటీసులో పేర్కొన్న మొత్తంను తిరిగి చెల్లించవలసిందిగా కోరుతూ దిగువ పేర్కొన్న రుణగ్రహీతలకు డిమాండ్ నోటీసులు జారీచేశారు. బకాయి మొత్తాన్ని తిరిగి చెల్లించుటలో రుణగ్రహీత విఫలం చెందిన కారణంగా, ఇందుమూలంగా రుణగ్రహీత మరియు సాధారణ ప్రజలకు నోటీసు ఇవ్వడమేమనగా, దిగువ-పేర్కొన్న తేదీలలో సదరు రూల్స్ యొక్క రూల్ 8తో చదవదగిన సదరు చట్టం యొక్క సెక్షన్ 13(4) క్రింద అతనికి/ఆమెకు సంక్రమించిన అధికారాలతో క్రింది సంతకందారు దిగువ వివరించిన ఆస్తిని లాంఛనప్రాయంగా స్వాధీనం చేసుకున్నారు. సదరు ఆస్తితో లావాదేవీలు జరపరాదని ప్రత్యేకించి రుణగ్రహీత మరియు సాధారణ ప్రజలను ఇందుమూలంగా హెచ్చరిస్తున్నాం. ఆ ఆస్తితో ఏవైనా లావాదేవీలు జరిపినచో ICICI బ్యాంక్ లిమిటెడ్ వారికి చెల్లించుటకు లోబడి ఉంటుంది.

క్ర. సం.	రుణగ్రహీత(ల) పేరు/లోన్ అకౌంట్ నెంబర్	అస్తి యొక్క వివరణ/లాంఛనప్రాయంగా స్వాధీనతా తేదీ	డిమాండ్ నోటీసు తేదీ/ డిమాండ్ నోటీసులో పేర్కొన్న మొత్తం (రూ.)	బ్రాంచ్ పేరు
1.	జి పద్మనాభయ్య / జి చంద్రకళ / LBHYD00005394602/ LBHYD00005394605	నెం. 403 కలిగిన పాక్షికంగా పూర్తయిన ఫ్లాట్ మొత్తం, " శ్రీ శివలీల నిలయం" యొక్క నాల్గో అంతస్తులో, 850 చదరపు అడుగుల బిల్ట్-అప్ ఏరియాతోపాటు (కామన్ ఏరియా మరియు కారు పార్కింగ్ ఏరియాతో కలిపి), అవిభాజ్య భూమిలో వాటా 35.55 చ.గజాలతోపాటు (మొత్తం విస్తీర్ణం : 426.66 చదరపు గజాల నుంచి), రుక్మిణీ ఎస్టేట్స్ యొక్క లేఅవుట్‌లో, ప్లాట్ నెంబర్లు :21/పార్ట్, 22/పార్ట్, 23 మరియు 24/పార్ట్ లో, సర్వే నెం.214/ఏ (పార్ట్)లో, బ్లాక్ నెం.8 క్రింద కవరైనది, జీడిమెట్ల గ్రామం యొక్క జయరామ్‌నగర్ వద్ద ఉన్నది, ఖుతుబుల్లాపూర్ మండలం, జిహెచ్‌ఎంసి సర్కిల్ క్రింద, ఖుతుబుల్లాపూర్, మేడ్చల్-మల్కాజ్‌గిరి జిల్లా, తెలంగాణ రాష్ట్రం (నిర్మాణం యొక్క రకం: పిల్లర్లపై, పైకప్పు స్వభావం : ఆర్‌సిసి) ఉప-జిల్లా : ఖుతుబుల్లాపూర్ , జిల్లా & రిజి.-జిల్లా :మేడ్చల్-మల్కాజ్‌గిరి మరియు సరిహద్దులు ఈ విధంగా :- ఫ్లాట్ యొక్క సరిహద్దులు:- ఉత్తరం: ఫ్లాట్ నెం.21పార్ట్ & 22/పార్ట్, దక్షిణం : 40' వెడల్పు రోడ్, తూర్పు :40' వెడల్పు రోడ్, పడమర: ప్లాట్ నెం. 24/పార్ట్., ఫ్లాట్ యొక్క సరిహద్దులు:- ఉత్తరం : ఓపెన్ టు స్కై, దక్షిణం : ఫ్లాట్ నెం. 402, తూర్పు : కారిడార్ మరియు లిఫ్ట్, పడమర:ఓపెన్ టు స్కై / లాంఛనప్రాయ స్వాధీనత: 20.11.2024.	06/05/2024 Rs. 28,75,993.00/-	హైదరాబాద్

పైన పేర్కొన్న రుణగ్రహీత(లు)/హామీదారు(లు), మొత్తాన్ని తిరిగి చెల్లించేందుకు 30 రోజుల ప్రకటన ఇవ్వబడింది, ఒకవేళ బకాయిల చెల్లింపులో విఫలమైనట్లయితే సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002 యొక్క రూల్ 8 మరియు 9 క్రింద నియమాల ప్రకారం, ఈ నోటీసు ప్రచురణ తేదీ నుండి 30 రోజులు ముగిసిన తర్వాత తాకట్టుపెట్టిన అస్తులు విక్రయించబడును.

తేది : నవంబర్ 26, 2024 నిజాయితీగా, అధీకృత సంతకందారు,
ప్రదేశం : హైదరాబాద్ ఐసిఐసిఐ బ్యాంక్ లిమిటెడ్ కొరకు.

CanFinHomes Ltd (Sponsor: CANARA BANK) HOME LOANS • DEPOSITS

కెన్‌ఫిన్ హోమ్స్ లిమిటెడ్

బ్రాంచ్ కార్యాలయం: నాంపల్లి బ్రాంచ్, చిరునామా: 5-9-100, బోయిన్ ట్రేడ్ హౌస్, నాంపల్లి. (CIN No.: L85110KA1987PLC008699) హైదరాబాద్-500001. ఫోన్: 76250 79104, 040-23233385. Email: hyderabad@canfinhomes.com

డిమాండ్ నోటీసు

సెక్యూరిటైజేషన్ చట్టం 13(2) క్రింద సెక్యూరిటైజేషన్ మరియు రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎస్సెట్స్ మరియు ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం 2002 (సర్ఫేసి చట్టం) తో కలిపి చదవబడే సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002 (రూల్సు) ప్రకారం

సర్ఫేసి చట్టం మరియు అందలి సెక్షన్ 13(12) క్రింద రూల్ 3(1) తో కలిపి చదవబడే విధంగా తనకు సంక్రమించిన అధికారములతో "కెన్‌ఫిన్ హోమ్స్ లిమిటెడ్" వారి అధీకృత అధికారిగా యున్న ఈ దిగువ సంతకందారుడు ఈ పై సదరు చట్టం నందలి సెక్షను 13(2) క్రింద ఈ దిగువ చెప్పబడిన ఋణగ్రహీతలు / హామీదారులు కు డిమాండ్ నోటీసు జారీ చేసినారు. మరియు సదరు నోటీసు నందు చెప్పిన బకాయి మొత్తములను నోటీసు స్వీకరించిన 60 దినములలోగా తిరిగి చెల్లించవలసినదిగా కోరినారు.

సదరు నోటీసులు ఋణగ్రహీతలచే స్వీకరించబడక తపాల శాఖ అధికారులచే తిరిగి మాకు పంపటమైనది. కావున కంపెనీ వారు సరియగు ముందస్తు జాగ్రత్తలతో ఈ డిమాండ్ నోటీసు ప్రచురించుచున్నారు. (రూల్ 3(1) నందలి ప్రొవిజన్స్ ప్రకారం) ఈ దిగువ సంతకందారుడు పైన చెప్పిన చట్టం ప్రకారం చెప్పబడిన ఋణగ్రహీతల చివరి తెలిసిన చిరునామా ఆవరణలకు ఈ నోటీసులు అతికించుటకు ఆదేశములు జారీచేసినారు.

ఋణము తిరిగి చెల్లించుట కొరకు ఈ దిగువ అస్తులు ఈ క్రింద వివరముగా చెప్పిన ప్రకారం సంబంధిత వ్యక్తులచే కంపెనీ వారికి హామీ మరియు తనఖా ఉంచబడినవి.

వ. నెం.	ఋణగ్రహీత/హామీదారుల పేర్లు మరియు చిరునామా	స్థిరాస్తుల వివరములు	ఎన్ పి ఎ తేదీ	డిమాండ్ నోటీసు ప్రకారం చెల్లించవలసిన బకాయి
1.	కటీబ్ మొహమ్మద్ అబ్దుల్ సలీం, తండ్రి: కటీబ్ మొహమ్మద్ అబ్దుల్ హకీం (దరఖాస్తుదారు), ఇంటి నెం.18-1-337/సి/125, సాయిబాబా నగర్, యూసుఫియన్ కాలనీ, చార్మినార్, ఫలక్‌నుమా, హైదరాబాద్-500053, తెలంగాణ.	రాజేంద్రనగర్ రిజిస్ట్రేషన్ జిల్లా, జిహెచ్‌ఎంసి పరిధిలో రాజేంద్ర నగర్ సర్కిల్, రంగారెడ్డి జిల్లా, రాజేంద్రనగర్ మండలం, గగన్‌పహాడ్ గ్రామం, డ్రీమ్ అవెన్యూ, సర్వే నెం.94 టు 101, 103 టు 108 లో ఉన్న 18 చ।।గ।। లేదా 153 చ।।మీ।।లలోని ప్లాట్ నెం.310నకు హద్దులు: భూమినకు హద్దులు: ఉత్తరం: ప్లాట్ నెం.311, దక్షిణం: ప్లాట్ నెం.309, తూర్పు: ప్లాట్ నెం.339, పడమర: 30అ।। వెడల్పు రోడ్డు.	29.10.2024	తేది.31.10.2024 నాటికి రూ.27,39,897/- (అక్షరాల ఇరవై ఏడు లక్షల ముప్పై తొమ్మిది వేల ఎనిమిది వందల తొంభై ఏడు రూపాయలు మాత్రమే)
2.	1.పర్నే కృష్ణా రెడ్డి, తండ్రి: పర్నే అంజి రెడ్డి (దరఖాస్తుదారు), నివాసం ఇంటి నెం.1-31, చౌటుప్పల్, లింగోజి గూడెం, నల్గొండ, నల్గొండ, తెలంగాణ. 2.పర్నే సునీత, తండ్రి: కృష్ణా రెడ్డి సబాదుల (సహ-దరఖాస్తుదారు), నివాసం ఇంటి నెం.1-31, చౌటుప్పల్, లింగోజి గూడెం, నల్గొండ, నల్గొండ, తెలంగాణ.	వనస్థలిపురం ఎస్‌ఆర్‌ఓ, రంగారెడ్డి జిల్లా క్రింద సబ్-జిల్లా, రిజిస్ట్రేషన్, హయత్‌నగర్ మండలం, జిహెచ్‌ఎంసి క్రింద ఎల్‌బి నగర్ సర్కిల్-III, ఖుర్ద్ గ్రామం. సాహెబ్ నగర్, బ్లాక్ నెం.5, వార్డు నెం.5 వద్ద నున్న సర్వే నెం.8,9 మరియు 10 భాగం, పశ్చిమ భాగం, విస్తీర్ణం 123 చ।।గ।। లేదా 102.84 చ।।మీ।।లలోని ప్లాట్ నెం.25 గా గల ఓపెన్ ల్యాండ్ మరియు అందు యావదాస్తినకు హద్దులు: భూమినకు హద్దులు: ఉత్తరం: పొరుగువారి భూమి, దక్షిణం: 25‌8 వెడల్పు రోడ్డు, తూర్పు: ప్లాట్ నెం.25 తూర్పు భాగం, పడమర: 40' వెడల్పు రోడ్డు.	29.10.2024	తేది.31.10.2024 నాటికి రూ.15,87,232/- (అక్షరాల పదిహేను లక్షల ఎనభై ఏడు వేల రెండు వందల ముప్పై రెండు రూపాయలు మాత్రమే)

*పైన చెప్పిన తేది నుండి అంగీకరించబడిన ఒప్పందరేట్ల ప్రకారం బకాయి సొమ్ము తిరిగి పూర్తిగా చెల్లించువరకు వర్తించు తదుపరి వడ్డీతో చెల్లించవలెను. ఇందుమూలముగా మీరందరూ పైన చెప్పిన మొత్తము మరియు ఒప్పంద వడ్డీలతో కలిపి ఈ నోటీసు ప్రచురించబడిన తేది నుండి 60 రోజులలోగా చెల్లించవలసినదిగా కోరటమైనది. అట్లు విఫలమైన ఎడల ఈ దిగువ సంతకందారునిచే సర్ఫేసి చట్టం క్రింద పైన చెప్పిన భద్రత అస్తులపై తగు చర్యలు తీసికొనుట అవశ్యకమగును. తదుపరి ఋణగ్రహీతలు / హామీదారులు తమ సెక్యూర్డు ఎస్సెట్సు తిరిగి పొందుటకు సదరు పై యాక్ట్ నందలి సెక్షను 13(8) లోని ప్రొవిజన్స్ క్రింద లభ్యమగు కాలపరిమితి గమనించవలసినదిగా కోరడమైనది.

ప్రదేశం: హైదరాబాద్-నాంపల్లి, తేది: 25.11.2024 సం/-అధీకృత అధికారి, కెన్‌ఫిన్ హోమ్స్ లిమిటెడ్

నేషనల్ కన్స్యూమర్ డిస్ప్యూట్స్ రిడ్రెసల్ కమిషన్
వినియోగదారుల పరిరక్షణ చట్టం, 2019 క్రింద
టెలిఫోన్ నెం. : 011-24608801-04
ఫ్యాక్స్ నెం. : 011-24651505
ఇమెయిల్ : ncdrc(at)nic(dot)in, వెబ్‌సైట్ : www.ncdrc.nic.in ఉపభోక్త న్యాయ భవన్ 'ఎఫ్' బ్లాక్, జనరల్ పూల్ ఆఫీసు కాంప్లెక్స్, ఐఎన్ఎ,న్యూఢిల్లీ-110023
రివిజన్ పిటీషన్ నెం. 1369/2023 ఐఎ ఎన్/10507/2024
(స్టేట్ కమిషన్, తెలంగాణ యొక్క అప్పీల్ నెంబర్ 152/2020లో తేది 08.06.2022 ఆదేశంను వ్యతిరేకంగా)

[illegible]

23 అక్టోబర్, 2024 సెక్షన్ ఆఫీసర్.

IN THE COURT OF THE HON'BLE XXI JUNIOR CIVIL JUDGE : CITY CIVIL COURT, AT HYDERABAD
O.S. No. 722 OF 2023

Between :
M/s. ICICI BANK LIMITED
A body corporate, Incorporated and registered under the Indian Companies Act, 1956 and licensed as a Bank under the Banking Regulation Act, 1949 and having its registered Office at "Landmark", Race Course Circle, Vadodara-390007, Having one of its offices of its office at office at ICICI Bank Ltd., Regional Processing Center, Sriram Towers, 3rd Floor, Opp. Shadan College, Khairatabad, Hyderabad- 500004. Rep. by its Authorized Representative & G.P.A. holder Sri N. Chandra Sekhar S/o. N. Nalla Thambi, Age: 47 Yrs, Occ : Regional Relationship Manager, R/o Hyderaabd ...Plaintiff

And

Royyur Murli Mohan ...Defendant

To,
Royyur Murli Mohan S/o Krishnamurthy Kumar, R/o Flat No. 807, Block C. Aparna Hills Park Avenues, Chanda Nagar, hyderabad-500050. take notice that the above suit is filed against you for recovery of money. take notice that the matter is posted on 19.12.2024 for your appearance. you are hereby informed to appear in the court at 10:30 am on that day Either in person or through your counsel. failing which the matter would be decided in your absence and will be heard ex-parte.

(By order of the Court)
C. V. Srinath
Advocate

Office No. 403 & 404,
LEGEND COMMERCIAL COMPLEX,
BARKATPURA, HYDE-27.

CanFinHomes Ltd (Sponsor: CANARA BANK) HOME LOANS • DEPOSITS

కెన్‌ఫిన్ హోమ్స్ లిమిటెడ్

నాంపల్లి బ్రాంచ్, చిరునామా : 5-9-100, బోయిన్ ట్రేడ్ హౌస్, నాంపల్లి, హైదరాబాద్-500001.
ఫోన్ : 76250 79104, 040-23233385.
Email : hyderabad@canfinhomes.com
(CIN No.: L85110KA1987PLC008699)

స్వాధీనత ప్రకటన
(రూల్ 8(1)) స్థిరాస్తి కొరకు

సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం 2002 మరియు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్సు 2002లోని క్రింద కేన్ ఫిన్ హోమ్స్ లిమిటెడ్ యొక్క అధీకృత అధికారిగా దిగువ సంతకందారునకు సంక్రమించిన అధికారములను వినియోగిస్తూ సదరు నోటీసు అందిన తేది నుండి 60 రోజులలోపు నోటీసులో పేర్కొనబడిన బకాయి రూ.17,24,886/- (అక్షరాల పదిహేడు లక్షల ఇరవై నాలుగు వేల ఎనిమిది వందల ఎనభై ఆరు రూపాయలు మాత్రమే) మరియు కాంట్రాక్చువల్ రేటు ప్రకారం భవిష్యవడ్డీ మరియు ఇతర అయిన ఖర్చులు, కాస్ట్స్, ఛార్జీలు మొ॥వి నోటీసు అందిన తేది నుండి 60 రోజులలోగా చెల్లించవలసినదిగా ఋణగ్రహీతలు: శ్రీ ఉదయ్ కుమార్ కదారి, తండ్రి: కె.అశోక్ కుమార్ మరియు శ్రీ కె.ఉపేందర్ కుమార్, తండ్రి: కె.అశోక్ కుమార్ గార్లను కోరుతూ తేది.02.09.2024 న డిమాండ్ నోటీసు జారీచేశారు.

ఋణగ్రహీతలు సొమ్మును తిరిగి చెల్లించుటలో విఫలమైనందున ఋణగ్రహీతలకు మరియు సాధారణ ప్రజానీకానికి ఇందుమూలముగా ప్రకటించునది ఏమనగా సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 నందలి రూల్ 8తో కలిపి చదువుకొనవలసిన సదరు యాక్ట్ యొక్క సెక్షన్ 13(4) క్రింద తనకు సంక్రమించిన అధికారాలను వినియోగించుకుంటూ దిగువ సంతకందారు తేది.21.11.2024 న దిగువ వివరించిన ఆస్తిని స్వాధీనత తీసుకొన్నారు.

ఋణగ్రహీతలు సెక్యూర్డు ఆస్తి విమోచనం కొరకు గడువు లభ్యతపై సదరు చట్టంలోని సెక్షన్ 13 యొక్క సబ్-సెక్షన్ (8)లోని నిబంధనలు గమనించవలెను.

సాధారణ ప్రజానీకానికి మరియు ముఖ్యంగా ఋణగ్రహీతలకు ఇందుమూలముగా హెచ్చరించునది ఏమనగా సదరు ఆస్తితో ఎట్టి లావాదేవీలు జరుపరాదు మరియు సదరు ఆస్తికి సంబంధించిన ఎట్టి లావాదేవీలైన రూ.17,24,886/- (అక్షరాల పదిహేడు లక్షల ఇరవై నాలుగు వేల ఎనిమిది వందల ఎనభై ఆరు రూపాయలు మాత్రమే) మరియు వడ్డీ కేన్ ఫిన్ హోమ్స్ లిమిటెడ్ వారి ఛార్జీకి లోబడి ఉంటాయి.

స్థిరాస్తి వివరములు

హైదరాబాద్, అంబర్‌పేట పోలీస్ లైన్, వెంకటేశ్వర నగర్, వడ్డెరబస్తీ, 292 చ॥గ॥లలోని 146 చ॥గ॥ల అవిభాజ్యపు వాటా భూమిలో పడమర పోర్షన్ ఇంటి నెం.2-3-691/3/ఏ ఈందు యావదాస్తినకు హద్దులు: భూమినకు హద్దులు: ఉత్తరం: ఇంటి నెం.2-3-697/1, దక్షిణం: ఇంటి నెం.2-3-691/3, తూర్పు: ఇంటి నెం. 2-3-697/3/ఏ పోర్షన్ మరియు ఎంట్రన్స్, పడమర: పొరుగువారి ఇల్లు

తేది : 25.11.2024 సం/- అధీకృత అధికారి
ప్రదేశం : హైదరాబాద్ కేన్ ఫిన్ హోమ్స్ లిమిటెడ్

స్వాధీన నోటీసు
(స్థిరాస్తి కొరకు)

[illegible]

తేది : 21.11.2024 అధీకృత అధికారి
స్థలం : హైదరాబాద్ సమ్మాన్ ఫిన్‌సర్వ్ లిమిటెడ్
(గతంలో ఇండియాబుల్స్ కమర్షియల్ క్రెడిట్ లిమిటెడ్ అని పిలిచేవారు)

SOUTH INDIAN Bank

బ్రాంచ్ చిరునామా : ఇ.నెం: 3-147/35, మెయిన్ రోడ్, నిజాంపేట పి.ఓ., రంగారెడ్డి, తెలంగాణ-500090, బ్రాంచ్ మెయిల్ ఐడీ : br0597@sib.co.in

బ్యాంక్ వద్ద తనఖాపెట్టిన బంగారం వేలం కొరకు

ఏదైతే, ది సౌత్ ఇండియన్ బ్యాంక్ లిమిటెడ్ యొక్క అధీకృత అధికారి, రుణగ్రహీత అతను పొందిన బంగారు రుణానికి సంబంధించి బకాయిలను క్లియర్ చేయాలని కోరుతూ అమ్మకపు నోటీసు(లు) జారీచేశారు. బకాయి మొత్తాన్ని తిరిగి చెల్లించడంలో రుణగ్రహీత విఫలమయ్యారు, ఇందుమూలముగా రుణగ్రహీత మరియు సాధారణ ప్రజానీకానికి నోటీసు ఇవ్వడమేమనగా క్రింది సంతకందారులు "ఏదైతే ఉన్నదో ప్రాతిపదికన" & "ఎక్కడ ఏది ఉన్నా ప్రాతిపదికన" & "రికోర్స్ లేకుండా ప్రాతిపదికన" కచ్చితంగా బంగారు ఆభరణాల యొక్క ఆన్‌లైన్ వేలంను నిర్వహిస్తారు. రుణగ్రహీత శ్రీ. నేమిచంద్ కుమావత్, ఖాతా సంఖ్య : 0597653000072493, 0597653000073849, 0597653000077101, 0597653000077102 కొరకు 28.11.2024న మ.12.00గం.ల నుండి సా.03.00గం.ల వరకు https://egold. auctiontiger.net ద్వారా ఆన్‌లైన్‌లో వేలం నిర్వహించబడును. మరింత సమాచారం కోసం ఆక్షన్ టైగర్‌ను 6352632523 వద్ద సంప్రదించగలరు.

సం/- మేనేజర్,
ది సౌత్ ఇండియన్ బ్యాంక్ లిమిటెడ్.

APSFC

ఆంధ్రప్రదేశ్ స్టేట్ ఫైనాన్షియల్ కార్పొరేషన్
(స్టేట్ ఫైనాన్షియల్ కార్పొరేషన్ యాక్ట్ LXIII/1951 క్రింద ఏర్పడినది)
రంగారెడ్డి (తూర్పు) శాఖ.
5-9-194, చిరాగ్ అలి లేన్, PB No. 165, హైదరాబాద్ - 500 001.
ఫోన్ : 040-23204020, 23201646, Mobile: 8179093669
e-mail: sfcrreast@gmail.com URL: www.apsfc.com

స్వాధీనత ప్రకటన (స్థిరాస్తి కొరకు)
(అనుబంధం IV యాక్ట్-రూల్8 (I) క్రింద)

[illegible]

స్థిరాస్తి వివరము

కొల్లెటరల్ సెక్యూరిటీ అస్తి ఐటమ్ నెం. I

[illegible]

కొల్లెటరల్ సెక్యూరిటీ అస్తి ఐటమ్ నెం. II

[illegible]

కొల్లెటరల్ సెక్యూరిటీ అస్తి ఐటమ్ నెం. III
(శ్రీ కుమ్మిత శ్రవంత్‌కు చెందినది)

హైదరాబాద్, ఎల్లారెడ్డిగూడ, శ్రీనగర్ కాలనీ వద్ద గల ప్లాటు నెం. 121, నెం. 8-3-987/1 కలిగిన ఆవరణలో 1107 చ॥ గజాల మొత్తం భూమిలో నుండి 34.63 చ॥ గజాల UDS భూమి, మున్సిపల్ నెం. 8-3-987/1/204, 768 చ॥అ, వర్ధమాన్ అపార్ట్‌మెంట్స్, రెండవ అంతస్తు, ఫ్లాట్ నెం. 204 మరియు దీని సరిహద్దులు: ఉత్తరం: బాల్కని, దక్షిణం: కామన్ త్రోవ, తూర్పు: ఫ్లాట్ నెం. 203, పడమర: ఫ్లాట్ నెం. 205.

తేది: 20-11-2024,
ప్రదేశం: హైదరాబాద్ అధీకృత అధికారి, AGM, RR, తూర్పు- APSFC

లాంఛనప్రాయంగా స్వాధీనతా ప్రకటన

ICICI Bank బ్రాంచ్ కార్యాలయం: ఐసిఐసిఐ బ్యాంక్ లిమిటెడ్, 4/10, మైత్రీ టవర్, బొమ్మనహళ్లి హెసూర్ మెయిన్ రోడ్డు, బెంగళూరు-560068.

ICICI బ్యాంక్ లిమిటెడ్ యొక్క అధీకృత అధికారి సెక్యూరిటైజేషన్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 క్రింద మరియు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002 యొక్క రూల్ 3తో చదవగల సెక్షన్ 13(12) క్రింద సంక్రమించిన అధికారాలతో సదరు నోటీసు స్వీకరణ తేదీ నుండి 60 రోజుల్లోగా నోటీసులో పేర్కొన్న మొత్తంను తిరిగి చెల్లించవలసిందిగా కోరుతూ దిగువ పేర్కొన్న రుణగ్రహీత/లకు డిమాండ్ నోటీసులు జారీచేయబడినవి.

పొందిన బకాయి మొత్తాన్ని తిరిగి చెల్లించుటలో విఫలం చెందిన కారణంగా, ఇందుమూలంగా రుణగ్రహీత మరియు సాధారణ ప్రజలకు నోటీసు ఇవ్వడమేమనగా, దిగువ-పేర్కొన్న తేదీలలో సదరు రూల్స్ యొక్క రూల్ 8తో చదవదగిన సదరు చట్టం యొక్క సెక్షన్ 13(4) క్రింద అతనికి/ఆమెకు సంక్రమించిన అధికారాలతో క్రింది సంతకందారు దిగువ వివరించిన ఆస్తిని లాంఛనప్రాయంగా స్వాధీనం చేసుకొన్నారు. ప్రధానంగా రుణగ్రహీత మరియు సాధారణ ప్రజలను ఇందుమూలంగా హెచ్చరించడమేమనగా, సదరు ఆస్తితో లావాదేవీలు జరపరాదని మరియు ఏదేని లావాదేవీలు జరువదలచిన వారు ICICI బ్యాంక్ లిమిటెడ్ వారికి చెల్లించుటకు లోబడి జరుపుకోవచ్చును.

క్ర. సం.	రుణగ్రహీత/లు పేరు/ లోన్ అకౌంట్ నెంబర్	ఆస్తి యొక్క వివరణ/ లాంఛనప్రాయంగా స్వాధీనతా తేది	డిమాండ్ నోటీసు తేదీ/ డిమాండ్ నోటీసులో పేర్కొన్న మొత్తం (రూ.)	బ్రాంచ్ పేరు
1.	దామామ్ ప్రియా ప్రశాంత్ / ప్రశాంత్ గోపల్సా దామమ్ / LBHYD00005245133/ LBHYD00005308630	ఆస్తికి సంబంధించి నెల్లూరు రిజిస్ట్రేషన్ జిల్లా, నెల్లూరు సబ్-రిజిస్ట్రార్, నెల్లూరు మున్సిపల్ కార్పొరేషన్, నెం.48, కొండాయపాలెం ఏరియా, పట్టా సర్వే నెం.407, ఎకరాలు 13.59 సెంట్లు, ఎ.1.00 సెంట్లు స్థలం , హౌస్ ప్లాట్స్, కొండాయపాలెం గ్రామ పంచాయతీ, ప్లాట్ నెం.11, ఆమోదితమైన తేదీ:09-01-1971, ప్లాట్ విస్తీర్ణం 35అంకణాలు లేదా 280చ.గ. స్థలం, డోర్ నెం.26-1-1722-8, అస్సెస్‌మెంట్ నెం.1031067468, ఆర్‌సీసీ పైకప్పుతో కూడిన టెర్రేస్‌తో కూడిన నివాసం యొక్క హద్దులు: తూర్పు: సర్వే నెం.407/సిలోని వెంకటరావు నివాసం, దక్షిణం: సర్వే నెం.407/సిలోని స్థలం, పడమర:ప్లాట్ నెం.10లోని ఇంగెలిలా మురళి యొక్క నివాసం, ఉత్తరం:33 అడుగుల వెడల్పు లేఅవుట్ రోడ్డు. 35అంకణాస్ లేదా 280చ.గ దీని యొక్క హద్దులు: గ్రౌండ్ ఫ్లోర్‌తో కూడిన ఆర్‌సీసీ టెర్రేస్ నివాసం 1300చ.అ. మొదటి అంతస్తు ఆర్‌సీసీతో కూడినది, టెర్రేస్ యొక్క ఇంటి నెం.1354చ.అ. డోర్లతో కూడిన ఫిట్ చేయబడినది, డోర్ ఫ్రేమ్స్, టిప్ బోర్డ్స్,కిటికీలు, రూఫ్ ఫిట్టింగ్స్, ఫుట్ స్పేస్, ఇంటి ఎస్‌సి నెం.3311309004085 ఎలక్ట్రిసిటీ సర్వీస్, డిపాజిట్స్, లాట్రీన్, బాత్‌రూమ్, ఎలక్ట్రిక్ మోటార్, మున్సిపల్ వాటర్ ట్యాప్/ లాంఛనప్రాయంగా స్వాధీనతా తేది:20-11-2024	09/02/2024 Rs. 67,21,561.00/-	హైదరాబాద్

ఇందుమూలంగా పైన పేర్కొన్న రుణగ్రహీత(లు)/ హామీదారు(ల)కు మొత్తాలను తిరిగి చెల్లించవలసిందిగా 30 రోజుల ప్రకటన ఇవ్వబడింది, ఒకవేళ బకాయిల చెల్లింపులో విఫలమైనట్లయితే సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002 యొక్క రూల్ 8 మరియు 9 క్రింద నియమాల ప్రకారం, ఈ నోటీసు ప్రచురణ తేదీ నుండి 30 రోజులు ముగిసిన తర్వాత తాకట్టుపెట్టిన అస్తులను విక్రయించబడును.

తేది: 26 నవంబర్, 2024 అధీకృత సంతకందారు
ప్రదేశం: హైదరాబాద్ ఐసిఐసిఐ బ్యాంక్ లిమిటెడ్ కొరకు

Chola Enter a better life

చోలమండలం ఇన్వెస్ట్‌మెంట్ అండ్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్

కార్పొరేట్ కార్యాలయం: "చోల క్రెస్ట్", సి54& 55, సూపర్ బి-4, తిరు వి కెఎ ఇండస్ట్రియల్ ఎస్టేట్, గిండీ, చెన్నై-600032.
బ్రాంచ్ కార్యాలయం: జి-2, నెం.1-8-384/385, గౌర గ్రాండ్, మూడో అంతస్తు, ఎస్‌పి రోడ్డు, రసూల్‌పుర, సికింద్రాబాద్-500003.
సంప్రదించాల్సిన వ్యక్తి: శ్రీ దీకొండ సురేష్ కుమార్, మొబైల్ నెం.98666 99104.

ఇ.-వేలం ద్వారా స్థిరాస్తి విక్రయానికి సంబంధించి అమ్మకపు ప్రకటన

సెక్యూరిటైజేషన్ మరియు రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ మరియు ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002తో పాటు చదవదగిన సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని రూల్ 9(1) కు అనుగుణంగా ఇ-వేలం ద్వారా అమ్మకపు ప్రకటన జారీ చేయబడింది.

ఇందుమూలంగా సాధారణ ప్రజానీకానికి సాధారణంగా మరియు ప్రత్యేకంగా రుణగ్రహీతకు/సహ-రుణగ్రహీతకు/తనఖాపెట్టినవారికి తెలియజేయునది ఏమనగా సెక్యూర్డ్ క్రెడిటార్ దిగువ పేర్కొన్న తనఖాపెట్టబడిన స్థిరాస్తులను చోలమండలం ఇన్వెస్ట్‌మెంట్ అండ్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్ యొక్క అధీకృత అధికారి భౌతికంగా తమ స్వాధీనంలోకి తీసుకున్నారు. దీన్ని చోలమండలం ఇన్వెస్ట్‌మెంట్ అండ్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్‌గా ఇప్పటి నుంచి రిఫర్ చేసుకోవాలి. సదరు సెక్యూర్డ్ అస్తులను "ఎక్కడ ఎలా ఉందో అలాగే" "ఏదైతే ఉన్నదో అదే" మరియు "ఏదైతో ఎలా ఉందో అలాగే" ప్రాతిపదికన ఇ-వేలం ద్వారా విక్రయించబడును. ఇందుమూలంగా సాధారణ ప్రజానీకానికి తెలియజేయునది ఏమనగా బహిరంగ ఇ-వేలాన్ని వెబ్‌సైట్: https://bankauctions.in ద్వారా నిర్వహించబడును.

క్ర. సం.	అకౌంట్ నెం. మరియు రుణగ్రహీత, సహ-రుణగ్రహీత, తనఖాపెట్టినవారి యొక్క పేరు	సెక్షన్ 13(2) ప్రకారం డిమాండ్ నోటీసు తేదీ&మొత్తం	అస్తి/ అస్తుల యొక్క వివరణ	రిజర్వ్ ధర / ధరావత్తు (ఇఎండి) / వేలం పెంపు మొత్తం
1	లోన్ అకౌంట్ నెంబర్ , X0HEHYD00001446105 :- 1.బట్టు వరప్రసాద్ లజారస్, తండ్రి: గంగరాజు బట్టు, 2.బట్టు వసంత, భర్త: బట్టు వరప్రసాద్ లజారస్, 3. తలారి ప్రశాంతి, భర్త: తలారి సునీల్ రాజ్, 4. శీతల శ్రవణ్ కుమార్, తండ్రి: శీతల ప్రభు దాస్, అందరి నివాసం: 32-67/ఏ/81, బాలాజీ కాలనీ, రామకృష్ణా పురం, మల్కాజ్‌గిరి, హైదరాబాద్-500056.	19-07-2021 రూ.21,09,688.38/- తేది:16-07-2021 నాటికి	ఆస్తికి సంబంధించి హక్కు యొక్క టైటిల్ మరియు ఆస్తి యొక్క ఇంటరెస్ట్ మరియు మొత్తం టెర్రేస్ యొక్క హక్కులు,గ్రౌండ్ ఫ్లోర్‌తో కూడిన నివాసం యొక్క ఇంటి నెం.32667/ఏ/81, 880చ.అ. ప్లింత్ ఏరియాతో పాటుగా అవిభాజ్యమైన స్థలం యొక్క విస్తీర్ణంలో వాటా 50చ.గ. మొత్తం విస్తీర్ణం 150చ.గ. ప్లాట్ నెం.81 సర్వే నెం.230, బాలాజీ కాలనీ, రామకృష్ణాపురం, మల్కాజ్‌గిరి మండలం మరియు మున్సిపాలిటీ, రంగారెడ్డి జిల్లా మరియు హద్దులు:ఉత్తరం: ప్లాట్ నెం.82లోని ఇంటి నెం.32-67/7/5, దక్షిణం: ప్లాట్ నెం.81 భాగంలోని నివాసం నెం.32-67/7/3, తూర్పు: పొరుగువారి స్థలం, పడమర: 25 అడుగుల వెడల్పు రోడ్డు.	Rs.21,00,000/- Rs.2,10,000/- Rs.50,000/-
2	లోన్ అకౌంట్ నెంబర్ , X0HEHYD00001998891 :- 1.శ్రీనివాస్ రెడ్డి, తండ్రి:జిసి.లింగారెడ్డి, 2. మంజుల వేముల, భర్త: జి.శ్రీనివాస్ రెడ్డి, 3. లింగారెడ్డి గోలి, తండ్రి: జి.రాజి రెడ్డి, 4.భారతి గోలి, భర్త: జి.రాజిరెడ్డి, న్యూ సికింద్రాబాద్ ఇంజినీరింగ్ ఎంటర్‌ప్రైజెస్,అందరి నివాసం: 16-11-220/డి/36, మూసారాం బాగ్, ఈస్ట్ ప్రశాంత్ నగర్, హైదరాబాద్-500036.	08-06-2021 రూ.29,52,041.27/- తేది:07-06-2021 నాటికి	ఆస్తికి సంబంధించి ఇంటి నెం.16-11-220/డి/36, ప్లాట్ నెం.36, సర్వే నెం.14, విస్తీర్ణం 244చ.గ. మూసారాంబాగ్ గ్రామం, చార్మినార్ మండలం, హైదరాబాద్ జిల్లా, ప్రస్తుతం ఎల్‌బి నగర్, రంగారెడ్డి జిల్లా మరియు హద్దులు: ఉత్తరం: ప్లాట్ నెం.37, దక్షిణం: 30 అడుగుల వెడల్పు రోడ్డు, తూర్పు: ప్లాట్ నెం.35, పడమర: 40 అడుగుల వెడల్పు రోడ్డు.	Rs.1,50,00,000/- Rs.15,00,000/- Rs.1,00,000/-
3	లోన్ అకౌంట్ నెంబర్, HE01HYD0000008976 :- 1. సాయి ప్రసాద్ నీలి, నీలి శ్రీనివాస్.2. సాహిత్యరవ్వ, ఐరువురి నివాసం :ఇంటి నెం.30-265/25/306, ఫ్లాట్ నెం.54, మూడో అంతస్తు, బ్లాక్ నెం.బి, నేరెడ్‌మెట్ శ్రీ బాలాజీ టవర్-2, గీతా నగర్, తెలంగాణ-500047. 3. ఓం ఫార్మా డిస్ట్రిబ్యూటర్స్, ఇంటి నెం.13-256, తూప్రాన్ గ్రామం, మెదక్, తెలంగాణ-502234.	08-11-2023 రూ.20,74,084/- తేది:08-11-2023 నాటికి	ఆస్తికి సంబంధించి రెసిడెన్షియల్ ఫ్లాట్ నెం.306, మూడో అంతస్తు, బ్లాక్ నెం.బి, మున్సిపల్ నెం.30-265/25/306 (పిటిఐఎన్ నెం.1170809398) రెసిడెన్షియల్ కాంప్లెక్స్ శ్రీ బాలాజీ టవర్-2, నిర్మిత విస్తీర్ణం 1020చ.అ. కామన్ ఏరియా మరియు పార్కింగ్ ఏరియాతో కలుపుకొని అవిభాజ్యమైన స్థలం యొక్క విస్తీర్ణంలో వాటా 16.00చ.గ. (మొత్తం విస్తీర్ణం 232.00చ.గ.) ఫ్లాట్ నెం.54పై నిర్మితమైన ఇంటి నెం.169/54, సర్వే నెంబర్ 295/ఏ, గీతా నగర్, నేరెడ్‌మెట్, జిహెచ్‌ఎంసి మల్కాజ్‌గిరి లిమిట్స్, సర్కిల్ మరియు మండలం, మేడ్చల్ మల్కాజ్‌గిరి జిల్లా, ఇంతకుముందు రంగారెడ్డి జిల్లా మరియు హద్దులు: ఉత్తరం: కారిడార్, దక్షిణం: ఓపెన్ టుస్కై, తూర్పు: ఓపెన్ టు స్కై, పడమర:ఫ్లాట్ నెం.305.	Rs.26,00,000/- Rs.2,60,000/- Rs.50,000/-

ఇ-వేలం తేదీ మరియు సమయం : 17-12-2024, ఉ.గం.11-00 నుంచి మ.గం.1-00 వరకు (అపరిమిత వేలం 3నిమిషాల నిడివితో పొడిగింపు)

ఇఎండి సమర్పణకు చివరి తేది:16-12-2024 (సా.గం.5-30 వరకు) తనిఖీ తేది:12-12-2024 (ఉ.గం.10-00 నుంచి మ.గం.1-00 వరకు

1. బిడ్డాహిత వేలందారులు/పార్టిసిపెంట్స్ దయచేసి https://bankauctions.in/&www.cholamandalam.com/news/auction.notices వెబ్‌సైట్‌ను సందర్శించాలి. ఇ-వేలానికి సంబంధించిన వివరాలు, సహాయం, విధానం మరియు ఆన్‌లైన్ ట్రైనింగ్, బిడ్డాహిత బిడ్డర్లు దయచేసి సంప్రదించండి: శ్రీ మహమ్మద్ రహీస్-81240 0030/ 6374845616 మెసర్స్4క్లోజర్: సంప్రదించాల్సిన వ్యక్తి: రేఖ, ఫోన్ నెం.8142000064, ఇ-మెయిల్: CholaAuctionLAP@chola.murugappa.comలో సంప్రదించాలి.
2. ఇ-వేలంలో పాల్గొనే క్రమానికి సంబంధించి షరతులు మరియు నిబంధనల కోసం దయచేసి దిగువ వెబ్‌సైట్‌ను సందర్శించాలి. https://bankauctions.in/&https://www.cholamandalam.com/news/auction-notices

సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్)రూల్స్, 2002లోని రూల్ 9(1) ప్రకారం చట్టబద్ధంగా జారీ చేసిన 15 రోజుల ప్రకటన

ప్రదేశం: హైదరాబాద్, తేది:26-11-2024 సం/- అధీకృత అధికారి, మెసర్స్ చోలమండలం ఇన్వెస్ట్‌మెంట్ అండ్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్

మౌనమేలనోయి...!?

అదానీ వ్యవహారంపై పెదవి విప్పని కేంద్రం

చేష్టలుడిగి చూస్తున్న దర్యాప్తు సంస్థలు

సెకీ పాత్ర పైనా అనుమానాలు

సీబీఐ దర్యాప్తు అవసరమంటున్న నిపుణులు

అదానీ గ్రూప్ మన దేశంలోనే నేరానికి పాల్పడిందని, ప్రభుత్వ పెద్దలు, అధికారులకు ముడుపులు ముట్టజెప్పిందని అమెరికా ప్రాసిక్యూటర్లు న్యూయార్క్ కోర్టులో ఛార్జిషీటు దాఖలు చేసినా ఇప్పటి వరకూ కేంద్ర ప్రభుత్వం స్పందించలేదు. జరిగిన అవకతవకలు, మోసంపై విచారణ జరపాల్సిందిగా దర్యాప్తు సంస్థలను ఆదేశించలేదు. అమెరికా న్యాయస్థానంలో అభియోగాలు మోపినప్పటికీ అదానీ గ్రూపుపై చర్యలకు దర్యాప్తు సంస్థలేవీ తమకు తాముగా ముందుకు రాలేదు. మరోవైపు హిండెన్‌బర్గ్ నివేదికలో చేసిన ఆరోపణలపై సెబీ జరుపుతున్న విచారణ ఇప్పటికీ ఓ కొలిక్కి రాకపోవడం గమనార్హం.

సీబీఐ దర్యాప్తు కోరాల్సిందే

ఈ వ్యవహారంలో సెకీకి సంబంధించి మరో ప్రమేయం కూడా ఉంది. ఒప్పందం ప్రకారం అదానీకి కట్టబెట్టిన 2.3 గిగావాట్ల విద్యుత్ కాంట్రాక్టులను అమ్మేందుకు అజూర్ పవర్ అంగీకరించింది. ముడుపుల్లో తన వాటాకు బదులుగా ఈ విక్రయానికి తల ఊపింది. అందులో భాగంగా అజూర్ విద్యుత్ పీఎస్ఏలను అదానీలకు సెకీ బదిలీ చేసింది. సెకీ అనేది కీలకమైన ప్రభుత్వ సంస్థ. అదానీ అవకతవకలపై ఆ సంస్థ స్పందించని పక్షంలో దాని పాత్రపై అనుమానాలు కలిగే అవకాశం ఉంది. సెకీ వ్యవహారాలను పర్యవేక్షించే నూతన, పునరుద్పాదక ఇంధన వనరుల (ఎంఎన్ఆర్ఈ) మంత్రిత్వ శాఖ మన దేశంలో సౌర విద్యుత్‌ను అభివృద్ధి చేయడంపై ఎంతో ఆసక్తిని చూపుతోంది. ఈ నేపథ్యంలో సెకీలో ఏదైనా అవినీతి జరిగిందా అనే విషయంపై ఆ మంత్రిత్వ శాఖ సీబీఐ దర్యాప్తును కోరాల్సి ఉంటుందని న్యాయ నిపుణులు అభిప్రాయపడ్డారు.

కాసరాని కదలిక

న్యూఢిల్లీ : అదానీ గ్రూప్ పెద్దలు ఏయే తేదీలలో, ఏ సమయంలో, ఎవరెవరినీ కలుసుకున్నదీ అమెరికా ప్రాసిక్యూటర్లు తమ ఛార్జిషీటులో స్పష్టంగా ఆరోపించారు. అదానీ గ్రీన్ ఎనర్జీ లిమిటెడ్ (ఏజీఈఎల్) ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ సాగర్ అదానీకి చెందిన ఎలక్ట్రానిక్ పరికరాలను స్వాధీనం చేసుకోవడం జరిగిందని ప్రాసిక్యూటర్లు చెప్పినప్పటికీ మదుపరులను తప్పుదోవ పట్టించినందుకు వారిపై ఇప్పటి వరకూ మన దర్యాప్తు సంస్థలు ఎలాంటి చర్యలు చేపట్టలేదు. అమెరికా ప్రాసిక్యూటర్లు పెట్టినది ఆషామాషీ కేసు కాదు. అది రూ.2,029 కోట్ల ముడుపులకు సంబంధించింది. అమెరికా ఫారిన్ కరప్ట్ ప్రాక్టీసెస్ చట్టం (ఎఫ్‌సీపీఏ) ప్రకారం అది నేరం. అమెరికా క్యాపిటల్ మార్కెట్లలో నిధుల సమీకరణకు సంబంధించి ఆ దేశ సెక్యూరిటీల చట్టాన్ని కూడా అదానీ ఉల్లంఘించారు. అమెరికా చట్టాల ప్రకారం కుట్ర, ఎలక్ట్రానిక్ పరికరాల సాయంతో మోసం, సెక్యూరిటీల మోసం వంటి ఇతర నేరాలను కూడా అదానీపై మోపారు.

పీసీపీ కిందా నేరాలే

ఈ ముడుపుల పథకానికి మన దేశంలోనే శ్రీకారం చుట్టారు. దానిని విజయవంతంగా అమలు చేశారు. వివిధ రాష్ట్రాల మంత్రులు, అధికారులకు ముడుపులు అందించారు. భారత అవినీతి నిరోధక చట్టం (పీసీపీ) కింద ఇవన్నీ నేరాలే. కానీ వాటిపై పాలకులు నోరు మెదపడం లేదు. దర్యాప్తు సంస్థలు నిద్ర నటిస్తున్నాయి. ఈ ఉదాశీనతకు కారణమేమిటి? మన పరిపాలన, నియంత్రణ, దర్యాప్తు వ్యవస్థ రాజీ పడిందా? ఈ వ్యవహారం అదానీని లేదా భారత ప్రభుత్వాన్ని, దాని నియంత్రణ వ్యవస్థను అభిశంసించడం కాదా?



దర్యాప్తు సంస్థలు ఏం చేస్తున్నాయి?

సౌర విద్యుత్ ప్లాంట్లు ఏర్పాటు చేయాలంటే కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల మద్దతు తప్పనిసరి. ఎందుకంటే వాటికి ఎంతో భూమి అవసరమవుతుంది. దానిని కేటాయించగలిగేది రాష్ట్ర ప్రభుత్వాలే. విద్యుత్ రంగంలో అదానీల ఆధిపత్యం అధికంగా ఉంది. రాజకీయ నేతలు, అధికారులతో సంబంధాలు పెట్టుకోకపోతే అదానీలు ఆ రంగంలో విజయాలు సాధించి ఉండే వారే కాదు. మరి దర్యాప్తు సంస్థలు ఏం చేస్తున్నాయి? ప్రతిపక్ష ముఖ్యమంత్రులు, మంత్రులు, అధికారులు, వ్యాపారులను అరెస్ట్ చేయడంలో సీబీఐ, ఈడీలు బిజీబిజీగా ఉన్నాయి. పాలకులకు సన్నిహితంగా ఉండే వారి జోలికి మాత్రం అవి వెళ్లడం లేదు.

చర్యలేవి?

హిండెన్‌బర్గ్ సంస్థ అందజేసిన రెండు నివేదికలపై సెబీ తీసుకున్న చర్యలేమిటో తెలియడం లేదు. సుప్రీంకోర్టు ఆదేశాల మేరకు తొలి నివేదికపై దర్యాప్తు జరిపినా దానిని బహిర్గతం చేయలేదు. జరిగిన అవకతవకలను కప్పిపుచ్చేందుకు అటు సెబీ, ఇటు దాని ఛైర్‌పర్సన్ మాధబి బచ్ పూరి విశ్వప్రయత్నం చేస్తున్నారు. ఎన్ని ఆరోపణలు వచ్చినప్పటికీ ఆమె నేటికీ పదవిలో కొనసాగుతూనే ఉన్నారు. ఏజీఈఎల్, అదానీల వ్యవహారాలపై దర్యాప్తు జరపడానికి ఇంతకంటే స్పష్టమైన కేసు మరొకటి ఉండబోదు. తమపై విచారణే జరగడం లేదని చెప్పుకుంటూ అదానీలు, ఏజీఈఎల్ ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్నాయి. అవకతవకలపై సెబీ ఇప్పటి వరకూ ఎలాంటి నోటీసులు జారీ చేయలేదు. దర్యాప్తు చేపట్టలేదు. తాజా అభియోగాల నేపథ్యంలో సైతం అదానీలు లేదా ఏజీఈఎల్‌పై చర్యలకు ఉపక్రమించలేదు.



కేంద్ర బిందువు సెకీయే

సోలార్ ఎనర్జీ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా (సెకీ) అనేది కేంద్ర ప్రభుత్వ రంగ సంస్థ. 12 గిగావాట్ల సౌర విద్యుత్ ఉత్పత్తి కోసం టెండర్లను ఆహ్వానించింది. అదే ముడుపుల పథకానికి కేంద్ర బిందువుగా మారింది. సౌర విద్యుత్‌ను కొనుగోలు చేసేందుకు ఏజీఈఎల్ (8 గిగావాట్లు), అజూర్ పవర్ (4 గిగావాట్లు)తో సెకీ విద్యుత్ అమ్మకపు ఒప్పందాలు చేసుకుంది. ఆ విద్యుత్‌ను ఐదు రాష్ట్రాల విద్యుత్ పంపిణీ కంపెనీల (డిస్కమ్‌లు)కు విక్రయించడానికి ఇదే సెకీ విద్యుత్ కొనుగోలు ఒప్పందాలు (పీపీఏలు) కుదుర్చుకుంది. అందులో సింహభాగం విద్యుత్‌ను ఆంధ్రప్రదేశ్ పంపిణీ సంస్థలకే విక్రయించేందుకు సిద్ధపడింది. ఈ వ్యవహారాన్ని గమనిస్తే ముడుపుల పథకంలో కుదుర్చుకున్న కాంట్రాక్టులకు కేంద్ర బిందువు సెకీయేనని అర్థమవుతోంది. ఉద్దేశపూర్వకంగా చేసినా, చేయకపోయినా ముడుపుల పథకానికి అంకురార్పణ చేసింది మాత్రం సెకీయే.

అదానీ రంగ ప్రవేశం


యూనిట్‌కు రూ.2.94 చొప్పున సౌర విద్యుత్‌ను కొనుగోలు చేసేందుకు ఏజీఈఎల్, అజూర్ పవర్‌తో సెకీ ఒప్పందం కుదుర్చుకుంది. ఆ సమయంలో ఉన్న కొనుగోలు ధరతో పోలిస్తే ఇది ఎక్కువే. అయితే ఎక్కువ ధరకు కొనుగోలు చేసిన సౌర విద్యుత్‌ను డిస్కమ్‌లకు సెకీ విక్రయించలేకపోయింది. సౌర విద్యుత్‌ను కొనుగోలు చేసేలా డిస్కమ్‌లను ఒప్పించేందుకు అదానీ రంగ ప్రవేశం చేశారు. డిస్కమ్‌లపై నియంత్రణ కలిగిన మంత్రులు, అధికారులకు ముడుపులు ఆశ చూపారు. ఖరీదైన విద్యుత్‌ను కొనుగోలు చేసేలా చేశారు. అదానీల ప్రయత్నాల ఫలితంగా సెకీ చివరికి డిస్కమ్‌లతో విద్యుత్ అమ్మకపు ఒప్పందాలు కుదుర్చుకుంది.

సీపీఐ(ఎం) పెద్దపల్లి జిల్లా కార్యదర్శిగా వై.యాకయ్య

మహాసభలో నూతన కమిటీ ఎన్నిక

నవతెలంగాణ-గోదావరిఖని

సీపీఐ(ఎం) పెద్దపల్లి జిల్లా కార్యదర్శిగా వై.యాకయ్య ఎన్నికయ్యారు. సీపీఐ(ఎం) పెద్దపల్లి జిల్లా మూడో మహాసభ ఈ నెల 23, 24 తేదీల్లో గోధావరిఖని ఎన్టీపీసీ జ్యోతి నగర్‌లోని శ్రీలక్ష్మీ కేశవ ఫంక్షన్ హాల్‌లో, సీతారాం ఏచూరి ప్రాంగణంలో జరిగింది. ఈ మహాసభలో 3 సంవత్సరాలుగా జిల్లాలో చేసిన ఉద్యమాలు, పోరాటాలను సమీక్షించి, రాబోయే మూడు సంవత్సరాలకు భవిష్యత్ కర్తవ్యాల రూపకల్పన చేశారు. అనంతరం జిల్లా నూతన కమిటీని ఎన్నుకున్నారు. సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శిగా వై.యాకయ్య, కార్యదర్శివర్గ సభ్యులుగా ఎరవెల్లి ముత్యంరావు, ఎ.మహేశ్వరి, వేల్పుల కుమారస్వామి, ఎం.రామాచారి, జిల్లా కమిటీ సభ్యులుగా జి.జ్యోతి, బి.గణేష్, డి.కొమరయ్య, మెండే శ్రీనివాస్, ఎం.సారయ్య, నాంసాని శంకర్, సీపెల్లి రవీందర్, కల్లేపల్లి అశోక్, సిహెచ్.శైలజ, ఎస్.బిక్షపతిని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. మహాసభలో సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు టి.జ్యోతి, రాష్ట్ర కమిటీ సభ్యులు భూపాల్ పాల్గొన్నారు.



అదానీ గ్రూపుతో వాణిజ్య సంబంధాలు లేవు

తమిళనాడు సీఎం స్టాలిన్



చెన్నై : తమినాడు జనరేషన్ అండ్ డిస్ట్రిబ్యూషన్ కార్పొరేషన్ (టిఎఎన్‌జిఇడిసిఓ)కు అదానీ గ్రూపు కంపెనీలకు మధ్య ఎలాంటి వాణిజ్య సంబంధాలు లేవని రాష్ట్ర ముఖ్యమంత్రి ఎంకె స్టాలిన్ సోమవారం స్పష్టం చేశారు. రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి వి సెంథిల్‌బాలాజీ గతంలో చేసిన ప్రకటనను ముఖ్యమంత్రి సమర్థించారు. సోమవారం విలేకరులు అదానీ గ్రూపు గురించి ప్రస్తావించగా 'ఈ విషయం గురించి ఆ శాఖ (విద్యుత్) మంత్రి సెంథిల్ బాలాజీ మాట్లాడారు. దయచేసి దాన్ని వక్రీకరించవద్దు' అని ముఖ్యమంత్రి సమాధానం ఇచ్చారు. టీఏఎన్‌జీఈడీసీకి అదానీ గ్రూపునకు ఎలాంటి వాణిజ్య సంబంధాలు లేవని తెలిపారు. అలాగే తమిళనాడులో గౌతమ్ అదానీ ఎవరి కలిశారో ముఖ్యమంత్రి వివరించాలని పీఎంకే నాయకులు ఎస్ రామదాస్ చేసిన డిమాండ్‌పై స్టాలిన్ స్పందిస్తూ 'అతనికి (రామ్‌దాస్‌కు) వేరే పని లేదు. ప్రతిరోజూ ఏదో ఒక ప్రకటన జారీ చేస్తూ ఉంటాడు. అలాంటి వారికి సమాధానం చెప్పాల్సిన పనిలేదు' అని అన్నారు. కావేరీ డెల్టా ప్రాంతంలో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని ఐఎండీ హెచ్చరికల నేపథ్యంలో అన్ని ముందు జాగ్రత్త తీసుకున్నట్టు చెప్పారు. అక్కడి స్థానిక కలెక్టర్లకు, అధికారులకు తగిన ఆదేశాలు ఇచ్చినట్టు చెప్పారు. ప్రస్తుత పార్లమెంట్ సమావేశాల్లో లేవనెత్తవల్సిన అంశాల గురించి ఇప్పటికే రాష్ట్ర ఎంపీలతో సమావేశం నిర్వహించామని, ఆయా అంశాలపై పట్టుపట్టాలని సూచించామని చెప్పారు.

సుమత్రా దీవిలో కూలిన కొండచరియలు — 16మంది మృతి

కరో (ఇండోనేషియా) : సుమత్రా దీవిలో భారీ వర్షాలు, కొండచరియలు విరిగిపడిన ఘటనల్లో 16మంది మరణించారు. కరో జిల్లాలోని ఒక రిసార్ట్‌లో మరో ఆరుగురి ఆచూకీ గల్లంతైందని అధికారులు తెలిపారు. గత వారంలో కురిసిన భారీ వర్షాలకు ఆదివారం రాత్రి కొండచరియలు విరిగిడడంతో నాలుగు కొండ ప్రాంత జిల్లాల్లో భారీ విధ్వంసం చోటు చేసుకుంది. బురద, రాళ్ళు రప్పల కూడిన శిధిలాల కింద పడి పలువురు మరణించారు. వర్షాల ధాటికి నదులు పొంగిపోయాయి. ఇండ్లు కొట్టుకు పోయాయి. పొలాలు నీట మునిగాయి. పోలీసులు, సైనికులు, సహాయక సిబ్బంది అందరూ రంగంలోకి దిగారు. 16మృతదేహాలను సహాయక సిబ్బంది వెలికితీశారు. శిధిలాలను తొలగించి ఇంకా ఎవరైనా జీవించి వున్నారేమోనని గాలింపు చర్యలు చేపట్టినట్టు స్థానిక విపత్తు నిర్వహణా సంస్థ అధ్యక్షుడు నాదెక్ తెలిపారు. ఆకస్మికంగా సంభవించిన వరదల్లో పలువురు గాయపడ్డారు.

బీజేపీ బాధ్యత వహించాలి

- అధికారంతో హిందూ, ముస్లింల మధ్య గొడవ
- యూపీ ప్రభుత్వ తీరు చాలా దురదృష్టకరం
- సుప్రీంకోర్టు వెంటనే జోక్యం చేసుకోవాలి :

సంభాల్ ఘర్షణపై కాంగ్రెస్ అగ్రనేత రాహుల్

న్యూఢిల్లీ : యూపీలోని సంభాల్‌లో చోటు చేసుకున్న హింసాత్మక పరిస్థితులపై కాంగ్రెస్ అగ్రనేత, లోక్‌సభలో ప్రధాన ప్రతిపక్ష నాయకుడు రాహుల్ గాంధీ స్పందించారు. అధికారాన్ని ఉపయోగించి హిందూ, ముస్లింల మధ్య బీజేపీ సృష్టిస్తున్న గొడవ దేశ, రాష్ట్ర ప్రయోజనాల కోసం కాదని పేర్కొన్నారు. సంభాల్ ఘర్షణ, మరణాలకు దారి తీసిన వ్యవహారంలో బీజేపీ నేరుగా బాధ్యత వహించాలని వివరించారు. ఈ విషయంలో భారత సర్వోన్నత న్యాయస్థానం వెంటనే జోక్యం చేసుకోవాలని ఆయన కోరారు. ఆదివారం సంభాల్‌లోని మొఘల్ కాలం నాటి షాహీ జామా మసీదులో రెండోసారి సర్వే నిర్వహించటానికి అధికార బృందం రాగా.. అక్కడి స్థానికులు పెద్ద ఎత్తున వ్యతిరేకత తెలపటంతో పోలీసులు వారిపై భాష్పవాయువును, రబ్బరు బుల్లెట్లను ప్రయోగించారు. ఈ ఘటనలో ముగ్గురు ముస్లిం వ్యక్తులు చనిపోగా, పలువురికి గాయాలైన విషయం విదితమే. దీంతో ఈ ఘటన రాష్ట్రవ్యాప్తంగా తీవ్ర చర్చకు దారి తీసింది. రాజకీయంగానూ ఈ ఘటన తీవ్ర దుమారాన్ని రేపింది.

ఈ ఘటనపై సామాజిక మాధ్యమం ఎక్స్ వేదికగా రాహుల్ స్పందించారు. బీజేపీ, యూపీ ప్రభుత్వ తీరును రాహుల్ తప్పుబట్టారు. "యూపీలోని సంభాల్‌లో ఇటీవల చోటు చేసుకున్న వివాదంలో రాష్ట్ర ప్రభుత్వ పక్షపాత, తొందరపాటు వైఖరి చాలా దురదృష్టకరం. హింసలో, కాల్పుల్లో తమ ప్రియమైన వ్యక్తులను కోల్పోయినవారికి నా ప్రగాఢ సానుభూతి" అని ఆయన ఎక్స్‌లో పోస్ట్ చేశారు. అన్ని పార్టీలను సంప్రదించకుండా పాలకవర్గం తీసుకున్న చర్య అక్కడి వాతావరణాన్ని చెడగొట్టి, అది ప్రజల మరణాలకు దారి తీసిందని రాహుల్ పేర్కొన్నారు. దీనికి బీజేపీ నేరుగా బాధ్యత వహించాలని వివరించారు. శాంతికి, పరస్పర సామరస్యానికి ఆయన పిలుపునిచ్చారు. మనమంతా కలిసి.. ఐక్యత, రాజ్యాంగం అనే మార్గంపై భారత్ ముందుకెళ్లేలా చూడాలనీ, మతతత్వం, విద్వేషం పైన కాదని రాహుల్ నొక్కి చెప్పారు.



ఆంక్షలు విధించిన జిల్లా యంత్రాంగం

ఆదివారం సంభాల్‌లో చోటు చేసుకున్న ఘర్షణ పరిస్థితుల నేపథ్యంలో జిల్లా యంత్రాంగం అప్రమత్తమైంది. అక్కడ నిషేదాజ్ఞలు విధించింది. బయటివారెవరూ ఇక్కడకు రాకుండా ఆదేశాలు జారీ చేసింది. ఈ ఆంక్షలు ఈనెల 30 వరకు అమలులో ఉండనున్నాయి. సంభాల్‌లో 24 గంటల పాటు అధికారులు ఇంటర్నెట్ సేవలను నిలిపివేశారు. జిల్లా యంత్రాంగం సోమవారం అన్ని పాఠశాలలకూ సెలవు ప్రకటించింది.

ఉరుగ్వే అధ్యక్షుడిగా వామపక్ష నేత ఓర్సి ఘన విజయం



మాంటెవీడియో : ఉరుగ్వే అధ్యక్షుడిగా వామపక్ష అభ్యర్థి యమాండు ఓర్సి విజయం సాధించారు. బ్రాడ్ ఫ్రంట్ అలయన్స్ అభ్యర్థి ఓర్సి, మధ్యే మితవాద రిపబ్లికన్ సంకీర్ణానికి చెందిన సభ్యుడు, నేషనల్ పార్టీకి చెందిన అల్వారో డెల్గాడో మధ్య ఆదివారం రెండో రౌండ్ ఓటింగ్ జరిగింది. హోరాహోరీ జరిగిన ఈ పోరులో ఐదేండ్ల కన్జర్వేటివ్ పాలనను ఓటర్లు తిరస్కరించారు. తిరిగి వామపక్ష పాలనలోకి దేశం రానుంది. దేశం ఎదుర్కొంటున్న సవాళ్ళకు ఉత్తమ పరిష్కారాలను కనుగొనేందుకు జాతీయస్థాయిలో చర్చలు జరగాలని ఓర్సి పేర్కొన్నారు. ఓర్సికి 11,96,798 ఓట్లు (49.8శాతం) రాగా, డెల్గాడోకు 11,01,296ఓట్లు (45.9శాతం) వచ్చాయని ఎన్నికల కమిషన్ పేర్కొంది. అక్టోబరు 27న మొదటి దఫా ఓటింగ్ జరిగింది. ఆ ఎన్నికల్లో ఓర్సికి 43.9శాతం ఓట్లు రాగా, డెల్గాడోకు 26.7శాతం ఓట్లు వచ్చాయి. 50శాతం కన్నా తక్కువగా ఓట్లు పోలవడంతో రెండో సారి పోలింగ్ నిర్వహించాల్సి వచ్చింది. ప్రస్తుత అధ్యక్షుడు లాకల్లె పావు రెండోసారి పోటీ చేయడానికి రాజ్యాంగ పరంగా అవకాశం లేకపోవడంతో ఈసారి బరిలో ఆయన లేరు. అక్టోబరులో జరిగిన పార్లమెంట్ ఎన్నికల్లో సెనెట్‌లో బ్రాడ్ ఫ్రంట్‌కు మెజారిటీ లభించింది. కానీ ప్రతినిధుల సభలో మైనారిటీలోనే వుంది. లాటిన్ అమెరికాలోనే అత్యంత సుస్థిరమైన ప్రజాస్వామ్య దేశాల్లో ఉరుగ్వే ఒకటి. ఇక్కడ ప్రజల తలసరి ఆదాయం ఇతర దేశాలతో పోలిస్తే ఎక్కువ. పేదరికం స్థాయి తక్కువ.

ఓర్సి విజయంపై లాటిన్ అమెరికా వ్యాప్తంగా అభినందనలు వెల్లువెత్తాయి. బ్రెజిల్ అధ్యక్షుడు లూలా డసిల్వా, మెక్సికో అధ్యక్షురాలు క్లాడియా షబ్నమ్, చిలీ అధ్యక్షుడు గాబ్రియెల్ బోరిచ్ ప్రభృతులు ఓర్సికి అభినందనలు తెలియచేశారు. ఈ విజయం మొత్తంగా లాటిన్ అమెరికా, కరేబియా ప్రజలదని లూలా ఎక్స్ పోస్టులో పేర్కొన్నారు.

కాంట్రాక్టు ఏఎన్ఎంలను రెగ్యులరైజ్ చేయాలి

- రాత పరీక్షను రద్దు చేయాలి
- త్రిసభ్య కమిటీ చర్చలు జరపాలి: వైద్య, ఆరోగ్య శాఖ ఉద్యోగుల జేఏసీ ఆధ్వర్యంలో ధర్నాలు
- డీఎంహెచ్ఓలకు వినతులు

నవతెలంగాణ-సిటీబ్యూరో



"కాంట్రాక్టు ఏఎన్ఎం (ఎంపీహెచ్‌ఏ (ఎఫ్))లకు రాత పరీక్ష లేకుండా రెగ్యులర్ చేయాలి.. గత ప్రభుత్వంలో వేసిన త్రిసభ్య కమిటీ ఏఎన్ఎంలతో చర్చలు జరపాలి. సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకోవాలి.. కనీస వేతనాలు, చట్టబద్ధ సౌకర్యాలు ఏమీ లేకుండా ఏఎన్ఎంలు 20 ఏండ్లుగా పని చేస్తున్నారు.. వారి కష్టాన్ని గుర్తించకుండా ఇప్పుడు రాత పరీక్ష పెడతామనడం సరైంది కాదు.. వెంటనే వారిని రెగ్యులరైజ్ చేయాలి" అని వైద్య ఆరోగ్య శాఖ ఉద్యోగ సంఘాల పోరాట కమిటీ (జేఏసీ) ఆధ్వర్యంలో రాష్ట్ర వ్యాప్తంగా సోమవారం డీఎంహెచ్ఓ కార్యాలయాల ఎదుట ధర్నాలు చేశారు.

సికింద్రాబాద్ హరిహర కళాభవన్ వద్ద డీఎంహెచ్ఓ కార్యాలయం ఎదుట యూనియన్ ఆధ్వర్యంలో నిరసన తెలిపారు. అనంతరం డీఎంఅండ్‌హెచ్ఓ డాక్టర్ జె.వెంకటికి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా తెలంగాణ యునైటెడ్ మెడికల్ అండ్ హెల్త్ ఎంప్లాయిస్ యూనియన్ హైదరాబాద్ జిల్లా అధ్యక్షులు జె.కుమారస్వామి మాట్లాడారు. వైద్య, ఆరోగ్యశాఖలో 2000 సంవత్సరం నుంచి నేటి వరకు కాంట్రాక్టు పద్ధతిలో పని చేస్తున్న ఏఎన్ఎంలకు రెగ్యులరైజేషన్, కనీస వేతనాలు, ఇతర చట్టబద్ధ సౌకర్యాలు అమలు చేయాలని కోరారు. దశాబ్దాల తరబడి ఆందోళనలు, పోరాటాలు, నిరవధిక సమ్మెలు చేస్తున్నారని, సమ్మెల సందర్భంగా ప్రభుత్వాలు ఇచ్చిన హామీలు అమలు కావడం లేదని అన్నారు. గతంలో సమ్మె సందర్భంగా ఏఎన్ఎంల న్యాయమైన సమస్యల పరిష్కారానికి 2023 సెప్టెంబర్‌లో ప్రభుత్వం ముగ్గురు సభ్యులతో కమిటీని ఏర్పాటు చేసిందని గుర్తు చేశారు. ఈ కమిటీ ఏఎన్ఎంలతో సమావేశం జరిపి వారి సమస్యల పరిష్కారం కోసం సమగ్ర నివేదికను ప్రభుత్వానికి ఇవ్వాలని మెమోలో పేర్కొన్నట్టు తెలిపారు. కానీ కమిటీ ఇప్పటి వరకు సమావేశం కాలేదని, పైగా ఈ కమిటీ రిపోర్టు లేకుండానే ఈ నెల 29న రాత పరీక్ష ఉంటుందని ప్రకటించడం వల్ల ఏఎన్ఎంలు తీవ్ర ఆందోళనలో ఉన్నారని చెప్పారు. వెంటనే ఈ త్రిసభ్య కమిటీ ఏఎన్ఎంలతో సమావేశమై వారి న్యాయమైన సమస్యలను పరిష్కరించాలని కోరారు. ఈ నిరసనలో పి.లక్ష్మీబాయి, కిరన్మయి తదితరులు పాల్గొన్నారు.

డిమాండ్లు ఇలా..

- ఏఎన్ఎంలకు రాత పరీక్ష లేకుండా రెగ్యులర్ చేయాలి.
- సర్వీసు వెయిటేజీ 50 మార్కులు ఇవ్వాలి
- వయో పరిమితిని ఎత్తేయాలి
- సమాన పనికి సమానం వేతనం ఇవ్వాలి
- ఎక్స్‌గ్రేషియా, ఆరోగ్య బీమా సౌకర్యం కల్పించాలి
- జనాభా ప్రాతిపదికన సబ్ సెంటర్లను పెంచాలి

జిల్లాల్లో ధర్నాలు

ములుగు జిల్లా డీఎంహెచ్ఓ కార్యాలయం ఎదుట, మహబూబాబాద్ జిల్లా కలెక్టరేట్ ఎదుట ఏఎన్ఎంలు ధర్నా చేపట్టారు. అనంతరం డీఎంహెచ్ఓలకు గోపాల్‌రావుకు, మహబూబాబాద్ కలెక్టర్‌కు వినతిపత్రాలు అందించారు. ఆదిలాబాద్ కలెక్టరేట్ ఎదుట ధర్నా చేపట్టారు.



సంభాల్..పొలిటికల్ టర్న్

(మొదటిపేజీ తరువాయి)

వాదనను జిల్లా యంత్రాంగం, పోలీసులు, ఫిర్యాదుదారులు తప్పుబట్టారు.

సర్వే గురించి అడిగితే పోలీసులు దూషణలు : అఖిలేశ్

ఒక ప్రణాళిక ప్రకారం, ఉద్దేశపూర్వకంగా యోగి ప్రభుత్వం ఘర్షణలు చెలరేగేలా చేసిందని అఖిలేశ్ యాదవ్ ఆరోపించారు. ఈ విషయంలో యంత్రాంగం సరిగ్గా వ్యవహరించలేదనీ, సరైన నోటీసు లేకుండానే సర్వే జరిపిందని ఆయన అన్నారు. సర్వే గురించి అడిగిన స్థానికులను పోలీసులు దూషించారనీ, ఇది కాస్తా రాళ్ల దాడి, కాల్పులకు దారి తీసిందని చెప్పారు. "ఈ అల్లర్లను ప్రభుత్వం జరిపింది. కోర్టు ఆదేశాల తర్వాత పోలీసులు, యంత్రాంగం సర్వే కోసం జామా మసీదు వద్దకు చేరుకున్నది. 24న ఉదయం రెండో సర్వే ఉంటుందని పోలీసులు ఈనెల 23న చెప్పారు. ఈ అధికారాన్ని వారికి(పోలీసు యంత్రాగానికి) ఎవరు ఇచ్చారు? సర్వే గురించి ప్రజలు వివరణ కోరితే, సర్కిల్ ఇన్‌స్పెక్టర్ వారిని దూషించాడు" అని అఖిలేశ్ యాదవ్ ఆందోళన వ్యక్తం చేశారు.



కుట్రతో నాపై కేసు : ఎంపీ జియాఉర్ రహ్మాన్

తనపై కేసు నమోదు చేసిన విషయంలో ప్రభుత్వాన్ని ఎస్పీ ఎంపీ జియాఉర్ రహ్మాన్ బార్క్ నిందించారు. తాను సంభాల్‌లో లేనప్పటికీ.. పోలీసులు, యంత్రాంగం కుట్రతో తనపై కేసును నమోదు చేశారని తెలిపారు. "నేను అసలు రాష్ట్రంలోనే లేను. ఆలిండియా ముస్లిం పర్సనల్ లా బోర్డు సమావేశానికి హాజరు కావటం కోసం నేను బెంగళూరుకు వెళ్లాను. అయినప్పటికీ, నా మీద కేసు నమోదు చేశారు. ఇది పోలీసు, యంత్రాంగం కుట్ర. అసలు సర్వే ఏ సమయంలో జరుగుతుందో ప్రజలకు తెలియనపుడు, వారు కుట్ర ఎలా పన్నుతారు?" అని ఆయన ప్రశ్నించారు.

'ఇక్కడి పరిస్థితికి జిల్లా యంత్రాంగానిదే బాధ్యత'

సంభాల్‌లో హింసాత్మక పరిస్థితులపై మసీదు మేనేజ్‌మెంట్ స్పందించింది. ఇది జిల్లా యంత్రాంగం కుట్ర అని అడ్వొకేట్ జాఫర్ అలీ అన్నారు. సర్వే కోసం తమకు ఆదివారమే నోటీసు అందిందని ఆయన చెప్పారు. "ఇక్కడి పరిస్థితికి జిల్లా యంత్రాంగానిదే బాధ్యత. సబ్ డివిజనల్ మేజిస్ట్రేటు(ఎస్‌డీఎం) మొండిగా వ్యవహరించారు. వాటర్ ట్యాంకును ఖాళీ చేయించటంతో ప్రజల్లోకి తప్పుడు సంకేతం వెళ్లింది. మసీదులో తవ్వకాలు జరుగుతున్నాయని వారు అనుకున్నారు" అని ఆయన తెలిపారు.

సంభాల్ జామా మసీదు అంశంలో పిటిషనర్, సుప్రీంకోర్టు న్యాయవాది విష్ణు శంకర్ జైన్ మాట్లాడుతూ.. తర్వాతి రోజు సర్వే గురించి తెలియజేస్తూ మసీదుకు 23న నోటీసు అందిందని చెప్పారు. దీనికి సంబంధించిన కాపీని ఆయన సామాజిక మాధ్యమంలో షేర్ చేశారు. షాహీ జామా మసీదుకు ముందస్తు నోటీసు ఇచ్చామని ఇటు పోలీసు అధికారులు, జిల్లా యంత్రాంగం కూడా తెలిపింది.

మేజిస్టీరియల్ విచారణకు యూపీ సర్కారు ఆదేశం

సంభాల్‌లో గుంపును రెచ్చగొట్టింది జియాఉర్ రహ్మాన్, ఎమ్మెల్యే కుమారుడు సోహైల్ ఇక్బాల్ అనీ సంభాల్ ఎస్పీ క్రిష్ణ కుమార్ బిష్ణోయ్ ఆరోపించారు. ఘర్షణల్లో గాయపడిన ఎస్సై దీప్ రాఠీ 800 మందిపై ఫిర్యాదు చేశాడని తెలిపారు. నిందితులుగా జియాఉర్ రహ్మాన్ బార్క్, సోహైల్ ఇక్బాల్‌ల పేర్లు ఉన్నట్టు చెప్పారు. సంభాల్ హింస విషయంలో యూపీ ప్రభుత్వం మేజిస్టీరియల్ విచారణకు ఆదేశించింది. ఆదివారం జరిగిన ఘర్షణల్లో నలుగురు చనిపోగా, పలువురికి గాయాలయ్యాయి. ఇందులో 20 మందికి పైగా పోలీసులు కూడా ఉన్నారు.

సంపాదకీయం

హెచ్చరికలు.. మార్గదర్శనం



మహారాష్ట్ర, జార్ఖండ్ రాష్ట్రాల అసెంబ్లీ ఎన్నికల్లో అధికార కూటములే గెలుపొందాయి. మహారాష్ట్రలో బిజెపి, ఏక్‌నాథ్ షిండేకు చెందిన శివసేన, అజిత్ పవార్‌కు సంబంధించిన ఎన్‌సిపి మహాయుతి ఫ్రంట్ సాధించిన అనూహ్య విజయం ఆశ్చర్యపరుస్తుంది. 288 స్థానాలున్న మహారాష్ట్రలో ప్రభుత్వ ఏర్పాటుకు కావాల్సిన సాధారణ మెజార్టీ 145 స్థానాలు కాగా మహాయుతికి 234 స్థానాలొచ్చాయి. కాంగ్రెస్, ఉద్ధవ్ థాకరేకు చెందిన శివసేన, శరద్ పవార్‌కు సంబంధించిన ఎన్‌సిపి ఫ్రంట్ మహా వికాస్ అఘాడీ (ఎంవిఎ)కి 48 సీట్లే దక్కాయి. అంచనాలకు మించి ఓట్లు, సీట్లు రావడానికి బిజెపి సహజసిద్ధంగా ప్రయోగించిన హిందుత్వ కార్డు, అస్తిత్వ రాజకీయాలు ప్రధాన కారణం. కుల, మత, ప్రాంతీయ భావాలను తనకు అనుకూలంగా మరల్చు కోవడంలో, ఓట్లను సమీకరించడంలో సక్సెస్ అయిందని ఎన్నికల ఫలితాలను చూస్తే అర్థమవుతుంది. మరాఠా కోటాను తానే తెరమీదకు తెచ్చి, నిరసనగా ఆందోళనలు చేస్తున్న తరగతులను సైతం తన వైపు తిప్పుకుంది. ఉచిత పథకాలొద్దని విపక్షాలకు సుద్దులు వల్లించే బిజెపి, అధికారం కోసం పలు సంక్షేమ పథకాలను ప్రకటించింది.

> జార్ఖండ్‌లో బిజెపి కుయుక్తులను జెఎంఎం కూటమి సమర్ధవంతంగా ఎదుర్కొని విజయ తీరాలు చేరింది. మహారాష్ట్రలో మోడీ చరిష్మా పని చేసిందని ఊరేగుతున్న బిజెపికి జార్ఖండ్‌లో అదేమైందో విశదీకరిస్తే బాగుంటుంది. దేశ వ్యాప్తంగా ఉప ఎన్నికలు జరిగిన 46 అసెంబ్లీ స్థానాల్లో అత్యధికంగా అధికార కూటములు, పార్టీలు నెగ్గాయి. మహారాష్ట్రలో దహాను స్థానంలో సీపీఐ(ఎం) జయకేతనం వామపక్ష, ఆదివాసీ హక్కుల, కార్మిక, ప్రజా ఉద్యమాలకు స్ఫూర్తినిస్తుంది. సార్వత్రిక ఎన్నికల్లో స్వంతంగా మెజార్టీ కోల్పోయి కేంద్రంలో సంకీర్ణ సర్కారు నడుపుతున్న బిజెపికి హర్యానా, మహారాష్ట్ర గెలుపులు ఊతమిస్తున్నాయి. మతతత్వ-కార్పొరేట్ విధానాలను మరింత ముందుకు తీసికెళ్లేందుకు బిజెపి ప్రయత్నిస్తుంది. ప్రజలు అప్రమత్తతతో మెలగాలి.

గిరిజన రాష్ట్రం జార్ఖండ్‌లో జెఎంఎం నేతృత్వంలోని కూటమి ఘన విజయం బిజెపికి మింగుడు పడని వ్యవహారం. రాష్ట్రంలో 81 స్థానాలకుగాను జెఎంఎం ఫ్రంట్ 56 సీట్లు గెలుపొందింది. బిజెపి నాయకత్వంలోని ఎన్‌డిఎకి కేవలం 24 సీట్లొచ్చాయి. అవినీతి ఆరోపణల కేసులో జెఎంఎం చీఫ్, ముఖ్యమంత్రి హేమంత్ సోరెన్‌ను కేంద్ర బిజెపి సర్కార్ జైలులో పెట్టించింది. సార్వత్రిక ఎన్నికల సమయంలోనే ఆయనను బయటికి రానీయలేదు. బెయిల్ సైతం రాకుండా అడ్డుకుంది. సుప్రీంకోర్టు ఆదేశాలతో మాత్రమే హేమంత్‌కు బెయిల్ లభించింది. హేమంత్ జైలులో ఉండగా కొన్నాళ్లు సిఎంగా పని చేసిన ఆయన సోదరుడు చెంపయి సోరెన్‌ను బిజెపి తమలో చేర్చుకున్నా, ప్రధాని మోడీ, ఇతర బిజెపి పెద్దలు హేమంత్ అవినీతి పరుడంటూ పెడబొబ్బలు పెట్టినా, మత విద్వేషాలు, ఎస్‌టి, నాన్-ఎస్‌టి విద్వేషాలు రెచ్చగొట్టినా ఆ కుట్రలను పటాపంచలు చేసి జెఎంఎం ఫ్రంట్‌కు ప్రజలు ఘన విజయం కట్టబెట్టారు. హేమంత్‌పై బిజెపి చర్యలన్నీ రాజకీయ కక్షతో కూడుకున్నవని గ్రహించి జెఎంఎం ఫ్రంట్‌కు రెండోసారి పట్టం కట్టి తమ విజ్ఞతను చాటుకున్నారు. హేమంత్ సారథ్యంలోని ప్రభుత్వమే తమ హక్కులను పరిరక్షిస్తుందని ఆదివాసీలు, ఇతరులు సైతం నమ్మారు. జెఎంఎం కూటమి విజయానికి అది ప్రకటించిన, ఇంతకు ముందు అమలు చేసిన సంక్షేమ పథకాలూ కారణమే.

మహారాష్ట్ర, జార్ఖండ్ ఎన్నికల ఫలితాలు పలు హెచ్చరికలతో పాటు మార్గదర్శనమూ కావిస్తున్నాయి. ప్రపంచ ద్రవ్య పెట్టుబడికి, నయా-ఉదారవాద విధానాలకు దేశానికి మహారాష్ట్ర ముఖద్వారం. ఆర్‌ఎస్‌ఎస్ ప్రధాన కార్యాలయం సైతం ఈ రాష్ట్రంలోనే ఉంది. అందుకే మహారాష్ట్ర చేజారి పోకుండా ఎన్నికల ప్రకటనలో జాప్యం సహా అన్ని పాచికలనూ బిజెపి వాడింది. లోక్‌సభ ఎన్నికల్లో అత్యధిక సీట్లు సాధించిన విపక్ష ఎంవిఎ చివరి వరకు అతి విశ్వాసంలోనే ఉంది. సీట్ల సర్దుబాట్లలో అసంతృప్తులు, పార్టీల ఆధిపత్య ధోరణి ఎంవిఎను ఘోరంగా దెబ్బతీసింది.

జార్ఖండ్‌లో బిజెపి కుయుక్తులను జెఎంఎం కూటమి సమర్ధవంతంగా ఎదుర్కొని విజయ తీరాలు చేరింది. మహారాష్ట్రలో మోడీ చరిష్మా పని చేసిందని ఊరేగుతున్న బిజెపికి జార్ఖండ్‌లో అదేమైందో విశదీకరిస్తే బాగుంటుంది. గిరిజన రాష్ట్రమైన జార్ఖండ్‌లో సహజ వనరులను అదానీ, ఇతర కార్పొరేట్లకు ధారాదత్తం చేయాలన్న బిజెపి పన్నాగం పారలేదు. వయనాడ్‌లో ప్రియాంక గెలుపు ఊహించినదే. దేశ వ్యాప్తంగా ఉప ఎన్నికలు జరిగిన 46 అసెంబ్లీ స్థానాల్లో అత్యధికంగా అధికార కూటములు, పార్టీలు నెగ్గాయి. మహారాష్ట్రలో దహాను స్థానంలో సీపీఐ(ఎం) జయకేతనం వామపక్ష, ఆదివాసీ హక్కుల, కార్మిక, ప్రజా ఉద్యమాలకు స్ఫూర్తినిస్తుంది. సార్వత్రిక ఎన్నికల్లో స్వంతంగా మెజార్టీ కోల్పోయి కేంద్రంలో సంకీర్ణ సర్కారు నడుపుతున్న బిజెపికి హర్యానా, మహారాష్ట్ర గెలుపులు ఊతమిస్తున్నాయి. మతతత్వ-కార్పొరేట్ విధానాలను మరింత ముందుకు తీసికెళ్లేందుకు బిజెపి ప్రయత్నిస్తుంది. ప్రజలు అప్రమత్తతతో మెలగాలి.

పెట్టుబడిదారులకు ద్రవ్య బదలాయింపు



ప్రభాత్ పట్నాయక్

ఈ మధ్య ప్రభుత్వాలు పెట్టుబడిదారులకు ధనాన్ని బదలాయించడం మామూలైపోయింది. కార్పొరేట్ పన్నులను తగ్గించడం ద్వారా గాని, నేరుగా కాని ధనాన్ని బదలాయిస్తున్నారు. ఈ విధంగా చేయడం ద్వారా దేశ ఆర్థిక వ్యవస్థకు ఊపు తేవాలని భావిస్తున్నాయి ప్రభుత్వాలు. డొనాల్డ్ ట్రంప్ మొదటిసారి అధ్యక్షుడిగా ఉన్న కాలంలో ఇదే ఉద్దేశ్యంతో కార్పొరేట్ పన్ను తగ్గించాడు. ఇక్కడ మోడీ ప్రభుత్వం కూడా అదే ఉద్దేశ్యంతో భారీగా పన్ను రాయి తీలను కార్పొరేట్లకు కట్టబెడుతోంది. అయితే ఆర్థిక శాస్త్రంలో కనీసపు అవగాహన ఉన్నవారికి కూడా ఈ మాదిరి బదలాయింపుల వలన నయా ఉదారవాద వ్యవస్థలో ఆశించిన దానికి పూర్తి భిన్నంగా ఫలితాలు వస్తాయని తెలుసు.

నయా ఉదారవాద వ్యవస్థలో ద్రవ్యలోటు జీడీపీలో ఒకానొక నిర్ణీత శాతానికి మించకుండా ఉండాలనే నిబంధన వర్తిస్తుంది. ప్రభుత్వాలు సాధారణంగా ఆ పరిమితికి లోబడే నడుచుకుంటాయి. అటువంటప్పుడు పెట్టుబడిదారులకు ద్రవ్యాన్ని బదలాయించడం అంటే ఇంకెక్కడో ప్రభుత్వం తన ఖర్చు తగ్గించుకోవలసి వస్తుంది. మామూలుగా ఇలా ఖర్చు తగ్గించుకోవలసి వచ్చినప్పుడు ఆ వేటు ప్రజా సంక్షేమ పద్దుల మీదే పడు తుంది. లేదా శ్రామిక ప్రజల నుండి అదనంగా పన్నుల రూపంలో రాబట్టవలసి వస్తుంది. పెట్టుబడిదారులకు రూ.100 బద లాయించడానికి కార్మికులకు ఇచ్చే సంక్షేమంలో రూ.100 కోత పెట్టారనుకుందాం. అప్పుడు ఆ మేరకు స్థూల డిమాండ్ తగ్గిపోతుంది. దాని పర్యవసానంగా ఉపాధి, ఉత్పత్తి కూడా తగ్గిపోతాయి. అంటే పెట్టుబడిదారులకు ధనాన్ని బదలాయించడం వలన ఆర్థిక వ్యవస్థ అదనంగా ఊపు అందుకునేది ఏమీ ఉండదు సరికదా, ఉన్న స్థాయి నుంచి ఇంకా ముడుచుకు పోతుంది. కార్మికుల మీద అదనపు పన్నుల భారాన్ని మోపినా ఇదే జరుగుతుంది. ఈ పరిణామం ఏ విధంగా జరుగుతుందో చూద్దాం.

ఈ ఏడాదిలో ఎంత పెట్టుబడులు పెట్టాలన్నది ఇంతకు ముందే తీసుకున్న నిర్ణయాల ఆధారంగా జరుగు తుంది. పరిశ్రమల కోసం పెట్టే పెట్టుబడులు కార్యరూపం ధరించడానికి, ప్రాజెక్టులు పూర్తి అవడానికి ఎక్కువ సమయం పడుతుంది. ప్రభుత్వ రంగంలోనైనా లేక ప్రయివేటు రంగంలోనైనా సరే ఇది వర్తిస్తుంది. ఇప్పుడు ఆ పెట్టు బడులు పెట్టే వేగాన్ని పెంచి ఆర్థిక వ్యవస్థకు అదనపు ఊపు తేవాలనుకుంటే ఈ ఏడాది తీసు కున్న నిర్ణయం అమలు కావడానికి వచ్చే ఏడాది వరకూ సమయం పడుతుంది. ఆ తర్వాతే ఆ ఊపు పెరుగు తుంది. అదనపు పెట్టుబడి పెట్టాలన్న నిర్ణయంతో బాటు ఇప్పుడు ఎంత మోతాదులో పెట్టుబడి పెడుతున్నారో అది కూడా యథాతథంగా అదే స్థాయిలో కొనసాగాలి. అయితే, ఈలోపు ఈ ఏడాదిలో ఉత్పత్తి వినిమయం అయ్యే స్థాయిలో మార్పు వస్తుంది. సాధారణంగా కార్మికులు తమకు లభించే ఆదాయంలో అత్యధిక శాతం వెంటనే ఖర్చు చేసేస్తారు. పెట్టుబడిదారులు అలా కాదు. ఇప్పుడు కార్మికుల సంక్షేమానికి కోతపెట్టో లేక వారి మీద అదనంగా పన్నులు పెంచో ఆ సొమ్మును పెట్టుబడిదారులకు బదలాయిస్తే అప్పుడు వినిమయం స్థాయి తగ్గిపోతుంది.

అంతేకాదు, పెట్టుబడిదారులు వినియోగించే సరుకులలో ఎక్కువ భాగం దిగుమతుల ద్వారా లభించేవే. వారికి అదనంగా ధనం బదలాయిస్తే అప్పుడు దిగుమతులు పెరుగుతాయి. వాటితో పోల్చినప్పుడు ఎగుమతుల నిష్పత్తి తగ్గిపోతుంది. అయితే వాదన కోసం అలా జరగదని, పెట్టుబడిదారులకు అదనంగా ద్రవ్యం బదలాయించినా ఎగుమతి-దిగుమతి నిష్పత్తిలో ఏ మార్పూ ఉండదని అనుకుందాం.

> దేశంలోని వినిమయం 'వి' అన్న అక్షరంతో సూచిద్దాం. అలాగే దేశంలో ఆ ఏడాది పెట్టిన పెట్టుబడిని 'పె' అన్న అక్షరంతోను, ప్రభుత్వ వ్యయాన్ని 'ప్ర' అన్న అక్షరంతోను, ఎగుమతుల విలువను 'ఎ' అన్న అక్షరంతోను, దిగు మతుల విలువను 'ది' అన్న అక్షరంతోను సూచిద్దాం. అప్పుడు దేశంలో మొత్తం స్థూల జాతీయ ఆదాయం ('ఆ' అనే అక్షరంతో సూచిద్దాం) లెక్కించాలంటే వినిమయం+పెట్టుబడి +ప్రభుత్వ వ్యయం+ (ఎగుమతుల విలువ- దిగుమ తుల విలువ) అవుతుంది. దీనినే = వి+పె+ప్ర+ (ఎ-ది) అని సూత్రంగా చెప్పవచ్చు. ఇందులో 'వి' అన్నది (వినిమయం) తగ్గితే అప్పుడు 'ఆ' (స్థూల జాతీయ ఆదాయం) కూడా తగ్గిపోవడం అనివార్యంగా జరుగుతుంది. అది ఉత్పత్తిలో, ఉపాధిలో తగ్గుదల రూపంలో వ్యక్తమవుతుంది.

దేశంలోని వినిమయం 'వి' అన్న అక్షరంతో సూచిద్దాం. అలాగే దేశంలో ఆ ఏడాది పెట్టిన పెట్టుబడిని 'పె' అన్న అక్షరంతోను, ప్రభుత్వ వ్యయాన్ని 'ప్ర' అన్న అక్షరంతోను, ఎగుమతుల విలువను 'ఎ' అన్న అక్షరంతోను, దిగు మతుల విలువను 'ది' అన్న అక్షరంతోను సూచిద్దాం. అప్పుడు దేశంలో మొత్తం స్థూల జాతీయ ఆదాయం ('ఆ' అనే అక్షరంతో సూచిద్దాం) లెక్కించాలంటే వినిమయం+పెట్టుబడి +ప్రభుత్వ వ్యయం+ (ఎగుమతుల విలువ- దిగుమ తుల విలువ) అవుతుంది. దీనినే = వి+పె+ప్ర+ (ఎ-ది) అని సూత్రంగా చెప్పవచ్చు. ఇందులో 'వి' అన్నది (వినిమయం) తగ్గితే అప్పుడు 'ఆ' (స్థూల జాతీయ ఆదాయం) కూడా తగ్గిపోవడం అనివార్యంగా జరుగుతుంది. అది ఉత్పత్తిలో, ఉపాధిలో తగ్గుదల రూపంలో వ్యక్తమవుతుంది.

ఇది జరిగిందంటే ఆర్థిక వ్యవస్థలో ఇప్పుడున్న పరిశ్రమల స్థాపక సామర్థ్యాన్ని వినియోగించే స్థాయి తగ్గిపోతుంది. ఉన్న సామర్థ్యాన్నే పూర్తిగా వినియోగించలేనప్పుడు అదనంగా పెట్టుబడులు పెట్టడానికి కూడా ఎవరూ ముందుకు రారు. ఆ విధంగా ఆర్థిక వ్యవస్థ ఊపందుకోడానికి బదులు ముడుచుకుపోతుంది. అయితే వ్యవహారం ఇక్కడితో ఆగిపోదు. ఆర్థిక వ్యవస్థ ముడుచుకు పోయినప్పుడు దాని ఫలితంగా లాభాలు తగ్గిపోతాయి. అంటే పెట్టు బడిదారులకు అదనంగా ద్రవ్యాన్ని బదిలీ చేయడం కోసం కార్మికుల కొనుగోలు శక్తికి కోత పెట్టడం వలన పెట్టుబడి దారులకు వచ్చే లాభాలు తగ్గిపోతాయి. పెట్టుబడిదారులకు అదనంగా బదలాయించిన ధనం ఎంత ఉంటుందో, దాదాపుగా అదే మోతాదులో వారి లాభాలు తగ్గిపోతాయి.అంటే నికరంగా వారి లాభాల స్థాయిలో ఏ మార్పూ ఉండదు.

మన దేశంలో ఆర్థిక స్థాయిలో అట్టడుగున ఉన్న యాభై శాతం ప్రజానీకం దగ్గర దేశ సంపదలో కేవలం రెండు శాతం మాత్రమే ఉంది. వారు తమ ఆదాయాల్లో పొదుపు చేయగలిగినదంటూ ఏమీ ఉండదు. ఆదాయాన్ని మొత్తం ఖర్చు చేస్తారు. ఆర్థిక వ్యవస్థలో పొదుపు చేసే సంపద అంతా పైస్థాయిలో ఉన్నవారి ద్వారానే జరుగుతుంది. సంపన్నులు-అంటే పెట్టుబడిదారులు వారి ఆదాయాన్ని మొత్తం పొదుపు చేస్తారనుకుందాం. వారి ఆదాయం అంటే వారికి వచ్చిన లాభాల మొత్తమే కదా. ఏ ఆర్థిక వ్యవస్థలోనైనా, మొత్తం దేశీయ పొదుపు లేదా పెట్టుబడిదారుల లాభం ఆ ఏడాది పెట్టిన ప్రయివేటు పెట్టుబడి+ ఆ ఏడాది ద్రవ్య లోటుతో (ఇందులో నుంచి విదేశీ పొదుపును తీసెయ్యాలి) సమానంగా ఉంటుంది.

ఆర్థిక వ్యవస్థలో వృద్ధి లేనప్పుడు ప్రయివేటు పెట్టుబడి పెరగదు. ద్రవ్య లోటును పెంచడానికి వీలులేదు. విదేశీ పొదుపు కూడా ఆర్థిక వృద్ధి లేనప్పుడు పెరగదు. ఇవన్నీ స్థిరంగా ఉన్నప్పుడు పెట్టుబడిదారుల లాభాలు కూడా స్థిరంగానే ఉంటాయి తప్ప పెరగవు. అందుచేత పెట్టుబడిదారులకు బడ్జెట్ ద్వారా చేసే బదలాయింపులు పెట్టుబడి దారుల లాభాలను పెంచవు. ఆర్థిక వ్యవస్థ ఊపు అందుకోవడానికీ తోడ్పడవు. పైగా ఆర్థిక వ్యవస్థ మరింత ముడు చుకు పోవడానికే దారితీస్తాయి. మరి అటువంటప్పుడు ప్రభుత్వం ఎందుకు ఈ బదలాయింపులకు పూనుకుంటోంది? ఇప్పుడు తెలుసుకుందాం.

> మన దేశంలో ఆర్థిక స్థాయిలో అట్టడుగున ఉన్న యాభై శాతం ప్రజానీకం దగ్గర దేశ సంపదలో కేవలం రెండు శాతం మాత్రమే ఉంది. వారు తమ ఆదాయాల్లో పొదుపు చేయగలిగినదంటూ ఏమీ ఉండదు. ఆదాయాన్ని మొత్తం ఖర్చు చేస్తారు. ఆర్థిక వ్యవస్థలో పొదుపు చేసే సంపద అంతా పైస్థాయిలో ఉన్నవారి ద్వారానే జరుగుతుంది. సంపన్నులు-అంటే పెట్టుబడిదారులు వారి ఆదాయాన్ని మొత్తం పొదుపు చేస్తారనుకుందాం. వారి ఆదాయం అంటే వారికి వచ్చిన లాభాల మొత్తమే కదా. ఏ ఆర్థిక వ్యవస్థలోనైనా, మొత్తం దేశీయ పొదుపు లేదా పెట్టుబడిదారుల లాభం ఆ ఏడాది పెట్టిన ప్రయివేటు పెట్టుబడి+ ఆ ఏడాది ద్రవ్య లోటుతో (ఇందులో నుంచి విదేశీ పొదుపును తీసెయ్యాలి) సమానంగా ఉంటుంది.

మొత్తం పెట్టుబడిదారుల లాభాలు ఏమీ మారవు అని తెలుసుకున్నాం. అయితే, ఆ పెట్టుబడిదారుల్లో గుత్త పెట్టుబడిదారులకు అనుకూలంగా లాభాల పంపిణీ జరగడానికే ప్రభుత్వం ఈ బదలాయింపులకు పూనుకుం టోంది. కార్మికుల ఆదాయాలను తగ్గించడం ద్వారా ఈ బదలాయింపులు జరుగుతున్నాయి. దాని వలన కార్మికుల కొనుగోలు శక్తి తగ్గిపోతుంది. ఆ కార్మికులు కొనుగోలు చేసే సరుకుల అమ్మకాలు తగ్గిపోతాయి. వాటిని ఉత్పత్తి చేసేవారిలో ఎక్కువ శాతం చిన్న, మధ్య స్థాయి పెట్టుబడి దారులు ఉంటారు. వారి లాభాలు బాగా తగ్గిపోతాయి. ఇంకోవైపు ప్రభుత్వం చేసే ద్రవ్య బదలాయింపుల్లో ఎక్కువ శాతం గుత్త పెట్టుబడిదారులు. బడా కార్పొరేట్లు దక్కించు కుంటారు. వాటిలో చిన్న మధ్య స్థాయి పెట్టుబడిదారులకు దక్కేది చాలా తక్కువ. అంటే ఈ మొత్తం ప్రక్రియలో చిన్న, మధ్య స్థాయి పెట్టుబడిదారులు దెబ్బ తింటారు. గుత్త పెట్టుబడిదారులు, బడా కార్పొరేట్లు మరింత లాభపడతారు.

ఈ ప్రక్రియనే మార్క్స్ "పెట్టుబడి కేంద్రీకరణ" అని అన్నారు. ఈ విధమైన బదలాయింపుల వలన గుత్త పెట్టుబడిదారులు మరింత బలపడతారే తప్ప దేశ ఆర్థిక వ్యవస్థకు అదనంగా ఏ ఊపూ లభించదు. పెద్దనోట్లు రద్దు చేసినప్పుడు, జీఎస్టీ అమల్లోకి వచ్చినప్పుడు ఆ చర్యల ఫలితంగా చిన్న, మధ్య స్థాయి పెట్టుబడిదారులు బాగా దెబ్బ తిన్నారని ప్రతిపక్షాలు, మీడియాలో ప్రధాన భాగం విమర్శించాయి. ఆ చర్యల పర్యవసానాలను వారు గుర్తించినట్టు ఈ ద్రవ్య బదలాయింపుల పర్యవసానాన్ని గుర్తించడం లేదు.

(స్వేచ్ఛానుసరణ)



యగ్గడి సుందర్ రామ్
9493737981

ప్రజాస్వామ్యం అనేది ప్రజల హక్కులు, స్వేచ్ఛ, సమానత్వం వంటి మౌలిక విలువలపై ఆధారపడి ఉంటుంది. ఈ విలువలను పరిరక్షించడం, ప్రజాస్వామ్య వ్యవస్థను విజయవంతంగా నిర్వహించడం రాజ్యాంగం ప్రధాన బాధ్యత. రాజ్యాంగం అనేది ప్రతి ప్రజాస్వామ్య దేశానికి కేవలం చట్టపరమైన పటకం మాత్రమే కాదు, అది ఆ దేశ ప్రజల సమానత్వ హక్కులు, మౌలిక విలువలను పరిరక్షించే పటిష్టమైన కవచం. ప్రపంచంలోనే అత్యంత పెద్ద ప్రజాస్వామ్య దేశమైన భారతదేశంలో రాజ్యాంగం పాత్ర అసాధారణమైనది. బ్రిటీష్ పాలన నుండి విముక్తి పొందిన అనంతరం, దేశ సమగ్రతను, స్వేచ్ఛను, సమానత్వాన్ని కాపాడుతూ ప్రజాస్వామ్యాన్ని రక్షించడానికి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ నేతృత్వంలో 1950లో రాజ్యాంగం రూపొందించడం జరిగింది. నేటికి 74 ఏండ్లు పూర్తిచేసు కున్న సందర్భాన ఇది ప్రజల హక్కుల రక్షణలో దశలవారిగా మార్గదర్శ కంగా నిలిచింది. అయితే, ప్రపంచంలో ఎక్కడా లేని కులవ్యవస్థ మన దేశంలో వేళ్లూనుకుపోవడం, అంగ్లేయులు ప్రజల మధ్య విభజన రేఖలు సృష్టించి వందల ఏండ్లపాటు పాలించడం దేశంలో అసమానతలు పెరగడానికి కారణమైంది. దీన్ని అధిగమించే ప్రయత్నాలు చేయక పోగా, కులాన్నే తమ అస్త్రంగా వాడుకోవడం ఇప్పుడు పాలక పార్టీలకు సాధారణమైపోయింది. ఇది ప్రజాస్వామ్యాన్నే కాదు, రానురానూ రాజ్యాంగాన్నే ప్రభావితం చేసే స్థాయికి చేరింది.

ప్రజాస్వామ్యానికి మూలస్తంభం

రాజ్యాంగం మన ప్రజాస్వామ్య వ్యవస్థకు మూలస్తంభంగా పనిచేస్తూ, ప్రభుత్వ నిర్మాణానికి, విధివిధానాలకు స్పష్టమైన హద్దులను

రాజ్యాంగం- నేటి సవాళ్లు!





నిర్ణయిస్తుంది. మౌలిక హక్కులు, ఆర్థిక సమానత్వం, సామాజిక న్యాయం వంటి అంశాలను ఇది ప్రజలకు హామీగా ఇస్తుంది. ఇది కేవలం చట్ట పరమైన నియమావళిగా కాకుండా, ప్రజల ఆకాంక్షలను, ఆశయాలను ప్రతిబింబించే ఒక మార్గదర్శిగా కూడా నిలుస్తుంది. భారత రాజ్యాంగం ఐదు ప్రధాన పాయలపై ప్రజాస్వామ్యాన్ని ధృడంగా నిలబెట్టింది 1.మౌలిక హక్కుల రక్షణ: భారత రాజ్యాంగం ప్రతి పౌరుడికి భావ ప్రకటన స్వేచ్ఛ, సమానత్వం, జీవించే హక్కులను హామీగా ఇస్తుంది. ఇవి ప్రజాస్వామ్యానికి బలమైన భద్రతగా నిలుస్తాయి. 2.ప్రభుత్వాల హద్దుల నిర్ణయం: శాసన, కార్యనిర్వాహక, న్యాయశాఖల మధ్య శక్తుల విభజన ద్వారా, అధికారం దుర్వినియోగం కాకుండా సమతుల్యతను కాపాడుతుంది. 3.న్యాయపాలన గరిష్టత: రాజ్యాంగం న్యాయవ్యవస్థకు ప్రజల హక్కులను రక్షించే అత్యున్నత బాధ్యతను అప్పగించింది. 4. ఎన్నికల పారదర్శకత: ఎన్నికల కమిషన్ స్వతంత్రంగా పనిచేయడానికి రాజ్యాంగం గట్టి పునాదులు ఏర్పరచింది, ప్రజాస్వామ్య విధానం నిష్పక్షపాతంగా ఉంటుంది. 5.ఐక్యత, సమన్వయం: భిన్నమైన భాషలు, మతాలు, సంస్కృతులతో కూడిన భారతదేశంలో సమానత్వాన్ని, ఐక్యతను కాపాడటానికి రాజ్యాంగం ప్రాథమికమైన పాత్ర పోషిస్తుంది. భారత రాజ్యాంగం మానవ హక్కులను కేవలం హామీగా ఇవ్వడమే కాదు, వాటిని పటిష్టంగా అమలు చేయడానికి మార్గదర్శకాలను అందించింది. మౌలిక విధాన సూత్రాలు సామాజిక, ఆర్థిక సమానత్వాన్ని పెంపొందించడానికి మార్గం చూపుతాయి. ప్రస్తుతం కూడా రాజ్యాంగం అందించే సంస్కరణలు ప్రజాస్వామ్యాన్ని సజీవంగా ఉంచడంలో కీలకపాత్ర పోషిస్తున్నాయి. న్యాయవ్యవస్థ రాజ్యాంగాన్ని రక్షిస్తూ, ప్రజల ఆకాంక్షలను ప్రతిబింబించేలా పాలన వ్యవస్థను సమతుల్యంగా ఉంచుతుంది.

ఎదుర్కొంటున్న సవాళ్లు

దశాబ్దకాలంగా రాజ్యాంగం అనేక సవాళ్లను ఎదుర్కొంటోంది. పాలకులు అనుసరిస్తున్న విధానాలు, ప్రజల హక్కులను నిర్లక్ష్యం చేయడం, విపక్ష, మైనార్టీ హక్కుల దురలవాట్లు ప్రజాస్వామ్యంపై బలహీన ప్రభావం చూపిస్తున్నాయి. మణిపూర్ వంటి ఉదాహరణలు పాలకుల చేత రాజ్యాంగానికి జరుగుతున్న ముప్పును బహిర్గతపరు స్తున్నాయి. దేశ ప్రజల రక్షణ, సమగ్ర అభివృద్ధి, సంక్షేమం కోసం గతంలో రాజ్యాంగాన్ని సవరణలు చేశారు. అయితే ఇప్పుడు కేంద్రంలో అధికారంలో ఉన్న పాలకులు అందుకు భిన్నంగా వ్యవహరిస్తున్నారు. ఏకంగా రాజ్యాంగాన్నే రద్దు చేసి తమకు అనుకూలంగా ఉండే మనుస్మృతిని తీసుకురావాలని చూస్తున్నారు. ఇది అత్యంత ఆక్షేపణీ యం. ఇప్పటికే ప్రజలకు కల్పించబడిన హక్కులు హరించబడ్డాయి. ఉపా లాంటి చట్టాలు సామాన్యుల గొంతు నొక్కుతున్నాయి. భావ ప్రకటన స్వేచ్ఛలో భాగంగా ప్రశ్నించిన పాపానికి హక్కుల కార్యకర్తల్ని, ఉద్యమ నాయకుల్ని అణచివేస్తూ జైళ్లలో నిర్బంధిస్తున్నాయి. అలాంటిదే ప్రొఫెసర్ సాయిబాబా నిర్బంధం. కేవలం మావోయిస్టులతో సంబంధాలున్నాయనే ఆరోపణలతో తొమ్మిదేండ్లు జైలుపాలు చేసి అతని మరణానికి కారణమైంది కేంద్రం. రాజ్యాంగాన్ని రక్షించాల్సిన వారే భక్షిస్తున్నారనడానికి ఇదో తాజా ఉదాహరణ. పైగా బహిరంగంగా జరుగుతున్న లైంగికదాడులు, హత్యల్ని అరికట్టకపోగా నేటి పాలకులు ప్రోత్సహించడం శోచనీయం. ప్రజల మధ్య సామరస్యాన్ని సృష్టించాల్సిన వారే కుల, మతాల పేరుతో కుట్ర పూరితంగా ప్రజల మధ్య విద్వేషాలు సృష్టిస్తూ రాజ్యాంగ విలువలను కాలరాస్తున్న తీరు దారుణం. అణగారిన వర్గాల వారిని, మైనార్టీలను, ఆదివాసీలను, అన్ని రకాలుగా అణచివేస్తూ రాజ్యాంగ విలువలకు తూట్లు పొడవడం బాధాకరం. ప్రజల చేత ఎన్నుకోబడిన పాలకులు ప్రజా వ్యతిరేక చట్టాలను తీసుకొచ్చి ప్రజలను మరింత అణిచేసే ధోరణిలోనే ముందుకు సాగుతున్నారని చెప్పడానికి ఎన్నో ఉదంతాలు మన కండ్ల ముందే జరుగుతున్నాయి. ఈ నేపథ్యంలో ఇది ప్రజలపైనే కాదు, పూర్తిగా రాజ్యాంగంపై దాడిగా అర్థం చేసుకోవాల్సిన అవసరం ఉన్నది. రాజ్యాంగ పరిరక్షణ ద్వారానే ప్రజాస్వామ్య పరిరక్షణ ఉంటుందన్న సంగతి గమనంలో పెట్టుకోవాలి.అందుకు న్యాయవాదులు, సామాజిక కార్యకర్తలు, మీడియా, పౌర సమాజం నడుం బిగించాలి. రాజ్యాంగ విలువలు సమాధి కాకుండా వాటి పునరుద్ధరణకు నేటి రాజ్యాంగ దినోత్సవాన్ని కర్తవ్యంగా తీసుకుని ముందుకు సాగాల్సిన సమయమిది.

(నేడు భారత రాజ్యాంగ దినోత్సవం)

ఆశాల ఢిల్లీ పోరుబాట



కాసు మాధవి
9492585106

మరోసారి ఆశాలు తమ సమస్యల పరిష్కారం కోసం ఢిల్లీబాట పట్టారు. కేంద్ర ప్రభుత్వ (మోడీ) ప్రజా, ఉద్యోగ, కార్మిక వ్యతిరేక విధానాల వలన ఒకవైపు ఆకాశాన్నంటుతున్న అధిక ధరలు, మరోవైపు చాలీచాలని పారితోషికాలు, అధిక పనిభారం ఆశాలను పట్టి పీడిస్తున్న ప్రధాన సమస్యలు. రిజర్వ్ బ్యాంక్ అంచనాలను మించి పెరుగుతున్న ద్రవ్యోల్బణం వలన ఆశాలు పొట్ట నింపుకోడానికే సరిపోని పారితో షికాలతో నిత్యావసర వస్తువుల అధిక ధరలు, ఇంటి అద్దెలు, పిల్లల చదువులు, అనారోగ్యం ఖర్చుల వంటి కనీస అవసరాలు తీరక పస్తులుండటంతో పాటుగా అప్పుల పాలౌతున్నారు. నిత్యం సమాజానికి ఆరోగ్య సేవలు అందిస్తున్న ఆశాలు ఆరోగ్యం, ఆర్థిక అవసరాలు తీరక దుర్భర బతుకులీడుస్తున్నారు. కనీస వేతనం, సామాజిక భద్రత కోసం పోరుబాట పట్టారు.

భారతదేశ వ్యాప్తంగా సుమారు పది లక్షల మంది, తెలంగాణ రాష్ట్రంలో సుమారు 27 వేల మంది ఆశా వర్కర్లు, ఫెసిలిటేటర్స్ 2005 నుండి నేషనల్ హెల్త్ మిషన్ పథకం కింద పని చేస్తున్నారు. వీరు ముఖ్యంగా మాతా- శిశు మరణాల రేటు తగ్గించడంలో, ప్రభుత్వ సంక్షేమ పథకాలు ప్రజలకు చేరవేయడంలో ఆశాలది కీలకపాత్ర. వీరంతా గత రెండు దశాబ్దాల నుండి నిస్వార్థంతో, అంకితభావంతో భారత ప్రభుత్వా నికి, ప్రజలకు తమ సేవలందిస్తున్నారు. కరోనా సమయంలో తమ ప్రాణాలను, తమ కుటుంబ ప్రాణాలను సైతం ఫణంగా పెట్టి ప్రజలకు సేవలందించారు. ఇందుకుగాను ప్రపంచ ఆరోగ్య సంస్థ వీరిని, వీరి సేవలను గుర్తించి గ్లోబల్ హెల్త్ లీడర్స్‌గా అభివర్ణించింది. కానీ భారత ప్రభుత్వం కనీసం వీరిని కార్మికులుగా కూడా గుర్తించడం లేదు. వీరు చేస్తున్న సేవలను గుర్తించి కనీసం గౌరవ వేతనం కూడా ఇవ్వనటువంటి పరిస్థితి ఉంది. ప్రభుత్వం ఆశాలను స్వచ్ఛంద ఆరోగ్య కార్యకర్తలు అని పేరు పెట్టి వీరి చేత చేపిస్తున్న పనులకు ప్రోత్సాహకంగా పీస్ రేటు నిర్ణయించి పారితోషికం పేరుతో బిచ్చమేసినట్టు విదిలిస్తుంది. సిహెచ్‌సి, పీహెచ్‌సిలలో ఆశాలను పార్ట్ టైం కార్మికులుగా పరిగణిస్తూ కనీసం వీరికి కూర్చోవడానికి కూడా ఏర్పాటు ఉండదు. తాగటానికి మంచినీటి సౌకర్యం ఉండదు. కనీసం వాష్‌రూమ్ సౌకర్యం కూడా ఉండదు. ఆశాలకు నిర్ణీత పనిగంటలు అంటూ ఉండవు. గర్భిణులతో పాటుగా అర్ధరాత్రి, అపరాత్రి అనే తేడాలేకుండా ప్రసవం కోసం దవాఖానాకు వెళ్లి ప్రసవం జరిగే వరకు గర్భిణితో ఉండాల్సి ఉంటుంది.

నలభై రకాల పనులు..అనేక ఇబ్బందులు

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఆశా వర్కర్లకు ప్రతిరోజు వారు చేస్తున్న నలభై రకాల పనులకు అదనంగా అనేక కొత్త పనులు, రకరకాల సర్వేలు చేయిస్తున్నారు. ఎన్సీడీ వంటి అన్నిరకాల సర్వేలు ఆన్‌లైన్‌లో ఎంట్రీ చేయాలి. చాలామంది ఆశాలకు ప్రభుత్వం డిజిటల్ వర్క్‌లో ట్రైయినింగ్ ఇవ్వకుండా ఆన్‌లైన్ పనులు చేయిస్తుంది. భారతదేశంలో అనేక గ్రామాలకు నెట్‌వర్క్ సరిగా అందక ఆశాల ఆన్‌లైన్ పనికి ఆటంకాలు ఏర్పడుతున్నాయి. సర్వర్ డౌన్ ఉండడం వల్ల డేటా ఎంట్రీకి అధిక పని గంటలు వెచ్చించాల్సి వస్తుంది. మొన్న ఈ మధ్య ఫిబ్రవరి నెలలో మధ్యప్రదేశ్ రాష్ట్రంలో డెబ్బయికి పైగా ఆశా వర్కర్లను ఆన్‌లైన్ పనిలో వారికి ఇచ్చిన నిర్ణీత గడువులో డేటా ఎంట్రీ చేయనందున పని నుండి తొలగించారు. ఆశాలు గ్రామీణ స్థాయి గృహాలను సందర్శిస్తూ, ఆన్‌లైన్‌లో అప్‌లోడ్ చేస్తూ ప్రభుత్వం ఆరోగ్య పథకం కోసం డిజిటల్ ఐడిలను రూపొందించడంలో సహాయం అందిస్తున్నారు. అందుకోసం ప్రీపెయిడ్ నెట్ వర్క్ తో కూడిన మొబైల్స్ ఇవ్వాలని ఆశాలు కోరుతున్నారు.



కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఆశా వర్కర్లకు ప్రతిరోజు వారు చేస్తున్న నలభై రకాల పనులకు అదనంగా అనేక కొత్త పనులు, రకరకాల సర్వేలు చేయిస్తున్నారు. ఎన్సీడీ వంటి అన్నిరకాల సర్వేలు ఆన్‌లైన్‌లో ఎంట్రీ చేయాలి. చాలామంది ఆశాలకు ప్రభుత్వం డిజిటల్ వర్క్‌లో ట్రైయినింగ్ ఇవ్వకుండా ఆన్‌లైన్ పనులు చేయిస్తుంది. భారతదేశంలో అనేక గ్రామాలకు నెట్‌వర్క్ సరిగా అందక ఆశాల ఆన్‌లైన్ పనికి ఆటంకాలు ఏర్పడుతున్నాయి. సర్వర్ డౌన్ ఉండడం వల్ల డేటా ఎంట్రీకి అధిక పని గంటలు వెచ్చించాల్సి వస్తుంది. మొన్న ఈ మధ్య ఫిబ్రవరి నెలలో మధ్యప్రదేశ్ రాష్ట్రంలో డెబ్బయికి పైగా ఆశా వర్కర్లను ఆన్‌లైన్ పనిలో వారికి ఇచ్చిన నిర్ణీత గడువులో డేటా ఎంట్రీ చేయనందున పని నుండి తొలగించారు.

సమాజంలో మాతా - శిశు ఆరోగ్య సంరక్షణ పని మహిళల పనిగా మాత్రమే పరిగణింపబడుతుంది. అంతేకాకుండా శ్రామిక మహిళల పని పట్ల ప్రభుత్వ తిరోగమన దృక్పథం వలన పురుషుల ఆదాయమే ప్రధాన ఆదాయంగా, మహిళల ఆదా యం ద్వితీయ ఆదాయంగా పరిగణిస్తూ మహిళల పనికి సరైన విలువ కట్టడం లేదు. ఇది సరైంది కాదు. ఆశా అలాగే ఇతర స్కీమ్ వర్కర్ల కుటుంబాలలో దాదాపు యాభైశాతం మహిళలే వారి కుటుంబానికి ప్రధాన జీవనాధారం. పెరుగుతున్న పనిభారం వలన ఆశాలలో చాలా మంది మానసిక, శారీరక ఒత్తిడికి గురై అనారోగ్యం పాలౌతున్నారు. మాతా - శిశు మరణాలు తగ్గిం చటం తాత్కాలికమైన పనికాదు. ఇది నిరంతరం శాశ్వతంగా కొనసాగుతున్న ప్రక్రియ. ఇది ఆశాలకు జీవనోపాధి కూడా. కాబట్టి దీనిని శాశ్వత ఆరోగ్య కార్యక్రమంగా క్రమబ ద్ధీకరించి, ఆశాలను కార్మి కులుగా గుర్తించి కనీస వేతనం చెల్లించాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

బీజేపీ నేతృత్వంలోని ఎన్డీయే ప్రభుత్వం కేంద్ర బడ్జెట్‌లో ప్రజల సాధారణ ఆరోగ్య సంరక్షణకు, ఎన్‌హెచ్‌ఎంకు బడ్జెట్ కేటాయింపులు తగ్గించింది. అంతేకాకుండా ప్రజారోగ్యాన్ని ప్రయివేటీ కరిస్తున్నది. ఉత్తరప్రదేశ్, మధ్యప్రదేశ్ వంటి అనేక రాష్ట్రాలలో జిల్లాస్థాయి దవాఖానాలను ప్రయివేటీకరించారు. నిత్యావసర ఔషధాల ధరలపై నియంత్రణ లేక అనారోగ్యం బారిన పడిన వ్యాధిగ్రస్తులు సరైన వైద్యమందక అధిక ధరలు వెచ్చించి మందులు కొనలేక ప్రాణాలు కోల్పోతున్న పరిస్థితులు ఏర్పడుతున్నాయి. అనేక పోరాటాల ఫలితంగా కేంద్ర ప్రభుత్వం నెలకు రూ.వెయ్యిగా ఉన్న ఫిక్స్‌డ్ పారితోషికాన్ని 2018లో రూ.2వేలకు పెంచి చెల్లిస్తుంది. ఇది ఎంతమాత్రం సరిపోదు. వివిధ రాష్ట్రాలలో చెల్లిస్తున్న పారితోషికాలు కూడా గతంలో నిర్ణయించినవే. నేడున్న అధిక ధరలను పరిగణనలోకి తీసుకుంటే ఆ పారితోషికాలు రెండింతలు చేయాలి.

రెండు దశాబ్దాలుగా ఆశాల పోరాటం

ఎన్‌హెచ్‌ఎంను శాశ్వత ఆరోగ్య కార్యక్రమంగా గుర్తించాలి. బడ్జెట్ కేటాయించాలి. ఆశాలను కార్మికులుగా క్రమబద్ధీకరించి కనీస వేతనం రూ.26వేలు చెల్లించాలి. ఈఎస్ఐ,పీఎఫ్, గ్రాట్యూటీ, పెన్షన్‌తో సహా అన్ని సామాజిక భద్రత ప్రయోజనాలను కలిపి నెలకు రూ.10వేలు పెన్షన్‌గా చెల్లించాలి. యూనివర్సల్ హెల్త్ కేర్ హక్కు కోసం చట్టాన్ని రూపొందించి ఆరోగ్య రంగానికి జీడీపీలో ఆరుశాతం కేటాయించాలి. నేషనల్ డిజిటల్ హెల్త్ మిషన్‌ను, పబ్లిక్ సెక్టార్ ఎంటర్‌ప్రైజెస్ ప్రయివేటీకరణను ఉపసంహ రించుకోవాలి. నాలుగు లేబర్ కోడ్‌లను ఉపసంహరించు కోవాలి. ఆశా వర్కర్లను కార్మిక చట్ట పరిధిలోకి చేర్చాలి. దేశ వ్యాప్తంగా ఉన్న ఆశాలకు ఒకే విధమైన పని పరిస్థితులు ఉండాలి అనే ప్రధానమైన డిమాండ్ల సాధన కోసం గత రెండు దశాబ్దాల కాలం నుండి ఆశాలు జాతీయ, రాష్ట్ర స్థాయిలో సమరశీల పోరాటాలు చేస్తున్నారు. మధ్యప్రదేశ్‌లో 62 రోజులు, బీహార్‌లో 32 రోజులు సమ్మె చేశారు. హర్యానా, జమ్మూ కాశ్మీర్, తెలంగాణాలో నిరవధిక సమ్మెలు, వివిధ ప్రదర్శనలలో వేలాది మంది ఆశాలు కదిలారు.

ఆశా వర్కర్స్ అండ్ ఫెసిలిటేటర్స్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా (ఎడబ్ల్యూఎఫ్‌ఎఫ్‌ఐ) ఆధ్వర్యంలో 2023 అక్టోబర్‌లో కేంద్ర ప్రభుత్వంపై ఢిల్లీలో అన్ని రాష్ట్రాల ఆశాలు పెద్ద పోరాటం చేశారు. కార్మికుల దీర్ఘకాల పెండింగ్ సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం త్వరలో సమస్యలు పరిష్కారిస్తామని హామి ఇచ్చింది. కానీ ఏడాది గడిచినా హామీలపై ఎలాంటి చర్యలు కనిపించకపోవడంతో మళ్లీ ఢిల్లీకి పోరుబాట పట్టవలసి వస్తుంది. 29 నవంబర్ 2024న ఢిల్లీలో పార్లమెంటు శీతాకాల సమావేశాల సందర్భంగా ఆశా వర్కర్స్ తమ గళాన్ని వినిపించనున్నారు.

(నవంబర్ 29న ఆశాల 'చలో ఢిల్లీ' సందర్భంగా)

పాతబస్తీ అభివృద్ధి సీపీఐ(ఎం) లక్ష్యం

- రూ.10వేల కోట్లు కేటాయించాలి, ఉపాధి కల్పించాలి
- టూరిజం అభివృద్ధి చేయాలి : సీపీఐ(ఎం) హైదరాబాద్ సౌత్ జిల్లా కార్యదర్శి ఎండీ అబ్బాస్
- పార్టీ సౌత్ జిల్లా నూతన కమిటీ ఎన్నిక



నవతెలంగాణ - ధూల్ పేట్

హైదరాబాద్ నగరంలో పాతబస్తీ చారిత్రాత్మకమని, దాని అభివృద్దే సీపీఐ(ఎం) లక్ష్యమని సీపీఐ(ఎం) సౌత్ జిల్లా కార్యదర్శి ఎండీ అబ్బాస్ అన్నారు. పార్టీ సౌత్ జిల్లా 4వ మహాసభ ముగింపు అనంతరం 16 మందితో ఏర్పాటైన నూతన కమిటీ సోమవారం సమావేశమై భవిష్యత్ కర్తవ్యాలపై చర్చించింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పాతబస్తీ అభివృద్ధికి ప్రభుత్వం రూ.10వేల కోట్లు కేటాయించాలని కోరారు. యువతకు ఉపాధి కల్పించాలన్నారు. చార్మినార్, గోల్కొండ, చార్ కమాన్, చౌమహలా ప్యాలెస్, ఫలక్‌నుమా ప్యాలెస్, సాలార్జంగ్ మ్యూజియం వంటి పర్యాటక ప్రాంతాలకు అంతర్గత దారులు సరిగా లేకపోవటంతో పర్యాటకులు, స్థానికులు ఇబ్బందులకు గురవుతున్నారన్నారు. రోడ్లు నిర్మించి రవాణా సౌకర్యం ఏర్పాటు చేయాలన్నారు. ఆస్పత్రుల సదుపాయాలు పెంచి, సౌకర్యాలు కల్పించాలన్నారు. చిన్న, చిన్న గృహ పరిశ్రమల్లో పని చేస్తున్న వారికి పెద్దగా ఆదాయం లేదని, వారిని ఆర్థికంగా ఆదుకోవాలన్నారు. చిరు వ్యాపారులు వ్యాపారం పెంచుకుని ఆర్థికంగా బలపడేలా ప్రభుత్వం తోడ్పాటునందించాలని కోరారు. నాలుగున్నర(4.5) లక్షల మంది అద్దె ఇండ్లలో ఉంటున్నారని, వారికి ఇండ్ల స్థలాలు కేటాయించి ఇండ్లు నిర్మించి ఇవ్వాలని అన్నారు. మూసీ నిర్వాసితుల (రివర్ బెడ్)కు నష్టపరిహారం చెల్లించి, ఇండ్లు నిర్మించి ఇవ్వాలన్నారు. మూసీ బాఫర్ జోన్‌లో ఉన్న వారికి ప్రభుత్వం పక్కనే నిర్మించే బిజినెస్ కాంప్లెక్స్‌లో అవకాశం కల్పించాలన్నారు. ఓల్డ్ సిటీలో మతసామరస్యం నెలకొల్పేలా ప్రజలకు అవగాహన కల్పించాలని కోరారు.

నూతన కమిటీ..

సీపీఐ(ఎం) హైదరాబాద్ సౌత్ జిల్లా నూతన కార్యవర్గం 16 మందితో ఏర్పాటైంది. కార్యదర్శిగా ఎండీ అబ్బాస్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. జిల్లా కార్యదర్శివర్గ సభ్యులుగా ఎం.శ్రావణ కుమార్, పి.నాగేశ్వర్, ఎం.మీనా, ఎల్.కోటయ్య, విఠల్ ఎన్నికయ్యారు.

రోజుకు 140 మంది మహిళల హత్య



న్యూయార్క్ : ఈ భూగోళం మీద మహిళలకు. బాలికలకు అత్యంత ప్రాణాంతకమైన ప్రదేశం ఏదైనా వుందా అంటే అది వారి ఇల్లే అవుతోంది. గతేడాది సగటున రోజుకు 140మంది మహిళలు, బాలికలు వారి భాగస్వాముల లేదా బంధువుల చేతుల్లో మరణించారని ఐక్యరాజ్య సమితికి చెందిన రెండు సంస్థలు సోమవారం పేర్కొన్నాయి. 2023లో దాదాపుగా 51300మంది మహిళల మృతికి వారి భాగస్వాములు లేదా కుటుంబ సభ్యులు కారణమని యుఎన్ వుమెన్, యుఎన్ ఆఫీస్ ఆఫ్ డ్రగ్స్ అండ్ క్రైమ్ తమ నివేదికలో తెలిపాయి. 2022లో ఈ సంఖ్య 48,800 గా వుంది. వాస్తవానికి హత్యల సంఖ్య పెరగడం వల్ల ఈ పెంపు నమోదు కాలేదు. దేశాల నుండి మరింతగా డేటా అందుబాటులోకి రావడం వల్ల పెరిగిందని నివేదిక పేర్కొంది. అంతర్జాతీయంగా మహిళలపై హింస నిర్మూలనా దినోత్సవమైన సోమవారం ఈ నివేదిక వెలువడింది.

అయితే ప్రపంచవ్యాప్తంగా మహిళలు ప్రతి చోటా ఏదో ఒక రూపంలో లైంగిక హింసకు గురవుతూ వున్నారని ఆ రెండు సంస్థలు నొక్కి చెప్పాయి. దీనికి ఏ ప్రాంతమూ మినహాయింపు కాదని పేర్కొన్నాయి. పైపెచ్చు మహిళలకు వారు నివసించే ఇల్లే అత్యంత ప్రమాదకరమైన స్థలంగా మారిందని ఆందోళన వ్యక్తం చేశాయి. ఈ హత్యలు అధికంగా ఆఫ్రికాలో చోటు చేసుకున్నాయి. గతేడాది అమెరికాలో కూడా ఈ రేటు ఎక్కువగానే వుంది. ఆసియా దేశాల్లోనే ఈ సంఖ్య గణనీయంగా తక్కువగా వుంది. ప్రతి లక్షమందిలో 0.8మంది బాధితులు నమోదయ్యారు. యూరప్‌లో ఈ సంఖ్య 0.6గా వుంది.

ఇందుకు పూర్తి విరుద్ధంగా ఇళ్లకు వెలుపల, కుటుంబాలకు బయటనే పురుషుల హత్యలు చోటు చేసుకుంటున్నాయని నివేదిక పేర్కొంది. 2023లో జరిగిన హత్యల్లో 80శాతం మంది పురుషులు కాగా 20శాతం మంది మహిళలు. అయితే కుటుంబాల పరిధిలో ప్రాణాంతకమైన హింస ప్రధానంగా మహిళలపైనే జరుగుతోంది. ఈ హత్యలను నివారించేందుకు ప్రభుత్వాలు ఎంతగానో కృషి చేస్తున్నప్పటికీ హత్యలు ఇంకా ఆందోళనకర స్థాయిలోనే కొనసాగుతున్నాయని నివేదిక పేర్కొంది. తరచుగా ఈ హత్యలు ఈ లింగ ఆధారిత హింసకు పరాకాష్టగా వుంటాయని, వీటిని సకాలంలో, సమర్ధవంతమైన రీతిలో జోక్యం చేసుకోవడం ద్వారా నివారించవచ్చని ఆ నివేదికలో ఐక్యరాజ్య సమితి సంస్థలు పేర్కొన్నాయి.

పట్నం నరేందర్‌రెడ్డి పిటిషన్‌పై తీర్పు రిజర్వ్

- ఒకే ఘటనపై వేర్వేరు కేసుల నమోదుపై సవాల్

నవతెలంగాణ-కొడంగల్

కొడంగల్ మాజీ ఎమ్మెల్యే పట్నం నరేందర్‌రెడ్డి హైకోర్టులో దాఖలు చేసిన పిటిషన్‌పై సోమవారం విచారణ జరిగింది. వికారాబాద్ జిల్లా దుద్యాల మండలం లగచర్లలో అధికారులపై దాడి ఘటనలో బోంరాస్‌పేట్ పోలీసులు మూడు ఎఫ్ఐఆర్‌లు నమోదు చేశారు. ఒకే ఘటనపై వేర్వేరు కేసులు నమోదు చేయడాన్ని పట్నం నరేందర్‌రెడ్డి ఉన్నత న్యాయస్థానంలో సవాల్ చేశారు. ఈ నేపథ్యంలో వాదనల సందర్భంగా ఒకే సంఘటనపై వేర్వేరు కేసులు నమోదు చేయొద్దన్న సుప్రీంకోర్టు తీర్పులను పిటిషనర్ తరపు న్యాయవాది ప్రస్తావించారు. కేసులకు సంబంధించిన వివరాలను ఏఏజీ రజనీకాంత్ కోర్టుకు తెలిపారు. దాడి ఆధారంగా పోలీసులు వేర్వేరు కేసులు నమోదు చేశారని చెప్పారు. ఇరువైపుల వాదనలు ముగియడంతో హైకోర్టు తీర్పును రిజర్వ్ చేసింది.

సిద్ధేశ్వర కాటన్ మిల్లులో షార్ట్‌సర్క్యూట్

- రెండు వేల క్వింటాళ్ల పత్తి దగ్ధం



నవతెలంగాణ-ఆత్మకూరు(ఎం)

యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూర్ (ఎం) మండల కేంద్రంలోని సిద్దేశ్వర కాటన్ మిల్లులో సోమవారం షార్ట్ సర్క్యూట్ అవ్వడంతో 2వేల క్వింటాళ్ల పత్తి దగ్ధమైంది. ఇందుకు సంబంధించి పత్తి మిల్లు సిబ్బంది తెలిపిన ప్రకారం.. మిల్లులో ఈనెల 4న సీసీఐ ఆధ్వర్యంలో పత్తి కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు. ఈ క్రమంలో రైతుల నుంచి పత్తిని కొనుగోలు చేస్తున్న సమయంలోనే విద్యుత్ షార్ట్ సర్క్యూట్ అయింది. పక్కనే నిల్వ ఉన్న పత్తిపై నిప్పు రవ్వలు పడి మంటలు వ్యాపించాయి. వెంటనే ఫైర్ సిబ్బందికి సమాచారం ఇచ్చారు. భువనగిరి నుంచి ఫైర్ ఇంజిన్ వచ్చి మంటలను ఆర్పేసింది. ఎస్ఐ కృష్ణయ్య, తహసీల్దార్ రవికుమార్‌తో పాటు రెవెన్యూ సిబ్బంది ప్రమాదస్థలాన్ని సందర్శించి పరిశీలించారు. ఇప్పటివరకు 25వేల క్వింటాళ్ల పత్తిని కొనుగోలు చేయగా, సుమారు 2 వేల క్వింటాళ్ల పత్తి దగ్ధమైంది.

చేనేత పరిశ్రమను భ్రష్టుపట్టించిన కేంద్రం

- రాష్ట్రంలో పనుల్లేక దుర్భరజీవితాలు అనుభవిస్తున్న కార్మికులు
- చేనేత కార్మికులను కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఆదుకోవాలి
- సంక్షేమ బోర్డుకు రాష్ట్ర ప్రభుత్వం రూ.వెయ్యి కోట్లు కేటాయించాలి : తెలంగాణ చేనేత కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షులు వనం శాంతి కుమార్



నవతెలంగాణ-చేర్యాల

కేంద్రంలో మూడోసారి అధికారంలోకొచ్చిన బీజేపీ ప్రభుత్వం వస్త్ర పరిశ్రమను ఏమాత్రం పట్టించుకోకుండా చేనేత పరిశ్రమను, చేనేత సహకార సంఘాలకు మనుగడ లేకుండా కార్పొరేటీకరణ పేరుతో మొత్తం భ్రష్టు పట్టించిందని తెలంగాణ చేనేత కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షులు వనం శాంతికుమార్ విమర్శించారు. తెలంగాణ చేనేత కార్మిక సంఘం ఆధ్వర్యంలో చేపట్టిన 'చేనేత పడుగు పేకల' ఆత్మీయ కలయిక పేరుతో రాష్ట్రవ్యాప్తంగా చేనేత కార్మికులను కలిసి సమస్యలను అడిగి తెలుసుకుంటున్నారు. ఈ సందర్భంగా సోమవారం సిద్దిపేట జిల్లా చేర్యాల మండల కేంద్రంలో చేనేత సహకార సంఘం కార్మికులను కలిసి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఆయన విలేకరులతో మాట్లాడుతూ.. నేడు నేతన్నలు పని లేక దుర్భర జీవితాలను గడుపుతున్నారని, ఆర్థిక ఇబ్బందులతో ఆత్మహత్యలు చేసుకునే దుస్థితి తెలంగాణలో దాపురించిందని ఆవేదన వ్యక్తం చేశారు. నేడు చేనేత కార్మిక సహకార సంఘాలు పూర్తిగా దివాళా తీశాయని, మగ్గాలపై నేస్తున్న కార్మికులకు నూలు అందించడంలోనూ జాప్యం జరుగుతున్నదని తెలిపారు. పెరుగుతున్న నిత్యావసర వస్తువుల ధరలకు అనుగుణంగా కూలి పెంచాలని డిమాండ్ చేశారు. అతి తక్కువ కూలి రేటు రూ. 36 చొప్పున ఇవ్వడంతో తమ కుటుంబాలను పోషించుకోలేని పరిస్థితుల్లో కార్మికులు ఉన్నారని అన్నారు.

కార్మికులకు కనీస వేతనాలు అమలు కాకపోవడం, చేతినిండా పని దొరకకపోవడం, కూలి గిట్టుబాటు కాకపోవడం వల్ల నేత పనికి నేటి యువతరం దూరంగా ఉంటున్నదని అన్నారు. ప్రభుత్వాల ప్రోత్సాహకం ఏమాత్రం అందకపోవడం వల్ల చేనేత పరిశ్రమ మూతపడే ప్రమాదం ఉన్నదని ఆవేదన వ్యక్తం చేశారు. సంప్రదాయంగా వస్తున్న చేనేత పరిశ్రమను కాపాడుకోవాల్సిన బాధ్యత, చేనేత సహకార సంఘాలకు చేయూతనివ్వాల్సిన బాధ్యత కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలపై ఉందన్నారు. కేంద్ర ప్రభుత్వం చేనేత వస్త్రాలు, నూలుపై జీఎస్టీని విధించడం, నేత కార్మికుల సంక్షేమ బోర్డుకు నిధులు కేటాయించకపోవడం దారుణమన్నారు. వెంటనే చేనేత పరిశ్రమ కార్మికుల ఉపాధి సంక్షేమ అభివృద్ధి బోర్డును ఏర్పాటు చేయాలని, సంక్షేమ బోర్డుకు రూ.వెయ్యి కోట్ల బడ్జెట్ కేటాయించాలని, ప్రతి చేనేత కార్మికునికి రూ.5 లక్షల పెట్టుబడి సహాయం అందించాలని డిమాండ్ చేశారు. త్రిఫ్ట్ ఫండు పథకాన్ని తిరిగి కొనసాగించాలని, నూలు, రంగుల సబ్సిడీ పథకం నగదు బదిలీ కొనసాగించాలని కోరారు. ఇల్లు లేని చేనేత కార్మికులకు హౌస్ కమ్ వర్క్ షెడ్ పథకాన్ని పునరుద్ధరించాలని, ఆరోగ్య బీమా పథకాన్ని ప్రవేశపెట్టాలని, చేనేత రుణాలు మాఫీ చేయాలని అన్నారు. చేనేత సహకార సంఘాల్లో నిల్వ ఉన్న చేనేత వస్త్రాలను టెస్కో ద్వారా కొనుగోలు చేసి నిధులను విడుదల చేయాలని, చేనేత సహకార సంఘాలకు, టెస్కోకు ఎన్నికలు నిర్వహించాలని డిమాండ్ చేశారు. ఈ సమస్యల పరిష్కారానికి చేనేత కార్మికులు ఏకమై పోరాటాలకు సంసిద్ధం కావాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో తెలంగాణ చేనేత కార్మిక సంఘం మాజీ అధ్యక్షులు బడుగు శంకరయ్య, రాష్ట్ర కార్యదర్శి ముష్యం నరహరి, వ్యవసాయ కార్మిక సంఘం సిద్దిపేట జిల్లా అధ్యక్షులు కొంగరి వెంకట మావో, పాము బాల నర్సయ్య , వెంకటేశం, చక్రపాణి, రామచంద్రం, యాదగిరి, గంధాల బాలు, నర్సింహులు తదితరులు పాల్గొన్నారు.

జర్నలిస్టుల ఇండ్లస్థలాలపై సుప్రీం తీర్పు బాధాకరం

రాష్ట్ర ప్రభుత్వం వెంటనే స్పందించాలి : టీడబ్ల్యూజేఎఫ్ డిమాండ్

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

జర్నలిస్టుల హౌసింగ్ సొసైటీలకు జీహెచ్ఎంసీ పరిధిలో ప్రభుత్వం ఇచ్చిన భూముల కేటాయింపులను రద్దు చేయాలని సుప్రీం కోర్టు తీర్పు ఇవ్వడం బాధాకరమని తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్ (టీడబ్ల్యూజేఎఫ్) రాష్ట్ర అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు మామిడి సోమయ్య, బి. బసవపున్నయ్య తెలిపారు. జర్నలిస్టులకు ప్రభుత్వం ఇండ్ల స్థలాలిచ్చే విషయంలో సుప్రీంకోర్టు మానవీయ కోణంలో ఆలోచించి తీర్పు ఇస్తే బాగుండేదని సోమవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ప్రభుత్వాల వైఫల్యం, నిర్లక్ష్యం, తప్పుడు విధానాల కారణంగానే ఇలాంటి పరిణామాలు ఎదురవుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. సుప్రీం కోర్టు తీర్పు జర్నలిస్టులకు మూలిగే నక్కపై తాటికాయ పడ్డట్టుగా ఉందని వివరించారు. జర్నలిస్టులు అసంతృప్తి, ఆవేదనకు లోనవుతున్నారని తెలిపారు. జర్నలిస్టులు సమన్వయంతో కమిటీ ఏర్పాటు చేసుకోవడం ద్వారా ఐక్యతను ప్రదర్శించి అందరికీ న్యాయం జరిగేలా ప్రయత్నం చేయాలని సూచించారు. గతంలో ఇండ్ల స్థలాలు పొందిన వారికే కాకుండా, ఏండ్ల తరబడి స్థలాలు రాని వారికి వచ్చే విధంగా కమిటీ ప్రయత్నం చేయాలని కోరారు. రాష్ట్ర ప్రభుత్వం కూడా వెంటనే న్యాయ నిపుణులను సంప్రదించి భవిష్యత్తులో న్యాయపరమైన అడ్డంకులు రాకుండా అర్హులైన జర్నలిస్టులందరికీ ఇండ్ల స్థలాలను కేటాయించాలని వారు సూచించారు.

జాక్టో ఉపాధ్యాయ ఎమ్మెల్సీ అభ్యర్థిగా పూల రవీందర్

- పలు ఉపాధ్యాయ, అధ్యాపక సంఘాల మద్దతు



నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

ఉపాధ్యాయ సంఘాల సంయుక్త కార్యాచరణ సమితి (జాక్టో) తరఫున వరంగల్, నల్లగొండ, ఖమ్మం ఉమ్మడి జిల్లాల ఉపాధ్యాయ నియోజకవర్గం ఎమ్మెల్సీ అభ్యర్థిగా మాజీ ఎమ్మెల్సీ పూల రవీందర్ పోటీ చేస్తున్నారు. సోమవారం హైదరాబాద్‌లో జాక్టో సమావేశాన్ని నిర్వహించారు. అనంతరం ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో జాక్టో చైర్మెన్ జి సదానందంగౌడ్, సెక్రెటరీ జనరల్ కె కృష్ణుడు మాట్లాడుతూ జాక్టో అభ్యర్థిగా మాజీ ఎమ్మెల్సీ పూల రవీందర్ బరిలో నిలుస్తున్నారని ప్రకటించారు. ఆయనకు పలు ఉపాధ్యాయ, అధ్యాపక సంఘాలు మద్దతునిస్తున్నాయని చెప్పారు. పూల రవీందర్ మాట్లాడుతూ ఉపాధ్యాయ సంఘాల విజ్ఞప్తి మేరకు పోటీ చేస్తున్నానని అన్నారు. సీపీఎస్ రద్దు కోసం పోరాడతానని చెప్పారు. ఈ కార్యక్రమంలో ఎస్టీయూటీఎస్ రాష్ట్ర అధ్యక్షులు ఎం పర్వత్‌రెడ్డి, పీఆర్టీయూ తెలంగాణ రాష్ట్ర అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు ఎం చెన్నయ్య, ఎండీ అబ్దుల్లా, టీపీటీయూ రాష్ట్ర అధ్యక్షులు రాధాకృష్ణ, చంద్రశేఖర్, వ్యవస్థాపక అధ్యక్షులు వేణుగోపాలస్వామి, బీసీటీయూ అధ్యక్షులు శ్రీనివాస్, (పీఆర్టీయూ తెలంగాణ), రాధాకృష్ణ (టీపీటీయూ), టీజీసీటీఏ అధ్యక్షులు బ్రిజేష్, నాయకులు రమేష్ తదితరులు పాల్గొన్నారు.

సెక్యులరిజం, సోషలిజం రాజ్యాంగంలో అంతర్భాగం

(మొదటిపేజీ తరువాయి)

లౌకిక ధర్మాన్ని ప్రతిబింబిస్తాయని స్పష్టం చేసింది. రాజ్యాంగ ప్రవేశికలోని 'సోషలిస్ట్', 'లౌకిక' పదాలు రాజ్యాంగంలో అంతర్భాగమని, వాటిని పాశ్చాత్య దృక్పథంతో చూడాల్సిన అవసరం లేదని సుప్రీంకోర్టు పేర్కొంది. రాజ్యాంగ పీఠిక నుంచి సెక్యులరిజం, సోషలిజం అనే పదాలను తొలగించాలంటూ దాఖలైన పిటిషన్లను సుప్రీం తోసిపుచ్చింది. 1976లో 42వ రాజ్యాంగ సవరణతో సెక్యులరిజం, సోషలిజం వంటి పదాలను జోడించారు. బీజేపీ మాజీ ఎంపీ సుబ్రమణ్య స్వామి, న్యాయవాది విష్ణుశంకర్ జైన్, బలరాం సింగ్, అశ్విని కుమార్ ఉపాధ్యాయ్ దాఖలు చేసిన పిటిషన్లపై సుప్రీంకోర్టు గతవారం వాదనలు విని తీర్పును రిజర్వ్ చేసిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో సోమవారం సీజేఐ జస్టిస్ సంజీవ్ ఖన్నా, జస్టిస్ పివి సంజయ్ కుమార్‌లతో కూడిన ధర్మాసనం తీర్పునిచ్చింది. ఈ పిటిషన్‌ను తిరస్కరించిన ధర్మాసనం 'పిటిషన్‌ను వివరంగా విచారించా ల్సిన అవసరం లేదు' అని స్పష్టం చేసింది. 1976లో రాజ్యాంగ సవరణతో సెక్యులరిజం, సోషలిజం తదితర పదాలను చేర్చారని, ఇక 1949లో ఆమోదించిన రాజ్యాంగానికి ఎలాంటి తేడా లేదని సీజేఐ జస్టిస్ సంజీవ్ ఖన్నా పేర్కొన్నారు.

సోషలిస్ట్, సెక్యులర్ అనే పదాలకు వివరణలు ఉన్నాయని, వాటిని వేర్వేరుగా అన్వయించ కూడదని ధర్మాసనం అభిప్రాయపడింది. సోషలిజం అంటే అందరికీ సమాన అవకాశాలు ఉండాలని, సమానత్వం అనే అంశాన్ని ప్రతిబింబిస్తుందని తెలిపింది. దాన్ని మరో రకంగా చూడొద్దని స్పష్టం చేసింది. దేశం సోషలిస్టు సంక్షేమ రాజ్యాంగా ఉండటానికి ఉద్దేశించిందని స్పష్టం చేసింది. భారత రాజ్యాంగ మౌలిక స్వరూపంలో 'సెక్యులరిజం' అనేది అంతర్భాగమని సీజేఐ జస్టిస్ సంజీవ్ ఖన్నా స్పష్టం చేశారు. రాజ్యాంగంలోని ప్రాథమిక హక్కులకు సంబంధించిన ఆర్టికల్ 14, 15, 16లో కూడా చూడొచ్చని పేర్కొన్నారు. ఇది మతపరమైన ప్రాతిపదికన పౌరుల పట్ల వివక్షను నిషేధిస్తుందని, అన్ని మతాలను సమానంగా చూస్తుందని తెలిపింది. ఇదే రాజ్యాంగంలోని ఆర్టికల్స్ 25, 26, 29, 30, 44 సారాంశంలో కూడా కనిపిస్తుందని తెలిపారు. సోషలిజం, లౌకికవాదం మన రాజ్యాంగ ప్రాథమిక లక్షణమని స్పష్టం చేసింది. 1976 కంటే ముందు పీఠికలో సెక్యులర్ పదం లేనప్పటికీ, లౌకికవాదం తప్పనిసరిగా దేశం నిబద్ధతను సూచిస్తుందని పేర్కొంది. 1994 నాటి ఎస్ఆర్ బొమ్మై కేసులోనూ, కేశవానంద భారతి కేసులోనూ ఇదే చెప్పినట్లు సుప్రీంకోర్టు గుర్తు చేసింది. రాజ్యాంగంలోని ఆర్టికల్ 368 రాజ్యాంగాన్ని సవరించే అధికారాన్ని పార్లమెంట్ ఇస్తుందని, అయితే అది సవాల్ చేయలేమని స్పష్టం చేసింది.

లోక్‌సభ స్పీకర్ కుమార్తె రిసెప్షన్‌కు సీఎం రేవంత్‌రెడ్డి

- నూతన వధూవరులకు శుభాకాంక్షలు



నవతెలంగాణ-హైదరాబాద్

ఢిల్లీలో సోమవారం రాత్రి జరిగిన లోకసభ స్పీకర్ ఓం బిర్లా కుమార్తె రిసెప్షన్‌కు సీఎం రేవంత్‌రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా నూతన వధూవరులు అంజలి, అనీష్‌ను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సీఎంతో పాటు శాసన సభ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్, రాష్ట్ర మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, భువనగిరి ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి పాల్గొన్నారు

ఆర్టీసీ కార్మికుల సమస్యలు పరిష్కరించండి

- సీఎం సహా పలువురికి మెజారిటీ సంఘాల జేఏసీ వినతిపత్రాలు



నవతెలంగాణ-హైదరాబాద్‌బ్యూరో

సుదీర్ఘకాలంగా పెండింగ్‌లో ఉన్న ఆర్టీసీ కార్మికుల సమస్యలు పరిష్కరించాలని మెజారిటీ ఆర్టీసీ సంఘాల జేఏసీ డిమాండ్ చేసింది. ఈ మేరకు సోమవారం జేఏసీ చైర్మెన్ అశ్వత్థామరెడ్డి నేతృత్వంలో ముఖ్యమంత్రి, రవాణాశాఖ మంత్రి కార్యాలయాలు, టీజీఎస్ఆర్టీసీ మేనేజింగ్ డైరెక్టర్ కార్యాలయాల్లో వినతిపత్రాలు సమర్పించారు. డిసెంబర్ మొదటివారంలోపు ప్రభుత్వంలో ఆర్టీసీ విలీనం, యూనియన్ల పునరుద్ధరణ సహా ఇతర సమస్యలన్నింటినీ పరిష్కరించాలని కోరారు. లేనిపక్షంలో డిసెంబర్ 9 తర్వాత ప్రత్యక్ష పోరాటంలోకి దిగుతామని హెచ్చరించారు. కార్యక్రమంలో జేఏసీ కన్వీనర్ మర్రి నరేందర్, కో కన్వీనర్లు కులకర్ణి, పున్న హరికిషన్ తదితరులు పాల్గొన్నారు.

60 ఏండ్ల రావిచెట్టును తరలించిన ద.మ.రైల్వే





నవతెలంగాణ-హైదరాబాద్‌బ్యూరో

దక్షిణ మధ్య రైల్వే ప్రధాన కార్యాలయమైన రైల్ నిలయం ప్రాంగణంలో 60 ఏండ్లు పైబడిన రావి చెట్టును సురక్షితంగా మరోచోటికి తరలించారు. 40 అడుగుల ఎత్తు, మూడు మీటర్ల చుట్టుకొలతతో ఉన్న ఈ రావిచెట్టు వేర్లకు ఎలాంటి నష్టం వాటిల్లకుండా ప్రకృతి నిపుణులు ఏ చంద్రమౌళి నేతృత్వంలో ఈ చెట్టును అక్కడి నుంచి తొలగించారు. చెట్టు స్థలమార్పిడిలో భాగంగా కొమ్మలను నరికివేసే ముందు, తర్వాత నూనెతో కూడిన 50 కిలోల వేప పిండి కేక్‌ను ఉపయోగించారు. అలాగే 200 లీటర్ల నీటిలో కరిగించిన 2 లీటర్ల హ్యూమిక్ యాసిడ్‌ను చల్లి, 180 కిలోల సహజ ఎరువును చెట్టును తిరిగి నాటిన స్థలంలో ఉపయోగించారు. కొత్త చెట్టు రెమ్మలు 3 నుంచి 6 నెలల్లో పెరుగుతాయని తెలిపారు.

ఐకేపీ వీఓఏలకు గ్రామ సంఘాల నుంచి వేతనం రూ.3 వేలివ్వాలి

- స్త్రీనిధి ఇన్సెంటీవ్‌ను గ్రామ సంఘాలకు చెల్లించాలి : సెర్ప్ సీఈఓ దివ్యకు ఐకేపీ వీఓఏ యూనియన్(సీఐటీయూ) వినతి



నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

ఐకేపీ వీఓఏలకు గ్రామ సంఘాల నుంచి రావాల్సిన రూ.3 వేలు వేతనం ఇప్పించాలనీ, బకాయిలో ఉన్న స్త్రీనిధి ఇన్సెంటీవ్‌ను వెంటనే గ్రామ సంఘాలకు చెల్లించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని తెలంగాణ ఐకేపీ వీఓఏల యూనియన్(సీఐటీయూ అనుబంధం) రాష్ట్ర అధ్యక్షులు కె.రాజ్‌కుమార్, ప్రధాన కార్యదర్శి ఎస్వీ.రమ, ఉపాధ్యక్షులు ఎం.నగేశ్ డిమాండ్ చేశారు. సోమవారం హైదరాబాద్‌లో ఈ మేరకు సెర్ప్ సీఈఓ దివ్యకు వారు వినతిపత్రాన్ని అందజేశారు. గ్రామసంఘం గ్రేడింగ్‌తో సంబంధం లేకుండా ప్రతినెలా వేతనాలను వీఓఏల వ్యక్తిగత ఖాతాల్లో జమ చేయాలని కోరారు. అర్హులైన వీఓఏలకు సీసీలుగా పదోన్నతి కల్పించాలని విన్నవించారు. ప్రతి గ్రామ సంఘానికీ ట్యాబ్, నెట్ సౌకర్యం కల్పించాలని కోరారు. మూడు నెలలకు ఒక్కసారి వీఓఏలను రెన్యూవల్ చేసే పద్ధతిని తీసేయాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం హామీ ప్రకారం రూ.20 వేల వేతనమివ్వాలని కోరారు. రూ. 20 లక్షల సాధారణ బీమా, ఆరోగ్య బీమా సౌకర్యం కల్పించాలని డిమాండ్ చేశారు. వారిని సెర్ప్ ఉద్యోగులుగా గుర్తించాలన్నారు. రాష్ట్రవ్యాప్తంగా ఐకేపీ వీఓఏలకు ఒకే రకమైన యూనిఫాం ఇవ్వాలని కోరారు. ఎస్‌హెచ్‌జి, వీఓ లైవ్ మీటింగ్స్ రద్దు చేయాలని డిమాండ్ చేశారు. దీనిపై సీఈఓ దివ్య సానుకూలంగా స్పందిస్తూ ఆదాయమున్న గ్రామ సంఘాల నుంచి వీఓఏలు రూ.3 వేలు తీసుకోవాలని గతంలోనే జీఓ ఇచ్చామనీ, ఇప్పుడు అమలు చేయాలని జిల్లా పీడీలకు డైరెక్షన్ ఇస్తామని చెప్పారు. వారికి యూనిఫామ్ కూడా ఇస్తామనీ, బకాయిలో ఉన్న స్త్రీ నిధి ఇన్సెంటీవ్ డిసెంబర్ మొదటి వారంలో క్లియర్ చేస్తామని హామీనిచ్చారు.

అదానీ వంద కోట్ల విరాళం తిరస్కరణ

(మొదటిపేజీ తరువాయి)

ఉన్న కేంద్ర మంత్రులను కూడా కలుస్తానని వివరించారు.

బీజేపీని తిరస్కరించారు...

ఇటీవల జరిగిన ఎన్నికల్లో ఆయా రాష్ట్రాల్లోని ప్రజలు బీజేపీని తిరస్కరించారని రేవంత్ విశ్లేషించారు. మహారాష్ట్రలోని నాందేడ్ లోక్‌సభ ఎలక్షన్‌లో కాంగ్రెస్ గెలిచిందని గుర్తు చేశారు. కేరళలోని వాయనాడ్‌లో ప్రియాంకా గాంధీకి, రాహుల్ గాంధీ కంటే ఎక్కువ మెజారిటీ వచ్చిందని తెలిపారు. ఈ రకంగా చూస్తే రాష్ట్రాల అసెంబ్లీలకు ఒక రకంగా, లోక్‌సభకు మరో రకంగా ఓటర్లు తీర్పునిచ్చారని అన్నారు. అయినా బీజేపీ నేతలు ఎందుకు సంబరాలు చేసుకుంటున్నారో అర్థం కావటం లేదని ఎద్దేవా చేశారు. బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, తనపై చేస్తున్న వ్యాఖ్యల గురించి స్పందించిన సీఎం... 'ఆయనో సైకోరామ్, ఆయన గురించి ఎక్కువగా మాట్లాడదలుచుకోలేదు...' అని విమర్శించారు.

ఎలక్ట్రానిక్ రంగంలో రూ.250 కోట్ల పెట్టుబడులు

- 1,000 మందికి ఉద్యోగాలు : ఐటీ పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

ఎలక్ట్రానిక్ వినిమయ వస్తువులు, విడిభాగాలు తయారు చేసే అంబర్, రెసోజెట్ భాగస్వామ్య సంస్థ రాష్ట్రంలో రూ.250 కోట్ల పెట్టుబడులతో ఉత్పాదన ప్లాంట్లు ఏర్పాటు చేసేందుకు ముందుకొచ్చిందని ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు వెల్లడించారు. సోమవారం హైదరాబాద్‌లోని సచివాలయంలో మంత్రి సమక్షంలో సంస్థ ప్రతినిధులు తమ పెట్టుబడుల ప్రణాళికను ప్రకటించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ అంబర్ రెసోజెట్ సంస్థకు ప్రభుత్వ పరంగా మౌలిక సదుపాయాలు కల్పిస్తామని తెలిపారు. రూమ్ ఏసీలు, అత్యాధునిక వాషింగ్ మెషీన్లు, డిష్ వాషర్లు, పారిశ్రామిక ఎయిర్ కండిషనర్ల లాంటి పలు పరికరాలను ఈ సంస్థ ఉత్పత్తి చేసి అందిస్తోందని తెలిపారు. వచ్చే మూడేండ్లలో దశల వారీగా పరిశ్రమలు నెలకొల్పడం ద్వారా ప్రత్యక్షంగా వెయ్యి మందికి ఉద్యోగాలు లభిస్తాయని పేర్కొన్నారు. త్వరలోనే అత్యాధునిక ప్రింటెడ్ సర్క్యూట్ బోర్డు(పీసీబీ)ల ఉత్పత్తి కేంద్రాన్ని ఏర్పాటు చేస్తుందని వెల్లడించారు. దేశవ్యాప్తంగా ఉత్పత్తి యూనిట్లు ఉన్న సంస్థ, హైదరాబాద్‌ను గమ్యస్థానంగా ఎంచుకున్నందుకు శ్రీధర్‌బాబు సంస్థ ప్రతినిధులకు అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి జయేశ్ రంజన్, టీజీఐఐసీ ఎండీ విష్ణువర్ధన్ రెడ్డి, సీఈవో మధుసూదన్, అంబర్, రెసోజెట్ ప్రతినిధులు పాల్గొన్నారు.

గిరిజన ఆశ్రమ పాఠశాల విద్యార్థిని మృతి

- గత నెలలో హాస్టల్‌లో ఫుడ్ పాయిజన్
- నిమ్స్‌లో చికిత్స.. చివరకు తుదిశ్వాస విడిచిన బాలిక

నవతెలంగాణ-బంజారాహిల్స్/ వాంకిడి


(ఫైల్)

గిరిజన ఆశ్రమ పాఠశాలలో ఫుడ్ పాయిజన్‌తో అస్వస్థతకు గురై కొన్ని రోజులుగా నిమ్స్‌లో చికిత్స పొందుతున్న విద్యార్థిని మృతిచెందింది. ఆమెను కాపాడేందుకు చివరకంటా ప్రయత్నించి.. వెంటిలేటర్‌పై చికిత్స అందిస్తూ వచ్చిన డాక్టర్లు సోమవారం మధ్యాహ్నం బాలిక మృతిచెందినట్టు ప్రకటించారు. వివరాలిలా ఉన్నాయి.. కుమురం భీం-ఆసిఫాబాద్ జిల్లా వాంకిడి గిరిజన ఆశ్రమ పాఠశాలలో అక్టోబర్ 29న ఫుడ్ పాయిజన్ అయింది. సుమారు 60 మంది విద్యార్థినులు అస్వస్థతకు గురైన విషయం తెలిసిందే. ఇందులో ముగ్గురు విద్యార్థినులను మెరుగైన వైద్యం కోసం తొలుత మంచిర్యాలలోని ఓ ప్రయివేట్ ఆస్పత్రికి తరలించారు. అక్కడి నుంచి నవంబర్ 5న హైదరాబాద్ నిమ్స్ ఆస్పత్రికి తీసుకొచ్చారు. వారిలో ఇద్దరు కోలుకోవడంతో ఇంటికి పంపించారు. కానీ, విద్యార్థిని శైలజ(16) పరిస్థితి విషమంగానే ఉండటంతో వైద్యులు చికిత్స కొనసాగించారు. పరిస్థితి విషమించడంతో సోమవారం మధ్యాహ్నం మృతిచెందినట్టు వైద్యులు తెలిపారు. విద్యార్థిని మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం గాంధీ ఆస్పత్రికి తరలించారు. ఒక్కగానొక్క కూతురని గారాబంగా పెంచుకున్నామని, ఇలా మధ్యలో మమ్మల్ని వదిలేసి పోయిందని విద్యార్థిని తల్లి గుండెలవిసేలా రోదించింది. ఆరోగ్యం నయమై.. బిడ్డను తీసుకుని ఇంటికి పోతామనుకున్నామని, కానీ ఇలా తమకు దూరంగా వెళ్లిపోయిందని కన్నీటిపర్యంతమైంది.

శైలజ మృతికి కారకులైన వారిని శిక్షించాలి : టీఏవీఎస్ రాష్ట్ర అధ్యక్షులు పూసం సచిన్

ఆశ్రమ పాఠశాల విద్యార్థిని శైలజ మృతికి కారకులైన పాఠశాల హెచ్‌ఎం, వార్డెన్, డీటీడీఓలను కఠినంగా శిక్షించాలని, విద్యార్థికి సమయానికి సరైన వైద్యం ఇప్పించలేకపోయిన ఐటీడీఏ పీఓను తొలగించాలని తెలంగాణ ఆదివాసీ విద్యార్థి సంఘం(టీఏవీఎస్) రాష్ట్ర అధ్యక్షులు పూసం సచిన్ డిమాండ్ చేశారు. శైలజ కుటుంబానికి రూ.50లక్షల ఎక్స్‌గ్రేషియా, ఒకరికి ఉద్యోగం ఇచ్చి న్యాయం చేయాలని కోరారు. విద్యార్థుల ఆరోగ్య పరిరక్షణలో రాష్ట్ర ప్రభుత్వం పూర్తిగా విఫలమైందన్నారు. ఆ తక్షణమే కుటుంబాన్ని ఆదుకోవాలని డిమాండ్ చేశారు.

శాంతియుత భారతాన్ని ఆవిష్కరించుకుందాం

- రాజ్యాంగ విలువలు, సిద్ధాంతాలను గౌరవించుకుందాం : మంత్రి కొండా సురేఖ

నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

రాజ్యాంగ దినోత్సవ స్ఫూర్తితో దానిలో పొందుపర్చిన విలువలు, సిద్ధాంతాలను గౌరవించుకుంటూ ప్రగతిశీల, శాంతియుత భారతాన్ని ఆవిష్కరించుకునేందుకు ప్రజలంతా ఏకం కావాలని మంత్రి కొండా సురేఖ పిలుపునిచ్చారు. 26న రాజ్యాంగ దినోత్సవం, ప్రజాపాలన విజయోత్సవాలను పురస్కరించుకుని రాష్ట్రవ్యాప్తంగా అన్ని గ్రామ పంచాయతీల వికాసం కోసం రూ.2,750 కోట్లతో పనుల జాతరను నిర్వహిస్తున్నట్టు తెలిపారు. ఈ మేరకు సోమవారం ఆమె ఒక ప్రకటన విడుదల చేశారు. రాజ్యాంగంలో పొందుపరిచిన నిబంధనల కన్నా పాలకుల స్వీయ నైతికతే దేశ భవిష్యత్తును నిర్దేశిస్తుందని చెప్పిన రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ మాటలను కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం అంతఃకరణశుద్ధితో ఆచరిస్తున్నదని స్పష్టం చేశారు. రాజ్యాంగ రూపకల్పనకు సుదీర్ఘకాలం శ్రమించిన మేధావుల కృషిని స్మరించుకున్నారు. దేశానికి నూతన రాజ్యాంగంతో జవసత్వాలు సమాకూరి, గొప్పగా పురోగమిం చిందని తెలిపారు. రాజ్యాంగ ముసాయిదా కమిటీ చైర్మెన్ డాక్టర్ బీఆర్ అంబేద్కర్ మొదలు పలు కమిటీలకు చైర్మెన్‌లుగా వ్యవహరించిన జవహర్ లాల్ నెహ్రూ, పటేల్, జెబి కృపలాని వంటి వారి సమిష్టి కృషితో రూపొందిన భారత రాజ్యాంగం నేడు ప్రపంచంలోని శక్తివంతమైన రాజ్యాంగాల్లో ఒకటిగా నిలిచిందని గుర్తుచేశారు.

గురుకుల విద్యార్థిని మృతికి ప్రభుత్వమే బాధ్యత వహించాలి

- మాజీమంత్రి హరీశ్‌రావు

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

గురుకుల విద్యార్థినీ శైలజ మరణానికి రేవంత్ రెడ్డి ప్రభుత్వం బాధ్యత వహించాలని వైద్యారోగ్యశాఖ మాజీ మంత్రి, బీఆర్ఎస్ ఎమ్మెల్యే హరీశ్‌రావు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ మేరకు సోమవారం ట్వీట్ చేశారు. ఆమెకు కన్నీటి నివాళి అర్పిస్తూ, శైలజ ప్రాణాలను బలి తీసుకున్న పాపం దుర్మార్గపు కాంగ్రెస్‌ను వెంటాడుతుందని హెచ్చరించారు. 25 రోజులుగా శైలజ వెంటిలేటర్ మీద అనుభవించిన నరకానికి ప్రభుత్వమే జవాబుదారీ అని స్పష్టం చేశారు. ఆమె తల్లిదండ్రులకు గుండె కోతను మిగిల్చింది సీఎం రేవంత్ రెడ్డియేనని ఆరోపించారు. తోటి విద్యార్థులతో ఆడుతూ, పాడుతూ బడిలో పాఠాలు నేర్చుకోవాల్సిన ఆ చిన్నారి.. విషాహారం వల్ల కన్ను మూయటం కలిచి వేస్తున్నదని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వ నిర్లక్ష్యం అభం, శుభం తెలియని గిరిజన బిడ్డకు శాపంగా మారిందనీ, తల్లిదండ్రులకు తీరని శోకాన్ని మిగిల్చిందని ఆవేదన వ్యక్తం చేశారు. వాంకిడి గురుకులంలో నాణ్యత లేని భోజనం పెట్టడం పాపం కాగా, అస్వస్థతకు గురైన విద్యార్థులకు సకాలంలో మెరుగైన చికిత్స అందించకపోవడం మరొక పాపమని పేర్కొన్నారు. అడుగడుగునా ప్రభుత్వ నిర్లక్ష్యం, అధికారుల అలసత్వమే విద్యార్థిని ప్రాణాల మీదకు తెచ్చిందని విమర్శించారు. నిమ్స్ ఆస్పత్రిలో బిడ్డను పట్టుకొని అక్కడే ఉన్న ఆ తల్లిదండ్రులకు భరోసా ఇవ్వడంలోనూ సర్కారు పూర్తి విఫలమయిందని విమర్శించారు. చివరకు ఆ అమ్మాయి చావును కూడా దాచి పెట్టాలనే ఉద్దేశ్యంతో, దొంగ చాటున మత దేహాన్ని తరలిస్తుండడం సిగ్గుచేటని పేర్కొన్నారు. గిరిజన విద్యార్థినీ కుటుంబానికి రూ.50 లక్షలు ఎక్స్‌గ్రేషియా ఇవ్వాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

టీపీటీఎఫ్ రాష్ట్ర అధ్యక్షులుగా అనిల్‌కుమార్



- ప్రధాన కార్యదర్శిగా తిరుపతి ఎన్నిక

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

తెలంగాణ ప్రొగ్రెసివ్ టీచర్స్ ఫెడరేషన్ (టీపీటీఎఫ్) రాష్ట్ర అధ్యక్షులుగా సిహెచ్ అనిల్‌కుమార్, ప్రధాన కార్యదర్శిగా నన్నెబోయిన తిరుపతి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఆ సంఘం జనరల్ బాడీ సమావేశాన్ని సోమవారం హైదరాబాద్‌లో నిర్వహించారు. ఈ సందర్భంగా టీపీటీఎఫ్ నూతన రాష్ట్ర కమిటీని ఎన్నుకున్నారు. ఎన్నికల అధికారిగా ఏపీటీఎఫ్ మాజీ అధ్యక్షులు కె వేణుగోపాల్, పరిశీలకులుగా ఉపాధ్యాయ దర్శిని ప్రధాన సంపాదకులు ఎం ప్రకాశ్‌రావు, సహాయకులుగా సీనియర్ నాయకులు జె రాంచంద్రం వ్యవహరించారు. టీపీటీఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షులుగా పి నారాయణమ్మ, పాతూరి మహేందర్‌రెడ్డి, ముప్పాని కృష్ణారెడ్డి, మార్పల్లి లక్ష్మయ్య యాదవ్, బి రాజు, కార్యదర్శులుగా ఆత్రం భుజంగరావు, రావుల రమేష్, సిద్దోజు కవిత, ఎస్ విజయ్, భోగ రమేష్, దామెర రాజయ్య, వై పద్మ, ఆడిట్ కమిటీ కన్వీనర్‌గా ఎం దేవేంద్రప్ప, సభ్యులుగా జి రఘుపతియాదవ్, డి జానకిదేవి తదితరులు ఎన్నికయ్యారు.

లా విద్యార్థిని అనుమానాస్పద మృతి

- మలక్‌పేట్ పోలీస్ స్టేషన్ దగ్గర గిరిజన సంఘాల ఆందోళన





నవతెలంగాణ-మలక్‌పేట్

హైదరాబాద్ మలక్‌పేటలో లా విద్యార్థిని అనుమానాస్పద స్థితిలో మృతిచెందింది. ఆమె పనిచేసే ఆఫీసులో ఉరేసుకుని కనిపించగా.. హత్య చేసి ఆత్మహత్యగా చిత్రీకరిస్తున్నారని కుటుంబ సభ్యులు ఆరోపిస్తున్నారు. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. రంగారెడ్డి జిల్లా కడ్తాల్ పక్కన ఓ తండాకు చెందిన ఇస్లావత్ శ్రావ్య(22) హైదరాబాద్ ఎల్బీనగర్‌లోని మహాత్మా గాంధీ లా కళాశాలలో మూడో సంవత్సరం చదువుతోంది. అలాగే, ఓ సీనియర్ అడ్వకేట్ వద్ద జూనియర్‌గా చేస్తూనే.. మూసారంబాగ్‌లోని ఓ ఎడ్యుకేషన్ కన్సల్టెన్సీలో పార్ట్ టైమ్ జాబ్ చేస్తోంది. ఆదివారం రాత్రి ఎడ్యుకేషన్ కన్సల్టెన్సీ కార్యాలయంలో శ్రావ్య ఫాన్‌కు ఉరేసుకొని కనిపించింది. గమనించిన స్నేహితులు ఆమెను యశోద వైద్యశాలకు తీసుకెళ్లారు. పరిశీలించిన వైద్యులు ఆమె అప్పటికే మృతిచెందినట్టు నిర్ధారించి పోలీసులకు సమాచారం అందించారు. విషయం తెలుసుకున్న తల్లిదండ్రులు, బంధువులు, గిరిజన సంఘాల నాయకులు స్థానిక పోలీస్ స్టేషన్‌కు వచ్చి ఆందోళనకు దిగారు. ఉద్యోగావకాశాలు కల్పించే కార్యాలయంలో శ్రావ్యపై యజమాని లైంగికదాడి చేసి ఆత్మహత్యగా చిత్రీకరి స్తున్నారని ఆరోపించారు. బాధిత కుటుంబానికి న్యాయం జరిగే వరకూ పోరాడతామని మలక్‌పేట పోలీస్ స్టేషన్ ఎదుట రహదారిపై బైటాయిం చారు. పోలీసులు వారికి ఎంత నచ్చజెప్పినా వినలేదు. ఏసీపీ శ్యాంసుందర్ జోక్యం చేసుకుని.. పోస్టుమార్టం రిపోర్ట్ వచ్చిన తరువాత బాధ్యులపై కేసు నమోదు చేస్తామని చెప్పారు. రిపోర్ట్ ఆధారంగా విచారణ చేపడతామని తెలిపారు. ఇప్పటికే అనుమానితులను అదుపులోకి తీసుకొని విచారిస్తు న్నామని చెప్పటంతో వారు ఆందోళన విరమించారు. కూలి పనులు చేసి తమ కుమార్తెను ఉన్నత చదువు చదివించామని కుటుంబీకులు కన్నీరుమున్నీరయ్యారు.

అదానీ అల్లుడు, సోదరుల కోసమే సీఎం ఆరాటం

రాష్ట్రవ్యాప్తంగా లగచర్ల ఘటనపై ఉద్యమం

- సీఎం లగచర్లకు పోతే ఉరికించి కొట్టేవాళ్లు : మానుకోటలో బీఆర్ఎస్ మహా ధర్నాలో కేటీఆర్

నవతెలంగాణ -మహబూబాబాద్

'అదానీ అల్లుడు, అన్నదమ్ముల కోసమే ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి పనిచేస్తున్నారు. గిరిజనులతో మాట్లాడే తీరిక ఆయనకు లేదు.. ఎక్కే విమానం దిగే విమానంతో ఢిల్లీకి 28 సార్లు వెళ్లి వచ్చినా 28 పైసలు కూడా తేలేదు. లగచర్ల గిరిజనులపై జరిగిన దాడిని రాష్ట్రవ్యాప్తంగా 119 నియోజకవర్గాల్లో ధర్నాలు, నిరసనలతో ప్రజలకు తెలియజేస్తాం. మానుకోట ధర్నా తొలి అడుగు మాత్రమే' అని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, ఎమ్మెల్యే కేటీఆర్ అన్నారు. సోమవారం మహబూబా బాద్ జిల్లాలో బీఆర్ఎస్ ఆధ్వర్యంలో తహసీల్దార్ కార్యాలయం సెంటర్‌లో మహాధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా పార్టీ జిల్లా అధ్యక్షులు మాలోత్ కవిత అధ్యక్షతన నిర్వహించిన సభలో కేటీఆర్ మాట్లాడారు. నియంతలా విర్రవీగుతూ ఎస్సీ, ఎస్టీ భూములను లాక్కుంటున్న కాంగ్రెస్ ప్రభుత్వానికి, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి బుద్ధి చెప్పేందుకు గిరిజనులు ధర్నాకు తరలి వచ్చారని తెలిపారు. ఫార్మాకు వ్యతిరేకంగా రైతులు ధర్నాలు చేస్తున్నారని, సీఎం సొంత నియోజక వర్గంలోనే తిరుగుబాటు ఎదుర్కొంటున్నారని తెలిపారు. లగచర్లలో అధికారులకు వ్యతిరేకంగా నిరసన మాత్రం వ్యక్తం చేశారని, అదే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వెళితే అక్కడి గిరిజనులు ఉరికించి కొట్టేవారని అన్నారు. రేవంత్ రెడ్డి ప్రభుత్వాన్ని కూకటి వేళ్లతో పెకిలిస్తామన్నారు. సొంత అల్లుడి ఫార్మాసిటీ కోసం పేదల భూములు లాక్కోవడానికి యత్నిస్తున్నారని ఆరోపించారు. 10 రోజుల్లో రేవంత్ రెడ్డి ప్రభుత్వానికి ఏడాది నిండుతుందని, నేటికీ ఏ ఒక్క గ్యారంటీ అమలు కాలేదన్నారు. ధాన్యం బోనస్ బోగస్ అయిందన్నారు. ఆడబిడ్డలకు ఇస్తానన్న రూ.2500 ఎక్కడా అని ప్రశ్నించారు. మహారాష్ట్ర ప్రచారంలో తన్నులు తిని వచ్చారని, అక్కడ ఆడబిడ్డలు చైతన్యవంతమై కాంగ్రెస్‌కు బుద్ధి చెప్పారన్నారు.



ఎస్పీ, డీఎస్పీ ఏం చేశారు?

అధికార కాంగ్రెస్ ఎమ్మెల్యేలు తనను రాళ్లతో కొడతామని అంటుంటే ఎస్పీ, డీఎస్పీ ఏం చేశారని కేటీఆర్ ప్రశ్నించారు. తమ మీద మాత్రమే కేసులు పెడతారా కాంగ్రెస్ వాళ్ల మీద పెట్టరా అని ప్రశ్నించారు. మానుకోట రాళ్ల మహత్యం ఏందో తెలంగాణను అడ్డుకున్న ప్రతి ఒక్కరికీ తెలుసని అన్నారు. లగచర్లలోనే కాకుండా తెలంగాణ వ్యాప్తంగా ఎక్కడ అన్యాయం జరిగినా గొంతు విప్పుదామని తెలిపారు. లగచర్ల ఘటన మాదిరిగానే రేపు మానుకోటలో, మిర్యాలగూడ, సాగర్‌లో.. ఇలా రాష్ట్రవ్యాప్తంగా ఎక్కడైనా జరగవచ్చని చెప్పారు. రాబోయే కాలంలో మానుకోటతో పాటు రాష్ట్రవ్యాప్తంగా కాంగ్రెస్ ప్రభుత్వాన్ని, రేవంత్ రెడ్డిని ఉరికించి ఓట్లతో తరిమి కొట్టాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యేలు డీఎస్ రెడ్యానాయక్, శంకర్ నాయక్, తాటికొండ రాజయ్య, హరిప్రియ నాయక్, పెద్ది సుదర్శన్‌రెడ్డి, నన్నపనేని నరేందర్, గండ్ర వెంకటరమణారెడ్డి, సండ్ర వెంకట వీరయ్య, ఎంపీ వద్దిరాజు రవిచంద్ర, మాజీ మంత్రులు సత్యవతి రాథోడ్, ఎర్రబెల్లి దయాకర్‌రావు, ఎమ్మెల్సీ సిరికొండ మధుసూదనాచారి, ఎమ్మెల్యేలు పల్లా రాజేశ్వర్ రెడ్డి, గుంతకంట్ల జగదీశ్వర్‌రెడ్డి, పాడి కౌశిక్ రెడ్డి, ఎమ్మెల్సీ తక్కెళ్లపల్లి రవీందర్‌రావు, నాయకులు ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్, మాజీ జెడ్పీ చైర్మెన్ ఆంగోత్ బిందు, చైర్మెన్ డాక్టర్ పాల్వాయి రామ్మోహన్‌రెడ్డి, వైస్ చైర్మెన్ మారినేని వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

సంభాల్ కాల్పుల ఘటన దుర్మార్గం

ఇది దేశ సమగ్రతకు తీవ్ర నష్టం : అవాజ్

నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

ఉత్తర ప్రదేశ్‌లోని సంభాల్ కాల్పుల ఘటన అత్యంత దుర్మార్గమైందని తెలంగాణ అవాజ్ రాష్ట్ర కమిటీ విమర్శించింది. సోమవారం ఆ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎండీ అబ్బాస్ ఒక ప్రకటన విడుదల చేశారు. సంభాల్ కాల్పుల ఘటనను తీవ్రంగా ఖండిస్తున్నామని తెలిపారు. కాల్పుల్లో మరణించిన వాళ్ల కుటుంబాలకు సానుభూతిని ప్రకటించారు. ఈ ఘటనపై సుప్రీంకోర్టు వెంటనే జోక్యం చేసుకు ని ప్రార్థన స్థలాల చట్టం 1991 ప్రకారం న్యాయం చేయాలని కోరారు. ఉత్తర ప్రదేశ్ సంభాల్‌లోని జుమా మసీద్ రీసర్వే పేరుతో జరిగిన ప్రహసనం, ఆ సందర్భంగా జరిగిన కాల్పుల ఘటనలు అత్యంత హేయమైనవని పేర్కొన్నారు. రాజకీయ ప్రయోజనాల కోసం మతానికి చెందిన ప్రధాన స్థలాల కింద మరో మతానికి సంబంధించిన ప్రార్థనా స్థలాలను వెదికే మతోన్మాద చర్యలు దేశ సమైక్యతకి, సమగ్రతకి ప్రమాదకరమని ఆందోళన వ్యక్తం చేశారు. స్వాతంత్ర్యం వచ్చే నాటికి ఉన్న మత ప్రార్థన స్థలాల నిర్మాణాలు అలాగే కొనసాగించాలనీ, వాటి స్వభావాన్ని మార్చడానికి వీల్లేదని చెప్పిన ప్రార్థన స్థలాల రక్షణ చట్టం, 1991 ఉందనే విషయాన్ని ప్రభుత్వాలు కోర్టులు మర్చిపోయాయని ఆవేదన వ్యక్తం చేశారు. గతంలో జ్ఞానవాపీ మజీదు, ప్రస్తుతం సంభాల్ జుమా మజీద్, రేపు మరొకటి ముందుకు వచ్చే అవకాశాన్ని కొట్టిపారేయలేమని తెలిపారు. ఇలాంటి ఘోరమైన పరిస్థితిలోకి దేశం నెట్టబడిందని ఆవేదన వ్యక్తం చేశారు. ఉత్తర ప్రదేశ్ ప్రభుత్వం పక్షపాతం, తొందరపాటు వైఖరి అత్యంత దురదృష్టకరమని పేర్కొన్నారు. అన్ని పక్షాల మాట వినకుండా పరిపాలన చేసిన అనుచిత చర్య పరిస్థితిని మరింత దిగజార్చిందని తెలిపారు. హింస కాల్పులు జరిగి చాలా మంది మరణాలకు దారితీసిందని పేర్కొన్నారు. దీనికి బీజేపీ ప్రభుత్వమే ప్రత్యక్ష బాధ్యత వహించాలని డిమాండ్ చేశారు. హిందూ-ముస్లిం మధ్య చీలికలు, వివక్షను సృష్టించేందుకు బీజేపీ అధికారాన్ని ఉపయోగించుకోవడం రాష్ట్రానికి, దేశానికి హానికరమని తెలిపారు. ప్రజలు సంయమనంతో వ్యవహరించి సామరస్యాన్ని, శాంతిని కాపాడాలని విజ్ఞప్తి చేశారు. మతతత్వం, ద్వేషం కాకుండా ఐక్యత, రాజ్యాంగం మార్గంలో ముందుకు సాగేలా ఉండాలని పిలుపునిచ్చారు.

సీఎం హోదాను మరిచి మాట్లాడుతున్నారు

బీజేపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డాక్టర్ కాసం వెంకటేశ్వర్లు

నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

సీఎం రేవంత్‌రెడ్డి తన హోదాను మరిచి ఇష్టానుసారంగా మాట్లాడుతున్నారని బీజేపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డాక్టర్ కాసం వెంకటేశ్వర్లు విమర్శించారు. సోమవారం హైదరాబాద్‌లోని బీజేపీ రాష్ట్ర కార్యాలయంలో ఆయన మీడియాతో మాట్లాడారు. ఇటీవల రాష్ట్రంలో సీఎం, మంత్రులు పత్రికల్లో పతాకశీర్షికల కోసం సోయిలేకుండా మాట్లాడుతున్నారన్నారు. అదానీ దగ్గర తీసుకున్న రూ.100కోట్ల చెక్‌ను ఎవరికి భయపడి వాపస్ చేశారో చెప్పాలని నిలదీశారు. అగ్రిమెంట్ చేసుకున్నప్పుడు రాహుల్ గాంధీకి ఎందుకు భయపడలేదు? చెక్ వాపస్ ఇవ్వకపోతే రాహుల్ గాంధీ అపాయింట్‌మెంట్ ఇవ్వనని చెప్పాడా? అని



ప్రశ్నించారు. రూ.12వేల కోట్ల ప్రాజెక్టును కూడా రద్దు చేస్తున్నారా రేవంత్ రెడ్డి సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. ముచ్చర్ల ఫార్మాసిటీని రద్దు చేస్తున్నారా? లేదా? అని నిలదీశారు. లగచర్ల ఘటనపై తమ మంత్రులు, ఎమ్మెల్యేలతో కాకుండా సీపీఐ, సీపీఐ(ఎం) నేతలతో మాట్లాడిస్తున్నారని విమర్శించారు. ఇప్పుడు లగచర్లలో ఫార్మా కంపెనీ కాదు...ఇండస్ట్రియల్ కారిడార్ ఏర్పాటు చేస్తున్నామని మళ్లీ మాట మార్చారన్నారు. మహారాష్ట్రలో కాంగ్రెస్ పార్టీకి ప్రజలు బుద్ధి చెప్పారన్నారు. రానున్న రోజుల్లో తెలంగాణలోనూ ఆ పార్టీకి మహారాష్ట్రలో పట్టిన గతే పట్టిస్తామని హెచ్చరించారు. రాష్ట్ర కార్యదర్శి ప్రకాశ్‌రెడ్డి మాట్లాడుతూ..రాజ్యాంగం బుక్కు అని చెప్పి ఒక పుస్తకాన్ని పట్టుకొని రాహుల్ గాంధీ తిరుగుతున్నారనీ, అందులో ఏముందో తెలియదని విమర్శించారు. రాజ్యాంగం రాసి 75 ఏండ్లు పూర్తయిన సందర్భంగా బీజేపీ ఆధ్వర్యంలో రాష్ట్ర వ్యాప్తంగా రాజ్యాంగ దినోత్సవాన్ని నిర్వహిస్తున్నామన్నారు.

సాంస్కృతిక సారథిగా వెన్నెల బాధ్యతల స్వీకరణ

శుభాకాంక్షలు తెలిపిన మంత్రి జూపల్లి

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

తెలంగాణ సాంస్కృతిక సారథి చైర్ పర్సన్‌గా గద్దర్ కుమార్తె డాక్టర్ వెన్నెల బాధ్యతలు స్వీకరించారు. సోమవారం మాదాపూర్‌లోని సారథి కార్యాలయంలో జరిగిన కార్యక్రమానికి పర్యాటక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు, ఎమ్మెల్సీలు పట్నం మహేందర్ రెడ్డి, ప్రొఫెసర్ కోదండరాం, టీపీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్‌గౌడ్ తదితరులు హాజరయ్యారు. ఈ సందర్భంగా మంత్రి జూపల్లి మాట్లాడుతూ ప్రభుత్వం చేపట్టే అభివృద్ధి, సంక్షేమ పథకాలను విస్తృతంగా ప్రచారం చేయడంతో పాటు సమాజాన్ని జాగృతం చేయడానికి సారధి నూతన కమిటీ కృషి చేయాలని సూచించారు. తెలంగాణ ఆట, పాట, కళలకు తిరిగి పూర్వ వైభవం తెచ్చేలా కార్యక్రమాలను చేపట్టాలని పేర్కొన్నారు. మహేష్ కుమార్‌గౌడ్ మాట్లాడుతూ ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర సాధనలో ప్రజా గాయకుడు గద్దర్ కీలక పాత్ర పోషించారనీ, ఆయన వారసత్వాన్ని వెన్నెల కొనసాగిస్తుందని ఆకాంక్షించారు. సీయం రేవంత్ రెడ్డి సారధ్యంలోని ప్రజా ప్రభుత్వం తెలంగాణ అస్తిత్వాన్ని కాపాడేందుకు కృషి చేస్తోందని తెలిపారు. బీఆర్ఎస్ ప్రభుత్వ హయంలో ఆట, పాటకు ఆదరణ దక్కలేదనీ, కళాకారులను అడుగడుగునా అవమానించారని విమర్శించారు.



కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో కళాకారులందరికి సముచిత గౌరవం లభిస్తున్నందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీ వి.హనుమంతరావు, సినీ నటుడు ఆర్, నారాయణమూర్తి, విమల గద్దర్, భాషా, సాంస్కృతిక శాఖ సంచాలకులు డా. మామిడి హరికృష్ణ తదితరులు పాల్గొన్నారు.

టీఎస్‌సీపీఎస్‌ఈయూ ఎమ్మెల్సీ అభ్యర్థిగా కొలిపాక వెంకటస్వామి

- ఈ ఎన్నికలు సీపీఎస్ విధానంపై రెఫరెండం : స్థితప్రజ్ఞ



నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

టీఎస్‌సీపీఎస్‌ఈయూ తరపున వరంగల్-నల్లగొండ-ఖమ్మం ఉమ్మడి జిల్లాల ఉపాధ్యాయ నియోజకవర్గం ఎమ్మెల్సీ అభ్యర్థిగా కొలిపాక వెంకటస్వామి పోటీ చేస్తున్నారు. సోమవారం ఆ సంఘం కార్యవర్గ సమావేశం హైదరాబాద్‌లో నిర్వహించారు. వచ్చే ఏడాది మార్చిలో జరిగే కరీంనగర్- మెదక్- ఆదిలాబాద్-నిజామాబాద్‌తోపాటు వరంగల్-నల్లగొండ-ఖమ్మం ఉమ్మడి జిల్లాల ఉపాధ్యాయ నియోజకవర్గం ఎమ్మెల్సీ ఎన్నికల్లో పోటీకి సిద్ధమంటూ తీర్మానం చేసింది. ఈ సందర్భంగా టీఎస్‌సీపీఎస్‌ఈయూ అధ్యక్షులు స్థితప్రజ్ఞ మాట్లాడుతూ శాసన మండలి ఎన్నికల బరిలో సీపీఎస్ యూనియన్ ఉంటుందని చెప్పారు. సీపీఎస్‌ను రద్దు చేసి ఓపీఎస్‌ను తెచ్చే అంశంపై ఈ ఎన్నికలు రెఫరెండంగా మారతాయని ఆయన ప్రకటించారు. పాత పెన్షన్ సాధన ఉద్యమంలో ముందుంటూ మచ్చలేని చరిత్ర ఉన్న వారిని సీపీఎస్ యూనియన్ అభ్యర్థులుగా నిలబెడుతున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో టీఎస్‌సీపీఎస్‌ఈయూ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కల్వల్ శ్రీకాంత్, కోశాధికారి నరేష్‌గౌడ్, నాయకులు మ్యాన పవన్, లింగమూర్తి, పోల శ్రీనివాస్, బుచ్చన్న, కిరణ్, కోటకొండ పవన్‌కుమార్, నరేందర్‌రావుతోపాటు 33 జిల్లాల అధ్యక్ష, కార్యదర్శులు, కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు.

విమానంలో పాముల అక్రమ తరలింపు

- స్వాధీనం చేసుకున్న శంషాబాద్ ఎయిర్‌పోర్టు అధికారులు
- ఇద్దరు మహిళల అరెస్టు



నవతెలంగాణ-శంషాబాద్

విదేశాల నుంచి అక్రమంగా పాముల తరలింపు ఘటన శంషాబాద్ రాజీవ్ గాంధీ అంతర్జాతీయ విమానాశ్రయంలో సోమవారం కలకలం రేపింది. రోజువారీ చర్యల్లో భాగంగా అధికారులు ప్రయాణికుల లగేజీలు తనిఖీ చేస్తున్న సమయంలో పాములు తీసుకొచ్చిన ఘటన వెలుగు చూసింది. ఎయిర్‌పోర్ట్ అధి కారులు తెలిపిన వివరాల ప్రకారం.. బ్యాంకాక్ నుంచి ఇద్దరు మహిళా ప్రయాణికులు హైదరాబాద్ ఎయిర్‌పోర్టుకు విమానంలో చేరుకున్నారు. వారితో పాటు వారి లగేజీని తనిఖీ చేసిన అధికారులకు ఒక బుట్ట కనిపించింది. అందులో చూడగా రెండు పాములు ఉన్నాయి. ఖంగుతున్న అధికారులు వెంటనే వాటిని స్వాధీనం చేసుకుని, మహిళలను అదుపులోకి తీసుకున్నారు. పాములను ఎందుకు తీసుకొస్తున్నారనే కోణంలో అధికారులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

రవాణా శాఖలో ప్రమోషన్స్‌కు డీపీసీ గ్రీన్ సిగ్నల్

- ఇద్దరు డీటీసీలకు జేటీసీలుగా.. ఆరుగురు ఆర్టీవోలకు డీటీసీలుగా ఉద్యోగోన్నతి
- నేడో, రేపో వెలువడనున్న ప్రభుత్వ ఉత్తర్వులు
- త్వరలో ఎంవీఐలకు ఆర్టీవోలుగా ఉద్యోగోన్నతులు



నవతెలంగాణ-సిటీబ్యూరో

రవాణాశాఖలో ఎప్పుడెప్పుడా అని ఎదురుచూస్తున్న ఉద్యోగోన్నతుల అంశానికి ఎట్టకేలకు తెరపడింది. ఆ శాఖలో ఖాళీగా ఉన్న జాయింట్ ట్రాన్స్‌పోర్టు కమిషనర్ల(జేటీసీలు), డిస్ట్రిక్ ట్రాన్స్‌పోర్టు కమిషనర్ల(డీటీసీలు) ప్రమోషన్స్‌కు ప్రభుత్వ ప్రత్యేక కార్యదర్శి వికాస్‌రాజ్ నేతృత్వంలోని డిపార్టుమెంటల్ ప్రమోషన్ కమిటీ ఆమోదం తెలిపింది. జేటీసీలుగా.. రంగారెడ్డి డీటీసీ మామిండ్ల చంద్రశేఖర్ గౌడ్, మహబూబ్‌నగర్ డీటీసీ శివ లింగయ్యకు ఉద్యోగోన్నతి లభించింది. డీటీసీలుగా.. ఉప్పల్ ఆర్టీవో వాణి, ఖమ్మం ఆర్టీవో ఆఫ్రిన్, మెహదీపట్నం ఆర్టీవో కిషన్, కొత్తగూడెం ఆర్టీవో సదానందం, నాగోల్ ఆర్టీవో రవీందర్ కుమార్, సూర్యాపేట ఆర్టీవో సురేష్‌రెడ్డికి ఉద్యోగోన్నతి కల్పిస్తూ.. డిపార్టుమెంటల్ ప్రమోషన్ కమిటీ ఆమోద ముద్ర వేసింది. నేడో రేపో ప్రభుత్వ ఉత్తర్వులు వెలువడనున్నాయి. ఇదిలావుంటే, ప్రమోషన్లకు డీపీసీ కమిటీ ఓకే చెప్పడంతో అధికారులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. ఈ సందర్భంగా స్పెషల్ చీఫ్ సెక్రెటరీ వికాస్‌రాజ్, రవాణా శాఖ కమిషనర్‌కు అధికారులు కృతజ్ఞతలు తెలియజేశారు. ఖాళీ అవ్వనున్న ఆర్టీవోల స్థానాల్లో ఎంవీఐలకు రెండ్రోజుల్లో సర్కారు ఉద్యోగోన్నతి కల్పించనున్నట్టు సమాచారం.

92 శాతం పూర్తయిన కుటుంబ సర్వే

- 1,08,89,758 నివాసాల వివరాలు సేకరణ

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన సమగ్ర కుటుంబ సర్వే సోమవారం నాటికి 92 శాతం పూర్తయిందని ప్రభుత్వం వెల్లడించింది. సర్వేలో గుర్తించిన 1,17,58,491 నివాసాలకు గాను ఇప్పటి వరకు 1,08,89,758 కుటుంబాల వివరాలు సేకరించినట్టు సర్కార్ పేర్కొంది. 33 జిల్లాలకు గాను 13 జిల్లాల్లో 100 శాతం సర్వే పూర్తి కాగా, సంగారెడ్డిలో 88.1, మెడ్చల్‌లో 82.3 శాతం సర్వే పూర్తయింది మిగతా 17 జిల్లాల్లో 90 శాతానికి పైగా సర్వే పూర్తయింది. జీహెచ్ఎంసీ పరిధిలో గుర్తించిన 25,05,517 నివాసాలకు గాను ఇప్పటి వరకు 19,04,977 కుటుంబాల వివరాలను మాత్రమే సేకరించారు. అలాగే సర్వే పూర్తైన జిల్లాల్లో డాటా నమోదు ప్రక్రియ ముమ్మరంగా కొనసాగుతోంది. ఇప్పటి వరకు 12,85,871 నివాసాలకు సంబంధించిన కంప్యూటీకరణ పూర్తయింది.

కాంగ్రెస్ అసమర్థ పాలన

- కల్వకుంట్ల కవిత

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

కాంగ్రెస్ ప్రభుత్వ అసమర్థ పరిపాలన మరో పేదబిడ్డ ప్రాణం తీసిందని బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత ఆవేదన వ్యక్తం చేశారు. ఈ మేరకు సోమవారం ట్వీట్ చేశారు. శైలజ మరణవార్త తనను కలచివేసిందని తెలిపారు. తెలంగాణలో సంక్షేమ పాఠశాలలో కనీసం బుక్కెడు బువ్వ కూడా పెట్టకుండా రేవంత్ రెడ్డి సర్కార్ 11 నెలల్లో 43 మంది విద్యార్థుల ప్రాణాలు తీసిందని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇవన్నీ రేవంత్ రెడ్డి ప్రభుత్వం చేసిన హత్యలేనని విమర్శించారు.

సర్కార్ నిర్లక్ష్యంతోనే విద్యార్థిని బలి : మేడే రాజీవ్ సాగర్

కలుషిత ఆహారంతో రోజుకో చోట విద్యార్థులు ఆస్పత్రి పాలవుతున్నారని తెలంగాణ ఫుడ్స్ మాజీ చైర్మన్ మేడే రాజీవ్ సాగర్ ఆవేదన వ్యక్తం చేశారు. ఈ మేరకు సోమవారం ఒక ప్రకటన విడుదల చేశారు. 11 నెలల్లో 42 మంది విద్యార్థులు ప్రాణాలు కోల్పోయారని తెలిపారు. విద్యార్థిని శైలజ మరణానికి బాధ్యత వహిస్తూ సర్కార్ ఆమె కుటుంబానికి అండగా నిలవాలని డిమాండ్ చేశారు. కొన్ని కార్పొరేట్ విద్యాసంస్థలకు కొమ్ము కాసేందుకే రేవంత్ రెడ్డి సర్కార్ కేసీఆర్ స్థాపించిన గురుకులాలను నిర్లక్ష్యం చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు.

సుప్రీం షాక్

నవతెలంగాణ-న్యూఢిల్లీ బ్యూరో

గ్రేటర్ హైదరాబాద్ పరిధిలో హౌసింగ్ సొసైటీలకు చేసిన భూకేటాయింపులను సర్వోన్నత న్యాయస్థానం రద్దు చేసింది. గతంలో ఎమ్మెల్యేలు, ఎంపీలు, న్యాయమూర్తులు, అధికారులు, జర్నలిస్టుల సొసైటీలకు భూములు కేటాయిస్తూ రాష్ట్ర ప్రభుత్వం జారీ చేసిన జీవోలను కొట్టేసింది. కొన్ని వర్గాలకు మాత్రమే భూములు కేటాయించడం రాజ్యాంగంలోని ఆర్టికల్ 14ను ఉల్లంఘించడమేనని వ్యాఖ్యానిం చింది. ఈ విషయంలో పిటిషనర్‌తో ఏకీభవిస్తున్నట్టు పేర్కొంది. సొసైటీల నుంచి తీసుకున్న డబ్బులను వడ్డీతో సహా తిరిగి ఇచ్చేయాలని తెలంగాణ ప్రభుత్వానికి ఆదేశించింది. వడ్డీ రేటును రాష్ట్ర ప్రభుత్వం, ఆర్బీఐ సంయుక్తంగా నిర్ణయించాలని పేర్కొంది. 2008లో అప్పటి సీఎం వైఎస్ రాజశేఖర్ రెడ్డి... ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, ఎంపీలు, సివిల్ సర్వీస్ అధికారులు, జర్నలిస్టులు, హైకోర్టు న్యాయమూర్తులకు భూకేటాయింపులకు సంబంధించి 419, 420, 422, 425, 551 జీవోలు విడుదల చేశారు. ఇవి సమాజంలో కొన్ని వర్గాల వారికి మాత్రమే బేసిక్ రేట్లతో స్థలాలు కేటాయించేలా ఉన్నాయని డా. రావు, వీబిజే చెలికాని, ప్రజా సంఘాలు ఆనాటి ఉమ్మడి హైకోర్టును ఆశ్రయించాయి. ఈ పిటిషన్‌పై విచారణ జరిపిన న్యాయస్థానం 2010లో ప్రభుత్వ జీవోను కొట్టివేస్తూ తీర్పునిచ్చింది. ఈ తీర్పును సవాల్ చేస్తూ తెలంగాణ ప్రభుత్వం, సొసైటీలు సుప్రీంకోర్టులో పిటిషన్లు దాఖలు చేశాయి. అప్పటి నుంచి ఈ కేసు సుప్రీంకోర్టులో కొనసాగుతోంది. అయితే.. 2022లో అప్పటి అటార్నీ జనరల్ కెకె వేణుగోపాల్ వాదనలు వినిపిస్తూ రాజకీయ నాయకులు, న్యాయమూర్తులు, ఇతరులకు గ్రేటర్ పరిధిలో భూకేటాయింపులను నిషేధించాలని వాదించారు. సుదీర్ఘ వాదనల తరువాత ఈ పిటిషన్లపై సోమవారం సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సంజీవ్ ఖన్నా, జస్టిస్ దీపాంకర్ దత్తాలతో కూడిన ద్విసభ్య ధర్మాసనం తుది తీర్పు వెలువరించింది. మొత్తం 64 పేజీల తీర్పు కాపీలో కీలక అంశాలను ప్రస్తావించింది.

ప్రతివాది కేశవ్ రావు యాదవ్ వాదనలతో ఏకీభవిస్తున్నట్టు వెల్లడించింది. గ్రేటర్ హైదరాబాద్ పరిధిలో ప్రజాప్రతి నిధులు, అధికారులు, జర్నలిస్టుల సొసైటీలకు హౌసింగ్ కోసం ఇచ్చిన భూకేటాయింపులు రద్దు చేస్తున్నట్టు పేర్కొంది. ఈ పిటిషన్‌లో భాగంగా సుప్రీంకోర్టు ధర్మాసనం గతంలో ఇచ్చిన అన్ని మధ్యంతర ఉత్తర్వులు ప్రస్తుత తీర్పునకు లోబడి ఉంటాయని స్పష్టం చేసింది. దీంతో జర్నలిస్టుల వరకు మేలు చేసేలా గతంలో మాజీ సీజేఐ ఎన్‌వి రమణ ఇచ్చిన మధ్యంతర ఉత్తర్వులు వీగిపోనున్నాయి. ఈ తుది తీర్పు వెలువరించడాన్ని తాము సముచితంగా భావిస్తున్నట్టు సీజేఐ ధర్మాసనం తెలిపింది. సొసైటీ సభ్యులకు... స్టాంప్ డ్యూటీ, రిజిస్ట్రేషన్‌తో సహా వారు చెల్లించిన డిపాజిట్ అమౌంట్‌ను వడ్డీతో సహా తిరిగి ఇచ్చేయాలని ఆదేశాల్లో పేర్కొంది. అలాగే దేశ అభివృద్ధి కోసం పాటుపడే వారికి(స్పోర్ట్స్, ఎమినెంట్ పర్సనాలిటీ) స్థలాలు ఇవ్వాలని తెలంగాణ ప్రభుత్వానికి అబ్జర్వేషన్లు చేసింది. ఫైనల్‌గా ఈ కేసులో ఇప్పటి వరకు దాఖలైన అన్ని పిటిషన్లను కొట్టివేస్తున్నట్టు స్పష్టం చేసింది.

సెప్టెంబర్ 8న భూ కేటాయింపు స్థల పత్రాలందజేసిన సీఎం

మాజీ సీజేఐ ఎన్‌వి రమణ తన పదవీ విరమణకు ముందు... ఎమ్మెల్యేలు, ఎంపీలు, సివిల్ సర్వెంట్ల సొసైటీలను, జర్నలిస్టుల సొసైటీలను వేరు చేస్తూ మధ్యంతర తీర్పునిచ్చారు. దీంతో జర్నలిస్టులకు భూకేటాయింపుపై సమస్యకు పరిష్కారం దొరికినట్టైంది. అయితే... అదిగో, ఇదిగో అంటూ జర్నలిస్టులకు స్థలాలు ఇవ్వకుండానే మాజీ సీఎం కేసీఆర్ ఆ పదవి నుంచి దిగిపోయారు. గతేడాది చివరిలో జరిగిన ఎన్నికల్లో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చింది. హైదరాబాద్‌లో పని చేస్తోన్న జర్నలిస్టులకు ఇండ్ల స్థలాలు ఇవ్వడంలో... ఎన్నో ప్రభుత్వాలు విఫలమైనా, సీఎం రేవంత్ రెడ్డి మాత్రం ఎలాంటి ఆటంకాలు లేకుండా ఈ పని పూర్తి చేశారు. ఇచ్చిన మాట ప్రకారం... దాదాపు 17 ఏండ్లుగా నడుస్తోన్న జర్నలిస్టులకు ఇండ్ల స్థలాల పంపిణీకి ఆయన చొరవ చూపారు. అర్హులైన జవహార్ లాల్ నెహ్రూ జర్నలిస్ట్ హౌసింగ్ సొసైటీ మెంబర్లకు సెప్టెంబర్ 8న స్థల పత్రాలను అందజేశారు. అయితే తాజా తీర్పుతో పత్రాలు పొందిన జర్నలిస్టులకు ఎదురుదెబ్బే తగిలింది.

యువతి అదృశ్యం



నవతెలంగాణ-చంపాపేట్

సైదాబాద్ పోలీస్ స్టేషన్ పరిధిలో యువతి అదృశ్యమైన సంఘటన చోటుచేసుకుంది. యాకుత్‌పురా నియోజకవర్గం సైదాబాద్ మండలం సింగరేణి కాలనీలో అలివేలు తన కుటుంబ సభ్యులతో కలిసి నివాసం ఉంటుంది. కూతురు మహేశ్వరి డాన్సర్‌గా ఈవెంట్స్‌కు వెళ్తూ ఉంటుంది. మహేశ్వరి ఈవెంట్స్‌కు వెళ్లి సాయంత్రానికి ఇంటికి వచ్చేది. ఈనెల 18న ఈవెంట్‌కి వెళ్లి తిరిగి రాకపోవడాన్ని గమనించిన కుటుంబ సభ్యులు తన సెల్ ఫోన్‌కు చేయగా స్విచ్ ఆఫ్ వచ్చింది. బంధువుల వద్ద కూడా ఎలాంటి ఆచూకీ లభించలేదు. దీంతో పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఈ మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్టు తెలిపారు.

టిఫిన్ చేయడానికి వెళ్లి ఇంటికి తిరిగిరాని బాలుడు



నవతెలంగాణ-నాగోల్

టిఫిన్ చేయడానికి వెళ్లి ఇంటికి తిరిగి బాలుని ఘటన నాగోల్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. నాగోల్ పోలీస్ స్టేషన్ ఎస్ఐ శివ నాగ ప్రసాద్ అందించిన సమాచారం మేరకు.. నాగోలు డివిజన్లోని జైపూర్ కాలనీలో నివాసం ఉంటున్న ఉత్తరప్రదేశ్ చెందిన మహమ్మద్ మోసలిన్ 15 ఏండ్ల బాలుడు ఈ నెల 24న ఉదయం టిఫిన్ చేయడానికి టిఫిన్ సెంటర్‌కు వెళ్లి ఇంటికి తిరిగి రాలేదని తెలిపారు. అతని వద్ద ఎలాంటి ఫోన్ సౌకర్యం లేకపోవడం పట్ల పరిసర ప్రాంతాలలో ఆచూకీ కోసం విచారించిన ఫలితం లేకపోయిందని కుటుంబ సభ్యులు తెలిపినట్లు ఎస్సై తెలిపారు. చట్టపరమైన చర్యలు చేపట్టి టిఫిన్ చేయడానికి వెళ్లి తిరిగిరాని మా తమ్ముని ఆచూకీ కనుగొని తమకు న్యాయం చేయాలని కోరుతూ బాలుని అన్న మహమ్మద్ అక్రమ్ సోమవారం ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు జరుగుతున్నట్లు ఎస్సై శివ నాగ ప్రసాద్ తెలిపారు.

పాఠశాల కూల్చివేతను పరిశీలించిన విద్యాశాఖ అధికారి



నవతెలంగాణ-నాగోల్

నాగోలు డివిజన్ పరిధిలోని బండ్లగూడ ప్రాథమిక పాఠశాలను సోమవారం మేడ్చల్ జిల్లా విద్యాశాఖ అధికారిని విజయకుమారి, ఉప్పల్ మండల ఎంఈఓ రామారావు పరిశీలించారు. పాఠశాల కోసం కేటాయించిన 278 గజాల స్థలంలో ప్రయివేట్ వ్యక్తులు ఆక్రమంగా పాఠశాల స్థలాన్ని కబ్జా చేయాలని ప్రయత్నాలు చేస్తున్నారని బండ్లగూడ ప్రాథమిక పాఠశాల పరిరక్షణ సమితి సభ్యులు అధికారులకు ఫిర్యాదు చేయడంతో సోమవారం విద్యాశాఖ అధికారులు పాఠశాల స్థలంలో కూల్చివేసిన స్థలాన్ని పరిశీలించారు. అక్టోబర్ 21న ఓ ప్రయివేట్ వ్యక్తి కోర్టులో దావా దాఖలు చేసి కోర్టులో తీర్పు తమకు అనుకూలంగా వచ్చిందని పోలీస్ ప్రొటక్షన్ సహాయంతో పాఠశాల భవనాన్ని కూల్చివేశారని తెలిపారు. అదే అదనుగా భావించి మరికొంత మంది వ్యక్తులు పాఠశాల స్థలాన్ని కబ్జా చేయాలని ప్రయత్నాలు చేస్తున్నారని తెలిపారు. ప్రస్తుతం బండ్లగూడ ప్రాథమిక పాఠశాల ప్రయివేట్ భవనంలో రెండు ఇరుకు గదుల్లో 120 మంది విద్యార్థులకు ముగ్గురు ఉపాధ్యాయులు బోధనాభ్యసన కార్యక్రమాలు నిర్వహిస్తున్నారని పరిరక్షణ సభ్యులు విద్యాశాఖ అధికారిని దృష్టికి తెచ్చారు. విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. పాఠశాలకు కేటాయించిన ప్రభుత్వ భూమిని మీద సర్వే చేయించి ఈ భూమిని పాఠశాలకు అప్పగించాలని కోరారు. ఈ సందర్భంగా డీఈవో విజయకుమార్ మాట్లాడుతూ.. పాఠశాల కేటాయించిన స్థలంలో మరో ఆరు నెలల్లో పాఠశాలకు శాశ్వత భవనం నిర్మిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో బండ్లగూడ ప్రాథమిక పాఠశాల పరిరక్షణ సమితి సభ్యులు సీహెచ్ జంగయ్య, తూర్పాటి చిరంజీవి, సహదేవ్ గౌడ్, శ్రీనివాసాచారి, వెంకటేష్, గడ్డం రామారావు తదితరులు పాల్గొన్నారు.

కుల గణనకు ప్రజలు సహకరించాలి

- **మున్సిపల్ కమిషనర్ వెంకట్రామ్**



నవతెలంగాణ-బడంగ్ పేట్

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన కుల గణన సర్వేకు ప్రజలందరు భాగస్వాములు కావాలని జల్‌పల్లి మున్సిపల్ కమిషనర్ వెంకట్రామ్ కోరారు. సోమవారం ఆయన మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన సమగ్ర కుటుంబ సర్వేలో భాగంగా జల్‌పల్లి మున్సిపాలిలో 28 వేల 175 కుటుంబాలను గుర్తించడం జరిగిందని, అందులో భాగంగా సోమవారనికి 24,376 సర్వే పూర్తి చేయడం జరిగిందన్నారు. మిగిలిన వాళ్ళు ఎవరైనా మూడు రోజులలోగా సర్వే పూర్తి చేయించుకోవాలని తెలిపారు. ప్రభుత్వ ఆదేశాల అనుసారం ఒక కుటుంబం కూడా మిగిలిపోకూడదని, ఈ నెల చివరి వరకు కుల గణన సర్వే పూర్తి చేయాలని ఎన్యూమరేటర్లను అదేశించటం జరిగిందన్నారు. ఈ విషయంలో ప్రజలకు ఎలాంటి అనుమానం ఉన్న తమ ఇంటికి ఎన్యూమరేటర్ రాకున్నా కానీ ఈ క్రింది నెంబర్లకు కాల్ చేయవలసినదిగా మున్సిపల్ కమిషనర్ జలపల్లి కమిషనర్ వెంకట్రామ్ తెలిపారు. సర్వే నిర్వహించకుండ మిగిలిన కుటుంబాల వారు మున్సిపల్‌లోని మౌజొద్దీన్ మేనేజర్ 9553577753, బాను చందర్ రెవెన్యూ ఇన్స్పెక్టర్ 7013549605, త్రివేణి డాటా ఎంట్రీ ఆపరేటర్ 9866837120 పోన్ చేసి వివరాలను తెలియచేయాలని కోరారు.

అక్రమ నిర్మాణాలు చేపడితే చర్యలు తప్పవు



- **తహశీల్దార్ ఇందిర దేవి**

నవతెలంగాణ-బడంగ్ పేట్

ప్రభుత్వ భూముల్లో అక్రమ నిర్మాణాలు చెపడితే కట్టిన చర్యలు తీసుకుంటామని బాలాపూర్ మండల తహశీల్దార్ ఇందిర దేవి హెచ్చరించారు. సోమవారం మహేశ్వరం నియోజకవర్గం బాలాపూర్ మండలంలోని బాలాపూర్ గ్రామంలో ప్రభుత్వ భూమి సర్వే నెంబర్ 74లో కొందరు కోట్లాది రూపాయల విలువ చేసే ప్రభుత్వ భూమిని అక్రమంగా ఆక్రమించుకొని నిర్మాణాలు చేపట్టినట్లు తెలిపారు. విషయం తెలుసుకున్న రెవెన్యూ అధికారులు జేసీబీ సహాయంతో అక్రమ నిర్మాణాలను కూల్చి వేసినట్లు తెలిపారు. గతంలో కొందరు రియల్ ఎస్టేట్ వ్యాపారులు ఎంతో విలువైన ప్రభుత్వ భూములను స్వాధీనం చేసుకోవటం జరిగిందని అలాంటి వారిపై దర్యాప్తు చేసి చర్యలు తీసుకోవటం జరుగుతుందన్నారు. మండలంలో ఎక్కడ ప్రభుత్వ భూములను ఆక్రమించి వెంచర్లు, ఇండ్ల నిర్మాణా చేసిన వారు ఎంతటి వారైనా కఠిన చర్యలు తీసుకోవటంతో పాటు కేసులు నమోదు చేయటం జరుగుతుందని తహశీల్దార్ హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో అర్ఐ. షేక్ జామిల్, రెవెన్యూ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

సమగ్ర కుటుంబ సర్వే సఫలం

- **నమోదు చేసుకోని వారు ఇప్పటికైనా చేసుకోండి**
- **వందశాతం సర్వేకు సహకరించండి**
- **ఎంపీడీఓ శ్రీవాణి**



నవతెలంగాణ-అబ్దుల్లాపూర్ మెట్

రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు నిర్వహించిన సమగ్ర కుటుంబ సర్వే అబ్దుల్లాపూర్ మెట్ మండలంలో 95 శాతం పూర్తయిందని ఎంపీడీఓ శ్రీవాణి అన్నారు. అందుకు సంబంధించిన ప్రకటనను సోమవారం విడుదల చేశారు. ఈ నెల తొమ్మిదవ తేది నుంచి ప్రారంభమైన సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే మండలంలోని వివిధ గ్రామాలలో 95 శాతం పూర్తి చేసినట్లు తెలిపారు. ఇంకా అవాస ప్రాంతాల్లో నివాసం ఉండే కుటుంబాల వద్దకు అధికారులు పోలేకున్నా, అందుబాటులో లేక, ఇంటికి తాళం వేసి ఉన్న సందర్భంలో సర్వేలో నమోదు కానీ కుటుంబాలు వంద శాతం సర్వే పూర్తికి చేయుటకు గ్రామ పంచాయతీ కార్యదర్శి /మండలం పరిషత్ అధికారి చరవాణి (మొబైల్ ఫోన్) నెం.8317679293 ద్వారా లేక ప్రత్యక్షంగా సంప్రదించి మీ కుటుంబాన్ని సర్వేలో నమోదు చేసుకోవాలన్నారు. ఈ సదావకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలి కోరారు.

ఎస్టీపీలను సందర్శించిన ఫ్రెంచ్ బృందం



నవతెలంగాణ-సిటీబ్యూరో

ఫ్రాన్స్ దేశానికి చెందిన బృందం అత్తాపూర్‌లో జలమండలి నిర్మించిన ఎస్టీపీలను సందర్శించింది. మూసీ రివర్ డెవలప్ మెంట్‌పై చేస్తున్న వర్క్ షాప్‌లో భాగంగా వారు అక్కడి ఎస్టీపీలను సందర్శించారు. ఎస్టీపీల పనితీరు, మురుగు నీటి శుద్ధి ప్రక్రియలో దశలు, అవలంబించే పద్ధతులు, ఉపయోగించే సీక్వెన్సియల్ బ్యాచ్ రియాక్టర్ సాంకేతికత తదితర వివరాల గురించి జలమండలి జనరల్ మేనేజర్ వాస సత్యనారాయణ వారికి తెలిపారు. బృందం వెలిబుచ్చిన సందేహాలను నివతి చేశారు. ' లెస్ అటెలియర్స్ డి సెర్జీ' అనే ఇంటర్నేషన్ అర్బన్ ప్లానింగ్ అసోసియేషన్ 'వాటర్ అండ్ మెట్రో పాలిటైజేషన్-ఏ బయో క్లైమాటిక్ సిటీ ఆఫ్ లేక్స్' అనే అంశం మీద అంతర్జాతీయ వర్క్ షాప్ నిర్వహిస్తోంది. ఇది నేటి నుంచి వచ్చే నెల 6 వరకు జరగనుంది. దీనికి మూసీ రివర్ డెవలప్ మెంట్ కార్పొరేషన్ లిమిటెడ్ ఆతిథ్యమిస్తోంది. వేగంగా జరుగుతున్న పట్టణీకరణ, హైదరాబాద్ నగరంలో నీటి నిర్వహణ, అందులోని సవాళ్లు అనే అంశాలపై దృష్టి సారించనుంది. ఎస్టీపీల పరిశీలనకు వచ్చే బందం కోసం జలమండలి పలువుర్ని నోడల్ అధికారుల్ని నియమించింది. ఈ నెల 28న జలమండలిని విదేశీ బందం సందర్శించనుంది. ఈ పర్యటనలో రంగారెడ్డి జిల్లా అదనపు కలెక్టర్, జీహెచ్ఎంసీ అదనపు కమిషనర్, మూసీ రివర్ డెవలప్ మెంట్ కార్పొరేషన్ ఎస్ఈ, నీటిపారుదల శాఖ ఈఈ, జలమండలి, ఎన్ఐయూఎం అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

ఘనంగా ఎల్బీనగర్‌లో సీపీఐ(ఎం) మహాసభ



- **ప్రభుత్వం ఆరు గ్యారెంటీలను ఖచ్చితంగా అమలు చేయాలి**
- **సీపీఐ(ఎం) రంగారెడ్డి జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు**

నవతెలంగాణ-హస్తినాపురం

రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల్లో హామీ ఇచ్చిన ఆరు గ్యారెంటీలను ఖచ్చితంగా అమలు చేసి, హైడ్రా పనుల నేపథ్యంలో నిరాశ్రయులైన పేదవారికి వెంటనే పునరావసం కల్పించాలని సీపీఐ(ఎం) రంగారెడ్డి జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులుఎం.చంద్ర మోహన్ అన్నారు. హస్తినాపురం డివిజన్ పరిధిలోని భూపేష్ గుప్త నగర్ కాలనీలో గల మహిళా భవన్‌లో సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో ఎల్బీనగర్ సర్కిల్‌లో ద్వితీయ మహాసభలు జరిగాయి. సీపీఐ(ఎం) స్థానిక నాయకత్వంతో కలిసి టీ.కే.ఆర్ కమాన్ నుంచి నందనవనం లక్కీ హోటల్ వరకు ర్యాలీని నిర్వహించి అనంతరం పార్టీ జెండాను సీపీఐ(ఎం) సీనియర్ నాయకురాలు ఎం.డి కమర్ ఆవిష్కరించారు. సీపీఐ(ఎం) సీనియర్ నాయకులు మంథని యాదయ్య అధ్యక్షత వహించిన మహాసభలలో ఎల్బీనగర్ సర్కిల్ నూతన కార్యదర్శిగా ఆలేటి ఎల్లయ్యను ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా ఎం.చంద్ర మోహన్ మాట్లాడుతూ.. కార్పొరేటు బహుళ జాతి కంపెనీలకూ వత్తాసుగా బీజేపి ప్రభుత్వం కార్మిక చట్టాలను తుంగలో తొక్కి, కార్మిక చట్టాలను మారుస్తూ, 4 లేబర్ కోడ్స్ కార్మికులకు వ్యతిరేకంగా చట్టాలు తీసుకొచ్చారని ఆవేదన వ్యక్తం చేశారు. జిల్లా భారత రాజ్యాంగంలో ఉన్న హక్కులని భారత రాజ్యాంగాన్ని మార్చటానికి బీజేపీ ప్రభుత్వం కుట్ర చేస్తుందని దుయ్యబట్టారు. కవిత మాట్లాడుతూ.. ఇప్పటికే మహిళలపైన నిత్యం అత్యాచారాలు దళితులపైన దాడులు దౌర్జన్యాలు విపరీతంగా పెరిగిపోయాయని, రాష్ట్ర ప్రభుత్వం ఆరు గ్యారెంటీల పేరిట ఇచ్చిన హామీలను నిలబెట్టుకోవాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సీపీఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యులు కీసరి నర్సిరెడ్డి మాట్లాడుతూ.. భూపేష్ గుప్తా నగర్‌లో ఉన్న చాపల చెరువు భూమిని అధికారులు సర్వే చేసి ప్రజలకు నిజాలు తెలియజేసే విధంగా అధికారులు చర్యలు చేపట్టాలని, హైడ్రా పేరుతో పేదలను కాంగ్రెస్ ప్రభుత్వం వేదిస్తుందని వెంటనే ఇలాంటి చర్యలకు స్వస్తి పలకాలని పేర్కొన్నారు. ఎల్బీనగర్ సర్కిల్ నూతన కార్యదర్శిగా ఎన్నికైన ఆలేటి ఎల్లయ్య మాట్లాడుతూ.. సీపీఐ(ఎం) ఎల్లప్పుడు పేదల పక్షాన నిలబడుతూ ఆలూ పెరుగని పోరాటాలు చేస్తున్నదని, స్థానికంగా పార్టీ బలోపేతానికి కృషి చేస్తానని, తనపై నమ్మకం వుంచి ఎకగ్రీవంగా కార్యదర్శిగా ఎన్నుకున్న కమిటీ సభ్యులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సరూర్ నగర్ సర్కిల్ కార్యదర్శి సిహెచ్ వెంకన్న, పార్టీ నాయకులు రవీంద్ర యాదవ్, శివయ్య కే.రాములు, శ్రీనివాస్, లక్ష్మయ్య, రాధమ్మ, అంజమ్మ, సాలమ్మ తదితరులు పాల్గొన్నారు.

దీక్షా దివాస్‌ను విజయవంతం చేద్దాం

- **బీఆర్ఎస్ ప్రధాన కార్యదర్శి**

ఎం.అరవింద్ శర్మ



నవతెలంగాణ-దిల్‌సుఖ్ నగర్

తెలంగాణ రాష్ట్ర సాధన కోసం రాజీలేని పోరాటం చేసిన మాజీ సీఎం కేసీఆర్ చేసిన దీక్ష దివాస్‌ను విజయవంతం చేద్దామని మహేశ్వరం నియోజకవర్గం బీఆర్ఎస్ ప్రధాన కార్యదర్శి మురుకుంట్ల అరవింద్ శర్మ పిలుపునిచ్చారు. సోమవారం ఆర్‌కె పురం డివిజన్ పార్టీ కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ.. తెలంగాణ సాధన లక్ష్యంగా నాడు కేసీఆర్ చేపట్టిన దీక్ష దివాస్ తెలంగాణ ఉద్యమంలో అత్యంత కీలకమైనదని వివరించారు. ఈ నెల 29న శంషాబాద్ రంగారెడ్డి జిల్లా పార్టీ కార్యాలయంలో నిర్వహించే కార్యక్రమానికి పార్టీకి చెందిన ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, మాజీ ఎమ్మెల్యేలు, మాజీ ఎమ్మెల్సీలు ప్రజా ప్రతినిధులు, జిల్లా నేతలు హాజరు కానున్నారని అరవింద్ శర్మ తెలిపారు. మలిదశ తెలంగాణ ఉద్యమంలో కేసీఆర్ చేపట్టిన దీక్ష దివాస్‌తో మొత్తం తెలంగాణ సమాజం రాష్ట్ర సాధన కోసం స్వచ్ఛందంగా ముందుకు వచ్చారని ఆయన అభిప్రాయపడ్డారు. రాజకీయాలకు అతీతంగా రాష్ట్రంలోని మెజారిటీ ప్రజలు సకల జనులు అందరూ రాష్ట్ర సాధన లక్ష్యంగా ఉద్యమంలో భాగ స్వాములు అయిన విషయా న్ని ఆయన ఈ సందర్భం గా గుర్తు చేశారు. శాంతి యుతంగా ప్రజాస్వామ్య బద్ధంగా దీక్ష దివాస్ చేస్తున్న కేసీఆర్‌ను అప్పటి ఉమ్మడి రాష్ట్ర పాలకులు అరెస్ట్ చేశారని ఆయన వివరించారు. అన్ని రాజకీయ పార్టీలు అన్ని వర్గాల ప్రజల ఏకైక ఏజెండా తెలంగాణ సాధన లక్ష్యం కావడానికి కేసీఆర్ దీక్షా దివాస్ ఎంతో ప్రభావం చూపిందని అరవింద్ శర్మ పేర్కొన్నారు. తెలంగాణ సాధన లేదా కేసీఆర్ చావో అన్న చందంగా దీక్షా దివాస్ హైదరాబాద్ గల్లీ నుండి ఢిల్లీ దాకా తీవ్ర ప్రభావం చూపిందని ఆయన వివరించారు. నవంబర్ 29న కేసీఆర్ చేపట్టిన దీక్షా దివాస్ సందర్భంగా శంషాబాద్‌లోని జిల్లా పార్టీ కార్యాలయంలో నిర్వహించే కార్యక్రమానికి పార్టీకి చెందిన నాయకులు కార్యకర్తలు అభిమానులు శ్రేణులు పెద్ద ఎత్తున హాజరు కావాలని అరవింద్ శర్మ విజ్ఞప్తి చేశారు. ప్రపంచ చరిత్రలో సువర్ణ అక్షరాలతో లిఖించదగిన మహత్తర ప్రజా ఉద్యమం తెలంగాణ ఉద్యమమని ఆయన అభిప్రాయపడ్డారు. ఆ ఉద్యమానికి నాయకత్వం వహించి లక్షలాది మంది స్వచ్ఛందంగా పాల్గొనే విధంగా కేసీఆర్ దీక్షా దివాస్ ప్రభావం చూపిందని ఆయన వివరించారు.

పోక్సో కేసులో నిందితుడికి మూడెండ్లు జైలు శిక్ష



నవతెలంగాణ-బడంగ్ పేట్

బాలాపూర్ పోలీస్ స్టేషన్ పరిధిలో ఒక బాలికను ప్రేమ పేరుతో వేధించి, అసభ్యకరంగా ప్రవర్తించి, లైంగిక దాడికి ప్రయత్నించిన కేసులో మహమ్మద్ జియాన్ అనే వ్యక్తికి మూడేండ్లు జైలు శిక్ష పడింది. 23 ఏండ్ల మహమ్మద్ జియాన్ డ్రైవర్‌గా పనిచేస్తున్నాడు. అతడి తండ్రి యాకుబ్ అలీ అన్సారీ. ఇన్‌స్పెక్టర్ సుధాకర్ సోమవారం మీడియాతో మాట్లాడుతూ వివరాలు తెలిపారు. నిందితుడికి పోక్సో చట్టం ప్రకారం మూడు సంవత్సరాల కఠిన కారాగార శిక్ష పడింది. గతంలో బాలాపూర్ పోలీస్ స్టేషన్ పరిధిలో నమోదైన ఈ కేసులో U/S 354 (A) IPC SEC 8 ఆఫ్ పోక్సో చట్టం, బాలాపూర్ స్టేషన్ SEC NO 724/2020, లైంగికదాడి, పోక్సో చట్టం ప్రకారం రంగారెడ్డి జిల్లా, ఎల్.బి.నగర్‌లోని ఫాస్ట్ ట్రాక్ ప్రత్యేక న్యాయమూర్తి.. నిందితుడిని సోమవారం దోషిగా నిర్ధారించినట్టు ఇన్‌స్పెక్టర్ తెలిపారు. ఈ కేసు లో నిందితుడికి మూడు సంవత్సరాల కఠిన కారాగార శిక్షతో పాటు రూ.5,000 జరిమానా విధించారు. అదే విధంగా బాధితురాలికి నష్టపరిహారం రూ.100,000 అందించారని, ఈ కేసులో అదనపు పబ్లిక్ ప్రాసిక్యూటర్ సునీత వాదనలు వినిపించటం జరిగిందని ఇన్‌స్పెక్టర్ సుధాకర్ తెలిపారు.

బీజేపీ నాయకునిపై దాడి



నవతెలంగాణ-ధూల్ పేట్

బీజేపీ రాష్ట్ర మాజీ అధికార ప్రతినిధి మీర్ ఫిరాసత్ అలీ బాక్రిపై ముగ్గురు వ్యక్తులు దాడి చేసిన సంఘటన మీర్ చౌక్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. బాధితుడి ఫిర్యాదు మేరకు నిందితులపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. మీర్ చౌక్ ఇన్ స్పెక్టర్ రాచకొండ రవీందర్ తెలిపిన వివరాల ప్రకారం.. దారుల్ షిఫా ప్రాంతానికి చెందిన మీర్ ఫిరాసత్ అలీ బాక్రీ శనివారం రాత్రి పురాని హవేలీలోని ఆషుర్ ఖానా వద్ద జరిగిన ఓ కార్యక్రమంలో పాల్గొన్న సందర్భంగా ముగ్గురు తనపై దాడి చేసినట్లు ఫిర్యాదు చేశారన్నారు. ఆయన ఫిర్యాదు మేరకు ముగ్గురిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామన్నారు.

బీజేపీ విజయంపై సంబరాలు చేస్తుండగా..

మహారాష్ట్రలో బీజేపీ విజయం సందర్భంగా దారుషిఫా, పురాని హవేలీ తదితర ప్రాంతాల్లో సంబరాలు చేస్తుండగా జోహిర్ బిన్ సాబేర్, జాన్ బీన్ సాబేర్, ఫారూఖ్ జలాల్ తనపై దాడికి పాల్పడ్డారని ఆయన తెలిపారు. దీంతో తాను ఉస్మానియా ఆస్పత్రిలో చికిత్స పొంది మీర్ చౌక్ పోలీసులకు ఫిర్యాదు చేశానన్నారు. ఈ విషయంలో నిందితులను కఠినంగా శిక్షించాలని ఆయన డిమాండ్ చేశారు.

రజక వృత్తిదారులను ఎస్సీలో కలపాలి

- **రజక సంఘం నేతలు**



నవతెలంగాణ-నాగోల్

తెలంగాణ రాష్ట్రంలో బీసీ జాబితాలో ఉన్న రజకులను ఎస్సీ జాబితాలో కలపాలని కోరుతూ రజక సంఘం నేతలు సోమవారం బీసీ కమిషన్ చైర్మెన్ నిరంజన్‌కు వినతి పత్రాన్ని అందించారు. తెలంగాణ రాష్ట్ర రజక వృత్తిదారుల సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బొడ్డుపల్లి కృష్ణ మాట్లాడుతూ.. భారతదేశానికి స్వతంత్రం వచ్చి దశాబ్దాలు అవుతున్న భారత రాజ్యాంగం కల్పించిన హక్కుల ద్వారా మౌలిక వసతులు రాజ్యాంగ ఫలాలను పొందలేక రజక సామాజిక వర్గం వెనుకకు నెట్టు వేయబడిందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. భారతదేశానికి రాజ్యాంగం ఒకటే అయినప్పుడు, రాజ్యాంగం ద్వారా సంక్రమించిన హక్కులు అందరికీ సమానంగా అందుతున్నప్పుడు, మేము వాటిని అందుకోలేకపోతున్నామని, బీసీ జాబితాలో ఉండడమే కారణమని వెల్లడించారు. 18 రాష్ట్రాల్లో, రెండు కేంద్ర పాలిత ప్రాంతాల్లో ఎస్సీ జాబితాలో ఉన్న రజకులు, తెలంగాణలో బీసీ జాబితాలో చేర్చడమే ప్రధాన కారణం. కావున ఉద్యోగ పరంగా, విద్యాపరంగా, ఉపాధిపారంగా, రాజకీయంగా, సామాజికంగా, చట్టసభలలో రిజర్వేషన్ల కల్పన కొరకు, బడ్జెట్లో నిధులు కేటాయింపు కొరకు, రాజ్యాంగం కల్పించే అన్ని మౌలిక వసతులు అనుభవించడానికి, రజక వృత్తిదారులు, రజక సామాజిక వర్గాన్ని ఎస్సీ జాబితాలో చేర్చాలని బీసీ కమిషన్ చైర్మెన్ ద్వారా విన్నవించుకుంటున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో పగిళ్ల జోజీ, గోరు గంటి కృష్ణ, పగడాల ఎల్లయ్య, దండు నిరంజన్, పుట్ట లక్ష్మన్, సంగు సైదారావు, బతరాజు నర్సింహా, కేతరాజు నర్సింహులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యే శంకుస్థాపన..



నవతెలంగాణ-తుర్కయంజాల్

మునగనూరులోని గుట్టపై పద్మావతి సమేత వెంకటేశ్వరస్వామి ఆలయ నిర్మాణానికి ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్‌రెడ్డి రంగారెడ్డి సోమవారం భూమిపూజ చేశారు. రాష్ట్ర రోడ్ల అభివృద్ధి కార్పొరేషన్ చైర్మెన్ మల్‌రెడ్డి రాంరెడ్డి, మున్సిపల్ చైర్‌పర్సన్ అనురాధ రాంరెడ్డి, కుటుంబ సభ్యులతో కలిసి భూమిశుద్ధి కార్యక్రమంలో మల్‌రెడ్డి రంగారెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. జూబ్లీహిల్స్‌లో ఉన్న దేవాలయం మాదిరి ఇక్కడ నిర్మిస్తున్న ఆలయాన్ని అభివృద్ధి చేస్తానని పేర్కొన్నారు. ఈ ఆలయానికి ప్రాచ్యగిరి అని నామకరణం చేస్తున్నట్టు తెలిపారు. గత పదేళ్లగా ఇక్కడ ఆలయ నిర్మాణానికి ప్రయత్నిస్తున్నా వెంకటేశ్వరుని సంకల్పం ఇప్పుడు రావడం ఆనందంగా ఉందని తెలిపారు. సకల సౌకర్యాలతో ఆలయ నిర్మాణం చేపడుతామని అన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు సప్తగిరి డెవలపర్స్ అధినేత బొక్క భీంరెడ్డి, మల్‌రెడ్డి యాదిరెడ్డి, అభిషేక్‌రెడ్డి, స్థానిక కౌన్సిలర్ వేముల స్వాతి, అమరేందర్‌రెడ్డి, కౌన్సిల్ కాంగ్రెస్ ఫ్లోర్ లీడర్ కొశికె ఐలయ్య, కౌన్సిలర్లు నక్క శివలింగం గౌడ్, కాకుమాను సునీల్, నాయకులు కుంట గోపాల్‌రెడ్డి, వంగేటి గోపాల్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

విద్యుత్తు సమస్యల పరిష్కారానికి కృషి



- **కౌన్సిలర్ బొక్క రవీందర్ రెడ్డి**

నవాతెలంగాణ-తుర్కయంజాల్

తుర్కయంజాల్ మున్సిపాలిటీ పరిధి ఇంజాపూర్ 14వ వార్డులో విద్యుత్ సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని స్థానిక కౌన్సిలర్ బొక్క రవీందర్‌రెడ్డి తెలిపారు. సోమవారం వార్డు పరిధిలోని నీలాద్రినగర్ కాలనీలో విద్యుత్ అధికారులతో కలిసి కౌన్సిలర్ రవీందర్‌రెడ్డి పర్యటించారు. కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్, స్థానిక ప్రజలతో కలిసి సమావేశమై కాలనీ సమస్యలపై చర్చించారు. విద్యుత్ సమస్యలపై స్థానికులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా రవీందర్‌రెడ్డి మాట్లాడుతూ.. నివాస గృహాలపై నుంచి వెళ్తున్న కరెంట్ తీగలను తొలగిస్తామని హామీ ఇచ్చారు. మున్సిపల్ నిధులతో కాలనీలో ఇళ్లపై నుంచి వెళ్తున్న తీగలను తొలగించి, నాలుగు నూతన స్తంబాలను ఏర్పాటు చేశామని పేర్కొన్నారు. అలాగే కాలనీ వాసుల విజ్ఞప్తి మేరకు నూతన ట్రాన్స్‌ఫార్మర్ ఏర్పాటు చేసేందుకు స్థలాన్ని పరిశీలించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో డీఈ సురేష్, ఏడీఈ శ్రీనివాస్, ఏఈ రాములు తదితరులు పాల్గొన్నారు.

సర్వేలో ప్రజలందరూ భాగస్వాములు కావాలి

- **కమిషనర్ సరస్వతి**



నవతెలంగాణ-బడంగ్ పేట్

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన సామాజిక, ఆర్థిక, విద్య, ఉపాధి, రాజకీయ, కుల గణన సర్వే మరో రెండు రోజుల్లో ముగియనుందని కమిషనర్ సరస్వతి అన్నారు. బడంగ్ పేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో ఉన్న 32 డివిజన్లలో 86.4శాతం సర్వే పూర్తి చేయటం జరిగిందని సోమవారం అమె ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా అమె మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వం ఆదేశం మేరకు మున్సిపల్ కార్పొరేషన్ ఎన్యూమరెటర్లు, సుపర్వైజర్లతో కలసి సర్వే పూర్తి చేయటం జరుగుతుందన్నారు. మరో రెండు రోజుల్లో సర్వే ముగుస్తుందని ప్రజలందరు సర్వేలో భాగస్వాములు కావాలని కోరారు. ఇంటికి ఎవ్వరైనా తాళం వేసిన వారుంటే నేరుగా నోడల్ అధికారి నరసింహ రాజ్‌కు ఫోన్ నెంబర్.9849452398కు ఫోన్ చేసి తమ వివరాలను తెలియచేయాలని కోరారు.

532 మందికి ఉచితంగా కండ్లద్దాలు పంపిణీ

నవతెలంగాణ-సిటీబ్యూరో

ఐఆర్‌బీ గోల్కొండ ఎక్స్‌ప్రెస్ వే ప్రయివేటు లిమిటెడ్ ఆధ్వర్యంలో ఈ నెల 21 నుంచి 23వ తేదీ వరకు నిర్వహించిన ఉచిత కంటివైద్య శిబిరం, భద్రతా శిక్షణ శిబిరంలో కంటి పరీక్షలు చేయించుకున్న భారీ వాహనాల డ్రైవర్లలో 532 మందికి ఉచితంగా కండ్లద్దాలను పంపిణీ చేయనున్నారు. ఈ శిబిరం వనస్థలిపురం ఆటోనగర్‌లోని హైదరాబాద్ గూడ్స్ ట్రాన్స్‌పోర్ట్ అసోసియేషన్ భవనంలో నిర్వహించిన విషయం తెలిసిందే. ఓఆర్ఆర్ మీదుగా వాహనాలు నడిపించే 761 మంది భారీ వాహనాల డ్రైవర్లు ఈ శిబిరంలో పాల్గొని ఉచితంగా కంటి పరీక్షలు చేయించుకున్నారు. ఈ సందర్భంగా ఐఆర్‌బీ గోల్కొండ ఎక్స్‌ప్రెస్ వే ప్రయివేటు లిమిటెడ్ ప్రతినిధి మాట్లాడుతూ.. "తొలిదశలో నిర్వహించిన మూడు రోజుల శిబిరానికి స్పందన సంతృప్తికరంగా ఉంది. కంపెనీ తరఫున ఉచితంగా కండ్లద్దాలు ఇస్తుండటంతో డ్రైవర్లు ఎంతో సంతోషం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమం డ్రైవర్లకు ఉపయుక్తంగా ఉంటుందని భావిస్తున్నాం. వీరి నుంచి వచ్చిన ఫీడ్‌బ్యాక్ ఆధారంగా రెండో దశ శిబిరంలో మరింత మెరుగ్గా చేస్తాం. దీన్ని త్వరలోనే ప్రకటిస్తాం. ఈ శిబిరానికి తమ సహకారం అందించిన టాటా ఐ ఫ్లస్, ద హెచ్‌జీటీఏ, డ్రైవర్లు, అధికారులు, ఇంకా ఇందులో ప్రత్యక్షంగా, పరోక్షంగా సహకారం అందించి దీన్ని భారీగా విజయవంతం చేసిన ప్రతి ఒక్కరికీ కతజ్ఞతలు" అని తెలిపారు.

'అసత్య ప్రచారాన్ని తిప్పికొట్టాలి'

నవతెలంగాణ-ఎల్బీనగర్

శ్రీషిరిడీ సాయిబాబాపై గత కొద్దికాలంగా సోషల్ మీడియాలో జరుగుతున్న అసత్య ప్రచారాలను దిల్‌సుఖ్ నగర్ సాయి బాబా దేవాలయం మాజీ చైర్మెన్ గుండా మల్లయ్య ఖండించారు. సోమవారం విలేకరులతో ఆయన మాట్లాడుతూ.. అసత్య ప్రచారంను తిప్పికొట్టేందుకు షిరిడీ సాయి భక్త ఐక్యవేదిక ఆధ్వర్యంలో తెలంగాణాలోని అన్ని షిరిడీ సాయి మందిరాల నిర్వాహకుల సమావేశాన్ని హైదరాబాద్ నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు. 27 నవంబర్ 2024 బుధవారం ఉదయం 9 గంటలకు నాగోల్‌లోని దేవకి కన్వెన్షన్ హాల్‌లో సమావేశం ఏర్పాటు చేసుతున్నట్లు మల్లయ్య తెలిపారు. తెలంగాణాలోని అన్ని షిరిడీ సాయిమందిర నిర్వాహకులు, చైర్మెన్లు, ప్రెసిడెంట్స్, సెక్రెటరీ, ట్రెజరర్లు అందరు హాజరు కావాలని అయన కోరారు. ఇతర వివరాలకు 8885003535కి ఫోన్ చేయగలరని కోరారు. ఈ సమావేశంలో చింత పల్లి సాయిబాబా దేవాలయం చైర్మెన్ మంచి కంటి ధను జయ్య, అంబర్ పేట్ సాయి బాబా దేవాలయం సెక్రటరీ పి.వి సాయి పాల్గొన్నారు.

బిర్రు బాల మల్లయ్యకు ఘన సన్మానం



నవతెలంగాణ-నేరేడ్‌మెట్

శ్రీగంగా చారిటబుల్ ట్రస్ట్ ద్వారా ఎంతో మంది పేదవారికి ప్రతీ ఆదివారం అన్నదానం నిర్వహిస్తూ, పలు సేవా కార్యక్రమాలు చేస్తున్న బిర్రు బాలమల్లయ్యను హ్యూమన్ రైట్స్‌ఆల్ ఇండియా నేషనల్ ఫౌండర్, అధ్యక్షులు అయ్యప్ప, హ్యూమన్ రైట్స్ ఆల్ ఇండియా తెలంగాణ స్టేట్ చైర్మెన్ కేఎల్ నారాయణ రెడ్డి, హ్యూమన్ రైట్స్ ఆల్ ఇండియా తెలంగాణ స్టేట్ అధ్యక్షులు మోమిన్ భాషా సమక్షంలో నేరేడ్‌మెట్‌లో బిర్రు బాల మల్లయ్యకు గోల్డ్ సీల్డ్ బహుకరించి శాలువాలతో సన్మానించారు. ఈ సందర్భంగా బాలమల్లయ్య మాట్లాడుతూ తన సేవలను గుర్తించి గోల్డ్ సీల్డ్ బహుకరించిన హ్యూమన్ రైట్స్ ఆర్గనైజేషన్ నేషనల్ అధ్యక్షులు, రాష్ట్ర చైర్మెన్, రాష్ట్ర అధ్యక్షులకు, స్థానిక సభ్యులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో స్టేట్ ఉమెన్ కోర్టు ప్రెసిడెంట్ ఆశ, గ్రేటర్ హైదరాబాద్ ఉపాధ్యక్షురాలు సంగీత, గ్రేటర్ హైదరాబాద్ ఉపాధ్యక్షులు ఎన్ కృష్ణ, మల్కాజిగిరి నియోజకవర్గం లీగల్ సెల్ ప్రెసిడెంట్ దుర్గ, సభ్యులు, పాల్గొన్నారు.

మంచినీటి సరఫరాను మెరుగుపరచాలని వినతి



నవతెలంగాణ-నేరేడ్ మెట్

కంటోన్మెంట్ నియోజకవర్గంలోని మహేంద్ర హిల్స్‌లో ఉన్న రిజర్వాయర్ నుండి గౌతమ్ నగర్ డివిజన్ పరిధిలో ఉన్న ఇందిరా నెహ్రూ నగర్, జయగిరి లక్ష్మీనరసింహస్వామి నగర్, రామాంజనేయ నగర్, న్యూ వెంకటేశ్వర నగర్, హిల్ టాప్ కాలనీలకు మంచినీటి సరఫరాను మెరుగుపరచాలని ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి, గౌతమ్ నగర్ డివిజన్ కార్పొరేటర్ మేకల సునీత రాము యాదవ్ సూచనల మేరకు సోమవారం కంటోన్మెంట్ ఎమ్మెల్యే శ్రీ గణేష్‌కు, జలమండలి ఏఈ స్రవంతీలకు గౌతమ్ నగర్ డివిజన్ బీఆర్ఎస్ నాయకులు మేకల రాము యాదవ్‌తో కలిసి వినతిపత్రంను అందజేశారు. ఈ సందర్భంగా రాము యాదవ్ మాట్లాడుతూ.. కంటోన్మెంట్ ఎమ్మెల్యే శ్రీగణేష్ గౌతమ్ నగర్ పరిధిలోని అన్ని కాలనీలకు మంచినీటి సరఫరా మెరుగుపరచడానికి చర్యలు తీసుకుంటానని హామీ ఇచ్చినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో నర్సింగరావు, తదితరులు పాల్గొన్నారు.

బోడుప్పల్ వక్ఫ్ సమస్యను పరిష్కరించండి

- మంత్రి శ్రీధర్ బాబును కలిసిన మేయర్ అజయ్ యాదవ్



నవతెలంగాణ-బోడుప్పల్

బోడుప్పల్ కార్పొరేషన్ పరిధిలో వేలాది కుటుంబాలు ఎదుర్కొంటున్న వక్ఫ్ సమస్యకు పరిష్కారం చూపేలా చర్యలు తీసుకోవాలని బోడుప్పల్ కార్పొరేషన్ మేయర్ తోటకూర అజయ్ యాదవ్ జిల్లా ఇన్‌చార్జి మంత్రి శ్రీధర్ బాబును కోరారు. సోమవారం సచివాలయంలో మంత్రిని కలిసి సమస్య తీవ్రతను వివరించారు. బోడుప్పల్ కార్పొరేషన్ లో సుమారు పది వేల కుటుంబాలు వక్ఫ్ సమస్యను ఎదుర్కొంటున్నారని, దీని కారణంగా ప్రజలు మానసికంగా ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. ఈ సమస్యపై జిల్లా కలెక్టర్ ఇచ్చిన నివేదికను రెవెన్యూ శాఖ ద్వారా త్వరగా పరిష్కారం అయ్యేలా చొరవ చూపాలని కోరారు. చెరువుల అభివృద్ధి, సుందరీకరణ విషయంలో చేపట్టే పనులకు ఎన్వోసీ ఇచ్చేలా అధికారులకు ఆదేశాలు జారీ చెయ్యాలని కోరారు. పై సమస్యలపై సానుకూలంగా స్పందించిన మంత్రి బోడుప్పల్ కార్పొరేషన్ అభివృద్ధి కోసం కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో బోడుప్పల్ కార్పొరేషన్ కార్పొరేటర్లు, కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

సీపీఐ(ఎం) ఆఫీసులో ఫిడెల్ కాస్ట్రో వర్ధంతి



నవతెలంగాణ-కాప్రా

సీపీఐ(ఎం) మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా ఆధ్వర్యంలో కమలానగర్‌లోని పార్టీ కార్యాలయంలో ప్రముఖ కమ్యూనిస్టు యోధులు ఫిడెల్ కాస్ట్రో ఎనిమిదో వర్ధంతిని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి నాయకులు గొడుగు యాదగిరిరావు అధ్యక్షత వహించారు. జి. వెంకటేశ్వరరావు ఫిడెల్ కాస్ట్రో చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా సీనియర్ నాయకులు శ్రీమన్నారాయణ మాట్లాడుతూ.. ఫిడెల్ కాస్ట్రో క్యూబా విప్లవంలో నాయకత్వం వహించి అమెరికా సామ్రాజ్యవాద కీలుబొమ్మ బటిస్టా ప్రభుత్వంపై తిరుగుబాటు చేసి విజయం సాధించారని చెప్పారు. తర్వాత కాలంలో సోషలిస్టు విధానాలు అమలుపరిచి భూములను జాతీయం చేయటం, అమెరికన్ సామ్రాజ్యవాదుల ఆస్తులను జాతీయం చేయడం ద్వారా ప్రజలకు హక్కులు సాధించి పెట్టారని తెలిపారు. తర్వాత కాలంలో అమెరికా సామ్రాజ్యవాదం పెట్టిన ఆంక్షలు నేటికీ వారిని పట్టిపీడిస్తున్నప్పటికీ, ఐక్యంగా ప్రజలను నిలిపి అందరికీ విద్యా, వైద్యం, ఉపాధి సౌకర్యాలు సమకూర్చడమే కాకుండా ప్రపంచంలోనే ఉత్తమమైన డాక్టర్లను సృష్టించటంతో పాటు ప్రపంచానికి అవసరమైన వైద్య సేవలను అందించడంలో ప్రముఖ పాత్ర పోషించారని చెప్పారు. ఫిడెల్ కాస్ట్రోపై 630 సార్లకుపైగా అమెరికా సామ్రాజ్యవాదం సీఐఏ ద్వారా హత్య చేయటానికి ప్రయత్నించిందన్నారు. అయినా అజేయంగా నిలిచారన్నారు. అలీన ఉద్యమంలో ప్రభుత్వం తరపున కీలక పాత్ర పోషించారని చెప్పారు. వెంకటేశ్వరరావు, కోమటి రవి ఫిడెల్ కాస్ట్రో ప్రపంచానికి గొప్ప నాయకుడిగా ఎదిగారని చెప్పారు. అనంతరం హాజరైన సభ్యులందరూ ఫిడెల్ కాస్ట్రో చిత్రపటానికి పూలను వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో లక్ష్మయ్య, శ్రీమన్నారా యణ, కోమటి రవి, యాదగిరిరావు, గౌసియా, శివరామకృష్ణ, శోభ, అంజలి ఉన్నారు.

రెడ్డి సంఘం సభ్యులకు ఎమ్మెల్యే అభినందన



నవతెలంగాణ-కాప్రా

మల్లాపూర్ రెడ్డి సంఘం నూతన కార్యవర్గ సభ్యులను ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి అభినందించారు. రెడ్డి సంఘం సభ్యులు సోమవారం డాక్టర్ ఏఎస్‌రావు నగర్ డివిజన్‌లోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యేను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. రెడ్డి సంఘం అభివృద్ధికి అన్ని విధాలుగా కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో రెడ్డి సంఘం అధ్యక్షుడు కాసం రాజిరెడ్డి, ప్రధాన కార్యదర్శి శ్రీనివాస్ రెడ్డి, కోశాధికారి ముత్యంరెడ్డి, సహా కోశాధికారి రాజిరెడ్డి, ఇతర కార్యవర్గ సభ్యులను ఎమ్మెల్యే అభినందించారు. కాగా వారు ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు తెలిపారు.

వెంకటేశ్వర స్వామి వారి హుండీ లెక్కింపు

- కొబ్బరికాయల విక్రయానికి బహిరంగ వేలం



నవతెలంగాణ-కాప్రా,చర్లపల్లి

కుషాయిగూడలోని శ్రీ పద్మావతి వేంకటేశ్వరస్వామి దేవస్థానంలో స్వామి వారి నాలుగు నెలల కానుకల హుండీని సోమవారం లెక్కించారు. దేవాదాయ శాఖ పరిశీలకులు ప్రణీత్ కుమార్, ఈవో మటమ్ వీరేశం, ఆలయ అనువంశిక చైర్మెన్ సంకురి శ్రీనివాస్ గౌడ్, ఆలయ అర్చకుల సమక్షంలో హుండీని లెక్కించగా రూ. 5లక్షల 83వేల 280 రూపాయల ఆదాయం వచ్చిందని తెలిపారు. అదేవిధంగా దేవాలయంలో సంవత్సరం పాటు కొబ్బరికాయలు, పూజా సామాగ్రి విక్రయించేందుకు, కొబ్బరి ముక్కలు సేకరించుకొనుటకు కావాల్సిన లైసెన్సులు పొందేందుకు నిర్వహించిన బహిరంగ వేలం ద్వారా ఆలయానికి రూ.10లక్షల55 వేల ఆదాయం సమకూరింది. ఈ కార్యక్రమం లో తాళ్ల వెంకటేష్ గౌడ్, అమరాచారి, రామకృష్ణ ప్రేమ్ కుమార్ గౌడ్,రఘు, ఆలయ సిబ్బంది, గ్రామస్థులు, భక్తులు, తదితరులు ఉన్నారు.

పేదల సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం

- మల్లెపూల శ్రీకాంత్ యాదవ్
- రూ.2,లక్షల 40వేల సీఎంఆర్ఎఫ్ చెక్కులు అందజేత



నవతెలంగాణ - జవహర్ నగర్

పేద ప్రజల సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని జవహర్ నగర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మల్లెపూల శ్రీకాంత్ యాదవ్ అన్నారు. జవహర్ నగర్ ప్రాంతానికి చెందిన నాయిని సంపత్‌గౌడ్ అనారోగ్యంతో హాస్పిటల్‌లో చికిత్స పొందుతున్నాడు. వైద్యం కోసం సాయం కోరడంతో మేడ్చల్ నియోజకవర్గ ఇన్‌చార్జి తోటకూర వజ్రేష్ యాదవ్ సహకారంతో సీఎం సహాయనిధి నుంచి మంజూరైన రూ.2,40,000 వేల ఎల్‌ఓసీ చెక్కును సోమవారం బాధితుడి కుటుంబసభ్యులకు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సీఎం సహాయ నిధి పేదలకు వరం లాంటిదన్నారు. సీఎం రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో ప్రతి పేదవారికి ప్రభుత్వ సంక్షేమం అందచేయాలనేదే తమ లక్ష్యమన్నారు. కార్యక్రమంలో ఉపాధ్యక్షులు మాట్లా శ్రీనివాస్, భాస్కర్, యువజన నాయకులు సాయి కృష్ణ (మిట్టు), హరీష్‌రెడ్డి, బొడ్డు నవీన్, తదితరులు పాల్గొన్నారు.

రోగులకు సరిపడా మందులను సరఫరా చేయాలి

- సీఐటీయూ మున్సిపల్ వర్కర్స్ యూనియన్ జిల్లా ఉపాధ్యక్షులు ఎన్. శ్రీనివాస్



నవతెలంగాణ-నేరేడ్‌మెట్

మల్కాజిగిరి ఈఎస్ఐ డిస్పెన్సరీలో రోగులకు సరిపడా మందులు సరఫరా చేయాలని సీఐటీయూ మున్సిపల్ వర్కర్స్ యూనియన్ జిల్లా ఉపాధ్యక్షుడు ఎన్. శ్రీనివాస్ అన్నారు. సోమవారం మల్కాజిగిరి ఈఎస్ఐ డిస్పెన్సరీ ముందు మల్కాజిగిరి మున్సిపల్ వర్కర్స్ యూనియన్(సీఐటీయూ) ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. అనంతరం వైద్యాధికారులకు వినతి పత్రం అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ మల్కాజిగిరి డిస్పెన్సరీలో మున్సిపల్ వర్కర్స్ పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని, రోగుల కనీసం నాడీ కూడా చెక్ చేయకుండా ఇష్టానుసారంగా మందులు రాస్తున్నారని వాపోయారు. రాసిన మందులు కూడా సరిగ్గా ఇవ్వడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఈఎస్ఐ డిస్పెన్సరీ వైద్యాధికారుల నిర్లక్ష్యం వీడి, ప్రభుత్వం, వైద్య ఆరోగ్యశాఖ రోగులకు సరిపడా మందులు సరఫరా చేయాలన్నారు. మున్సిపల్ వర్కర్స్ పట్ల, రోగులకు సరైన పరీక్షలు నిర్వహించి సరిపడ మందులు సరఫరా చేయాలన్నారు. వైద్య సిబ్బంది రోగులపట్ల దురుసు ప్రవర్తన మానుకోవాలని, లేనిపక్షంలో కార్మికులను సమీకరించి ఆందోళన నిర్వహిస్తామని హెచ్చరించారు. అనంతరం మున్సిపల్ వర్కర్స్ యూనియన్ కార్యదర్శి కే నాగరాజు మాట్లాడుతూ.. మున్సిపల్ వర్కర్స్ పట్లవివక్ష చూపడం సరైనది కాదని, పారిశుధ్య కార్మికులు పని స్వభావం మూలంగా అనేక మంది అనారోగ్యాలపాలవుతున్నారని, వారందరికీ వైద్యం అందించాల్సిన బాధ్యత ఈఎస్ఐ డిస్పెన్సరీది అని తెలిపారు. కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా కోశాధికారి ఉన్ని కృష్ణన్, మల్కాజిగిరి మున్సిపల్ వర్కర్స్ యూనియన్ అధ్యక్షులు నర్సింగరావు, సీపీఐ(ఎం) మండల కార్యదర్శి లక్ష్మణ్, మున్సిపల్ వర్కర్స్ యూనియన్ నాయకులు కనకయ్య, కృష్ణ, స్వర్ణలత, శాంత, జ్యోతి, రేణుక, ఎల్లమ్మ, తదితరులు పాల్గొన్నారు.

అభివృద్ధి పనుల్లో నాణ్యతా ప్రమాణాలు పాటించాలి





నవతెలంగాణ - చర్లపల్లి

అభివృద్ధి పనుల్లో నాణ్యతా ప్రమాణాలు పాటించాలి అన్ని మల్లాపూర్ డివిజన్ కార్పొరేటర్ పన్నాల దేవేందర్ రెడ్డి అధికారులకు సూచించారు. సోమవారం మల్లాపూర్ డివిజన్ పరిధిలోని ఓల్డ్ మల్లాపూర్, పిట్టల బస్తీలో చేపట్టిన సీసీ రోడ్డు పనులను జీహెచ్ఎంసీ అధికారులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడు తూ.. రోడ్డు నిర్మాణం జరుగుతున్న సమయంలో అధికారులు అక్కడే ఉండాలని, అభివృద్ధిలో రాజీ ఉండరాదన్నారు. పనులను పర్యవేక్షించడంతో పాటు నాణ్యత ప్రమాణాలను ఎప్పటికప్పుడు పరిశీలించాలన్నారు. ఇందులో లోపాలను గుర్తించి సవరించేలా చర్యలు తీసుకోవాలని అధికారులకు కార్పొరేటర్ ఆదేశించారు.

విద్యుత్ వైర్లకు మరమ్మతులు చేయండి - విద్యుత్ అధికారులకు కార్పొరేటర్ ఆదేశం

తక్కువ ఎత్తులో క్రిందకి ప్రమాదకరంగా వేలాడుతున్న విద్యుత్ వైర్లకు మరమ్మతు చేయా లని, విద్యుత్ ప్రమాదం నుండి కాలనీ వాసులకు రక్షణ కల్పించాలని కార్పొరేటర్ పన్నాల దేవేందర్ రెడ్డి విద్యుత్ అధికారులను ఆదేశించారు. మల్లా పూర్ విద్యుత్ సబ్ స్టేషన్ అసిస్టెంట్ ఇంజనీర్ నాగరాజుతో కలిసి బస్తీలో కిందకు వేలాడుతున్న విద్యుత్ తీగలను, ఒరిగిన విద్యుత్ స్తంభాలను పరిశీలించారు. సమస్యను పరిష్కరించాలని విద్యుత్ ఏఈకి సూచించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ.. గాలులు వీచినప్పుడు రెండు వైర్లు ఒకదానికొకటి తగులుకొని షార్ట్ సర్క్యూట్ సంభవిస్తుందన్నారు. తరచూ వైర్లు తెగి విద్యుత్ సరఫరాలో అంతరాయం కలుగుతుంద న్నారు. తక్కువ ఎత్తులో కిందకి వేలాడుతున్న విద్యుత్ వైర్లను సరిచేయాలన్నారు. అవసరం ఉన్నచోట్ల అదనంగా స్తంభాలను పాతాలని అధికారులను కార్పొరేటర్ కోరారు. ప్రమాదకర ంగా ఒకవైపు ఒరిగిన విద్యుత్ స్తంభాలను, అవసరమైతే మార్చాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జీహెచ్ఎంసీ ఏఈ స్రవంతి, వర్క్ ఇన్‌స్పెక్టర్ భిక్షపతి, స్థానిక నాయకులు, నెమలి రవి, వాసుగౌడ్, చెరుకు నాగరాజు, మధుసూదన్, భారతి, ఎం.రఘు, మహేష్, అంజన్న, రాములు తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా కొత్త కిషోర్ గౌడ్ పుట్టిన రోజు వేడుకలు





- హాజరైన కాంగ్రెస్ పార్టీ శ్రేణులు

నవతెలంగాణ-బోడుప్పల్

బోడుప్పల్ మాజీ వార్డు సభ్యులు, కాంగ్రెస్ మేడ్చల్ అసెంబ్లీ నియోజకవర్గం బీ బ్లాక్ ప్రధాన కార్యదర్శి కొత్త కిషోర్ గౌడ్ పుట్టిన రోజు వేడుకలు సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ శ్రేణులు, బోడుప్పల్ ఆర్ కన్వెన్షన్ హాల్‌లో కొత్త కిషోర్ గౌడ్ అభిమానులు నిర్వహించిన రక్తదాన శిబిరం, ఉచిత వైద్య శిబిరాన్ని మేడ్చల్ అసెంబ్లీ నియోజకవర్గం కాంగ్రెస్ ఇన్‌చార్జి తోటకూర వజ్రేష్ యాదవ్ ప్రారంభించారు. అనంత రం వజ్రేష్ యాదవ్ మాట్లాడుతూ.. కిషోర్ గౌడ్ బోడుప్పల్ గ్రామ పంచాయతీ నుండి వార్డు సభ్యుడిగా కార్పొరేషన్ లో కీలకమైన నాయకుడిగా కాంగ్రెస్ పార్టీకి ఎల్లప్పుడూ అండగా ఉన్నారని తెలిపారు. కాంగ్రెస్ అభివృద్ధిలో తనవంతు కృషి చేశారని అన్నారు. భవిష్యత్తులో మరింత ఉన్నత స్థానాలకు ఎదగాలని ఆకాంక్షించారు. కొత్త కిషోర్ గౌడ్ మాట్లాడుతూ.. బోడుప్పల్ ప్రజలకు సేవా చేసే భాగ్యం కలిగినందుకు సంతోషంగా ఉందన్నారు. ఈ జన్మదిన వేడుకల్లో బోడుప్పల్, పీర్జాదిగూడ మేయర్లు తోటకూర అజయ్ యాదవ్, అమర్ సింగ్, డిప్యూటీ మేయర్లు కొత్త స్రవంతి, కుర్ర శివకుమార్ గౌడ్, కార్పొరేటర్లు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, వివిధ కాలనీల నాయకులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

ప్రొటో కాల్ ఉల్లంఘన, అధికారుల నిర్లక్ష్యంపై చర్యలు తీసుకోవాలి



- మేయర్ విజయలక్ష్మికి వినతి పత్రం అందజేసిన బీఆర్ఎస్ కార్పొరేటర్లు

నవతెలంగాణ-నేరేడ్‌మెట్,అల్వాల్

ఫొటో కాల్ ఉల్లంఘన, అధికారుల నిర్లక్ష్యం వంటి పలు అంశాలపై చర్యలు తీసుకోవాలని సోమవారం గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ గద్వాల విజయలక్ష్మిని ఆమె కార్యాలయంలో మల్కాజిగిరి నియోజకవర్గం బీఆర్ఎస్ కార్పొరేటర్‌లు మర్యాదపూర్వకంగా కలిసి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..మల్కాజిగిరి నియోజకవర్గంలో ప్రభుత్వ నిధులతో చేపట్టే ప్రతి అభివృద్ధి పని ప్రారంభోత్సవాన్ని అధికారులు ఫొటోకాల్‌కు విరుద్ధంగా నిర్వహిస్తున్నారని తెలిపారు. స్థానిక బీఆర్ఎస్ కార్పొరేటర్లకు తమ డివిజన్‌లలో ప్రాధాన్యత ఇవ్వకుండా, అధికార పార్టీ నాయకులు చెబితేనే పనులు జరుగుతున్నాయని వాపోయారు. స్థానిక ఎమ్మెల్యేకు కూడా తెలియజేయకుండా పనులు మొదలు పెడుతున్నారని, అధికార పార్టీ నాయకుల కనుసన్నలలో అధికారులు పనిచేస్తున్నారని ఆరోపించారు. అధికారులు బాహాటంగానే రాజకీయ ఒత్తిడి ఉందని పబ్లిక్‌గ్గా ఒప్పుకుంటున్నారని తెలిపారు. సదరు అధికారులపై తెలంగాణ మున్సిపాలిటీ యాక్ట్ ప్రకారం సెక్షన్ 153-154-155 ప్రకారం శాఖాపరమైన చర్యలు తీసుకోవాలన్నారు. ఫొటోకాల్ ఉల్లంఘనకు సంబంధించిన ఆధారాలు, పలు పత్రికలలో వచ్చిన వార్తలను మేయర్‌కు అందజేశారు. ఈ కార్యక్రమంలో గౌతమ్ నగర్ డివిజన్ కార్పొరేటర్ మేకల సునీత రాము యాదవ్, నేరేడ్‌మెట్ డివిజన్ కార్పొరేటర్ కొత్తపల్లి మీనా ఉపేందర్ రెడ్డి, అల్వాల్ కార్పొరేటర్ శాంతి శ్రీనివాస్ రెడ్డి, వెంకటాపురం కార్పొరేటర్ సబితా అనిల్ కిషోర్ తదితరులు పాల్గొన్నారు.



ప్రజావాణిలో పలు సమస్యలపై అధికారులకు ఫిర్యాదు

- మల్కాజిగిరి కార్పొరేటర్ శ్రవణ్



నవతెలంగాణ-నేరేడ్‌మెట్

సైనిక్ పురిలోని వాటర్ వర్క్స్, మల్కాజిగిరి సర్కిల్ కార్యాలయాల్లో సోమవారం జరిగిన ప్రజావాణి కార్యక్రమానికి మల్కాజిగిరి డివిజన్ కార్పొరేటర్ శ్రవణ్ పాల్గొని పలు సమస్యలపై ఫిర్యాదులు చేశారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ..వాటర్ వర్క్స్‌లో శాంక్షన్ చేయబడిన పైపులైన్ పనులను చాలా నెమ్మదిగా చేస్తున్నారని, మోరీ, మాన్ హోల్‌ల పక్కన సిల్ట్ తీయడం లేదని, రోడ్లపైన లీకేజీలను రిపేర్ చెయ్యట్లేదని, వాటర్ ప్రెషర్ సమస్యలు అలాగే ఉన్నాయని, కమర్షియల్ బిల్లుల పేరుతో ప్రజల నడ్డి విరుస్తున్నారన్నారని అన్నారు. వెంటనే సమస్యలను పరిష్కరించాలని జనరల్ మేనేజర్ సునీల్‌ను కోరారు. కార్యక్రమంలో వాటర్ వర్క్స్ అధికారులు నవీన్, ఆశ్రీత, హరీష్, రవి, కృష్ణ, తదితరులు పాల్గొన్నారు. అనంతరం మల్కాజిగిరి సర్కిల్ కార్యాలయంలో జరిగిన ప్రజావాణిలో ప్రభుత్వ భూములను కాపాడాలని, మల్కాజిగిరి సర్కిల్‌లోని అన్ని ప్రభుత్వ భూములను జియో టాగ్ చెయ్యాలని, కాలనీల లే ఔట్ల ప్రజలకు ఉచితంగా అందు బాటులోకి తీసుకురావాలని డిప్యూటీ కమిషనర్‌కు వినతిపత్రం ఇచ్చారు. కార్యక్రమంలో ఈ.ఈ లక్ష్మణ్, మంజుల, లౌక్య, దయానంద్, మల్లికార్జున్, పాల్గొన్నారు.

కీసరగుట్టకు భారీగా తరలివచ్చిన భక్తులు





నవతెలంగాణ-కీసర

కీసరగుట్ట శ్రీ రామలింగేశ్వర స్వామి ఆలయానికి సోమవారం భక్తులు భారీగా తరలివచ్చి స్వామి వారిని దర్శించుకున్నారు.ఉదయం నుండి భక్తులు వివిధ ప్రాంతాల నుండి తరలివచ్చి స్వామి వారికి మొక్కులు చెల్లించుకున్నారు.ఆలయం ఎదురుగా ఉన్న శివలింగలకు భక్తులు అభిషేకం చేశారు.భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా ఆలయ చైర్మెన్ తటాకం నాగలింగం శర్మ ఏర్పాట్లు చేశారు.

ప్రజావాణికి 67 ఫిర్యాదులు



నవతెలంగాణ-సిటీబ్యూరో

జిల్లాలోని వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన ఫిర్యాదుదారుల సమస్యల అర్జీలను మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా డీఆర్ఓ హరిప్రియతో కలిసి జిల్లా కలెక్టర్ గౌతం స్వీకరించారు. కలెక్టరేట్‌లో సోమవారం నిర్వహించిన ప్రజా వాణికి 67 ఫిర్యాదులు అందినట్టు కలెక్టర్ తెలిపారు. ప్రజావాణి కార్యక్ర మంలో ప్రజలు అందించే వినతులను సంబంధిత శాఖల జిల్లా అధికారులు తక్షణమే స్పందిస్తూ వాటిని వెంట వెంటనే పరిష్కరించాలని ఆదేశించారు. వినతులపై చేపట్టిన చర్యలను వివరిస్తూ ఆన్‌లైన్‌లో అప్‌లోడ్ చేయాలని సూచించారు. ప్రజావాణిలో స్వీకరించిన దరఖాస్తులకు ప్రాధాన్యతనిస్తూ ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించాలనీ, అర్జీలను పెండింగ్‌లో పెట్టకుండా ఎప్పటికప్పుడు పరిశీలిస్తూ, సమస్యలను పరిష్కరించాలని అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా లా ఆఫీసర్, చంద్రావతి, వివిధ శాఖల జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

నేడు మేడ్చల్ ఎక్సైజ్ పోలీస్ స్టేషన్‌లో వాహనాలు వేలం

నవతెలంగాణ- మేడ్చల్

మేడ్చల్ ఎక్సైజ్ పోలీస్ స్టేషన్ పరిధిలో ఎన్‌డీపీఎస్, వివిధ కేసులలో పట్టుబడిన 21వాహనాలను మంగళవారం ఉదయం 11 గంటలకు మేడ్చల్ ఎక్సైజ్ పోలీస్ స్టేషన్‌లో జిల్లా ఎక్సైజ్ అధికారి సమక్షంలో బహిరంగ వేలం నిర్వహిస్తున్నట్టు సీఐ నవనీత సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఆసక్తి గల వ్యక్తులు ఏదైనా గుర్తింపు కార్డుతో ముందస్తుగా రూ.2వేలు చెల్లించి వేలంలో పాల్గొనాలని సూచించారు. ఇతర వివరాలకు 8712658740, 9182819684, 7093755115 ఫోన్‌లో సంప్రదించాల్సిందిగా కోరారు.

సీఎంఆర్ఎఫ్‌ను వినియోగించుకోవాలి



నవతెలంగాణ-నేరేడ్‌మెట్

అనారోగ్యంతో బాధపడుతున్న నిరుపేదలు సీఎంఆర్ఎఫ్‌ను వినియోగించుకొని మెరుగైన చికిత్సను పొందవచ్చని ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి అన్నారు. వినాయక నగర్ డివిజన్ పరిధిలోని దినకర్ నగర్ లో నివసించే అమృత అనారోగ్యంతో బాధపడుతూ సీఎం సహాయ నిధికి దరఖాస్తు చేసుకోగా ఆమెకు మంజూరైన రూ. 1లక్ష 50 వేల సీఎంఆర్ఎఫ్ చెక్కును సోమవారం బాధితురాలి కుటుంబ సభ్యులకు ఎమ్మెల్యే అందజేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు బద్దం పరుశురాం రెడ్డి, వెంకన్న, బాలకృష్ణ గుప్తా, శివ కుమార్ గౌడ్, జెకె సాయి గౌడ్, శ్రీను, పాల్గొన్నారు.

మార్కెట్ కమిటీ ప్రమాణ స్వీకారోత్సవ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి



- తోటకూర వజ్రేష్ యాదవ్

నవతెలంగాణ-మేడ్చల్

కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన ఏడాది కాలంలోనే రాష్ట్రం అభివృద్ధి పథంలో దూసుకెళ్తోందని మేడ్చల్ నియోజకవర్గ కాంగ్రెస్ ఇన్‌చార్జి తోటకూర వజ్రేష్ యాదవ్ అన్నారు. సోమవారం కండ్లకోయ్యలోని నూతనంగా నిర్మించిన మార్కెట్ కమిటీ కార్యాలయ ఆవరణలో కాంగ్రెస్ నాయకులతో కలిసి ప్రెస్ మీట్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మంగళవారం మేడ్చల్ జిల్లా వ్యవసాయ మార్కెట్ కమిటీ కార్యాలయం ప్రారంభోత్సవం, జిల్లా గ్రంథాలయ సంస్థ, మేడ్చల్ మార్కెట్ కమిటీ ప్రమాణ స్వీకారోత్సవనికి రాష్ట్ర మంత్రులు తుమ్మల నాగేశ్వర్ రావు, దుద్దిళ్ల శ్రీధర్ బాబు, ఎమ్మెల్సీ మహేందర్ రెడ్డిలు హాజరవుతున్నారని చెప్పారు. ఈ కార్యక్రమాన్ని కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాల పట్ల ప్రజల నుండి వస్తున్న ఆదరణను చూసి ఓర్వలేక బీఆర్ఎస్, బీజేపీ నాయకులు ప్రభుత్వంపై తప్పుడు ఆరోపణలు చేస్తున్నారని అన్నారు. బీఆర్ఎస్ పార్టీ పదేండ్లు అధికారంలో ఉండి అభివృద్ధిని మరిచిందని విమర్శించారు. శంకుస్థాపనకు పరిమితమైన కార్యాలయాలను కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటు తర్వాత అభివృద్ధి పనులు పూర్తి చేసిందన్నారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మెన్ బొమ్మలపల్లి నర్సింలు యాదవ్, గ్రంథాలయ సంస్థ చైర్మెన్ శ్రీనివాస్ రెడ్డి, వైస్ చైర్మెన్ చీరల రమేష్, గుండ్లపోచంపల్లి మున్సిపాలిటీ కాంగ్రెస్ అధ్యక్షుడు, కౌన్సిలర్ సాయిపేట శ్రీనివాస్ యాదవ్, కౌన్సిలర్ చాపరాజు, డైరెక్టర్లు శంకర్, రేగురాజు, నాయకులు రాజశేఖర్ రెడ్డి, నరేందర్ తదితరులు పాల్గొన్నారు.

శిథిలావస్థలో ప్రాథమిక పాఠశాల

- బీజేపీ నాయకుల నిరసన



నవతెలంగాణ-అల్వాల్


అల్వాల్ మచ్చ బొల్లారం డివిజన్‌లోని ప్రాథమిక పాఠశాల, తుర్కపల్లి గ్రామంలోని ప్రాథమిక పాఠశాల శిథిలాస్థకు చేరడంతో పాములు, పుట్టలు ఏర్పడటంతో విద్యార్థులు భయాందోళనకు గురవుతున్నారు.ఈ పరిస్థితులను గమనించిన బీజేపీ నాయకులు అజయ్ రెడ్డి, కరుణశ్రీ కందుకూరి, మాచర్ల శ్రీనివాస్, ఉదయ్ ప్రకాష్, విజయ్ మంద, అనురాధ తదితరులు సోమవారం పాఠశాలను సందర్శించారు. ప్రభుత్వం నూతన ఉన్నత పాఠశాలను నిర్మించాలని డిమాండ్ చేశారు. పాఠశాల భవనం పూర్తిగా దెబ్బతిని, పాము పుట్టలు ఏర్పడటంతో విద్యార్థులకు భయపడుతున్నారని తెలిపారు. పాత పాఠశాల భవనాన్ని కూల్చి వేసి, నూతన భవనాన్ని నిర్మించాలన్నారు.

రోడ్డు ప్రమాదంలో మహిళ దుర్మరణం

నవతెలంగాణ-కుత్బుల్లాపూర్

ద్విచక్ర వాహనంపై షాపింగ్‌కు వెళ్తున్న దంపతులను వెనుక నుంచి వచ్చిన వాహనం ఢీ కొట్టిన ఘటనలో భార్య దుర్మరణం చెందింది. ఈ విషాద ఘటన జీడిమెట్ల పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. జీడిమెట్ల ఇన్ స్పెక్టర్ గడ్డం మల్లేష్ తెలిపిన వివరాల ప్రకారం.. సూరారం రాజీవ్ గాంధీనగర్‌కు చెందిన నాగరాజు, సిప్ర రాణి త్రిపాఠి (28) షాపింగ్‌కు సుచిత్రకు వెళ్తున్నారు. క్రితం వివాహ మైంది. ఇద్దరు ప్రయివేటు ఉద్యోగం చేస్తున్నారు. షాపూర్ నగర్ పైప్ లైన్ రోడ్డులోని రంగ - భుజంగా థియేటర్ వద్ద వెనక నుంచి వచ్చిన డీసీఎం ఢీ కొట్టింది. దాంతో ఇద్దరు కింద పడిపోయా రు. సిప్ర రాణి త్రిపాఠి తలపై నుంచి వాహనం వెళ్లడంతో అక్కడికక్కడే మృతి చెందింది. కళ్లముందే భార్య మరణించడంతో భర్త రోదనలు మిన్నంటాయి. కేసు నమోదు చేసి, దర్యాప్తు చేస్తున్నట్టు ఇన్ స్పెక్టర్ తెలిపారు.

విద్యుత్ సమస్యలపై తక్షణమే స్పందించి పరిష్కరించాలి



నవతెలంగాణ-కూకట్‌పల్లి

విద్యుత్ ఏఈగా బాధ్యతలు చేపట్టిన నాయక్‌ను సోమవారం కూకట్‌పల్లి డివిజన్ పాపిరెడ్డి నగర్ బస్తీ మాజీ అధ్యక్షుడు ఊట్ల చంద్రారెడ్డి కలిసి శాలువతో సత్కరించి అభినందించారు. బస్తీలో ఏర్పడే విద్యుత్ సమస్యలపై తక్షణమే స్పందించి, పరిష్కరించాలని చంద్రారెడ్డి నాయక్‌కు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు ఆర్.భగవంత రెడ్డి, మరేళ్ల.శ్రీనివాస్, అడెపు ప్రభాకర్, మొగుళ్ల కనకా రెడ్డి, పి.శంకర్ రెడ్డి, వనం ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

వికలాంగుల పెన్షన్ రూ.6వేలకు పెంచి అమలు చేయాలి

- అసెంబ్లీ ఎన్నికల్లో ఇచ్చిన హామీలను అమలు చేయకుంటే ఉద్యమం
- ఎన్‌పీఆర్‌డీ రాష్ట్ర అధ్యక్షులు కె.వెంకట్
- మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా కలెక్టరేట్ ఎదుట ధర్నా





నవతెలంగాణ-సిటీబ్యూరో

వికలాంగుల పెన్షన్ రూ.6వేలకు పెంచి అమలు చేయాలని ఎన్‌పీఆర్‌డీ రాష్ట్ర అధ్యక్షులు కె.వెంకట్ డిమాండ్ చేశారు. అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ వికలాంగులకు ఇచ్చిన హామీలను అమలు చేయాలని ఎన్‌పీఆర్‌డీ రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా కమిటీ ఆధ్వర్యంలో కలెక్టరేట్ ఎదుట ధర్నా నిర్వహించి జిల్లా కలెక్టర్ గౌతమ్, డీఆర్‌వో హరిప్రియకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వెంకట్ మాట్లాడుతు అసెంబ్లీ ఎన్నికల్లో అధికారంలోకి వస్తే వికలాంగుల పెన్షన్ రూ.6వేలకు పెంచుతామనీ, వద్దులు, వితంతువుల పెన్షన్ రూ.4వేలకు పెంచుతామని హామీనిచ్చి అధికారంలోకి వచ్చి 11 నెలలు దాటినా ఎందుకు అమలు చేయడం లేదని ప్రశ్నించారు. పెన్షన్ పెంచకుండా రాష్ట్ర ప్రభుత్వం కాలయాపన చేయడం ఎంతవరకు సమంజసమని ప్రశ్నించారు. పెన్షన్ పెంచేందుకు డబ్బులు లేవని చెబుతూనే మరో వైపు కమిషన్లు వచ్చే ప్రాజెక్టుల కు రూ.లక్షల కోట్లు ఎలా కేటాయిస్తున్నారని ప్రశ్నించారు. పెన్షన్ పెంపు కోసం 44 లక్షల మంది ఆసరా లబ్ధిదారులు, కొత్త పెన్షన్స్ మంజూరు కోసం 24.85 లక్షల మంది ఎదురు చూస్తున్నారని తెలిపారు. వికలాంగుల సంక్షేమ శాఖను ప్రత్యేక శాఖగా కొనసాగిస్తూ గత ప్రభుత్వం జీవో 34 ఇచ్చిందనీ, దాన్ని ఎందుకు అమలు చేయడం లేదన్నారు. వికలాంగుల సంక్షేమ శాఖను బలోపేతం చేయాలని డిమాండ్ చేశారు. 33 జిల్లాలో వికలాంగుల శాఖలో ఉద్యోగులను నియమించాలని డిమాండ్ చేశారు. ఖాళీగా ఉన్న వికలాంగుల బ్యాక్ లాగ్ పోస్టులను వెంటనే భర్తీ చేయాలనీ, ఉద్యోగ నియామకాల్లో శారీరక వికలాంగుల రోస్టర్ 10లోపు తగ్గించాలని డిమాండ్ చేశారు. ప్రయివేట్ పరిశ్రమల్లో నిరుద్యోగ వికలాంగులకు ఉపాధి అవకాశాలు కల్పించాలని డిమాండ్ చేశారు. తీవ్ర వైకాల్యం కలిగిన వికలాంగులకు రూ.25వేల ప్రత్యేక అలావెన్స్ ఇవ్వాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వ శాఖల్లో ఖాళీగా ఉన్న వికలాంగుల బ్యాక్ లాగ్ పోస్టులను గుర్తించి, వాటి భర్తీ కోసం ప్రత్యేక నోటిఫికేషన్ విడుదల చేయాలని డిమాండ్ చేశారు. వికలాంగులకు ఉచిత బస్ ప్రయాణం సౌకర్యం ఎందుకు కల్పించడం లేదని ప్రశ్నించారు. వికలాంగుల చట్టాలు అమలు చేయాలని డిమాండ్ చేశారు. జిల్లా కేంద్రాల్లో నిరుద్యోగ వికలాంగులకు స్వయం ఉపాధి కోసం ప్రత్యేక శిక్షణ కేంద్రాలు ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. ఐకేపీ ఆధ్వర్యంలో నడుస్తున్న నైబర్ హుడ్ సెంటర్లను బలోపేతం చేసి అందులో పనిచేస్తున్న సిబ్బందిని ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని డిమాండ్ చేశారు. నామినేటెడ్ పదవుల్లో రిజర్వేషన్ అమలు చేయడానికి అసెంబ్లీలో చట్టం చేయాలని డిమాండ్ చేశారు. వికలాంగుల సంక్షేమానికి బడ్జెట్ లో 5 శాతం నిధులు కేటాయించాలని డిమాండ్ చేశారు. సదరం సర్టిఫికెట్స్ రిజెక్ట్ అయిన వారికి సర్టిఫికెట్స్ పునరుద్దరించాలని డిమాండ్ చేశారు. 2016 వికలాంగుల హక్కుల పరిరక్షణ చట్టంతో పాటు నేషనల్ ట్రస్ట్, నేషనల్ పాలసీ, 2017 మెంటల్ హెల్త్ కేర్ చట్టాలను పటిష్టంగా అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఉపాధి హామి పథకంలో జాబ్ కార్డ్స్ ఇచ్చి 150 రోజులు పని కల్పించాలని డిమాండ్ చేశారు. వికలాంగులతో ప్రత్యేకంగా గ్రూపులు ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వ కార్యాలయాల్లో ర్యాంపులు నిర్మించాలని డిమాండ్ చేశారు. సదరం క్యాంపు నిర్వహణలో సౌకర్యాలు కల్పించాలని డిమాండ్ చేశారు. జిల్లా స్థాయిలో 3 నెలలకు ఒక్కసారి జరగాల్సిన కో-ఆర్డినేషన్ కమిటీ సమావేశం ఎందుకు ఏర్పాటు చేయడం లేదన్నారు. సమస్యలు పరిష్కారం చేయకుంటే ఉద్యమం ఉదతం చేస్తామని హెచ్చరించారు. జిల్లాలోని వికలాంగులు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరిస్తామని మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా కలెక్టర్ గౌతమ్, డీఆర్ఓ హరిప్రియ ప్రభుత్వం దష్టికి ఈ డిమాండ్స్‌ని తీసుకెళ్తామని హామీనిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎన్‌పీఆర్‌డీ మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా అధ్యక్షులు చంద్రమోహన్, కోశాధికారి మల్లేష్, ఉపాధ్యక్షులు లక్ష్మీపతి, బాలయ్య, షైన్ బేగం, శివ, రమేష్, ఆదర్శ్, గంగా రెడ్డి, చంద్రయ్య, కోటయ్య బ్రమ్మయ్య, నిరాజారెడ్డి, రాజారావు. తదితరులు పాల్గొన్నారు.

కల్యాణ లక్ష్మి చెక్కులు నిలిపివేసిన అధికారులు

- లబ్ధిదారులకు చెక్కులు అందించకపోతే ఎమ్మార్వో కార్యాలయం ముందు ధర్నా చేస్తాం
- ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు



నవతెలంగాణ-కూకట్‌పల్లి

ప్రభుత్వ తీరు వల్ల కూకట్‌పల్లి నియోజకవర్గంలో నెల రోజులుగా 550 మంది లబ్ధిదారులకు కళ్యాణ లక్ష్మి చెక్కులు నిలిపివేయబడ్డాయంటూ..కూకట్‌పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు సంచలన వ్యాఖ్యలు చేశారు. సోమవారం కూకట్‌పల్లి ఎమ్మెల్యే తన క్యాంప్ కార్యాలయం నుంచి మాట్లాడుతూ.. మంత్రి చేతుల మీదగా లబ్ధిదారు లకు చెక్కులు అందజేస్తామని గత నెల రోజులుగా అధి కారులు చెబుతున్నారని.. అయితే ఇప్పటి వరకు చెక్కుల పంపిణీ మాత్రం జరగడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. లబ్ధిదారులు చెక్కుల కోసం కోసం తిరుగుతున్నరన్నారు. గతంలో కళ్యాణ లక్ష్మి, షాది ముభరక్ చెక్కులు ఎమ్మెల్యే పంపిణీ చేసే ఆనవాయితీ ఉందని.. కానీ ప్రస్తుతం ప్రభుత్వ అధికారులు మాత్రం, మంత్రి వస్తేనే లబ్ధిదారులకు పంపిణీ చేస్తామని అంటున్నారని పేర్కొన్నారు. ఈ విషయంపై నెల రోజులుగా కలెక్టర్, ఆర్డీఓ, ఏంఆర్‌ఓలకు, పలుమార్లు ఫోన్ చేసినప్పటికి.. మంత్రి వస్తానే పంపిణీ అనే సమాధానం చెప్పడం సరైన పద్ధతి కాదని ధ్వజమెత్తారు. ఎమ్మెల్యే రావడం అధికారులకు ఇబ్బంది అయితే అధికరులే పంపిణీ చేయండని తెలిపారు. అంతే కానీ కళ్యాణ లక్ష్మి లబ్దిదారులకు ఇబ్బంది పెట్టితే ఊరుకొమ న్నారు. ఒక వేళ నేడు ఉదయం 11 గంటల వరకు లబ్దిదారులకు పంపిణీ చేయకపోతే ఏంఆర్ఓ ఆఫీసు దగ్గర ధర్నా చేస్తాం అని ఎమ్మెల్యే ప్రకటించారు.

గృహప్రవేశ కార్యక్రమంలో ఎమ్మెల్యే..

కూకట్‌పల్లి శంషిగూడ, శిల్పా బృందావన్ కాలనీలో తెలంగాణ అడ్వకేట్ జాక్ సభ్యుడు శ్రీనివాస్ రావు, నూతన గృహ ప్రవేశానికి కూకట్‌పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావుతో కలిసి, బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు ఎర్రబెల్లి సతీష్ రావు హాజరయ్యారు. వారితో పాటు కార్పొరేటర్ జూపల్లి సత్యనారాయణ, మాజీ కార్పొరేటర్ రంగారావు, తన్నీరు మహేష్, కూకట్‌పల్లి జోన్ బిల్డర్స్ జనరల్ సెక్రటరీ గోపాల్ తదితరులు పాల్గొన్నారు.



విద్యార్థులకు పరిశుభ్రమైన ఆహారం అందించాలి

- విద్యార్థుల ఆరోగ్యం పట్ల శ్రద్ధ వహించాలి
- మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా అదనపు కలెక్టర్ వియజేందర్‌రెడ్డి

నవతెలంగాణ-సిటీబ్యూరో

రెసిడెన్షియల్, వెల్ఫేర్ హాస్టళ్లల్లో ఉండే విద్యార్థులకు పరిశుభ్రమైన పౌష్టికాహారాన్ని అందించి, వారి ఆరోగ్యం పట్ల శ్రద్ధ వహించాలని వార్డెన్లను మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా అదనపు కలెక్టర్ విజయేందర్ రెడ్డి ఆదేశించారు. సోమవారం ఘట్ కేసర్ మండలంలోని ప్రభుత్వ బీసీ కాలేజీ బాలుర హాస్టల్, ఎస్సీ కాలేజీ బాలుర హాస్టల్, ఎస్సీ బాలుర హాస్టల్, ఎస్సీ కాలేజీ బాలికల హాస్టల్, ప్రభుత్వ బీసీ కాలేజీ, ప్రభుత్వ గిరిజన బాలికల పోస్ట్ మెట్రిక్ హాస్టల్, మేడిపల్లి మండలంలోని మహాత్మా జ్యోతిబా పూలే, బీసీ వెల్ఫేర్ బాలుర రెసిడెన్షియల్ స్కూల్, టీఎంఆర్ఎస్ మల్కాజిగిరి బాలికల స్కూళ్లను తనిఖీ చేశారు. స్కూల్స్‌లోని వంట శాలను, స్టోరు రూమ్‌ను కలియ తిరిగి పరిశీలించారు. స్టోరురూంలోని వంట సామాగ్రిని పరిశీలించి తడి లేకుండా సామాగ్రిని నిలువ ఉంచాలని స్టోర్ ఇన్‌చార్జిని ఆదేశించారు. అదనపు కలెక్టర్ వెంట మేడిపల్లి తహశీల్దార్ హసీనా, ఘట్‌కేసర్ తహశీల్దార్ రజిని, జిల్లా ఎస్సీ అభివృద్ధి శాఖాధికారి వినోద్ కుమార్, తదితరులు ఉన్నారు.



పేదలకు ఇందిరమ్మ ఇండ్లు కేటాయించాలి



- డిప్యూటీ కమిషనర్‌కు సీపీఐ వినతి

నవతెలంగాణ-బాలానగర్

కూకట్‌పల్లి నియోజకవర్గం పరిధిలోని ఇండ్లు లేని నిరుపేదలకు ఇందిరమ్మ ఇండ్లు కెటాయించాలని సీపీఐ మండల కార్యదర్శి జి.కృష్ణ సోమవారం డిప్యూటీ తహసిల్దార్ ప్రసన్నకు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భం గా కృష్ణ మాట్లాడుతూ నియోజకవర్గం పరిధిలోని కూకట్ పల్లి, బాలానగర్ మండలం పరిధిలో నివసిస్తున్న ఇండ్లు లేని నిరుపేద ప్రజలకు ఇందిరమ్మ ఇండ్లు కేటాయిం చాలన్నారు. గతంలో మీ సేవలో దరఖాస్తు చేసుకున్న విషయం తెలిసిందే. గత ప్రభుత్వం పేద ప్రజలకు డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల ఆశ చూపించి ప్రజలను మోసగించా రని ఆరోపించారు. గతంలో ఇందిర మ్మ ఇండ్లకు దరఖాస్తు చేసుకున్నా నేటి వరకు ఇండ్లు రాలేదన్నారు. దీంతో స్వంత ఇండ్లు లేని అనేక మంది పేదలు ఇబ్బందులు పెడుతున్నారని.. పేద కుటుంబాలు ఇండ్ల గురించి కిరాయి కట్టలేని పరిస్థితిలో నిరుపేద కుటుంబాలు అనేకమంది ఉన్నారన్నారు. కావున ఈ ప్రభుత్వమైనా అసలైన నిరుపేద కుటుంబాలకు ఇండ్లు కేటాయించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో కూకట్‌పల్లి సీపీఐ మండల కార్యదర్శి జి.కృష్ణ కె.మనోచారి ఎం. దావీద్ తదితరులు పాల్గొన్నారు.

మాదిగలకు చట్టసభల్లో సముచిత స్థానం ఇవ్వాలి

- దళిత నేషనల్ సంక్షేమ సంఘం జాతీయ నాయకులు బూదాల బాబూరావు



నవతెలంగాణ-బాలానగర్

తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తరువాత రేవంత్ రెడ్డి ముఖ్యమంత్రిగా బాధ్యతలు స్వీకరించిన అనంతరం మాదిగలకు ఎంపీ సీట్లలో తీవ్ర అన్యాయం చేశారని దళిత నేషనల్ సంక్షేమ సంఘం జాతీయ నాయకులు బూదాల బాబూరావు ఆగ్రహం వ్యక్తం చేశారు. సోమవారం కూకట్‌పల్లి సర్కిల్ బాలానగర్ దళిత సంక్షేమ సంఘం కార్యాలయంలో ఆయన పాత్రికేయుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆంధ్ర రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు మాదిగలుకు హోం శాఖ మంత్రి పదవిని ఇచ్చారు. తక్కువ మాదిగలు ఉన్న ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పెద్ద మనసుతో మాదిగలకు హోమ్ శాఖ మంత్రి పదవిని ఇచ్చారు. అదేవిధంగా తెలంగాణ రాష్ట్రంలో 12 శాతం ఉన్న దళిత ఎమ్మెల్యేలకు ఒక హోం శాఖ, ఒక కార్మిక శాఖ, ఒక మున్సిపల్ శాఖ ఒక సోషల్ వెల్ఫేర్ శాఖ ఈ నాలుగు శాఖలు మాదిగ ఎమ్మెల్యేలకు ఇవ్వాలన్నారు. జాతీయ దళిత సంక్షేమ సంఘం కార్యాల యంలో జరిగిన ప్రెస్ మీట్‌లో బూదాల బాబూరావు డిమాండ్ చేశారు. తెలంగాణలో ఆర్థికంగా మాదిగలు ఎంతో వెనకబడి ఉన్నారని.. కాబట్టి ఈ నాలుగు శాఖలు మాదికలకు కెటాయించాలని జాతీయ దళిత సంక్షేమ సంఘం కోరుతుందన్నారు. లేనిపక్షంలో ఢిల్లీ జంతర్ మంతర్ దగ్గర, ఏఐసీసీ కార్యాలయం దగ్గర పెద్ద ఎత్తున ధర్నాలు నిర్వహిస్థామని మాదిగలకు రావాల్సిన శాతం మాదిగలకు ఇవ్వాలని ఆయన హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎం.రామాంజ నేయులు, కె.ప్రకాష్, వి.రవీందర్, పి.రాజు, జయరాం, బి.శేఖర్ పాల్గొన్నారు.

వర్క్ షాప్ ఆన్ ఈ వేస్ట్ మేనేజ్‌మెంట్ అండ్ రీసైక్లింగ్..



నవతెలంగాణ-దుండిగల్

మర్రి లక్ష్మణ్ రెడ్డి ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ అండ్ మేనేజ్‌మెంట్ కళాశాలలో సోమవారం సాఫ్ట్ స్కిల్ ఫర్ పర్సనల్ ప్రొఫెషనల్ ఎక్సలెన్స్ వారం రోజుల పాటు నిర్వహిస్తున్నటువంటి మేనేజ్‌మెంట్ డెవలప్‌మెంట్ పోగ్రాం (యండీపీ) ఘనంగా ప్రారంభించారు.

మైక్రో స్మాల్ మీడియం ఎంటర్‌ప్రైజెస్ ద్వారా ఎంఎస్ఏఈ మంత్రిత్వ శాఖకు చెందిన డెవలప్‌మెంట్ కమిషనర్ విద్యార్థుల కెరీర్లో సాఫ్ట్ స్కిల్స్‌ని పంపించే దిశగా ఈ కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగిందని కళాశాల డైరెక్టర్ డాక్టర్ పి.శ్రీధర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు చురుగ్గా వినడం టీం మేనేజ్‌మెంట్ స్కిల్స్, కమ్యూనికేషన్స్ స్కిల్స్, ప్రాబ్లమ్ సాల్వింగ్ స్కిల్స్ అనలిటికల్ ఎబిలిటీ భవిష్యత్తు నిపుణుల తయారీకి ఎలాంటి కార్యక్రమాలు ఎంతో తోడ్పారుతాయని తెలిపారు. ఈ యొక్క కార్యక్రమంలో డాక్టర్ వరలక్ష్మి, డాక్టర్ వీరయ్య , డాక్టర్ నిరంజన్, వివిధ విభాగాల అధిపతులు పాల్గొన్నారు.

మల్లంపేట్ వెళ్లేందుకు..
ఓల్డ్ హైదరాబాద్ రోడ్డును పునరుద్ధరించండి



నవతెలంగాణ-దుండిగల్

కుత్బుల్లాపూర్ నియోజకవర్గ దుండిగల్ మున్సిపాలిటీ మల్లంపేట్, ఔటర్ రింగ్ రోడ్డు వెళ్లేందుకు.. గతంలో హెచ్ఎండిఏ మాస్టర్ ప్లాన్ సూచించారు. ఆ విధంగా డాక్టర్ రెడ్డీస్ ల్యాబ్, బాచుపల్లి, ప్రణీత్ ఆంటీ, కత్వ చెరువు మీదుగా మల్లంపేట్ రింగ్ రోడ్డు వరకు చేరే విధంగా ప్రజా ప్రయోజనాల దృష్ట్యా రోడ్డు సౌకర్యం కల్పించాలని మల్లంపేట్ నాయకులు ఏంబరి ఆంజనేయులు తెలిపారు. ఈ మేరకు సోమవారంనిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్‌కి ఓల్డ్ హైదరాబాద్ రోడ్డు లెటర్ ఇవ్వడం జరిగింది. గతంలో సైతం నిజాంపేట్ కమిషనర్‌కి లెటర్ ఇచ్చారు. హెచ్ఎండీఏ కమిషనర్‌కు రోడ్డు అభివృద్ధి చేపట్టాలని నిజాంపేట్ మున్సిపల్ కమిషనర్ కు కుత్బుల్లాపూర్ మున్సిపల్ కమిషనర్‌కు లెటర్ ఇవ్వడం జరిగింది. కలెక్టర్ హెచ్ఎండిఏ డిపార్ట్‌మెంట్ కమిషనర్‌కి ప్రతి ఒక్కరికి మల్లంపేటలో ప్రజలు ఇక్కడి ఇరుకు రోడ్లలో ఎదుర్కొంటున్న పరిస్థితులను అధికంగా రోడ్డు జామ అవడం వలన ప్రజలు ఇబ్బంది పడుతున్నారని తెలిపారు. కాబట్టి హాస్పిటల్ వెళ్లే పేషెంట్లకు చాలా కష్టంగా ఉంది. ఒక అంబులెన్స్ మల్లంపేట నుండి బాచుపల్లి వెళ్లాలంటే.. రెండు గంటల సమయం పడుతుంది. దయచేసి ఈ యొక్క ఓల్డ్ హైదరాబాద్ రోడ్డు చేయగలరని కోరుతున్నాం. ప్రణీత్ ఆంటీల గేటు తీయమని మేము కంప్లైంట్ పెడితే పక్కనే ఉన్న ప్రయివేటు వ్యక్తులకు ఒక ఎకరం జాగా ఉన్న వ్యక్తికి అప్రూచ్ రోడ్ ఇచ్చారు. కానీ మల్లంపేట ప్రజలకు రోడ్డు ఇవ్వడం లేదు.. కానీ ప్రణీత్ ఆంటీల డ్రయినేజీ మొత్తం మల్లంపేట చెరువులో కలుషితం చేస్తున్నారని వాపోయారు. దయచేసి ఈ యొక్క రోడ్డు ఇచ్చి ఈ యొక్క డ్రయినేజీని ఆపగలరని ప్రత్యామ్నాయ ఓల్డ్ హైదరాబాద్ రోడ్డు అభివృద్ధి చేయాలని కోరుతున్నామని తెలిపారు.

29న 'దీక్షా దివాస్' కార్యక్రమం

- బీఆర్ఎస్ పార్టీ సన్నాహక సమావేశం

నవతెలంగాణ-కుత్బుల్లాపూర్

కేసీఆర్ తెలంగాణ రాష్ట్రం కోసం 'తెలంగాణ వచ్చుడో కేసీఆర్ చచ్చుడో " అనే నినాదంతో నిరాహార దీక్ష చేసి 15 సంవత్సరాలు అవుతున్న సందర్భంగా.. బీఆర్ ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పిలుపుమేరకు రాష్ట్రవ్యా ప్తంగా ఈనెల 29న అన్ని జిల్లా కేంద్రాల్లో దీక్షా దివాస్ పేరుతో ఉత్సవాలు జరపాలని రాష్ట్ర పార్టీ నిర్ణయించింది. ఈ కార్యక్రమం విజయవంతం కోసం జిల్లా అధ్యక్షులు, ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు ఆధ్వర్యంలో.. మంగళారం ఉదయం 11:00 గంటలకు గండిమైసమ్మలోని జిల్లా పార్టీ కార్యాల యంలో ప్రజా ప్రతినిధులు, మాజీ ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలతో తోలి సన్నాహక సమావేశం ఏర్పాటు చేయడమైనది. ఈ కార్యక్రమానికి శాసనమండలి మాజీ చైర్మెన్ స్వామి గౌడ్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ ముఖ్య అతిథులుగా పాల్గొంటారు. కావున నేడు జరిగే సన్నాహక సమావేశానికి కుత్బుల్లాపూర్ నియోజకవర్గానికి చెందిన ప్రజాప్రతి నిధులు, నాయకులు, కార్యకర్తలు, అనుబంధ సం ఘాల సభ్యులంతా తప్పక హాజరై విజయవంతం చేయాలని కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే కార్యాలయం ఓ ప్రకటనలో తెలియజేసింది.

సంఘం డైరీ పాల ఉత్పత్తుల పార్లర్ ప్రారంభం



- బీఆర్ఎస్ డివిజన్ ప్రధాన కార్యదర్శి మహ్మద్ ఖాజా

నవతెలంగాణ-బాలానగర్

కూకట్‌పల్లి నియోజకవర్గం బాలానగర్ డివిజన్ పరిధిలోని నవజీవన్ నగర్‌లో బీఆర్ఎస్ మహిళ నాయకురాలు అప్సర నూతనంగా సంఘం డైరీ పాల ఉత్పత్తుల పార్లర్‌ను సోమవారం బీఆర్ఎస్ పార్టీ డివిజన్ ప్రధాన కార్యదర్శి మహ్మద్ ఖాజా ముఖ్య అతిథిగా పాల్గొని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చదువుకున్న నిరుద్యోగ మహిళలు ప్రభుత్వ ఉద్యోగాలపై ఆధారపడకుండా.. స్వసక్తి తో తమ కాళ్లపై నిలబడుతూ మరి కొందరికి ఉపాధి అవకాశాలు కల్పిం చే దిశగా ఎదగాలన్నారు. అనంతరం ఆయన అప్సర దంపతులను శాలువాతో సత్కరించి, పూల బొకే అందించి వారికి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు కందుల రమేష్, బాజని నాగేందర్ గౌడ్, ముత్యాల మురళీధర్, మహేష్, గౌతమ్, నిజామ్, మహిళా అధ్యక్షురాలు కాతురాయ కవిత, సుధా రెడ్డి, మన్నే శ్రీలత, లక్ష్మి స్థానికులు తదితరులు పాల్గొన్నారు.

శివునికి పెరుగన్నంతో అలంకరణ



నవతెలంగాణ-కుత్బుల్లాపూర్

కార్తీక మాసం చివరి సోమవారం కావడంతో.. సూరారం కాలనీ రామాలయంలోని శ్రీ భవాని రామలింగేశ్వర స్వామి ఆలయంలో శివుడికి భక్తులు అన్నాభిషేకం నిర్వహించారు. ఉదయం నుంచి భక్తులు సందడితో ఆలయం కిటకిటలాడాయి. ఇక్కడి శివలింగం అన్నం, పెరుగుతో భక్తులకు స్వామి దర్శనమిచ్చారు. ఈ అన్నం, పెరుగునే సాయంత్రం భక్తులకు ప్రసాదంగా పంచారు.

సగరుల అభ్యున్నతికి పాటుపడుతా..




- పీఏసీ చైర్మెన్ అరెకేపూడి గాంధీ

నవతెలంగాణ-కూకట్‌పల్లి

నిబద్ధత, క్రమశిక్షణకు మారుపేరు సగరులు, సగర కులస్తుల అభ్యున్నతి కోసం నిరంతరం పాటుపడతా అని పీఏసీ చైర్మెన్ అరెకేపూడి గాంధీ అన్నారు. సోమవారం వివేకానంద నగర్ డివిజన్ పరిధిలోని, వెంకటేశ్వర నగర్ లోగల, సగర సంగం కమ్యూనిటీ హాల్ మొదటి అంతస్తు భవనం ప్రారంభోత్సవానికి కార్పొరేటర్ మాధవరం రోజా దేవి రంగారావుతో కలిసి ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రారంభించారు. అనంతరం గాంధీ మాట్లాడుతూ అన్ని కులాల అన్ని వర్గాల శ్రేయస్సు కోసం ప్రభుత్వం పాటుపడుతుందన్నారు. ప్రభుత్వం అన్ని వర్గాల వారికి ప్రధానంగా శేరిలింగంపల్లి నియోజకవర్గంలోని పలు ప్రాంతాలలో సగర కులస్తులతో తనకు అవినాభావ సంబంధాలు ఉన్నాయని పేర్కొన్నారు. క్రమశిక్షణతో పాటు నిబద్దతతో సగర కులస్తులు వ్యవహరిస్తూ ఉంటారన్నారు. మిగతా కుల సంఘాలకు సగర సంఘ వారు ఆదర్శంగా నిలిచారని కొనియాడారు. అందులో అన్ని వర్గాల వారికి ప్రాధాన్యత ఇస్తూ వస్తున్నానని అన్నారు. గత 50 ఏళ్లలో జరగని అభివృద్ధిని తాను ఎమ్మెల్యే అయిన తర్వాత చేపట్టి శేరిలింగంపల్లి నియోజకవర్గం ముఖచిత్రాన్ని అభివృద్ధి కార్యక్రమాల ద్వారా మార్చడం జరిగిందన్నారు. నియోజక వర్గ ప్రజలందరూ తనకు మద్దతు తెలిపి మూడుసార్లు ఎమ్మెల్యేగా గెలిపించినందుకు, ప్రజలకు రుణపడి ఉంటనన్నారు. ఈ సందర్భంగా సగర మహిళా సంఘం వారు, మహిళలకు కుట్టు శిక్షణ కేంద్రానికి కుట్టు మిషన్లు ఇవ్వవలసిందిగా అభ్యర్థించగా.. అందుకు ఆయన సాను కూలంగా స్పందించారు. అలాగే సగర మహిళ భవనం నిర్మాణం కోసం తన వంతు సహాయ సహకారాలు పూర్తిగా అందిస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జగద్గిరిగుట్ట సగర సంగం ప్రధాన కార్యదర్శి ఆస్కానీ శ్రీనివాస్ సాగర్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో సగర ట్రస్ట్ బోర్డు చైర్మెన్ ఆస్కానీ మారుతి సాగర్, జగద్గిరిగుట్ట సగర సంగం అధ్యక్షులు ఆస్కానీ కొండయ్య సాగర్, కోశాధికారి కొమ్ముల రాజేష్ సాగర్, సాగర సంగం రాష్ట్ర నాయకులు కేపీరామ్ సాగర్, రమేష్ సాగర్, కె.పి.రాములు సాగర్, ఎం.రాములు సాగర్, జి.సత్యనారాయణ పాల్గొన్నారు.

డంపింగ్ యార్డులో మౌలిక వసతులు కల్పించాలి

- ఐఎన్‌టీయూసీ రాష్ట్ర కార్యదర్శి గూడ ఐలయ్య గౌడ్



నవతెలంగాణ-జగద్గిరిగుట్ట

జగద్గిరిగుట్ట డివిజన్ పరిధి, హెచ్ఎంటీ ఖాళీ ప్రదేశంలో గల చెత్త సేకరణ డంపింగ్ యార్డ్ యార్డులో మౌలిక వసతులు, క్యాంటీన్ సౌకర్యాలు కల్పించాలని ఐఎన్‌టీయూసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గూడ ఐలయ్య గౌడ్ ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు సోమవారం డంపింగ్ యార్డ్ కేంద్రాన్ని కాంగ్రెస్ శ్రేణులతో కలిసి పరిశీలించారు. పారిశుద్ధ్య చెత్త సేకరణ కార్మికుల సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ఉదయం ఐదు గంటలకు బయలుదేరి మధ్యాహ్నం మూడు గంటల వరకు నిరుపేద కార్మికులు ట్రాలీ వెంబడి ఉండి చెత్త సేకరిస్తామని కార్మికులు తెలిపారు. అల్పా హారం భోజనం సౌకర్యం లేక తీవ్ర ఇబ్బంది ఎదుర్కొంటు న్నామని కార్మికులు ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చెత్త సేకరణ, ఆటోకార్మికులు డంపింగ్‌లో పనిచేసే వారు మొత్తం దాదాపు 400 మంది వరకు ఉంటారని వీరికి ప్రభుత్వం జీహెచ్ఎంసీ, రామ్కీ అధికారులు క్యాంటీన్ తాగునీరు వంటి వసతులు తక్షణమే కల్పించే దిశగా చర్యలు తీసుకోవాలని కోరారు. గ్రేటర్ కమిషనర్ ఐదు రూపాయల భోజనం వసతి వసతికి చొరవ చూపాలన్నారు. వీరి సమస్యలను కార్మిక నాయకులు, మాజీ ఎమ్మెల్యే శ్రీశైలం గౌడ్, కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి కొలను హనుమంత రెడ్డి దృష్టికి తీసుకెళ్లి సమస్యను పరిష్కరిస్తానని హామీ వారికి ఇచ్చారు. రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి హయంలో ప్రజాపాలనలో కార్మికులందరికీ న్యాయం జరుగుతుందని వారికి భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కుత్బుల్లాపూర్ నియోజకవర్గ ఐఎన్‌టీయూసీ అధ్యక్షులు ఎం.జనార్ధన్, చెత్త సేకరణ కార్మికులు దాసు, కృష్ణ, ఎల్లయ్య, రాంకీ కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

అయ్యప్పస్వామి ఆలయంలో 16-26 వరకు నిత్యాన్నదానం



నవతెలంగాణ-జగద్గిరిగుట్ట

కుత్బుల్లాపూర్ నియోజకవర్గం, రంగారెడ్డినగర్ డివిజన్ పరిధి పంచశీలకాలనీలో గల బాలాశాస్త అయ్యప్ప స్వామి దేవాలయంలో దేవాలయ కమిటీ ఆధ్వర్యంలో.. పంచశీల కాలనీ రెసిడెన్షియల్ ఇండస్ట్రియల్ సౌజన్యంతో ఈనెల 16 డిసెంబర్ 26 వరకు అయ్యప్ప మాలధారణ స్వాములకు నిత్య అన్నప్రసాద వితరణ నిర్వహిస్తున్నట్లు కమిటీ నిర్వాహకులు తెలిపారు. పరిసర ప్రాంతాల అయ్యప్ప మాలధారణ స్వాములు సద్వినియోగం చేసుకోవాలని వారు కోరారు. సోమవారం ఆలయంలో పదిమంది అయ్యప్ప స్వాములు ఇరుముడి వేసుకున్నారు. అనంతరం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
సికింద్రాబాద్ - సనత్‌నగర్ - జూబ్లీహిల్స్
మంగళవారం | నవంబర్ 26, 2024 | www.navatelangana.com

ఇక రాత్రి 9 వరకూ ఓయూ గేట్లు ఓపెన్..

నవతెలంగాణ-ఓయూ

తార్నాక నుంచి శివంరోడ్డు వైపుగా వెళ్లే రహదారిలో ఉస్మానియా విశ్వవిద్యాలయ ప్రధాన గేట్లను రాత్రి తొమ్మిది గంటల వరకు తెరిచి ఉంచాల్సిందిగా ఓయూ వీసీ కుమార్ మొలుగరం ఓయూ భద్రతా సిబ్బందిని ఆదేశించారు. అధ్యాపకులు, ఉద్యోగులు, విద్యార్థుల అభ్యర్థన మేరకు ఈ నిర్ణయం తీసుకున్నట్టు సోమవారం వీసీ కార్యాలయం ఓ ప్రకటనలో తెలిపింది. ప్రస్తుతం రాత్రి ఎనిమిది గంటలకు ఓయూ ప్రధాన గేట్లను మూసివేస్తుండగా ఈ నిర్ణయంతో మరో గంట అదనంగా వాహనాల రాకపోకలకు అవకాశం కల్పించారు. రామంతాపూర్‌వైపుగా ఉన్న రవీంద్రనగర్ కాలినడక ద్వారం నుంచి కూడా రాకపోకలకు ఉదయం, సాయంత్రం కొంత వెసులుబాటు కల్పించారు. ఓయూలో పలు నిర్మాణాలు జరుగుతుండటంతో అక్కడే నివాసం ఉంటున్న కూలీల పిల్లలు పాఠశాలకు వెళ్లేందుకు వెసులుబాటు కల్పించేందుకు వీలుగా పాఠశాల సమయానికి అనుగుణంగా ఈ నిర్ణయం తీసుకున్నారు.

రామ్‌గోపాల్‌పేట్‌లో వీధి దీపాల సమస్య పరిష్కారం



నవతెలంగాణ-బేగంపేట్

రామ్‌గోపాల్‌పేట్ డివిజన్‌లోని చుట్టల్ బస్తీ ప్రాంతంలో సడలిన వీధి ధీపాల సమస్యను కాంగ్రెస్ సనత్ నగర్ ఇన్‌చార్జి డా. కోట నీలిమా నిరంతరంగా విద్యుత్ శాఖతో అనుసంధానం చేసి పరిష్కరించారు. ఆమె తుదిపరిష్కారం కోసం విద్యుత్ శాఖతో చేసిన నిరంతర ఫాలోఅప్ ఫలితంగా ఈ ప్రాంతంలో వీధి దీపాలు ఏర్పాటయ్యాయి. దీనివల్ల స్థానిక ప్రజలకు పెద్ద మేలు కలిగింది. ఈ చర్య డా. నీలిమా సమాజానికి మౌలిక వసతులను మెరుగుపరిచేందుకు చేసిన కృషిని చాటుతోందని స్థానికులు చెబుతున్నారు.

ప్రజావాణి ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించాలి

జీహెచ్‌ఎంసీ వ్యాప్తంగా ప్రజావాణికి 126 ధరఖాస్తులు

- జీహెచ్‌ఎంసీ కమిషనర్ ఇలంబర్తి

నవతెలంగాణ-సిటీబ్యూరో



ప్రజావాణి కార్యక్రమానికి ప్రాధాన్యతనిస్తూ ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించాలని జీహెచ్‌ఎంసీ కమీషనర్ ఇలంబర్తి అధికారులను ఆదేశించారు. జీహెచ్‌ఎంసీ హెడ్ ఆఫీస్‌లో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో కమీషనర్ పాల్గొని పలు సమస్యల పరిష్కారం కోరుతూ వచ్చిన ప్రజల నుండి వారి సమస్యలను అడుగుతూ అర్జీలను స్వీకరించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ, ప్రజావాణిలో వచ్చిన ఆర్జీలను ఎప్పటికప్పుడు పరిశీలించి సమస్యలను సత్వరమే పరిష్కరించాలని అధికారులకు సూచించారు. ప్రజల సమస్యలు పరిష్కరించడంపై ఆయా అధికారులు ప్రత్యేక చొరవ చూపాలన్నారు. ప్రజావాణి ఫోన్ ఇన్ ప్రోగ్రాం ద్వారా 3 విన్నపాలు రాగా, పరిష్కారం నిమిత్తం ఆయా విభాగాలకు పంపించారు.

జీహెచ్‌ఎంసీ ప్రధాన కార్యాలయంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో 46 విన్నపాలు రాగా అందులో టౌన్ ప్లానింగ్ విభాగానికి 21, ఎఫ్.ఏ, హెల్త్ విభాగాలకు 5 చొప్పున, ఎలక్ట్రికల్ విభాగానికి 4, స్పోర్ట్స్, సీ.ఇ మెయింటెనెన్స్, ఎస్టేట్, ఎల్.డబ్ల్యు.ఎస్, హౌసింగ్ విభాగాలకు రెండు చొప్పున, విజిలెన్స్ విభాగానికి ఒక్క ఫిర్యాదు అందింది. జీహెచ్‌ఎంసీ పరిధిలోని ఆరు జోన్లలో మొత్తం 80 అర్జీలు వచ్చాయి. అందులో కూకట్‌పల్లి జోన్ లో 33, శేరిలింగంపల్లి జోన్ లో 9, ఎల్బీనగర్ జోన్ లో 14, సికింద్రాబాద్ జోన్ లో 21, చార్మినార్ జోన్ లో 3 ఫిర్యాదులు రాగా, ఖైరతాబాద్ జోన్ లో ఎలాంటి ఫిర్యాదులు అందలేదు. ఈ కార్యక్రమంలో అడిషనల్ కమిషనర్లు శివ కుమార్ నాయుడు, నళిని పద్మావతి, వేణుగోపాల్ రెడ్డి, గీతా రాధిక, పంకజ, సరోజ, రఘు ప్రసాద్, సత్యనారాయణ, సుభద్ర దేవి, చంద్రకాంత్ రెడ్డి, సీఈ దేవానంద్, కోటేశ్వర రావు, అడిషనల్ సిసిపి లు గంగాధర్, ప్రదీప్, సి ఎం అండ్ హెచ్ ఓ డాక్టర్ పద్మజ, జాయింట్ కమిషనర్లు మహేష్ కులకర్ణి, హౌసింగ్ ఎస్ఈ కష్టారావు పీవీ రమణ రాజేశ్వర్ రావు, వాటర్ వర్క్స్ జీ.ఎం.సాయి రమణ ఆయా విభాగాల అధికారులు పాల్గొన్నారు.

డాక్టర్లు ఎంత అవసరమో ఫార్మసీ నిపుణులూ అంతే అవసరం

- ఫార్మసీ ఇండస్ట్రీకి సీఎం పెద్దపీట
- ఓయూ వీసీ ప్రొ. కుమార్
- ఘనంగా ఓయూ టెక్నాలజీ కళాశాల ఒరియంటేషన్ వేడుకలు



నవతెలంగాణ-ఓయూ

డాక్టర్లు ఎంత అవసరమో ఫార్మసీ నిపుణులూ అంతే అవసరమనిఓయూ వీసీ ప్రొ. మొలుగరం కుమార్ అన్నారు. ఓయూ టెక్నాలజీ కళాశాలలో బీఫార్మసీ ప్రథమ సంవత్సరం విద్యార్థులకు ఓరియంటేషన్ కార్యక్రమం సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ సీనియర్ ప్రొఫెసర్ వి. రమేష్ కుమార్ మాట్లాడుతూ కాలేజ్ ఆఫ్ టెక్నాలజీ ప్రస్థానం తెలుపుతూ నూతనంగా జాయిన్ అయిన ఫార్మసీ విద్యార్థులకు శుభాకాంక్షలు తెలిపారు. డీన్ ఫ్యాకల్టీ ఆఫ్ ఫార్మసీ, హెడ్ డిపార్మెంట్ ఆఫ్ ఫార్మసీ సీనియర్ ప్రొ. సాయిలు మాట్లాడుతూ ఓయూలో బీ. ఫార్మసీ గత సంవత్సరం ప్రారంభించామన్నారు. ఫార్మసీ విద్యార్థులకు ఉజ్జ్వల భవిష్యత్తు ఉందని తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన ఓయూ వీసీ మాట్లాడుతూ ఓయూ టెక్నాలజీ కళాశాల ప్రస్తుతం ఉన్న ఐఐటీల న్నిటికన్నా పురాతనమైన కళాశాల అన్నారు. ఉద్యోగాల కోసం వేచి చూడకుండా ఉద్యోగాలు సృష్టించే విధంగా టెక్నాలజీ, ఇంజినీరింగ్ విద్యార్థులు పారిశ్రామికవేత్తలుగా ఎదగాలని సూచించారు.ఫార్మసీ ఇండస్ట్రీకి సీఎం రేవంత్ రెడ్డి పెద్దపీట వేస్తున్నారని తెలిపారు. అదేవిధంగా కరోనా కాలంలో కూడా భారతదేశం ప్రపంచానికి వ్యాక్సిన్ అందించి తన శక్తిని ప్రపంచానికి చాటిందన్నారు. ప్రస్తుతం ఉన్న ప్రజల ఆరోగ్య పరిస్థితుల నేపథ్యంలో ప్రతి ఒక్కరూ ఏదో ఒక టాబ్లెట్‌ను ప్రతిరోజు వేస్తూనే ఉంటారు కాబట్టి భవిష్యత్తు లో ఫార్మసీ విద్యార్థులకు మంచి డిమాండ్ ఉంటుందన్నారు. ప్రభుత్వ ఉద్యోగాలలోనే కాకుండా ఫార్మసీ ఇండస్ట్రీలలో ఉద్యోగాలు వస్తాయి అన్నారు. ఎం.బి.బి.ఎస్ తర్వాత అత్యంత ఆదరణ ఉన్నటువంటి బ్రాంచ్ ఫార్మసీ అని అన్నారు. విద్యార్థులు బ్రాంచి ఏదైనా తమకు కావాల్సిన నైపుణ్యాన్ని అలవర్చుకుంటే ప్రపంచ మార్కెట్‌కు తగ్గట్టు మనము తయారవ్వచ్చని, ఉద్యోగాలు పొందే స్థితి నుండి ఉద్యోగాలు మనమే సృష్టించవచ్చని తెలియజేశారు. అమెరికాకు ఉద్యోగాలు వెతుకుతూ పోయే బదులు వాళ్లే మన దగ్గరకు వచ్చేలా తయారవ్వాలి అన్నారు. ప్రస్తుతం గ్లోబలైజేషన్ పరిస్థితుల నేపథ్యంలో క్లాస్ రూమ్‌లో టీచర్ బోధించే ప్రతి అంశము గూగుల్ లో దొరుకుతున్నందున విద్యార్థులు టీచర్ బోధించేది తనకు ఇంటర్నెట్‌లో దొరికేది రెండిటినీ పోల్చుతూ వ్యాలిడేట్ చేసుకుంటున్నాడని.. అదేవిధంగా ప్రతి ఒక్కరూ పబ్లికేషన్స్, స్టాండర్డ్ జర్నల్స్‌లోనే వచ్చేలా చూడాలన్నారు. ప్రతి ఫార్మసీ విద్యార్థులు నూతన టెక్నాలజీని ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, డేటా సైన్స్‌ను అందిపుచ్చు కోవాలన్నారు.విద్యార్థులు కేవలం చదువు లోనే కాదు, కల్చరల్, సామాజిక అంశాల పట్ల అవగాహన కలిగి ఉండి ఆల్ రౌండర్ గా ఉండాలి అన్నారు. ప్రతి రోజూ వ్యాయామం చేయాలని, ఆరోగ్యాన్ని కాపాడుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో కెమికల్ ఇంజినీరింగ్ హెడ్ ఆచార్య ఎస్. శ్రీను నాయక్, ఫుడ్ టెక్నాలజీ హెడ్ ఆచార్య బి.రాజం, టెక్టైల్ టెక్నాలజీ హెడ్ సీనియర్ ప్రొఫెసర్ జె. హయవదన, డా. అయోధ్య కవిత, డా. ఎస్. అనిత, డా. ఎ. పరశురాం, డా. వి.భాస్కర్, డా.సాదం ఐలయ్య, డా. అరుణా దేవి, డా. శిరీష ,డా.పి. సునిత, డా. ఎం. రమేష్, డా. బి. పరమేశ్వర్లు, ఫార్మసీ అధ్యాపకులు, కళాశాల అధ్యాపకులు, బీ ఫార్మసీ ప్రథమ సంవత్సరం విద్యార్థులు వారి తల్లి దండ్రులు పాల్గొన్నారు.



బెంజ్ కారు బీభత్సం

నవతెలంగాణ-బంజారాహిల్స్

బంజారాహిల్స్‌లో బెంజ్ కారు బీభత్సం సృష్టించింది. సోమవారం ఉదయం అతివేగంగా దూసుకొచ్చిన కారు బంజారాహిల్స్ 10/1 సిటీ సెంటర్ షాపింగ్‌మాల్ వద్ద అదుపుతప్పి డివైడర్‌ను ఢీకొట్టింది. ఎయిర్ బ్యాగ్స్ తెరచుకోవడంతో కారును నడుపుతున్న మహిళ క్షేమంగా బయటపడ్డారు. ఆమె బయటకు వచ్చేలా వాహనదారులు సహాయం చేశారు. పోలీసులకు సమాచారం ఇవ్వడంతో క్రేన్ సహకారంతో వారు వాహనాన్ని తొలగించి ట్రాఫిక్ క్లియర్ చేశారు. కారు నడిపిన మహిళను చికిత్స నిమిత్తం ఆస్పత్రికి తరలించి కేసు నమోదు చేసుకుని దర్యాప్తు కొనసాగిస్తున్నారు. కారు నడిపిన మహిళ మద్యం మత్తులో ఉన్నట్టు భావిస్తున్నారు.

రేవంత్ సారు.. నా భూమి ఇప్పించండి

- నల్లగొండ జిల్లా ఇరికిగూడెం గ్రామానికి చెందిన వృద్ధురాలి మొర..



నవతెలంగాణ-బంజారాహిల్స్

"రేవంత్ సారు నా తల్లి నుంచి వారసత్వంగా వచ్చిన రెండెకరాల 10 గుంటల స్థలాన్ని నాకు ఇప్పించాలి" అని ఓ 84 ఏండ్ల వద్ధురాలు వేడుకంది.సోమవారం సోమాజిగూడ ప్రెస్ క్లబ్ లో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో వద్ధురాలు సావిత్రమ్మ ఆమె గోడును మీడియాకు ముందు వెల్లబోసుకుంది. నల్లగొండ జిల్లా దామచర్ల మండలం ఇరికిగూడెం సర్వేనెంబర్ 11/105 లో రెండు ఎకరాల 10 గుంటల స్థలం తమకు ఉందని తెలిపారు. తన తల్లి కొటిక లచ్చమ్మ నుంచి వారసత్వంగా వచ్చిన భూమిని 2020 వరకు సాగు చేసినట్టు చెప్పారు. అనంతరం ప్రస్తుత డీసీసీ అధ్యక్షుడు అండతో స్థానిక కాంగ్రెస్ నేతలు తన భూమిపై నకిలీ దస్తావేజులు సృష్టించి అక్రమంగా స్వాధీనం చేసుకోనేందుకు ప్రయత్నిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. వారసత్వంగా వచ్చిన భూమి ని ఎలా దోచుకుంటారని ప్రశ్నిస్తే తనపై, మానసిక సమస్యతో బాధపడుతున్న తన కుమారుడిపై తీవ్రంగా దాడులకు తెగబడ్డారని కన్నీరు పెట్టుకుంది. ఈ అంశంపై నల్లగొండ రెవిన్యూ ట్రిబ్యునల్‌కు ఫిర్యాదు చేయగా సమగ్ర విచారణ జరిపి న్యాయం జరిపించాలని ఆదేశించారని తెలిపింది. తనకు న్యాయం చేయాలని దామరచర్ల ఎమ్మార్వో జవహర్ లాల్‌కు మొర పెట్టుకోగా రూ.5 లక్షల వరకు లంచం డిమాండ్ చేశారని ఆరోపిస్తూ విలపించింది. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఈ అంశంపై ప్రత్యేక దష్టి సారించి వృద్ధురాలైన తనకు న్యాయం చేయాలని కోరింది.

ఆస్పత్రిలో ఎమ్మెల్యే ఆకస్మిక తనిఖీ

- సిబ్బంది నిర్లక్ష్యంపై మండిపాటు
- పై అధికారులకు ఫిర్యాదు

నవతెలంగాణ-కంటోన్మెంట్



కంటోన్మెంట్ ఎమ్మెల్యే శ్రీ గణేష్ సోమవారం రసూల్‌పురలోని అర్బన్ ప్రైమరీ హెల్త్ సెంటర్‌ను ఆకస్మికంగా తనిఖీ చేశారు. అక్కడ డాక్టర్ల పనితీరును, సిబ్బంది పేషెంట్లకు ఏ విధంగా సేవలు చేస్తున్న విషయాన్ని ఆయన అడిగి తెలుసుకున్నారు. అయితే చంద్రబాబు నాయుడు నగర్ బస్తీ దవఖానాలు ఘోరంగా ఉండటంతో ఎమ్మెల్యే షాకయ్యారు. స్థానికుల నుంచి ఫిర్యాదుల మేరకే ఆకస్మిక తనిఖీ చేశారు. సిబ్బంది నిర్లక్ష్యం పట్ల మండి పడ్డారు. సిబ్బంది హాజరు పట్టికను కూడా తనిఖీ చేశారు. బస్తీదవాఖానలో మెడికల్ ఆఫీసర్ లేకపోవడం, హెల్త్ సెంటర్ లో వైద్యులు, సిబ్బంది లేకపోవడం పట్ల ఎమ్మెల్యే ఆగ్రహం వ్యక్తం చేశారు. వెంటనే పై అధికారులకు ఫోన్ చేసి సమాచారం అందించారు. బస్తీ దవాఖానాలలో, హెల్త్ సెంటర్ లలో సిబ్బంది అటెండెన్స్ నమోదు చేయడానికి అన్ని చోట్ల బయోమెట్రిక్ సిస్టమ్ ఏర్పాటు చేసేలా ఆరోగ్య శాఖ మంత్రితో మాట్లాడతానని అన్నారు. నిర్లక్ష్యం వీడకపోతే ఇకపై కఠిన చర్యలు తీసుకుంటామని సిబ్బందిని ఎమ్మెల్యే హెచ్చరించారు.

ఓయూ భాష శాస్త్ర వెబ్‌నార్



నవతెలంగాణ-ఓయూ

ఉస్మానియా విశ్వవిద్యాలయం భాషాశాస్త్ర విభాగంలో "రోల్ ఆఫ్ లాంగ్వేజ్ ఇన్ సోషల్ అండ్ ఎమోషనల్ అండ్ ఇంటలిజెన్స్" అనే అంశం పై సోమవారం అంతర్జాతీయ వెబ్ నార్‌ను నిర్వహించారు. ఈ వెబ్ నార్‌లో ఆల్ ఇండియా ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ లోకల్ సెల్ఫ్ గవర్నమెంట్, ఆంధ్ర యూనివర్సిటీ డా. చల్లా కష్ణవీర్ అభిషేక్, ప్రొఫెసర్ మాట్ పెరిస్టేన్ క్లినికల్ ప్రొఫెసర్ అమెరికా నుంచి వెబ్ నార్‌ను ఉద్దేశించి ప్రసంగించారు. ముఖ్య అతిథిగా ఆర్ట్స్ కళాశాల ప్రిన్సిపాల్ ప్రొ. కాసిం, గౌరవ అతిథిగా వైస్ ప్రిన్సిపాల్ రామ్ షెపర్డ్, కార్యక్రమ సమన్వయకర్త డా. బాలు నాయక్, వెబ్‌నార్ కన్వీనర్ డా. కె. సుశీల్ కుమార్ హాజరై మాట్లాడారు. భాషాశాస్త్ర విభాగం విద్యార్థులు, పరిశోధనా విద్యార్థులు, బోధన సిబ్బంది, బోధనేతర సిబ్బంది ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ వెబినార్‌లో దేశ విదేశాల నుంచి జూమ్, యూట్యూబ్ ద్వారా 750 పరిశోధనా విద్యార్థులు, మేధావులు,అధ్యాపకులు పాల్గొన్నారు.

ఓయూ హెచ్‌సీడీసీ ఆధ్వర్యంలో శిక్షణ ప్రారంభం



నవతెలంగాణ-ఓయూ

ఓయూ మానవ వనరుల అభివృద్ధి కేంద్రం (హెచ్‌సీడీసీ) ఆధ్వర్యంలో "ఏసీఈ ది కాంపిటీటివ్ ఎక్జమ్స్ ఆప్టిట్యూడ్" అనే అంశంపై ఐదు రోజుల ఉచిత శిక్షణా కార్యక్రమం సోమవారం ప్రారంభం అయ్యింది. ఈ నెల 29 వరకు క్యాంపస్‌లోని సీఎఫ్ఆర్‌డీ బిల్డింగ్‌లో శిక్షణ నిర్వహించనున్నారు. ఈ కార్యక్రమం పీజీ విద్యార్థుల కోసం ప్రత్యేకంగా రూపొందించినట్టు నిర్వాహకులు చెప్పారు. డైరెక్టర్ ప్రొఫెసర్ సి.వి. రంజనీ ఈ శిక్షణా కార్యక్రమాన్ని ప్రారంభించి, అప్టిట్యూడ్ పరీక్షల ప్రాధాన్యతపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఆమె మాట్లాడుతూ. "మానవ వనరుల అభివద్ధి కేంద్రం విద్యార్థులకు అవసరమైన నైపుణ్యాలను అభివద్ధి చేయడానికి ఉచిత శిక్షణలు అందిస్తోందని, అప్టిట్యూడ్ శిక్షణ ద్వారా విద్యార్థులు తమ బలహీనతలను గుర్తించి, నైపుణ్యాలను మెరుగుపరుచుకోవచ్చు అన్నారు. ఇది వారిని తమ కలల ఉద్యోగం సాధించడంలో సహాయపడుతుందన్నారు.కో ఆర్డినేటర్ డాక్టర్ పి. మురళీధర్ రెడ్డి మాట్లాడుతూ. అప్టిట్యూడ్ పరీక్షలు ఉద్యోగదారుల దష్టిలో అభ్యర్థుల నైపుణ్యాలను అంచనా వేయడానికి ప్రధాన సాధనం అని.. విద్యార్థులు ఈ శిక్షణను పూర్తిగా ఉపయోగించుకోవాలని సూచించారు. మొదటి రోజు శిక్షణలో నిపుణుడు శ్రీహిమాన్షు పర్సంటేజ్ అనే అంశంపై పాఠాలు అందించారు. ఈ కార్యక్రమంలో ఉస్మానియా విశ్వవిద్యాలయం క్యాంపస్ మరియు అనుబంధ కాలేజీల పీజీ విద్యార్థులు పాల్గొన్నారు.

సోలార్ పవర్ ప్లాంట్ల వాడకంతో అనర్థాలు ఎక్కువ

- ప్రముఖ సైంటిస్ట్ ఇబ్రహం గణేష్

నవతెలంగాణ-బంజారాహిల్స్



ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా భారత దేశంలో కాలుష్య నియంత్రణ కోసం వినియోగిస్తున్న సోలార్ పవర్ ప్లాంట్ల వినియోగం వల్ల లాభాల కన్నా నష్టాలు పర్యావరణానికి కలిగే అవకాశం ఉందని ప్రముఖ సైంటిస్ట్ ఇబ్రహం గణేష్ అన్నారు. సోమవారం సోమాజిగూడ ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. కాలుష్య నియంత్రణ కోసం కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు చేపట్టిన సోలార్ విద్యుత్ వినియోగం కార్యక్రమం వల్ల సమాజానికి మేలుతో పాటు కీడు అధికంగా ఉందని తెలిపారు. సాధారణ కాలుష్యం కన్నా సోలార్ ఎనర్జీ వల్ల పది లక్షల రెట్లు ఎక్కువగ జరగడం వల్ల భూకంపాలు, అధిక వర్షాలు, వరదలు వస్తున్నాయని, జీవరాసులు చనిపోతున్నాయని చెప్పారు. దీని కోసం ఒక ప్రత్యేక మార్గాన్ని గత 16 సంవత్సరాలుగా పరిశోధన చేసిన తనకు ప్రభుత్వాలు అవకాశమిస్తే వాటిని సరైన విధానంలో ఎలా వినియోగించుకోవాలో చెప్పడానికి సిద్ధంగా ఉన్నానని తెలిపారు.

క్రీడల ద్వారా ఉల్లాసం.. ఉత్సహం

- డిప్యూటీ మేయర్ మోతే శ్రీలత శోభన్ రెడ్డి

నవతెలంగాణ-ఓయూ



నాగార్జున వెల్ఫేర్ అసోసియేషన్, సీనియర్ సిటిజన్ క్రీడా వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో సోమవారం నిర్వహించిన క్రీడాపోటీలకు ముఖ్య అతిథిగా డిప్యూటీ మేయర్ దంపతులు మోతే శ్రీలత శోభన్ రెడ్డి, టీటీయూసీ రాష్ట్ర అధ్యక్షుడు మోతే శోభన్ రెడ్డి, అలాగే మాజీ ఎమ్మెల్సీ రామచందర్ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ కార్యక్రమం ద్వారా క్రీడ ఏర్పాటు చెయ్యడం ద్వారా సీనియర్ సిటిజన్‌లకు మంచి ఆరోగ్యం లభిస్తుందని డిప్యూటీ మేయర్ తెలిపారు. క్రీడలకు వయసుతో సంబంధం లేకుండా ఉండాలి, ఎంత వయసు వచ్చినా యువతకు దీటుగా ఉండేలా ఉండాలని సూచించారు. నాగార్జున వెల్ఫేర్ అసోసియేషన్ కాలనీ సభ్యులు పాల్గొన్నారు.

వెన్నెలకు కార్పొరేటర్ శుభాకాంక్షలు

నవతెలంగాణ- జూబ్లీహిల్స్



సాంస్కృతిక సారథి చైర్‌పర్సన్‌గా ఇటీవలే నియమితులైన గద్దర్ కూతురు వెన్నల సోమవారం పదవి బాధ్యతలు స్వీకరించారు. ఈ కార్యక్రమానికి హైదరాబాద్ నగర మాజీ డిప్యూటీ మేయర్, బోరబండ కార్పొరేటర్ బాబా ఫసియుద్దీన్ హాజరై ఆమెకు శుభాకాంక్షలు తెలిపారు.

'శ్రీ చైతన్య'లో ఘనంగా స్మార్ట్ లివింగ్ ప్రోగ్రాం



నవతెలంగాణ-బేగంపేట్

శ్రీ చైతన్య పాఠశాల ఈస్ట్ మారేడ్ పల్లి బ్రాంచ్‌లో స్మార్ట్ లివింగ్ ప్రోగ్రాంలో భాగంగా సోమవారం "హెల్మెట్ నిబంధన, ప్రజల్లో అవగాహన" అనే కార్యక్రమం పాఠశాల ప్రిన్సిపాల్ రమ్య, విద్యార్థిని విద్యార్థుల చేత నిర్వహించారు. ఈ సందర్భంగా వెస్ట్ మారెడ్ పల్లి పోలీస్ స్టేషన్ ట్రాఫిక్ కానిస్టేబుళ్లు దేవి, లోకేష్‌లు ముఖ్య అతిథులుగా హాజరై విద్యార్థులనుద్దేశించి మాట్లాడారు. రోడ్డు ప్రమాదాల్లో వాహనదారులు మత్యువాతపడకుండా పోలీసులు ప్రత్యేక చర్యలు చేపడుతున్నారని తెలిపారు. ప్రమాదాల నివారణకు హెల్మెట్ తప్పనిసరిగా ధరించాలని చెప్పారు. 18 ఏండ్ల లోపు పిల్లలు వాహనాలు నడపకూడదన్నారు. ప్రిన్సిపాల్ రమ్య మాట్లాడుతూ రోడ్డు భద్రత ప్రతి ఒక్కరీ బాధ్యత అని, ట్రాఫిక్ నిబంధలను పాటించాలని తెలియజేసారు. విద్యార్థులు హెల్మెట్ ధరించిన వాహనదారులకు పుష్పాలు ఇచ్చి అభినందించారు. ఈ కార్యక్రమంలో డీన్ భిక్షపతి, అధ్యాపక బందం పాల్గొని కార్యక్రమాన్ని దిగ్విజయం చేసారు.

బాక్సింగ్ పోటీల్లో విజేతలుగా నరేందర్, స్వప్నిల్‌లు





నవతెలంగాణ-ఓయూ

హైదరాబాద్ జిల్లా స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ వారి ఆధ్వర్యంలో 68వ, ఎస్.జి.ఎఫ్ అండర్ 14 , అండర్ 17 ,అండర్ 19, విభాగాల్లో బాయ్స్ అండ్ గర్ల్స్ ఇంటర్ డిస్ట్రిక్ట్ స్టేట్ లెవెల్ బాక్సింగ్ టోర్నమెంట్ 2024-2025 పోటీలు సౌత్ లాలగూడా లోని, రైల్వే మిక్స్ హై స్కూల్‌లో నిర్వహించారు. ఈ పోటీల్లో సుక్క నరేందర్ నిరవ్ అండర్ 14, 30 నుంచి 32 కేజీల విభాగంలోగోల్డ్ మెడల్ సాధించి జాతీయ స్థాయి పోటీలకు అర్హత పొందారు. ఇతను 7వ తరగతి అభ్యసిస్తున్నాడు. అండర్ 17 విభాగం ,44 నుండి 46 కేజీల విభాగంలో కుమ్మరి రమేష్ స్వప్నిల్ ఈ పోటీల్లో బంగారు పతకం కైవసం చేసుకోవడంతో పాటుగా ఓవరాల్ బెస్ట్ బాక్సర్ అవార్డ్ దక్కించుకున్నారు. స్వప్నిల్ ప్రస్తుతం 9వ,తరగతి అభ్యసిస్తున్నాడు. ఈ ఇద్దరు ఐవి రావు బాక్సింగ్ అకాడమీలో కోచ్‌లు యం.సత్యనారాయణ, ఎస్.గోపాల్ నరేందర్ వద్ద శిక్షణ పొందుతున్నారు. గతంలో పలు మెడల్స్ గెలుపొందారు. పలువురు క్రీడాకారులు, బాక్సింగ్ ప్రియులు వీరిని అభినందించి శుభాకాంక్షలు తెలియజేశారు.



విద్యార్థి దశ నుంచే మార్షల్ ఆర్ట్స్ అలవర్చుకోవాలి

- సామాజికవేత్త సుదర్శన్ రెడ్డి

నవతెలంగాణ-బంజారాహిల్స్...

మార్షల్ ఆర్ట్స్ విద్యను విద్యార్థి దశ నుంచే అలవర్చుకోవాలని సామాజికవేత్త సుదర్శన్ రెడ్డి అన్నారు. యూనిక్ టైక్వాండో అకాడమీ ఆధ్వర్యంలో నగరంలో ఏర్పాటు చేసిన ఫస్ట్ ఇంటర్ క్లబ్ రంగారెడ్డి డిస్ట్రిక్ట్ టైక్వాండో చాంపియన్షిప్ పోటీలకు ఆయన ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించి ప్రసంగించారు. ప్రస్తుత సమాజంలో మార్షల్ ఆర్ట్స్ విద్య తప్పనిసరిగా నేర్చుకోవాల్సిన అవసరం ఏర్పడిందన్నారు. ఆడవారు వారిపై జరుగుతున్న దాడులను ఎదుర్కొనేందుకు మార్షల్ ఆర్ట్స్ విద్యను కచ్చితంగా బోధించాలన్నారు. ఈ పోటీలలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన యూనిక్ టైక్వాండో అకాడమీ విద్యార్థులకు ఈ సందర్భంగా అభినందనలు తెలియజేశారు. యూనిక్ అకాడమీ కోచ్ మోయునుద్దిన్ మాట్లాడుతూ ఈ టైక్వాండో పోటీలను ఐదు కేటగిరీలుగా నిర్వహించడం జరిగిందన్నారు. దాదాపు 500 మంది విద్యార్థులు పాల్గొన్నారని, మార్షల్ ఆర్ట్స్ విద్యను ప్రభుత్వం గుర్తించి ప్రోత్సహిస్తే భారతదేశ కీర్తిని ప్రపంచానికి చాటుతామని తెలిపారు.

'అక్షర వాగ్దేవి' పర్యవేక్షణ లోపం...?

నవతెలంగాణ-బేగంపేట్

చపాతీ రోల్ గొంతులో ఇరుక్కుని విద్యార్థి మృతి చెందిన విషాద ఘటన సికింద్రాబాద్ అక్షర వాగ్దేవి ఇంటర్నేషనల్ పాఠశాలలో చోటుచేసుకుంది. అయితే స్కూల్లో విద్యార్థులు లంచ్ చేసే సమయంలో టీచర్లు, లేదా స్కూల్లో పనిచేసే ఆయాలు వారిని పర్యవేక్షించాలనే నిబంధనలు ఉన్నాయి. స్కూల్లో విద్యార్థి గొంతులో చపాతి ఇరుక్కుని విలవిలలాడినా వారు సమీపంలోనే లేరని, తోటి విద్యార్థులు చెప్పిన తరువాతే వారు యజమాన్యం చేరుకున్నారనే ఆరోపణలు వెల్లువెత్తున్నాయి. విద్యార్థిని సమీపంలో ఉన్న ఆస్పత్రులకు తీసుకువెళ్ల కుండా మూడు కిలో మీటర్ల దూరంలో ఉన్న గీతానర్సింగ్ హెూంకు తీసుకువెళ్లడాన్ని సైతం ఇతర విద్యార్థుల తల్లిదండ్రులు తప్పుబడుతున్నారు. పిల్లాడిని సమీపంలోని ఆస్పత్రికి తీసుకువెళ్తే బతికేవాడని అభిప్రాయపడ్డారు. ఈ విషయమై స్కూల్ యాజమాన్యాన్ని సంప్రదించగా వారు అందుబాటులో లేరు.

జీపీ వర్కర్లను మున్సిపాల్టీలో కొనసాగించాలి



నవతెలంగాణ-సిటీబ్యూరో

2019 నుంచి పని చేస్తున్న గ్రామ పంచాయతీ వర్కర్లను మున్సిపాల్టీలో కొనసాగించాలని కోరుతూ తెలంగాణ మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయీస్ యూనియన్ (సీఐటీయూ) మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కమిటీ ఆధ్వర్యంలో ప్రజావాణిలో డీఆర్‌వో హరిప్రియకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా యూనియన్ నాయకులు ఎస్.శ్రీనివాస్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల జిల్లా పరిధిలో ఉన్న గ్రామ పంచాయతీలను మున్సిపాల్టీల్లో కలిపినట్టు తెలిపారు. వీరికి ఇప్పటికీ వేతన బకాయిలు ఉన్నాయనీ, వెంటనే చెల్లించాలని కోరారు.

రోడ్లు, డ్రయినేజీ సమస్యలు పరిష్కరించాలి

- అంబేద్కర్ నగర్ కమిటీ నాయకులు విజయ్ బోయిని



నవతెలంగాణ-ధూల్‌పేట్

జంగం మెట్ డాక్టర్ బీ అర్ అంబేద్కర్ నాగుల బండ బస్తీలో అంతర్గత రోడ్లు, డ్రయినేజీ సమస్యలు పరిష్కరించాలని కమిటీ ముఖ్య సలహా దారులు బొయిని విజయ్ కుమార్ అన్నారు. జీహెచ్‌ఎంసీ చార్మినార్ జోనల్ కమిషనర్ వెంకన్నకు ప్రజావాణిలో కలిసి కమిటీ అధ్వర్యంలో వినతి పత్రం అంద జేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. బస్తీలో రోడ్లు, డ్రయినేజీలు ధ్వంసమై కుంగి పోతున్నా యన్నారు. దీంతో రాక పోకలు సాగించడానికి స్థానికులు ఇబ్బందులకు గురవుతున్నామన్నారు. డ్రయినేజీ నిండి దుర్వాసన వెదజల్లుతున్నదన్నారు. స్థానిక బస్తీ కమ్యూనిటీ హాల్ శిథిలవస్తకు చేరిందన్నారు. స్థానిక సమస్యలకు బడ్జెట్ విడుదల చేసి పరిష్కరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కమిటీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

మిడ్ డే మీల్స్ తయారీ కేంద్రం తనిఖీ



నవతెలంగాణ-సిటీబ్యూరో

హైదరాబాద్, రంగారెడ్డి, మేడ్చల్-మల్కాజిగిరి జిల్లాలలోని పాఠశాల విద్యార్థులకు మధ్యాహ్న భోజనం అందించే మిడ్ డే మీల్స్ తయారీ కేంద్రాన్ని సోమవారం మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా కలెక్టర్ గౌతమ్ తనిఖీ చేశారు. ఉప్పల్‌లో ఉన్న మన్నా ట్రస్ట్ ద్వారా రోజు 80వేల మంది విద్యార్థులకు మిడ్ డే మీల్స్ వండి ప్యాక్ చేసి అందించే కేంద్రాన్ని కలెక్టర్ పరిశీలించారు. భోజనం వండే విభాగాన్ని, స్టోరేజ్ రూంను, గోడౌన్ ను కలెక్టర్ పరిశీలించారు. రోజుకు ఎంత మంది విద్యార్థులకు భోజనం అందజేస్తారనీ, ఎప్పటి నుంచి వంట మొదలు పెడతారని కేంద్ర నిర్వాహకులు రమణారెడ్డిని కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. పౌష్టికమైన, రుచికరమైన ఆహారాన్ని విద్యార్థులకు అందించాలని కలెక్టర్ సూచించారు. అలాగే వంట సామాగ్రిని ఎవరు సరఫరా చేస్తారనీ, నాణ్యమైన సామాగ్రిని వాడాలనీ, ఎక్స్పైరీ డేట్ చెక్ చేయాలని కలెక్టర్ సూచించారు వంట సామాగ్రిని తడి లేకుండా జాగ్రత్తగా భద్రపరచాలని కలెక్టర్ సూచించారు. కలెక్టర్ వెంట ఉప్పల్ తహశీల్దార్ వాణి, జిల్లా విద్యాశాఖ అధికారి విజయ కుమారి, సంబంధిత అధికారులు ఉన్నారు.

మాది మైనారిటీ యూనియన్ అని ఎలా నిర్ధారిస్తారు ..?

- లేబర్ కమిషనర్‌కు హెచ్‌ఐఎంఎస్‌డబ్ల్యూ సూటి ప్రశ్న..
- వినతిపత్రం సమర్పించిన నేతలు



నవతెలంగాణ-సిటీబ్యూరో

మేడ్చల్ జిల్లా పరిధిలోని హెచ్‌ఐఎంఎస్‌డబ్ల్యూ సంస్థలో సీఐటీయూకు అనుబంధంగా ఉన్న హెచ్‌ఐఎంఎస్‌డబ్ల్యూసీ అండ్ టీ ఎంప్లాయిస్ యూనియన్ మైనారిటీ యూనియన్ అని ఎలా నిర్ధారిస్తారంటూ సీఐటీయూ ప్రశ్నించింది. బీఎంఎస్ యూనియన్‌కు ప్రయోజనం చేకూర్చడానికి, యాజమాన్యానికి లబ్ది చేకూర్చడానికే ఇలా వ్యవహరిస్తున్నారని విమర్శించింది. హెచ్‌ఐఎంఎస్‌డబ్ల్యూ సంస్థ వేతన ఒప్పందం ప్రక్రియను నిలుపుదల చేయాలని డిమాండ్ చేసింది. రంగారెడ్డి జిల్లా జేసీఎల్ ఇచ్చిన ఆదేశాలను వెంటనే రద్దు చేయాలని కోరింది. ఈ మేరకు హెచ్‌ఐఎంఎస్‌డబ్ల్యూ కలెక్షన్ అండ్ ట్రాన్స్‌పోర్టేషన్ ఎంప్లాయిస్ యూనియన్ (సీఐటీయూ) నాయకులు సోమవారం కార్మికశాఖ కమిషనర్‌కు వినతిపత్రం సమర్పించారు. అంతకుముందు కమిషనరేట్ వద్ద వారు పెద్ద ఎత్తున ధర్నా నిర్వహించారు. తాము లేవనెత్తిన అంశాలపై వెంటనే స్పందించి, సమస్యలను పరిష్కరించాలని కోరారు.

డిజైన్ కాంపిటేషన్ "హెరిటేజ్ పునరుజ్జీవనం"



నవతెలంగాణ -సుల్తాన్ బజార్

డిపార్ట్మెంట్ ఆఫ్ హెరిటేజ్ తెలంగాణ అండ్ డెక్కన్ హెరిటేజ్ అకాడమీ ట్రస్ట్ (డీహెచ్‌ఎటీ) హైదరాబాద్‌లో జెబిఆర్ ఆర్కిటెక్చర్ కాలేజ్ సహకారంతో నవంబర్ 21 నుండి 25 వరకు నిర్వహించిన వరల్డ్ హెరిటేజ్ వీక్ సెలబ్రేషన్స్ ముగింపు సంధర్భంగా వారసత్వ పరిరక్షణలో యువతను నిమగ్నం చేయడమే లక్ష్యంగా, గ్రాడ్యుయేట్ ఆర్కిటెక్చర్ విద్యార్థుల కోసం "పునరుజ్జీవన వారసత్వం: ముదుమల్ మెగాలిథిక్ మెంహిర్స్" పేరుతో డిజైన్ పోటీని నిర్వహించారు. సోమవారం అవార్డుల ప్రదానోత్సవంతో కార్యక్రమం ముగిసింది. ఈ సందర్భంగా విజేతలను సత్కరించారు. హాజరైన వారందరికీ పార్టిసిపేషన్ సర్టిఫికెట్ లను ప్రదానం చేశారు. హెరిటేజ్ తెలంగాణ ప్రభుత్వం వైఏటీసీ శాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ ఎస్.శ్రీధర్ మార్గదర్శకాలను అనుసరించి ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా హెరిటేజ్ తెలంగాణ శాఖ 2 బ్రోచర్లు "సెంటినరీ హెరిటేజ్ మ్యూజియం", బౌద్ధుల సైట్ మ్యూజియం, ఫణిగిరి" విడుదలచేశారు. ఈ కార్యక్రమానికి డీహెచ్‌ఏటీ ఛైర్మన్ ఈఅర్ వేదకుమార్ మణికొండ అధ్యక్షత వహించారు.

డైరెక్టర్ .నారాయణ, డిప్యూటీ డైరెక్టర్ నాగరాజ్, హెరిటేజ్ తెలంగాణ విభాగం, డాక్టర్ ఇ.శివనాగిరెడ్డి, "సిఇఒ-ప్లీచ్ ఇండియా", ఇంటాక్ న్యూఢిల్లీ గవర్నింగ్ కౌన్సిల్ సభ్యుడు డాక్టర్ దీపేంద్ర శర్మ, కోటయ్య వింజ మూరి, ఏఎస్ఐ. అసిస్టెంట్ ప్రొఫెసర్, జయశ్రీ, ఇంటాక్ హైదరాబాద్ చాప్టర్ కన్వీనర్ పి.- అనురాధారెడ్డి, కన్వీనర్, ఇంటాక్ హైదరాబాద్ చాప్టర్. ఈఅర్ వేదకుమార్ మణికొండ తన ప్రసంగంలో ముదుమాల్ మహారాతియుగం మెనిర్స్ సైట్ యొక్క విశిష్టమైన సార్వత్రిక విలువను (ఓయువి), దాని చారిత్రక సాంస్కృతిక ప్రాముఖ్యతను హైలైట్ చేశారు. యునెస్కో ప్రపంచ వారసత్వ కట్టడాల తాత్కాలిక జాబితాలో ఈ ప్రదేశాన్ని చేర్చే లక్ష్యంతో పరిశోధన, డాక్యుమెంటేషన్, సంరక్షణ అధ్యయనాలను నిర్వహించడంలో తెలంగాణ వారసత్వ శాఖ, దక్కన్ హెరిటేజ్ అకాడమీ ట్రస్ట్ (డిహెచ్ఎటి) యొక్క సహకార ప్రయత్నాలను ఆయన వివరించారు. తెలంగాణ సాంస్కృతిక ఔన్నత్యాన్ని ప్రశంసించిన డాక్టర్ దీపేంద్ర శర్మ రాష్ట్ర వారసత్వాన్ని పరిరక్షించడంలో తెలంగాణ వారసత్వ శాఖ చురుకైన చర్యలను అభినందించారు. డాక్టర్ ఇ.శివనాగిరెడ్డి వారసత్వ సంపదగా తెలంగాణ సాంస్కృతిక ప్రాముఖ్యతను చెప్పారు. హెరిటేజ్ తెలంగాణ శాఖ డిప్యూటీ డైరెక్టర్ నాగరాజ్ సభికులకు ధన్యవాదం తెలిపారు.

ముగ్గురు పిల్లలున్నా పోటీకి అనుమతించాలి

- బీసీ జన చైతన్య వేదిక జాతీయ అధ్యక్షుడు డాక్టర్ దాసరి అజయ్ కుమార్ యాదవ్



నవతెలంగాణ-సిటీబ్యూరో

స్థానిక సంస్థల ఎన్నికల్లో ముగ్గురు పిల్లలు ఉన్నా పోటీకి అనుమతించాలని బీసీ జన చైతన్య వేదిక జాతీయ అధ్యక్షుడు డాక్టర్ దాసరి అజయ్ కుమార్ యాదవ్ అన్నారు. గతంలో కేంద్ర ప్రభుత్వం ముగ్గురు పిల్లలు ఉంటే స్థానిక సంస్థల ఎన్నికల్లో (సర్పంచ్ ఎంపీటీసీ, జడ్పిటిసి) పోటీ చేయరాదని 1995లో అమల్లోకి చట్టాన్ని తీసుకొచ్చిందన్నారు. దీంతో దక్షిణ భారతదేశంలో జనాభా తగ్గుముఖం పట్టిందన్నారు. ఉత్తర భారతదేశంలో జనాభా పెరిగిందన్నారు. దక్షిణాది రాష్ట్రాల్లో జనాభా తగ్గిపోయిందనీ, దీని ద్వారా రాబోయే కాలంలో డీలిమిటేషన్ ద్వారా ఎంపీ, ఎమ్మెల్యే సంఖ్యను జనాభా నిష్పత్తి ప్రకారం జరుగుతుందన్నారు. అప్పుడు ఉత్తర భారతదేశంలో ఎంపీ, ఎమ్మెల్యే స్థానాల సంఖ్య పెరుగుతుందన్నారు. దక్షిణ భారతదేశంలోని ఎంపీల సంఖ్య తగ్గుతుందనీ, దీంతో దక్షిణాది రాష్ట్రాలకు తీవ్ర నష్టం జరుగుతుందని తెలిపారు. దక్షిణాది రాష్ట్రాలు ముఖ్యంగా ముగ్గురు పిల్లల నిబంధనను స్థానిక సంస్థల్లో పోటీ చేయడానికి వీలు కల్పిస్తూ సడలించాలన్నారు. ఈ బిల్లును సడలిస్తూ ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు శాసనసభలో తీర్మానించారనీ, అదేవిధంగా మిగతా దక్షిణ రాష్ట్రాల ముఖ్యమంత్రులు కూడా వెంటనే ముగ్గురు పిల్లల నిబంధనలను ఎత్తేయాలని డిమాండ్ చేశారు. రాష్ట్రంలో వచ్చే సర్పంచ్, ఎంపీటీసీ, జడ్పిటిసి ఎన్నికల్లో ముగ్గురు పిల్లలు ఉన్న వారిని పోటీ చేయడానికి అనుమతించాలని సీఎం రేవంత్ రెడ్డిని కోరారు.

గౌరవ వేతనం, గుడ్ల బిల్లు వెంటనే విడుదల చేయాలి



- సీఐటీయూ మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా కోశాధికారి ఉన్నికృష్ణ

నవతెలంగాణ-సిటీబ్యూరో

మధ్యాహ్న భోజన కార్మికులకు పెండింగ్‌లో ఉన్న గౌరవ వేతనం, గుడ్ల బిల్లును వెంటనే విడుదల చేయాలనీ, ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు రాష్ట్ర ప్రభుత్వం రూ.10వేలు ఇవ్వాలనీ, అసెంబ్లీ సమావేశాల సందర్భంగా ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లాలని సీఐటీయూ మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా కోశాధికారి ఉన్నికృష్ణ కోరారు. ఈ మేరకు సోమవారం ప్రజావాణిలో డీఆర్‌వో హరిప్రియకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఉన్ని కృష్ణ మాట్లాడుతూ మధ్యాహ్న భోజన కార్మికులకిచ్చే గౌరవ వేతనం, విద్యార్థులకిచ్చే మెనూ చార్జీలు పెండింగ్‌లో ఉన్నాయని తెలిపారు. నెలలు తరబడి బిల్లులు రాకపోవడంతో అప్పులు చేసి ప్రభుత్వానికి ఎదురు పెట్టుబడి పెట్టి, వంట చేసి పెడుతున్నారని తెలిపారు. దీంతో కార్మికులు అప్పుల పాలు అవుతున్నారని తెలిపారు. తెచ్చిన అప్పులకు వడ్డీలు చెల్లించలేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. పాఠశాలలు పునర్ ప్రారంభమైనా చేసిన పనులకు ఇంకా బిల్లులు రాలేదన్నారు. పైగా రాగి జావ పోయాలనీ, బిలుల్ల రాకపోయినా పిల్లలకు వండి పెట్టాలని ఒత్తిడి చేస్తున్నారని తెలిపారు. బిల్లులు విడుదల చేయకుండా వండటం ఎలా? అనీ, ప్రభుత్వం జోక్యం చేసుకుని వెంటనే పెండింగ్ బిల్లులను క్లియర్ చేయాలని కోరారు. పెరిగిన వేతనం కొన్ని జిల్లాలు, కొన్ని మండలాల్లో ఇచ్చారనీ, అది కూడా నెల నెలా సక్రమంగా ఇవ్వరని తెలిపారు. ఒక ధరలు ఆకాశాన్నంటుతున్నాయనీ, పెరిగిన ధరలకనుగుణంగా పిల్లల మెనూ చార్జీలు పెంచడం లేదన్నారు. కార్మికుల వేతనాలు పెరగకపోగా ఉన్న వేతనాలు కూడా నెలల తరబడి పెండింగ్‌లో ఉన్నాయని తెలిపారు. కార్మికులకు ఇచ్చే వేతనం తక్కువ అనీ, అది కూడా కాకపోవడంతో కార్మికుల ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. ప్రస్తుతం కేటాయించిన బడ్జెట్ పాత మెనూకే సరిపోవడం లేదన్నారు. మెనూ ఛార్జీలు పెంచాలనీ, కార్మికుల పెండింగ్ వేతనాలను వెంటనే విడుదల చేసి కార్మికుల వ్యక్తిగత ఖాతాల్లో జమ చేయాలని కోరారు. వారానికి 3 కోడిగుడ్లు పెట్టాలనీ, రాగి జారి పోయాలని ఒత్తిడి చేస్తున్నారని తెలిపారు. గుడ్డుకు కేటాయించిన బడ్జెట్ 2 గుడ్లకే సరిపోతుందనీ, 3 గుడ్లు ఎలా పెట్టాలని ప్రశ్నించారు. గుడ్లకు అదనపు బడ్జెట్ కేటాయించాలనీ, లేదా అంగన్‌వాడీ సెంటర్లకు సప్లయ్ చేసినట్టుగా మధ్యాహ్న భోజన పథకానికి కూడా సరఫరా చేయాలన్నారు. రాగి జావా ఇర్యులకు డబ్బులు ఇవ్వాల న్నారు. కార్మికులకు అదనపు పనికి అదనపు వేతనం ఇవ్వాలన్నారు. రాష్ట్రమంతటా గృహలక్ష్మి పథకం పేరుతో గ్యాస్ సిలిండర్ రూ.500కే ఇస్తామని కాంగ్రెస్ ప్రభుత్వం ప్రకటించి అమలుకు శ్రీకారం చుట్టిందని తెలిపారు. మధ్యాహ్న భోజన పథకం నిర్వహణకు అవసరమైన గ్యాస్‌ను సబ్సిడీకి ఇవ్వాలనీ, ఎన్నికల్లో ఇచ్చిన హామీ ప్రకారం రాష్ట్ర ప్రభుత్వం మధ్యాహ్న భోజన కార్మికులకు రూ.10వేలు వేతనం వెంటనే అమలు చేయాలనీ, గుర్తింపు కార్డులు ఇవ్వాలనీ, ఇప్పటికైనా తమ సమస్యలు అసెంబ్లీ సమావేశాల సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్ళి పరిష్కరించాలని విజ్ఞప్తి చేశారు.

IN THE COURT OF THE HON'BLE I ADDITIONAL DISTRICT JUDGE, MEDCHAL-MALKAJGIRI DISTRICT, AT: MALKAJGIRI
O.S.No.64 OF 2023

BETWEEN:
SRINIVASAN ASHOK KUMAR and another ... PLAINTIFFS
AND
B.SHANKAR, and others ...DEFENDANTS

TO,
D2. KOLTUR ANIL RAJ KUMAR, S/o.Koltur Santosh, aged about 36 years, Occ: Business, R/o.H.No.18-2-474/7/4, Mudhiraj Nagar, Falaknuma, Charminar, Hyderabad – 500053.
D3. JOEL DHINAKARAN, S/o.S. Chella Durai, aged about 52 years, Occ: Business, R/o.Flat No.301, Sri Manu Apartments, Brindavan Colony, Dr. A.S. Rao Nagar, Kapra, ECIL post, Hyderabad – 500062

NOTICE

Please take notice that the Plaintiffs herein had filed the above suit for recovery of money and damages against Defendants before the Hon'ble I Additional District Judge, Medchal- Malkajgiri District at Malkajgiri with respect to Suit Schedule-A to J Properties and the same is posted on **10.12.2024** for your appearance.

Hence make it convenient to appear before the Hon'ble Court on **10.12.2024 at 10:30 A.M.** either personally or through authorized person of law or otherwise the matter will be decided in due process of law.

Hence, this NOTICE,
//BY ORDER OF THE COURT//
Sd/- **J. GOVARDHAN REDDY, K.SNIGDHA,** Advocates
#104, Monte-Cristo Apts, Vayupuri, Sainikpuri, Secunderabad -500094.

IN THE COURT OF THE II ADDITIONAL JUNIOR CIVIL JUDGE MEDCHAL-MALKAJGIRI DISTRICT AT :: KUSHAIGUDA
O.S.No. 661 of 2023

Between:
Manney Sekhar Chandana ...Petitioner/Plaintiff
AND
JBS Mahalaxmi and two others ...Respondents/Defendants

To
3.Kalla Shiva Shankar S/o Kalla Venkaiah, Aged About 30 years, R/o H. No: 1-5-145, Vasavi Nagar Colony, Old Alwal, Secunderabad
Also at H no. 3-1-26/A, Veerannapet near govt. high school, Mahaboobnagar Telangana 509001 ...Defendant No.3

Please take notice that the Plaintiff had filed the above suit against Defendant Nos. 1 to 3. As notices in the suit proceedings could not be served on you i.e. Defendant No. 3 in spite of best efforts, the Hon'ble court ordered the notice through Paper publication. The matter is posted to 06/12/2024 for your appearance.

Therefore, you are directed to be present before the Hon'ble court on **06/12/2024 at 10-30 A.M.**, either in person or through an Advocate, failing which the matter will be decided exparte, according to law.

By the Order of the Court.
Sd/-
SRI VENUGOPAL RAJAMPETA
S SATEESH KUMAR
ADVOCATES
18-7-455/A/182, Patel Nagar, Gowlipura, Hyderabad, 500053.

IN THE COURT OF THE II ADDITIONAL JUNIOR CIVIL JUDGE MEDCHAL-MALKAJGIRI DISTRICT, AT :: KUSHAIGUDA
I. A .NO 315 OF 2023
IN
O.S.No. 661 OF 2023

Between:
Manney Sekhar Chandana ...Petitioner/Plaintiff
AND
JBS Mahalaxmi and two others ...Respondents/Defendants

To
3.Kalla Shiva Shankar S/o Kalla Venkaiah, Aged About 30 years, R/o H. No: 1-5-145, Vasavi Nagar Colony, Old Alwal, Secunderabad
Also, at H no. 3-1-26/A, Veerannapet near govt. high school, Mahaboobnagar Telangana 509001 ...Defendant No.3

Please take notice that the Plaintiff had filed the above suit against Defendant Nos. 1 to 3. As notices in the suit proceedings could not be served on you i.e. Defendant No. 3 in spite of best efforts, the Hon'ble court ordered the notice through Paper publication. The matter is posted to 06/12/2024 for your appearance.

Therefore, you are directed to be present before the Hon'ble court on **06/12/2024 at 10-30 A.M.**, either in person or through an Advocate, failing which the matter will be decided exparte, according to law.

By the Order of the Court
Sd/-
SRI VENUGOPAL RAJAMPETA
S SATEESH KUMAR
ADVOCATES
18-7-455/A/182, Patel Nagar, Gowlipura, Hyderabad, 500053.

IN THE COURT OF THE HON'BLE ADDL SENIOR CIVIL JUDGE AT SANGAREDDY
I.A.NO.741 OF 2023
IN
O.S.NO. 248 OF 2019

Between:
Satish Agarwal ...Petitioner/Plaintiff
And
M/s. Teja Housing Estates and Others ...Respondent/Defendant

NOTICE

TO
1. T.V Padmavathi W/o T.V.Prasad Babu, Aged about 45yrs, R/o.H.No.51, Vivakananda Colony , Kukatpally, Hyderabad.
2.Deepika D/o T.V.Prasad Babu, Aged about 20yrs, R/o.H.No.51, Vivakananda colony, Kukatpally, Hyderabad.
...Respondent/Defendant No.6 & 7

Please take notice in the above case the petitioner/plaintiff filed I.A.No.741 of 2023 in O.S.No.248 of 2019 under order-22 Rule-4,R/W Sec. 151 C.P.C. And same is posted to 10-12-2024 at 10:30 Am for your appearance. On the said date you shall present before above court on said date and time. Failing which matter will be decided according to law.

(Order by the court)
D.MADHAV RAO
T.BUCHAIAH
ADVOCATE'S
SANGAREDDY
Ph.No.9966610356

IN THE COURT OF THE HON'BLE IX ADDL. DISTRICT AND SESSIONS JUDGE, RANGA REDDY DISTRICT AT: L.B.NAGAR
O.S.No. 632 of 2022

BETWEEN:
H.Amruthamma and Others ...Plaintiffs
AND
Harijan @Edamabavi Narsimha and Others ...Defendants

To,
1.Chaguri Ramesh,S/o.Late Chaguri Mallaiah, Occ:Business, R/o.H.No.8-3-231/1/A/13,Sri Krishna Nagar, Yousufguda, Hyderabad. .....(D.No.15)

That the Plaintiffs have filed Suit against the you herein. In spite of sending summons several times to you no appearance was made on your behalf. In view of the above the Hon'ble Court was pleased to order substitute service through this Newspaper publication to have proper notice to you. Further you are informed that the above matter is posted on 11-12-2024. at 10-30 a.m Hence, this notice to you for your appearance either in person or through an Advocate. In the event of your non-appearance, the matter is likely to be decided ex-parte against you.

(BY COURT ORDER)
P.SHEKAR GOUD
ADVOCATE
H.No.11-14-289,Beside R R Dist Courts,Siri Nagar Colony ,L.B.Nagar,Hyderabad.
COUNSEL FOR THE PLAINTIFF,

IN THE COURT OF THE HON'BLE IX ADDL. DISTRICT AND SESSIONS JUDGE, RANGA REDDY DISTRICT AT: L.B.NAGAR
I.A.NO.130 OF 2022
IN
O.S.No. 632 of 2022

BETWEEN:
H.Amruthamma and Others ....PETITIONER/ Plaintiffs
AND
Harijan @Edamabavi Narsimha and Others ...Respondents/Defendants

To,
1.Chaguri Ramesh,S/o.Late Chaguri Mallaiah, Occ:Business, R/o.H.No.8-3-231/1/A/13,Sri Krishna Nagar, Yousufguda, Hyderabad. ...(D. No.15)

That the Petitioner/Plaintiffs have filed the above I A 130 OF 2022 in Suit against the you herein., In spite of sending summons several times to you no appearance was made on your behalf. In view of the above the Hon'ble Court was pleased to order substitute service through this Newspaper publication to have proper notice to you. Further you are informed that the above matter is posted on 11-12-2024. at 10-30 a.m Hence, this notice to you for your appearance either in person or through an Advocate. In the event of your nonappearance, the matter is likely to be decided ex-parte against you.

(BY COURT ORDER)
P.SHEKAR GOUD
ADVOCATE
H.No.11-14-289,Beside R R Dist Courts,Siri Nagar Colony ,L.B.Nagar,Hyderabad.
COUNSEL FOR THE PLAINTIFF,

IN THE COURT OF THE HONBLE V JUNIOR CIVIL JUDGE, CITY CIVIL COURT: AT: HYDERABAD
O.S.No.4827 OF 2024

BETWEEN:
Y.Bhaskar and another ...Plaintiffs
And
Mohammed Ghouse and another ...Defendants

To,
K.Balaiah S/o.K.Raja Mallaiah, Aged: 96 Years, Occ: Service, R/o. 16-11-30/1/30, Phase-II, Indraprastha Township,Saidabad, Hyderabad - 500059, Telangana State. ...Defendant No.2

You are hereby informed that the above-named Plaintiffs have filed the above suit against you and another for the relief of perpetual injunction., and same has been posted on 16-12-2024 for your appearance. You are therefore hereby directed to appear before the Hon'ble V Junior Civil Judge, City Civil Court, Hyderabad, on 16th December 2024, at 10:30 A.M., either in person or through your counsel, failing which matter will be decided exparte, as per law by this Hon'ble Court.

// BY ORDER OF THE HONOURABLE COURT//
M/s.V. Venkata Srinivas
Mohammed Q Sirajuddin
Advocates
Office at 12-2-790/116, Ground Floor, Dream Estate, A.N. Colony, Mehdipatnam Hyd– 500028.
Cell: 8019318019

IN THE COURT OF THE HON'BLE XIX SENIOR CIVIL JUDGE :: CITY CIVIL COURT AT: SECUNDERABAD.
O.S.No.105 of 2024

Between:
Smt.S.Hemalatha, W/o.Dr. S.Pramodh Naidu, Age: 68 yrs, Occ: Housewife, R/o 196,Nicolson Road, Tarbund, Secunderabad - 500 009. Rep.By her GPA holder, S.Dhananjay, S/o.Dr.S.Pramodh Naidu, Age:40yrs, Occ: Advocate, R/o Plot no 150,Road No.4A Main Durga Vihar Colony, Trimulgherry, Secunderabad-500 015. ...Plaintiff
AND
Mr.Thadishina Ashwin Reddy, S/o.Dr Thadishina Ramakrishna Reddy, Age: 49yrs, Occ:Business, R/o Villa No: 15, Pavani Harmony Community, Near Glendale International Back Gate Road, Sun City, Bandlaguda Jagir, R.R.Dist ...Defendant

To,
1.Mr.Thadishina Ashwin Reddy, S/o.Dr Thadishina Ramakrishna Reddy, Age:49yrs, Occ: Business, R/o Villa No: 15, Pavani Harmony Cmmunity, Near Glendale International Back Gate Road, Sun City, Bandlaguda Jagir, R.R.Dist.

Please take notice that the above plaintiff have filed the above suit for RECOVERY OF MONEY against you. The Above said suit now stands posted on 02-12-2024 at 10:30 AM in the above court. If anybody is having any objections or claims may approach this Hon'ble Court with valid documents, either in person or through an advocate, failing which the case will be heard and decided on merits in your absence.

//BY ORDER OF THE COURT//
N.VENKAT RAMANA
Advocate
H.No.3-4-878/D, Flat No 501, Uradi Indradevi Nilayam, Barkatpura, Hyderabad-500 027
Mobile: 9581726262

మహారాజశ్రీ ప్రథమ అడిషనల్ జూనియర్ సివిల్ జడ్జి కోర్టు, సూర్యాపేట వారి సమక్షంలో
I.A No. 169 of 2023
IN
O.S No. 293 of 2023

Between:
ఉయ్యాల శాంతమ్మ .....పిటీషనర్ /వాది
మరియు
దేపా వంశీధర్ రెడ్డి మరియు ఇతరులు .....రెస్పాండెంట్/ ప్రతివాది

To,
దేప వంశీధర్ రెడ్డి, తండ్రి: మల్లారెడ్డి, R/o ప్లాటు నెంబరు: 501, ఫ్లాట్ నెంబరు: 302, మార్వెల్ పిల్లల హాస్పిటల్ ఎదురుగా, శ్రీ రాంపురం కాలనీ, B.N రెడ్డి నగర్ కాలనీ, వనస్థలిపురం, రంగారెడ్డి జిల్లా

పై నంబరు గల దావాలో పై పిటిషన్ను పై పిటిషనర్ /వాది మీపై పై గౌరవ కోర్టులో వేసినారు. మీకు పలుమార్లు నోటీసులు పంపినప్పటికీ అవి అందక తిరిగి వచ్చుచున్నవి. కావున పై దావా మరియు I.A మీ హాజరు కొరకు తేదీ.23-12-2024 న వాయిదా వేసినారు. కావున ఆ తేది న ఉదయం. 10:30 గంటలకు మీరు స్వయంగా కానీ లేక న్యాయవాది ద్వారా కానీ పై గౌరవ కోర్టు వారి ఎదుట హాజరై మీ అభ్యంతరములు తెలియచేసుకోగలరు. లేని యెడల పై కేసు ను గౌరవ కోర్టు వారు మీ పరోక్షంలో చట్టప్రకారం తీర్పు చేయగలరు.

//గౌరవ కోర్టు వారి అనుమతితో//
ఇట్లు
వి.వెంకటేశ్వర రావు,
రాధా కృష్ణ పత్తిపాక,
న్యాయవాదులు, సూర్యాపేట
సెల్: 9848202964

మహారాజశ్రీ ప్రథమ అడిషనల్ జూనియర్ సివిల్ జడ్జి కోర్టు, సూర్యాపేట వారి సమక్షంలో
O.S No. 293 of 2023

Between:
ఉయ్యాల శాంతమ్మ .....వాది
మరియు
దేపా వంశీధర్ రెడ్డి మరియు ఇతరులు .....ప్రతివాదులు

దేప వంశీధర్ రెడ్డి, తండ్రి: మల్లారెడ్డి, R/o: ప్లాటు నెంబరు: 501, ఫ్లాట్ నెంబరు: 302, మార్వెల్ పిల్లల హాస్పిటల్ ఎదురుగా, శ్రీ రాంపురం కాలనీ, B.N రెడ్డి నగర్ కాలనీ, వనస్థలిపురం, రంగారెడ్డి జిల్లా

పై వాది మీపై పై నంబరు గల దావాను పై గౌరవ కోర్టులో వేసినారు. మీకు పలుమార్లు సమన్లు పంపినప్పటికీ అవి అందక తిరిగి వచ్చుచున్నవి. కావున పై దావా మీ హాజరు కొరకు తేదీ.23-12-2024 న వాయిదా వేసినారు. కావున ఆ తేది న ఉదయం. 10:30 గంటలకు మీరు స్వయంగా కానీ లేక న్యాయవాది ద్వారా కానీ పై గౌరవ కోర్టు వారి ఎదుట హాజరై మీ అభ్యంతర ములు తెలియజేసు కోగలరు. లేని యెడల పై కేసు ను గౌరవ కోర్టు వారు మీపరోక్షంలో చట్టప్రకారం తీర్పు చేయగలరు.

//గౌరవ కోర్టు వారి అనుమతితో//
ఇట్లు
వి.వెంకటేశ్వర రావు,
రాధా కృష్ణ పత్తిపాక,
న్యాయవాదులు, సూర్యాపేట
సెల్: 9848202964

IN THE COURT OF THE HON'BLE V JUNIOR CIVIL JUDGE, CITY CIVIL COURT: AT: HYDERABAD
I.A.No.1619 OF 2024
In
O.S.No.4827 OF 2024

BETWEEN:
Y.Bhaskar and another ...Petitioners/Plaintiffs
And
Mohammed Ghouse and another ...Respondents/Defendants

To,
K.Balaiah S/o.K.Raja Mallaiah, Aged: 96 Yrs, Occ: Service, R/o.16-11-30/1/30, Phase-II, Indraprastha Township, Saidabad, Hyderabad-500059, Telangana State. ...Respondent.No.2 /Defendant No.2

You are hereby informed that the above-named petitioners/Plaintiffs have filed the above petition against you and another for grant of ad interim injunction., and same has been posted on 12-12-2024 for your appearance. You are therefore hereby directed to appear before the Hon'ble V Junior Civil Judge, City Civil Court, Hyderabad, on 04th December, 2024, at 10:30 A.M., either in person or through your counsel, failing which matter will be decided exparte, as per law by this Hon'ble Court.

// BY ORDER OF THE HONOURABLE COURT//
M/s.V.Venkata Srinivas
Mohammed Q Sirajuddin
Advocates
Office at 12-2-790/116, Ground Floor, Dream Estate, A.N. Colony, Mehdipatnam Hyderabad-500028.
Cell: 8019318019

IN THE COURT OF THE HON'BLE IX ADDITIONAL DISTRICT JUDGE LB NAGAR :: RANGAREDDY
IA.NO. 926 OF 2023
IN
O.S.NO. 819 OF 2022

BETWEEN :
Syed Yousuf and Others ....Petitioners/ Plaintiffs
AND
1.M. Prashanth Kumar Reddy S/o. Krishna Reddy, Aged about 28 Years, Occ : Business, Resident of YMCA, Narayanaguda, Hyderabad,T.S
2. M. Sheetal D/o. Kishan Reddy, Aged about 30 years, occ: Business, Resident of YMCA, Narayanguda, Hyderabad, TS
3. G. Prasad S/o. late G. Pandu rangaiah, Aged about 44 years, occ: Business, Resident of Flat No.103, Classic Apartment Panja gutta, Hyderabad, T.S.
4.T. Yuvraj Singh S/o.Late Raghu Raj Singh, Aged about 43 years, occ: Business, Resident of H.No.2-225/P/3, D.D.Colony, Hyderabad, T.S.
5. Smt.B.Nirmala W/o B. Danunjay, Aged about 45 years, occ : Business, Resident of Flat No.301, Apporva Towersm Road No.2, Banjara Hills, Hyderabad, T.S.
6. D. Anantha Raya Sharma S/o Late D. Shiva Rao, Aged about 48 years, occ : Business, Resident of Pent House, Kalyani Classic, Ameerpet, Hyderabad, T.S.
7. Surya Prakash rao S/o Late S. Raman, Aged about 65 years, Occ: Business, Resident of H.No.45, Baghlingampally, Hyderabad, T.S.
.....Respondent No.6,7,8,9, 10,11,12,13/ Defendant No.6,7,8, 10,11,12,13

I hereby inform that the above said matter is posted on 03-12-2024 i.e. Respondent No.6,7,8, 10,11,12,13/Defendant No.6, 7,8,10,11,12,13 are hereby directed to appear himself or through his counsel. In the absence of non - appearance the matter will be adjudicated due following the process as per law.

// AS PER THE ORDER OF HON'BLE COURT//
ARUN KUMAR HOTKAR
B.Sc., LL.B., LL.M.
Advocate
H.No.13-3-506/202, Jiyaguda, Hyderabad
Cell No. 8185851943
Counsel For petitioners/Plaintiffs

IN THE COURT OF THE HON'BLE III JUNIOR CIVIL JUDGE, CITY CIVIL COURT AT HYDERABAD
O.S.NO. 5304 OF 2024

Between :
1.Smt, Anitha Bai W/o. Late. Sheetal Singh, Aged about : 54 years. Occ: Household,
2. Aman Singh S/o. Late. Sheetal Singh, Aged about :30 years, Occ: Business,
3. Anup Singh S/o. Late. Sheetal Singh, Aged about : 28 years, Occ: Business,
4. Poornima Bai D/o. Late. Sheetal Singh, Aged about : 27 years, Occ: Household, All are R/o. H.No.14-10-604, Lala Talim, Dhoolpet, Hyderabad, T.S. - 500006. ...Plaintiffs
AND
1. M.R.O/Tahsildar, Nampally Mandal, Hyderabad.
2. All concern ....Defendants

To,
All Concern

Please take notice that the above named plaintiffs have filed the above case to declare them as Legal heirs of Deceased Late Sheetal Singh. who died on 25-08-2019, leaving behind him the Plaintiffs herein as his Legal heirs and if anybody has got any objection for the same may file their objection and appear on 27-12-2024, before the above Hon'ble III Junior Civil Judge, City Civil Court, Hyderabad, at 10.30 A.M. and if no objection is received on that day then the Hon'ble court will decide the matter on merits.

// BY ORDER OF THE COURT//
M/s. VISHAL SINGH
VARUN KUMAR
Advocates & Associates
Off: 13-2-270/2, Upper Dhoolpet, Hyderabad, T.S.
Cell :9704541106

IN THE COURT OF HONOURABLE ADDL. JUNIOR CIVIL JUDGE: R.R.DISTRICT: AT: HAYATHNAGAR
O.S.NO.858 OF 2024

Between:
Y.Venkata Appa Rao & others ...PLAINTIFFS
AND
The Thasildhar, Abdullapurmet Mandal, & Others ...DEFENDANTS

TO
All Concern ...Defendant No.2

NOTICE

Take notice that the above named Plaintiffs filed the above Suit for Declaration to declare them as legal heir of deceased YELESWARAPU SRI RAMA MURTHY @ Y. SREE RAMA MURTHY to succeed estate i.e. SCHEDULE OF PROPERTY

SCHEDULE 'A' PROPERTY:
All that the part and parcel of Plot No.764 admeasuring 400 sq. Yards or 334 sq. Meters in Survey No.197, situated at Koheda Village, the then Hayathnagar Mandal, at present Abdullapurmet Mandal, R.R. District, bounded by:
NORTH: 30 feet road, SOUTH: Plot No.765, EAST: Plot No.763
WEST: 30 feet wide road

SCHEDULE "B" PROPERTY:
All that the part and parcel of Plot No.763 admeasuring 200 sq.Yards or 167.23 sq.Meters in Survey No.197, situated at Koheda Village the then Hayathnagar Mandal, at present Abdullapurmet Mandal, R.R.District, bounded by:NORTH: 30 feet road, SOUTH : Plot No.765
EAST:Neighbors land,
WEST: Plot No.764

before the above Honourable Court and the above case is posted to 16/12/2024. That if any person/s have any objections or claims make it convenient to appear before the above Honourable Court on 16/12/2024 at 10.30 AM either in person or through Advocate, otherwise, the matter will be decided in your absence.

// By order of the Court //
K.BHOOPATHI RAO
SMT.P.SARASWATHI
Advocates
Flat No.201, II Floor, Archies Metro, Shivaganga Colony, L.B. Nagar, Hyderabad
Cell No.9246370475

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
హైదరాబాద్
మంగళవారం నవంబర్ 26, 2024 www.navatelangana.com

ఖోఖో క్రీడాకారులు రాష్ట్ర, జాతీయ స్థాయిలో రాణించాలి

● కవాడిగూడ కార్పొరేటర్ జి.రచన శ్రీ



నవతెలంగాణ-ముషీరాబాద్

ఖో ఖో క్రీడాకారులు రాష్ట్ర, జాతీయ స్థాయిలో రాణించి ఖ్యాతి తేవాలని ముషీరాబాద్ నియోజకవర్గం కవాడిగూడ డివిజన్ కార్పొరేటర్ జి.రచన శ్రీ అన్నారు. నియోజకవర్గంలోని దోమలగూడ ఫిజికల్ ఎడ్యూకేషన్ కాలేజీ ప్రాంగణంలో 68వ స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ హైదరాబాద్ జిల్లా ఆధ్వర్యంలో ఖో ఖో అండర్ 14 బాలురుల పోటీలు ఈనెల 23న ప్రారంభమై సోమవారం పోటీలు ముగిసాయి. ఈ పోటీలకు ఉమ్మడి పది జిల్లాల నుండి సుమారు 200 మంది బాలుర క్రీడాకారులు కోచ్‌లు, మేనేజర్లు పాల్గొన్నారు. నవీన, మల్లయ్య, పులి కిషోర్ ల పర్యవేక్షణలో ఈ కోకో పోటీలు జరిగాయి. ఫైనల్‌లో ఆదిలాబాద్ జిల్లా బాలుర టీం విజేతగా నిలిచింది. కార్పొరేటర్ జి.రచన శ్రీ హాజరై పోటీలో గెలుపొందిన టీంకు జ్ఞాపికను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఫిజికల్ కాలేజీ డైరెక్టర్స్ రవి, స్వాతి, సాయిలత, పుణ్యవతి తదితరులు పాల్గొన్నారు.

ప్రజావాణికి 208 దరఖాస్తులు

● అదనపు కలెక్టర్లు కదిరవన్ పలని, ముకుంద రెడ్డి



నవతెలంగాణ-సిటీబ్యూరో

ప్రజా సమస్యలను సత్వరమే పరిష్కారం చేయాలని అదనపు కలెక్టర్ కదిరవన్ పలని, జి.ముకుందరెడ్డి తెలిపారు. సోమవారం కలెక్టరేట్ మీటింగ్ హాల్‌లో ప్రజావాణి కార్యక్రమం నిర్వహించారు. నగరంలోని వివిధ ప్రాంతాలకు చెందిన 208 మంది నుం చి అర్జీలు స్వీకరించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్లు మాట్లాడుతూ ప్రజల నుంచి స్వీకరించిన దరఖాస్తులకు సత్వరమే పరిష్కరం చూపాలని సంబంధిత అధికారులకు ఆదేశించారు. ప్రజావాణి కార్యక్రమంలో 208 దరఖా స్తులు రాగా.. గృహ నిర్మాణ శాఖవి 166, పెన్షన్లు 14, జిల్లా విద్యాశాఖ 03, జిల్లా ఉపాధి అధికారి 04, డీఎస్‌వో 05, ఇతరములు 16 దరఖాస్తులు వచ్చినవని వారు తెలి పారు. ఈ కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారి ఈ.వెంకటాచారి, జిల్లా అధికారులు జి.ఆశన్న, పవన్ కుమార్, కోటజీ, ఇలియాజ్ అహ్మద్, శ్రీరామ్, ఆర్.రోహిణి, అపర్ణ తదితరులు పాల్గొన్నారు.

వారం రోజుల్లోగా వసతి గృహాల్లో
వసతులు మెరుగుపడాలి

● ప్రత్యేక అధికారులు ప్రతి వారం హాస్టళ్లను తనిఖీ చేయాలి
● పనితీరు సరిగ్గా లేని హాస్టల్ వార్డెన్స్, ప్రిన్సిపాల్స్‌కు నోటీసులు
● జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి



నవతెలంగాణ-సిటీబ్యూరో

ఎస్సీ, ఎస్టీ, బీసీ మైనార్టీ సంక్షేమ రెసిడెన్షియల్ పాఠశాలలు, కళాశాలల్లో సానిటేషన్, భోజన, కిచెన్ రూమ్, స్టోర్ రూమ్‌ల నిర్వహణ బాగుండాలని నిర్వహణ సరిగాలేని హాస్టల్ సంక్షేమాధికారులు, ప్రిన్సిపాల్స్‌పై కఠిన చర్యలు తప్పవని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి హెచ్చరించారు. వసతి గృహాల్లో తనిఖీల కోసం నియమించిన జిల్లా అధికారులు, ప్రత్యేక అధికారులు, తహసీల్దార్లు, నాయబ్ తాసిల్దార్లులతో కలెక్టర్ సోమవారం టెలికాన్ఫరెన్స్ ద్వారా వాటిపై సమీక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వసతి గృహాల స్థితిగతులపై, పనితీరుపై నియమించిన ప్రత్యేక అధికారులు రెసిడెన్షియల్ పాఠశాలలను సందర్శించి నివేదిక ఇచ్చారన్నారు. అందులో కొన్ని రెసిడెన్షియల్ పాఠశాలల పని తీరు బాగాలేదన్నారు. రెసిడెన్షియల్ స్కూల్ కిచెన్, స్టోర్ రూమ్, భోజనశాల, వంటగది నిర్వహణ పనితీరుపై 100శాతం మార్కులు కేటాయించారనీ, 75 శాతం కంటే లోపు మార్కుల వచ్చిన హాస్టల్ వార్డెన్లు, ప్రిన్సిపాల్స్‌కు షోకాజ్ నోటీసులు జారీ చేయాలని సంబంధిత సంక్షేమ శాఖల అధికారులను ఆదేశించారు. వచ్చే వారంలోగా 75శాతం కంటే లోపు వసతి గృహాల వార్డెన్స్, ప్రిన్సిపాల్ తమ పనితీరును మెరుగుపర్చుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. తమ పనితీరును మెరుగుపర్చుకొని అధికారులను సస్పెండ్ చేయనున్నామని తెలిపారు. ఈ టెలి కాన్ఫరెన్స్‌లో జిల్లా అధికారులు, ఆర్డీవోలు, డిప్యూటీ కలెక్టర్లు, తహసిల్దార్లు, నాయబ్ తాసిల్దారులు తదితరులు పాల్గొన్నారు.

మత విద్వేషాలు నగర భవిష్యత్తుకు ప్రమాదం

● మత విద్వేషాలు రెచ్చగొట్టే చర్యల పట్ల అప్రమత్తంగా ఉండాలి
● వామపక్ష పార్టీల సదస్సులో వక్తలు



నవతెలంగాణ-ముషీరాబాద్

మతవిద్వేషాలు నగర భవిష్యత్తుకు ప్రమాదకరమని ఇటువంటి చర్యల పట్ల ప్రజల అప్రమత్తంగా ఉండాలని వామపక్ష పార్టీల సదస్సులో వక్తలు తెలిపారు. సోమవారం బాగ్లింగంపల్లిలోని సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో సీపీఐ(ఎం) నగర కార్యదర్శి ఎం. శ్రీనివాస్ అధ్యక్షతన వామపక్ష పార్టీల మతోన్మాద విద్వేష శక్తుల నుండి హైదరాబాద్‌ను కాపాడుకుందాం అనే అంశంపై సదస్సు నిర్వహించారు. ఈ సమావేశంలో ముఖ్యవక్తలుగా కోవా డైరెక్టర్ మజార్ హుస్సేన్, పూలే అంబేద్కర్ ఇన్స్టిట్యూట్ డైరెక్టర్ బీ.సుదర్శన్, సీపీఐ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు ఈటి నరసింహ, సీపీఐ ఎంఎల్ మాస్ లైన్ నగర కార్యదర్శి హన్మేష్, సీపీఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ నాయకురాలు ఝాన్సీ న్యూ డెమోక్రసీ నాయకులు శివ బాబు, ఎస్‌యుసీఐ నాయకులు జానీ భాష తదితరులు హాజరయ్యారు. ఈ సందర్భంగా సీపీఐ(ఎం) నగర కార్యదర్శి ఎం.శ్రీనివాస్ మాట్లాడుతూ తెలంగాణలో హైదరాబాద్ సిటీలో జరుగుతున్న కొన్ని ఘటనలను ఆధారం చేసుకుని బీజేపీ, ఆర్ఎస్ఎస్ వీహెచ్‌పీ లాంటి సంస్థలు మతవిద్వేషాలను రెచ్చగొడుతూ రాష్ట్రంలో అల్లర్లు సృష్టించే ప్రయత్నం చేస్తున్నాయన్నారు. గుడుల పై దాడులు జరిగిన సంఘటనల కు మతపూరితం చేసి రాజకీయం పబ్బం గడుపుకునేందుకు బీజేపీ ప్రయత్నం చేస్తుందన్నారు. ఈ చర్యలను పూర్తిగా ప్రతి ఒక్కరూ ఖండించాలని కోరారు. అభివృద్ధి చెందుతున్న హైదరాబాద్ మహానగరంలో ఇటువంటి అల్లర్లు సృష్టిస్తూ మహానగర ఖ్యాతిని ఏం చేద్దాం అనుకుంటున్నారని ప్రశ్నించారు. గుడులపై దాడులు చేసిన వారిని కఠినంగా శిక్షించి శాంతి భద్రతలను కాపాడాల్సిన బాధ్యత రాష్ట్ర ప్రభుత్వంపై ఉందన్నారు. ఒకవైపు దేశవ్యాప్తంగా నిరుద్యోగం, పెరుగుతున్న ధరలు, పేదరికం దేశంలో పెరుగుతున్న అవినీతి తదితర సమస్యలను పక్కతోవ పట్టించేందుకు బీజేపీ మత రాజకీయాలను సాధిస్తుందని రాజ్యాంగ మౌలిక సూత్రాలైన సెక్యులరిజం, ప్రజాస్వామ్యాన్ని దెబ్బతీసే చర్యలకు బీజేపీ పాల్పడుతుందన్నారు. నగరంలో ఎంఐఎం, బీజేపీ పవిత్రమైన పండుగలను బల ప్రదర్శన కోసం, రాజకీయాల కోసం వాడుకుంటున్నాయని ధ్వజమెత్తారు. మత ప్రదర్శనలో డీజే అధిక శబ్దాలను కలిగించే వాటిని నిషేధిస్తూ ప్రభుత్వం తీసుకున్న చర్యలను స్వాగతిస్తున్నామని, మత విద్వేషాలు రగిలించే శక్తుల పట్ల మరింత కఠినంగా వ్యవహరించాలని ప్రభుత్వాన్ని కోరారు. కొన్ని దశాబ్దాలుగా శాంతి సామరస్యంతో కొనసాగుతున్న నగరాన్ని కొన్ని శక్తులు మతవిద్వేషాలు రెచ్చగొట్టి నష్టం కలిగించే చర్యలు పాల్పడుతున్నాయని వీటిపట్ల అప్రమత్తంగా ఉండాలని నగర ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో పలువురు నాయకులు పాల్గొన్నారు.

మహిళలకు రక్షణ కల్పించాలి

● ఐద్వా మహిళా సంఘం సౌత్ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు పి.శశికళ, లక్ష్మమ్మ



నవతెలంగాణ-ధూల్‌పేట్

బీజేపీ అధికారంలో ఉన్న రాష్ట్రాలలో మహిళలకు రక్షణ లేకుండా పోయిందని ఐద్వా మహిళా సంఘం సౌత్ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు పి.శశికళ, లక్ష్మమ్మలు అన్నారు. అంతర్జాతీయ మహిళా హింస వ్యతిరేక దినోత్సవాన్ని పురస్కరించుకొని హైదరాబాద్ సౌత్ జిల్లా ఐద్వా మహిళా సంఘం సమావేశాన్ని జంగంమెట్ కార్యాలయంలో నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. మహిళలకు పెద్ద పీట వేస్తున్నామని చెబుతూనే ప్రభుత్వాలు మహిళల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారన్నారు. నేరం చేసిన వ్యక్తులకు శిక్ష పడటం లేదని, దీంతో నేరం చేసే వాళ్ల పెరిగిపోతున్నారన్నారు. బీజేపీ ప్రభుత్వం అధికారంలో ఉన్న ఉత్తర ప్రదేశ్, గుజరాత్, ఉత్తర భారత దేశంలో చాలా రాష్ట్రాలలో హింస పెరిగిందని వాపోయారు. మహిళలపై హింస జరుగుతున్నటు వంటి సందర్భాలలో ఉత్తర ప్రదేశ్, గుజరాత్, మణిపూర్‌లో తదితర చోట్ల హింసకు పాల్పడిన వాళ్ల మీద చర్యలు తీసుకోకపోవడంలో దారుణమన్నారు. ప్రభుత్వం ఇలాంటి సంఘటనలు జరగకుండా కఠినమైనటువంటి చర్యలు తీసుకొని మహిళలకు రక్షణ కల్పించాలని డిమాండ్ చేశారు .ఈ కార్యక్రమంలో హైదరాబాద్ సౌత్ జిల్లా నాయకులు లావణ్య, సుజాత, కవిత, జ్యోతి, తదితరులు పాల్గొన్నారు.

డీఎస్సీలో ఉర్దూ ఉపాధ్యాయుల పోస్టులను భర్తీ చేయాలి





● స్టూడెంట్ ఇస్లామిక్ ఆర్గనైజేషన్ విద్యార్థులు డీఎస్సీ అభ్యర్థులు

నవతెలంగాణ-ముషీరాబాద్

డీఎస్సీలో ఉర్దూ ఉపాధ్యాయ పోస్టులు వెంటనే భర్తీ చేయాలని స్టూడెంట్ ఇస్లామిక్ ఆర్గనైజేషన్ విద్యార్థులు డీఎస్సీ అభ్యర్థులు డిమాండ్ చేశారు. స్టూడెంట్ ఇస్లామిక్ ఆర్గనైజేషన్ విద్యార్థులు డీఎస్సీ అభ్యర్థులు కలిసి ఆదివారం ఇంద్రపార ధర్నా చౌక్ వద్ద హంగర్ స్ట్రైక్ ధర్నా నిర్వహించారు. ఈ ధర్నాని ఉద్దేశించి విద్యార్థులు మాట్లాడుతూ డీఎస్సీ ఉర్దూ ఉపాధ్యాయుల పోస్టులు తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా 1183 పోస్టులు ఉండగా కేవలం 570 పోస్టులు మాత్రమే భర్తీ చేయడం జరిగిందన్నారు. మిగతా 666 పోస్టులు ఖాళీగా ఉన్నాయని తెలిపారు. వీటిని కూడా భర్తీ చేయాలన్నారు. డీఎస్సీ అభ్యర్థులు న్యాయం జరగాలని సెకండ్ మెరిట్ లిస్ట్ తీసి దాని ద్వారా ఉర్దూ మీడియం పోస్టులు కూడా భర్తీ చేయాలన్నారు. ఎంతో మంది విద్యార్థులు ఉద్యోగాల కోసం ఎన్నో త్యాగాలు చేస్తూ వారి విలువైన సమయాన్ని కేటాయిస్తూ ఉద్యోగాల కల్పనకై ధర్నాలు చేస్తున్నారని రాష్ట్రంలో వారి పోరాటాలకు స్పంద న కరువైందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం స్పందించి ఉర్దూ మీడి యం పోస్టులు వెంటనే భర్తీ చేయాలని డిమాండ్ చేశారు. ఈ ధర్నాలో తెలంగాణ రాష్ట్ర పీఆర్ సెక్రెటరీ ఫెరోజ్ ఖాన్, క్యాంపస్ సెక్రెటరీ అబ్దుల్ తాజ్, అభ్యర్థులు పాల్గొన్నారు.

ప్రభుత్వ ఉద్యోగ నియమాకాల్లో క్రిమిలేయర్ విధానాన్ని ఎత్తివేయాలి

● బీసీ జాగృతి సేన ఉమ్మడి తెలుగు రాష్ట్రాల అధ్యక్షులు బూరుగుపల్లి కృష్ణయాదవ్



నవతెలంగాణ-ముషీరాబాద్

ప్రభుత్వ ఉద్యోగ నియమాకాల్లో క్రిమిలేయర్ విధానాన్ని ఎత్తివేయాలని బీసీ జాగృతి సేన ఉమ్మడి తెలుగు రాష్ట్రాల అధ్యక్షులు బూరుగుపల్లి కృష్ణయాదవ్ అన్నారు. సోమవారం బీసీ జాగృతి సేన ఆధ్వర్యంలో విద్యానగర్ బీసీ భవన్‌లో బీసీ నాయకుల సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ ఎన్నికల ప్రచారంలో బీసీల ఓట్లే లక్ష్యంగా నేను బీసీనని ప్రచారం చేసుకున్న ప్రధాని నరేంద్ర మోడీ, 2018లో పార్లమెంటు సాక్షిగా దేశ జనాభా గణనలో బీసీ కుల గణన చేపడుతామన్న హామీని విస్మరించారన్నారు. శీతాకాల పార్లమెంట్ సమావేశాల్లో కేంద్ర ప్రభుత్వం బీసీ బిల్లు ప్రవేశపెట్టి చట్టసభలలో బీసీలకు జనాభా దామాషా ప్రకారం రిజర్వేషన్లు కల్పించాలని, కేంద్రంలో బీసీ మంత్రిత్వ శాఖ ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. జనవరి నుండి ప్రారంభమయ్యే దేశ జనాభా గణనలో బీసీల కులగణన చేపట్టాలని కేంద్ర ప్రభుత్వాన్ని కోరారు. ప్రభుత్వ ఉద్యోగ నియమాకాల్లో క్రిమిలేయర్ విధానాన్ని ఎత్తివేయాలని, బీసీ అట్రాసిటీ చట్టం ఏర్పాటు చేసి చట్టబద్ధత కల్పించాలని, స్థానిక సంస్థల ఎన్నికలలో బీసీలకు 42శాతం రిజర్వేషన్లు కల్పిం చడానికి సంకల్పించిన తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వానికి కేంద్ర ప్రభుత్వం సహకరించాలని, ఈడబ్ల్యూఎస్ రిజర్వేషన్‌ల అమలును దేశవ్యాప్తంగా రద్దుచేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బీసీ ఫ్రంట్ రాష్ట్ర అధ్యక్షులు గొరిగె మల్లేష్ యాదవ్, నిఖిల్, వెంకట్ రాములు పాల్గొన్నారు.

30న ఇందిరా పార్క్ వద్ద వికలాంగుల మహా ధర్నా

వికలాంగులకు ఇచ్చిన హామీలు అమలు చేయాలి , డెవలప్మెంట్ సొసైటీ ఫర్ ద డెఫ్ రాష్ట్ర అధ్యక్షులు వల్లభనేని ప్రసాద్



నవతెలంగాణ-ముషీరాబాద్

వికలాంగులకు ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని డెవలప్మెంట్ సొసైటీ ఫర్ ద డెఫ్ రాష్ట్ర అధ్యక్షులు వల్లభనేని ప్రసాద్, కార్యదర్శి భారతి, ఉపాధ్యక్షులు వెంకటేష్ గౌడ్‌లు డిమాండ్ చేశారు. ఈ మేరకు సోమవారం బాగ్‌లింగం పల్లిలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ వికలాంగుల సమస్యల పరిష్కారానికి 30న ఇందిరా పార్క్ ధర్నా చౌక్ వద్ద మహా ధర్నా చేపడుతు న్నామని తెలిపారు. రాష్ట్రంలో 20 లక్షల మందికి పైగా వికలాంగులు ఉన్నారన్నారు. వికలాంగుల పరిరక్షణ చట్టం 2016 ప్రకారం వికలాంగులకు సకలాంగులతో సమాన స్థాయి కల్పించాలని కాంగ్రెస్ ఎన్నికల మేనిఫెస్టోలో పొందుపరిచింద న్నారు. ప్రభుత్వం ఏర్పడి తొమ్మిది నెలలు కావస్తున్న ఇంతవరకు ఎలాంటి హామీ అమలు చేయలేదని ఇది తీవ్ర అన్యాయ మన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా ఆర్టీసీలో ఉచిత ప్రయాణం కల్పించాలన్నారు. వికలాంగుల హక్కుల చట్టం 2016 ప్రతిష్టంగా అమలు చేసి ప్రత్యేక శాఖను ఏర్పాటు చేయాలన్నారు. ఇందిరమ్మ ఇండ్ల పథకంలో ఐదు శాతం వికలాంగులకు కేటాయిం చాలని కోరారు. టీజీ రాష్ట్ర దివ్యాంగుల కమీషనర్, డైరెక్టర్ ను విర్యాంగులకు చెందిన వారిని నియమించాలి మలక్పేట్ హైదరాబాద్ వికలాంగుల భవన్ ఆవరణలో బధిరుల ప్రభుత్వ కాలేజీ డిగ్రీ కాలేజీ ఏర్పాటు చేయాలన్నారు.

రాంనగర్ గంగపుత్ర సంఘం 13వ వార్షికోత్సవ వేడుకలు



నవతెలంగాణ-ముషీరాబాద్

రాంనగర్ గంగపుత్ర సంఘం ఆధ్వర్యంలో పంపరి నాగేందర్ అధ్యక్ష తన జనరల్ సెక్రటరీ తత్తరి జగదీష్, చంద్ర ప్రసాద్ వారి కార్యవర్గ సభ్యుల విశేష ఆదరణతో రాంనగర్ గంగపుత్ర సంఘం స్థాపించబడి 13 సంవత్సరాల అవుతున్న సందర్భంగా ఘనంగా వేడుకలు నిర్వహించారు. ఈ వార్షికోత్సవ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా తెలంగాణ ఫిషరీస్ కార్పొరేషన్ చైర్మెన్ మెట్టు సాయికుమార్, విశేష అతిథులుగా బీజేపీ జాతీయ ఓబీసీ మోర్చా కార్యవర్గ సభ్యుడు పూసరాజు, బీఆర్ఎస్ యువ నాయకుడు ముఠా జై సింహా, బీజేపీ సికింద్రాబాద్ జిల్లా సెక్రెటరీ మద్దెర్ల శ్యాం సుందర్, హైదరాబాద్ జిల్లా ఫిషరీస్ కార్పొరేషన్ చైర్మెన్ కొప్పు పద్మ పాల్గొ న్నారు. మత్స్యకారుల సంక్షేమం కోసం వారి అభివృద్ధి కోసం కృషి చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో గంగపుత్ర సంఘం వివాహ పరిచయ www. besthapellivedika.com వెబ్‌సైట్‌ను ప్రారంభించారు.

మేధాస్ ఫ్లేవర్ హబ్ నూతన అల్పాహార భోజనశాల ప్రారంభం



నవతెలంగాణ-ముషీరాబాద్

ముషీరాబాద్ నియోజకవర్గం గాంధీనగర్ డివిజన్ లో వేదాస్ ఫ్లేవర్ హబ్ పేరుతో ఏర్పాటు చేసిన నూతన అల్పాహార, భోజన శాలను సోమవారం బీజేపీ సికింద్రాబాద్ పార్లమెంట్ జాయింట్ కన్వీనర్ వినయ్ కుమార్ ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా రెస్టారెంట్ యజమాని ప్రవీణ్, హరి, వరుణ్, అజయ్‌లకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ యువత సొంత వ్యాపారాలలో అభివృద్ధి పథంలో ముందుకు సాగాలని, తాము ఆర్థికంగా ఎదుగుతూ, నలుగురుకీ తోడ్పాటు అందించే విధంగా స్థిరపడాలని తెలియజేస్తూ, వారి బృందానికి అభినందనలు తెలిపారు. కార్యక్రమంలో బీజేపీ నేతలు, పి.నర్సింగ్ రావు , సత్తిరెడ్డి, ప్రకాష్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

చిరు వ్యాపారి కొడుక్కి పోలీసు ఉద్యోగం

● ఆనందం వ్యక్తం చేసిన చిరు వ్యాపారుల సంఘం



నవతెలంగాణ-అంబర్‌పేట

కష్టపడితే ఏదైనా సాధించొచ్చు అన్నమాట నేడు రుజువైంది. అంబర్‌పేట నియోజకవరానికి చెందిన చిరు చిన్నకారి వ్యాపారస్తుడు రాచయ్య స్వామి గత 30 సంవత్సరాల నుంచి పండ్ల వ్యాపారం చేస్తున్నాడు. అతని కొడుకు మల్లి కార్జున్ పట్టుదలతో స్వయంకృషితో పోలీసు ఉద్యోగం సాధించి అందరికీ ఆదర్శంగా నిలిచాడు. మల్లికార్జున్‌కు అభినందనలు తెలియజేస్తూ తన జీవితంలో ఉన్నత శిఖరాలను అధిరోహించాలని విధి వ్యాపారుల సంఘం అధ్యక్షుడు నల్లగొండ నరేందర్ ఆధ్వర్యంలో సన్మాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్ర మంలో నిమ్మల యాదగిరి, బ్రహ్మారెడ్డి, కరుణాకర్ తదితరులు పాల్గొన్నారు.

సర్వేకు ప్రజలు సహకరించాలి

నవతెలంగాణ-సుల్తాన్‌బజార్

గోషామహల్ జీహెచ్ఎంసీ సర్కిల్-14లో సామాజిక, ఆర్థిక, విద్య, ఉపాధి, రాజకీయ, కుల సర్వే (సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే) గత కొన్ని రోజులుగా గోషామాల్ సర్కిల్- 14 డిప్యూటీ కమిషనర్ విద్యాధర్, సర్వే నోడల్ అధికారి, అసిస్టెంట్ మున్సిపల్ కమిషనర్ ఎంఎస్ శైలజ ఆధ్వర్యంలో కొనసాగుతుంది. సోమవారం లాల భవన్ ఏరియాలో జీహెచ్ఎంసీ సూపరిడెంట్, వార్డ్ ఇన్‌చార్జి జే. ధనవతి పర్యవేక్షణలో సూపర్వైజర్ అశోక్, ఎంటమాలజి ఫీల్డ్ అసిస్టెంట్ జీ.రాజా, ఎన్యూమరేటర్లు ఏ.లావణ్య జె.లావణ్యలు ఇంటింటికి తిరిగి సర్వే నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రజలు సహకరించాలని కోరారు.



వికలాంగుల పెన్షన్ రూ.6వేలకు పెంచాలి

● వికలాంగుల హక్కుల జాతీయ వేదిక అధ్యక్షులు జగదీష్



నవతెలంగాణ-ధూల్‌పేట్

వికలాంగుల పెన్షన్ రూ.6వేలకు పెంచాలని వికలాంగుల హక్కుల జాతీయ వేదిక హైదరాబాద్ సౌత్ జిల్లా అధ్యక్షులు జగదీష్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. వికలాంగుల హక్కుల జాతీయ వేదిక హైదరాబాద్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో హైదరాబాద్ కలెక్టర్‌కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. వికలాంగుల పెన్షన్ పెంచుతామని ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీలు ఇప్పటికీ పెంచడం లేదన్నారు. రోజురోజుకు పెరుగుతున్న ధరలు, అవసరాలతో ఏమి చేయలేని స్థితిలో ఉంటున్నరన్నారు. పెన్షన్ ఆధారపడే వారు ఇబ్బందులకు గురవుతున్నారన్నారు. పెరిగిన పెన్షన్ ఇస్తామని హామీ ఇచ్చిన ప్రభుత్వం 12 నెలలు గడుస్తుందన్నారు. పెన్షన్ పెంపు కోసం 14,49,767 లబ్దిదారులు ఎదురుచూస్తున్నారన్నారు. దరఖాస్తు చేసుకున్న 24.84మందికి ఇప్పటికీ కొత్త పెన్షన్ మంజూరు కాలేదన్నారు. ఆసరా పెన్షన్ మంజూరుకు ఆధాయ పరిమితి విధిస్తూ వడుదల చేసిన జీఓ 17ను వెంటనే రద్దు చేయాలన్నారు. సదరన్ సర్టిఫికేట్ ఆన్‌లైన్ లో పొందే విధంగా అప్ లోడ్ చేయాలన్నారు. ఉచిత బస్సు, రైలు పాస్‌ల సౌకర్యం కల్పించారన్నారు. ప్రభుత్వ ఖాళీ పోస్టులను బ్యాక్ ల్యాక్ పోస్టుల కింద వికలాంగులకు భర్తీ చేయాలన్నారు. ప్రభుత్వం కొత్తగా అమలు చేస్తున్న మహిళా శక్తి క్యాంటినలలో 5శాతం వికలాంగులకు కేటాయించే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. తీవ్ర వైకల్యం కలిగిన వారికి ప్రత్యేక అలవెన్స్ కోసం లబ్ది దారుల గుర్తించే ప్రక్రియ వెంటనే పూర్తి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో హైదరాబాద్ సౌత్ జిల్లా గౌరవ అధ్యక్షురాలు పి శశికళ, కమిటీ సభ్యులు సత్యనారాయణ, లావణ్య, ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

డబుల్ బెడ్ రూమ్ ఇండ్లకు పట్టాలివ్వండి



● సీపీఐ(ఎం) డివిజన్ కార్యదర్శి కృష్ణ నాయక్

నవతెలంగాణ-ధూల్‌పేట్

బండ్లగూడ మండలం జంగంమెంట్ డివిజన్ ఎంసీహెచ్ క్వార్టర్స్ నిర్మించి ఉన్న డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు వెంటనే పట్టాలివ్వాలని సీపీఐ(ఎం) పార్టీ డివిజన్ కార్యదర్శి కృష్ణ నాయక్ అన్నారు. పార్టీ ఆధ్వర్యంలో హైదరాబాద్ కలెక్టర్ కార్యాలయం ప్రజావాణిలో డీఆర్ఓ వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఎంసీహెచ్ క్వాటర్ ఉన్న స్థలాన్ని ఖాళీ చేయించి ఇప్పటికే 9 సంవత్సరాలైన ఇండ్లు కేటాయించడం లేదన్నారు. గత ప్రభుత్వం పట్టాలు ఇవ్వకుండా మోసం చేశారని ప్రస్తుతం ప్రభుత్వం ఆ 72కుటుంబాలకు పేదవాళ్లను పట్టించుకోవడం లేదని ఆందోళన చెందుతున్నారన్నారు. డబుల్ బెడ్ రూమ్ నిర్మాణం పూర్తి అయినప్పటికీ ప్రస్తుత ప్రభుత్వం పట్టాలు జారీ చేసే విషయంలో నిర్లక్ష్యం చేయొద్దన్నారు. వెంటనే ఆ 72 కుటుంబాలకు పట్టాలతో పాటు మంచి నీరు, కరెంటు కలెక్షన్స్ ఇవ్వాలని డిమాండ్ చేశారు. పేదల పక్షాన అధికారులు స్పందించాలని ఈ సందర్భంగా అధికారులను కోరారు. పార్టీ జిల్లా నాయకులు కిషన్, రాంకుమార్ ,శ్రీను, వీరమ్మ, సంగీత, సబిత, పార్వతమ్మ, లావణ్య తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులు చదువుతోపాటు ఆత్మ రక్షణ శిక్షణలో రాణించాలి



టైక్వాండో మార్షల్ ఆర్ట్స్ మాస్టర్ బి.కృష్ణ

నవతెలంగాణ-ముషీరాబాద్

విద్యార్థులు చదువుతోపాటు ఆత్మ రక్షణ శిక్షణలో రాణించాలని టైక్వాండో మార్షల్ ఆర్ట్స్ మాస్టర్ బి.కృష్ణ అన్నారు. గాంధీ నగర్ కెనరా బ్యాంక్, జీహెచ్ఎంసీ, ప్లేగ్రౌండ్ టైక్వాండో అసోసియేషన్ ఆఫ్, హైదరాబాద్ డిస్ట్రిక్ట్ టైక్వాండో మార్షల్ ఆర్ట్, మాస్టర్, బి, కృష్ణ ఆధ్వర్యంలో బెల్ట్, గ్రేడింగ్, కలర్ బెల్ట్, సర్టిఫికెట్స్ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జనరల్ సెక్రెటరీ, మీర్ వహాజ్ అలీ ఖాన్, హైదరాబాద్ టైక్వాండో అధ్యక్షులు, మాస్టర్ బి.కృష్ణ హాజరై 60 మందికి కలర్ బెల్ట్స్, సర్టిఫికెట్స్ అందజేశారు. సర్టిఫికెట్ పొందిన వారిని అభినందించారు. మహిళలు కూడా దీంట్లో శిక్షణ నేర్చుకుంటే చదువుతోపాటు ఆత్మ రక్షణ వల్ల ఉపయోగకరంగా ఉంటుందని పేర్కొ న్నారు. ఎగ్జామినర్, మాస్టర్ సంజయ్ , లక్ష్మీనారాయణ, కోచస్ మనీష్, స్వామి, రాకేష్ క్రీడాకారులు పాల్గొన్నారు.

ఆటో, ప్రయివేట్ రవాణా కార్మికుల సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలి

● ఆటో, ప్రయివేట్ ట్రాన్స్‌పోర్ట్ యూనియన్స్



నవతెలంగాణ-ముషీరాబాద్

ఆటో, ప్రయివేట్ రవాణా కార్మికుల సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని, ఆటో ప్రయివేట్ రవాణా కార్మికుల సమ స్యలు పరిష్కారానికి రాష్ట్ర ప్రభుత్వం చర్చలు జరపాలని తెలంగాణ ఆటో, ప్రయివేట్ ట్రాన్స్‌పోర్ట్ యూనియన్స్ జేఏసీ నాయకుల డిమాండ్ చేశారు. సోమవారం తెలంగాణ ఆటో, ప్రయివేట్ ట్రాన్స్‌పోర్ట్ యూనియన్స్ ఐకాస ఆధ్వర్యంలో ఇందిరాపార్క్ ధర్నా చౌక్‌లో డ్రైవర్లు భారీ ఎత్తున ధర్నా నిర్వహించారు. ఈ ధర్నాలో బీపీటఎంఎం జాతీయ ప్రధాన కార్యదర్శి రవిశంకర్ అల్లూరి, ఐఎన్‌టీ యుసీ రాష్ట్ర కార్యదర్శి బోస్, టీపీటీఎం రవి, నాన్ పొలిటి కల్ జేసీ ప్రతినిధులు టీఎస్‌పీటీఎంఎం రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎండి.హబీబ్, టీఎస్ సీఓడీపీ మందా రవికుమార్, బీఎం ఎస్ ఆటో యూనియన్ ప్రధాన కార్యదర్శి బి.పెంటయ్య, డీసీఎం డ్రైవర్స్ యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సమ్మయ్య యాదవ్, జేఏసీ నాయకులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం 100 సంవత్సరాల విజయోత్సవం ఏమి సాధించిందని జరుపు కుంటోందో అర్థం కావడంలేదని, ఆటో డ్రైవర్లకు ఇస్తామన్న రూ.12 వేలు ఏమైంది. ఆటో, ప్రయివేట్ రవాణా కార్మికుల సంక్షేమ బోర్డు ఎక్కడకు పోయిందో సీఎం రేవంత్ సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. ఉద్యమాన్ని కొన్ని యూనియన్లు రాజకీయం చేసి రాజకీయ నాయకుల ప్రమేయంతో డ్రైవర్లను తప్పుదోవ పట్టిస్తున్నారని ఇది సరైనది కాదని హితవు పలికారు. కేంద్రం పెంచిన రవాణా వాహనాల ఇన్స్యూరెన్స్ 50 శాతం తగ్గించాలని, గ్రేటర్ హైదరాబాద్ నగరంలో డీసీఎం గూడ్స్ వాహనాల అనుమతి సమయం పెంచాలని, వన నేషన్, వన్ టాక్స్ విధానం అమలు చేయాలని, జాతీయ రహదారులపై రాష్ట్ర ప్రభుత్వ చెక్‌పోస్టులు ఎత్తివేయాలని కోరారు. కార్మికుల న్యా యమైన డిమాండ్‌లు పరిష్కరించాలని ఇండ్లు లేని ఆటో, రవాణా కార్మికులకు డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల సౌకర్యం కల్పించాలని కోరారు. ఈ ధర్నాలో పలువురులు పాల్గొన్నారు.

చలికాలం పెదాల రక్షణ

చలికి పెదాలు పొడిగా మారి, చర్మం చీలి ఒక్కోసారి రక్తం కూడా వస్తుంది. ఆ నొప్పి, మంట భరించలేనిది. పెదాలు పగల కుండా, పగిలినప్పుడు మృదువుగా చేయడానికి కొన్ని చిట్కాలు పాటించాలి.

- స్నానం చేసిన తర్వాత పెదవులను శుభ్రం చేసి బాదం నూనెను రాసి సున్నితంగా మర్దన చేస్తూ ఉండాలి. దాంతో రోజంతా పెదాలపై తేమ ఉండి పగలకుండా ఉంటాయి.
- కొబ్బరి నూనెను రోజుకు 2-3 సార్లు పెదవులపై రాయాలి. దీంతో పెదవుల నొప్పి నుంచి కూడా ఉపశమనం లభిస్తుంది.
- పగిలిన పెదవులకు తేనెతో మర్దన చేయడం వల్ల మంట, నొప్పి వెంటనే తగ్గుతుంది.
- వెన్నలో ఉండే మంచి కొవ్వు పదార్థాలు శరీర గాయాలకు వెంటనే ఉపశమనం కలిగిస్తాయి. ఇందులోని అరాచిడోనిక్ యాసిడ్ పెదాలపై పగుళ్లను ఐదు, ఆరు గంటల్లో తగ్గిస్తాయి. పడుకునే ముందు వెన్న రాసుకుంటే ఉదయంకల్లా పగుళ్లు ఉండవు.
- కలబంద గుజ్జు రాసినా మంచి ఫలితం ఉంటుంది. రాత్రి పడుకునే ముందు పెదాలకు రాసి పడుకుంటే ఉదయం వరకు పెదాలకు కావాల్సిన తేమ అందుతుంది.
- కొన్ని దానిమ్మ గింజలను తీసుకొని జ్యూస్ తీయాలి. ఆ జ్యూస్‌ను ఫ్రిజ్‌లో నిల్వ చేసుకోవాలి. రోజూ కొద్ది మొత్తంలో ఆ జ్యూస్‌లో కాటన్ బాల్స్ ముంచి వాటితో పెదాలపై మర్దన చేయడం వల్ల పగుళ్లు ఏర్పడకుండా ఉంటాయి.
- చలికాలం ఎక్కువగా దాహం వేయదు. కానీ శరీరానికి కావాల్సినంత నీరు అందించాలి. ప్రతి గంటకు ఓ గ్లాసు నీరు తాగడం మంచిది. పెదవులు, శరీరం పగలకుండా ఉంటాయి. ■

ప్రపంచం సాంకేతిక రంగంలో ఎంతగా దూసుకుపోతున్నా మన దేశం కొంత వెనకబడే ఉంది. అందునా మహిళలు మరింత దూరంగా ఉన్నారు. వ్యాపారం చేసే మహిళలు ఏఐని ఉపయోగించుకోవడంలో అంత చొరవ చూపడం లేదు. అభివృద్ధి చెందుతున్న సాంకేతికతపై అవగాహన లేకపోవడమే దీనికి ప్రధాన కారణం. అందుకే మహిళలు టెక్నాలజీ గురించి నిరంతరం అధ్యయనం చేయాలని అంటున్నారు. గాయత్రీ అగర్వాల్ దీని కోసమే ఓ సంస్థను స్థాపించి సాంకేతిక పరిజ్ఞానాన్ని అభివృద్ధి చేసుకునేందుకు మహిళలను ప్రేరేపిస్తున్నారు. తాను చేస్తున్న కృషి గురించి ఓ వెబ్‌సైట్‌తో ఆమె పంచుకున్న విశేషాలు...



మహిళలు టెక్‌ని అధ్యయనం చేయాలి

గాయత్రి ఒడిశా రాష్ట్రంలోని కిషన్‌గఢ్‌కు చెందిన ఓ వ్యాపార కుటుంబంలో పుట్టారు. అటువంటి వాతావరణంలో పెరిగిన ఆమె వ్యాపారవేత్తగా ఎదగాలని భవిష్యత్తు మార్గాన్ని రూపొందించుకున్నారు. చిన్నప్పటి నుండి తండ్రి, మామ, తాత ఫోన్‌ల ద్వారా వ్యాపారం చేయడం గమనించారు. తెలియకుండానే కుటుంబ సభ్యులో ఆమెలో వ్యవస్థాపక స్ఫూర్తిని నింపారు. కిషన్‌గఢ్‌లో 10వ తరగతికి మించి చదువుకునే అవకాశం లేదు. అందుకే గాయత్రి ఏడవ తరగతిలో ఉన్నప్పుడే ఆమె కుటుంబం ఆంధ్రప్రదేశ్‌లోని వైజాగ్‌కు మారింది.

సాంకేతిక నైపుణ్యాలతో

ముగ్గురు తోబుట్టువులలో పెద్దదైన గాయత్రిపై అందరికీ ఎన్నో అంచనాలు ఉండేవి. నేర్చుకోవడం, సృజనాత్మకత పట్ల ఆమెకున్న అభిరుచి ఆమెను మరింత ముందుకు తీసుకెళ్లింది. ఆమె ఎప్పుడో వ్యాపారం వైపు ఆకర్షితురాలైంది కాబట్టి గాయత్రి కాలేజీ చదువుకు వచ్చే సరికి వాణిజ్యాన్ని ఎంచుకున్నారు. అయితే అతి తక్కువ కాలంలోనే తనకు డిజైన్, ఆర్కిటెక్చర్ పట్ల ఆసక్తి ఉన్నట్టు గ్రహించారు. ఈ అభిరుచి ఆమెను ముంబైలో ఐదేండ్ల ఆర్కిటెక్చర్ డిగ్రీని అభ్యసించేలా చేసింది. అక్కడ డిజిటల్ ఆర్కిటెక్చర్‌ను అన్వేషిస్తున్నప్పుడు అనుకోకుండా కోడింగ్ గురించి తెలుసుకున్నారు. ఈ అనుభవంతో ఆమె తన సృజనాత్మకతను సాంకేతిక నైపుణ్యాలతో కలపడం ద్వారా మరిన్ని కొత్త అవకాశాలకు అందుకున్నారు. 'ఆర్కిటెక్చర్ నాకు సృజనాత్మకత, సమస్యల పరిష్కారంలో బలమైన పునాదిని ఇచ్చింది. కానీ కోడ్ నేర్చుకోవడం వల్ల నాకు ఆవిష్కరణను చూడటానికి కొత్త దృష్టిని ఇచ్చింది' అని ఆమె చెప్పారు.

ALTRD వెనుక స్ఫూర్తి

కోవిడ్-19 మహమ్మారి సమయంలో గాయత్రి తన సొంతూరు నుండి అంతర్జాతీయ క్లయింట్‌ల కోసం ఫ్రీలాన్సింగ్ చేస్తున్నప్పుడు డేటా, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (AI), మెషిన్ లెర్నింగ్ (ML) వంటివి పరిశ్రమల అంతటా పరివర్తన శక్తులుగా ఎలా అభివృద్ధి చెందుతున్నాయో గమనించారు. గాయత్రి స్పెయిన్‌లో మెషిన్ లెర్నింగ్, డేటా సైన్స్‌లో మాస్టర్స్ డిగ్రీని అభ్యసించి పైథాన్, AIలలో నైపుణ్యాన్ని పొందారు. బార్సిలోనా నగర ప్రభుత్వం కోసం AIని అభివృద్ధి చేయడంతో ఆమె ప్రయాణం నిర్ణయాత్మక మలుపు తీసుకుంది. ఆమె తన పనికి అవార్డును సైతం పొందారు. ఆన్‌లైన్‌లో తన అనుభవాలను పంచుకున్న తర్వాత భారతదేశంలోని గాయత్రి నెట్‌వర్క్ ఒక అసంపూర్ణ అవసరాన్ని ఎత్తిచూపింది.

వర్క్‌ఫ్లోలకు అనుగుణంగా

AI ప్రపంచవ్యాప్తంగా ట్రాక్షన్ పొందుతున్నా భారతీయ వ్యాపారాలు తరచుగా వారి వర్క్‌ఫ్లోలకు అనుగుణంగా దాన్ని ఉపయోగించుకో లేకపోతున్నారు. ఈ సమస్యను పరిష్కరించాలనే ఉద్దేశం డిసెంబర్ 2022లో ALTRD ప్రారంభానికి దారితీసింది. 'ఒక పనిని పూర్తి చేయడానికి వ్యాపారాలు ఐదు లేదా ఆరు సాధారణ సాధనాలను ఉపయోగించడం నేను చూశాను. వర్క్‌ఫ్లోలను సజావుగా క్రమబద్ధీకరించేందుకు AI ద్వారా పరిష్కారాలను రూపొందించాలని మేము నిర్ణయించుకున్నాము' ఆమె చెప్పారు. రిటైల్ సిఫార్సు బాట్‌ల నుండి టెక్-ఆధారిత మార్కెటింగ్ ప్రచారాల వరకు వ్యాపారాల కోసం బెస్పోక్ AI సాధనాలను రూపొందించడంలో ఆమె కంపెనీ ప్రత్యేకత కలిగి ఉంది. సాధారణ సాధనాల మాదిరిగా కాకుండా ఈ AI పరిష్కారాలు ప్రతి క్లయింట్ నిర్దిష్ట డేటా, అవసరాలకు అనుగుణంగా ఉంటాయని గాయత్రి పంచుకున్నారు. ఉదాహరణకు కంపెనీ ఇటీవల ఇ-కామర్స్ వెబ్‌సైట్‌లలోని వినియోగదారులను వ్యక్తీకరించిన శోధనలపై ఇన్‌పుట్‌లను అందించడానికి అనుమతించే ఓ విధానాన్ని అభివృద్ధి చేశారు. లాప్‌టాప్ పెట్టుకునేందుకు అనువుగా ఉండే ఓ బ్యాగ్, ప్రయాణంలో ఉపయోగించుకునేందుకు అవసరమైన వాటర్ బాటిల్ హోల్డర్ వంటివి రూపొందించారు. ఫ్లిప్‌కార్ట్, అమెజాన్ వంటి బ్రాండ్‌ల నుండి వినియోగదారులు వీటిని పొందొచ్చు. 'ఉమెన్స్ డే క్యాంపెయిన్‌లలో మా ఈ ప్రయత్నం 12 మిలియన్‌ల మందికి చేరుకుంది. ఇది AI, సృజనాత్మకతను కలపడం ద్వారా దాని ప్రభావాన్ని చూపించగలుగుతుంది' అని గాయత్రి చెప్పారు.

మహిళలకు సవాళ్లు, అవకాశాలు

పురుషుల ఆధిపత్యం ఉన్న రంగంలోకి ప్రవేశించినప్పుడే ఇందులో తాను విజయం సాధించగలనా లేదా అనే ఎన్నో సందేహాలు గాయత్రికి వచ్చాయి. అయినప్పటికీ ఆమె స్పష్టంగా ఉన్నారు. తన విశ్వాసం, నైపుణ్యంతో లింగ బేధాలను విచ్ఛిన్నం చేసేందుకు పోరాటం చేస్తున్నారు. 'ఇంజనీరింగ్, AI విధానంలో దరఖాస్తుదారులు దాదాపుగా పురుషులే ఉంటారు. అయితే మహిళలు ఎక్కువగా క్లయింట్-ఫేసింగ్ పాత్రల కోసం దరఖాస్తు చేసుకుంటారు' అని ఆమె అంటున్నారు. ఈ అడ్డంకులు ఉన్నప్పటికీ టెక్‌లో మహిళలకు మద్దతు ఇవ్వడానికి తాను కట్టుబడి ఉన్నానని చెప్పారు. మహిళా వ్యాపారవేత్తలకు మార్గదర్శకత్వం వహించడానికి, వారి వర్క్‌ఫ్లోలలో AIని ఏకీకృతం చేయడానికి WOW (మహిళా అవకాశాల నెట్‌వర్క్), GenX వంటి మహిళా కేంద్రీకృత సంఘాలతో కలిసి ఆమె పని చేస్తున్నారు. 'టెక్‌లో మహిళా పారిశ్రామికవేత్తలను చేరుకోండి. మాలో చాలా మంది మీకు మార్గనిర్దేశం చేయడానికి, మద్దతు ఇవ్వడానికి సిద్ధంగా ఉన్నారు. AI వంటి ఫీల్డ్‌లో అప్‌డేట్‌గా ఉండటం చాలా అవసరం. కనుక దాన్ని అధ్యయనం చేయడం ఎప్పుడూ ఆపవద్దు' అని ఆమె తన మాటలు ముగించారు. ■

బృంద సభ్యులే కీలకం

కేవలం ఒక్క ఏడాదిలోనే ALTRD 35కి పైగా బ్రాండ్‌లతో పని చేస్తూ గణనీయంగా అభివృద్ధి చెందింది. 'ఒకసారి నిర్మించడం, స్వల్ప అనుకూలీకరణలతో అనేకసార్లు విక్రయించడం, అధిక లాభదాయకతను కొనసాగిస్తూ వేగవంతమైన వృద్ధిని సాధించడం మా విధానం. పెద్ద పరిశ్రమలో పనిచేస్తున్నప్పటికీ మా లాభ మార్జిన్లు 70-80%కి చేరుకున్నాయి. దీనికి కారణం మా చిన్న, సమర్థవంతమైన 10 మంది ప్రధాన సభ్యుల బృందం. మా స్కేలింగ్ వ్యూహాత్మకమైనది. మా పనిలో సున్నితమైన క్లయింట్ డేటా ఉంటుంది. కాబట్టి మేము మా బృందం విషయంలో చాలా జాగ్రత్తగా ఉంటాము. ఆలోచనాత్మకంగా నియమించుకోవడం, నమ్మకాన్ని కాపాడుకోవడం చాలా ముఖ్యం' అని గాయత్రి జత చేస్తున్నారు.



ముందున్నది మొసళ్ల పండగే !

(మొదటిపేజీ తరువాయి)

అవసరమైన రుణాలు ప్రధానంగా యూరప్, అమెరికా మార్కెట్ల నుండే వస్తాయి.

గుజరాత్ ప్రాజెక్ట్ కథ అంతేనా?

అయితే తాజా పరిణామాల నేపథ్యంలో అదానీ గ్రూప్ రుణ అవసరాలపై పశ్చిమ దేశాల మార్కెట్లు ఎలా స్పందిస్తాయో చూడాల్సి ఉంది. అమెరికా కోర్టులో కేసు తేలే వరకూ పశ్చిమ దేశాల మార్కెట్ల నుండి ఆర్థిక వనరులను సమీకరించడం అదానీలకు దాదాపు అసంభవమేనని పలువురు నిపుణులు అభిప్రాయపడ్డారు. ఒకవేళ కేసు పరిష్కారమైనప్పటికీ పోయిన పరువు ప్రతిష్టలను తిరిగి పొందడం చాలా కష్టం. 2030 నాటికి 500 గిగావాట్ల పునరుద్పాదక ఇంధనాన్ని ఉత్పత్తి చేయాలని భారత ప్రభుత్వం లక్ష్యంగా నిర్దేశించుకుంది. మరోవైపు సౌర విద్యుత్‌పై ప్రధాని మోడీ అమితమైన ఆసక్తి కనబరుస్తున్నారు. వీటికి అదానీ గ్రూపే కేంద్ర బిందువు. గుజరాత్‌లోని ఖావ్డాలో 30 వేల మెగావాట్ల సౌర-పవన విద్యుత్ ప్రాజెక్టును నెలకొల్పాలని అదానీ గ్రూప్ భావిస్తోంది. దీనిని ఓ ఎడాది ప్రాంతంలో ఏర్పాటు చేస్తారు. ఈ ప్రాజెక్ట్ ఢిల్లీ అంత పెద్దది. దీనికి 65 బిలియన్ డాలర్లు ఖర్చవుతాయని ఓ అంచనా. ఈ ప్రాజెక్టు త్వరితగతిన కార్యరూపం దాల్చాలని మోడీ కోరుకుంటున్నారు. పశ్చిమ దేశాల ఆర్థిక మార్కెట్లు మొండిచేయి చూపితే ఈ ప్రాజెక్టుకు నిధులు ఎలా సమకూరుతాయి?

అన్నీ ఎదురు దెబ్బలే

హిండెన్‌బర్గ్ ఉదంతం ప్రాచుర్యంలోకి వచ్చిన తర్వాత అమెరికాలోని కొందరు బడా పెట్టుబడిదారులు అదానీ కంపెనీల్లో వాటాలు కొనుగోలు చేశారు. భారతీయ అమెరికన్ రాజీవ్ జైన్ నడుపుతున్న జీక్యూజీ అనే గ్లోబల్ ఫండ్ సంస్థకు మంచి పేరుంది. ఈ సంస్థ హిండెన్‌బర్గ్ నివేదిక తర్వాత రెండు బిలియన్ డాలర్ల విలువ కలిగిన అదానీల వాటాలు కొనుగోలు చేసింది. ఈ సంవత్సరం మే నాటికి జీక్యూజీల పోర్ట్‌ఫోలియోలో అదానీ వాటాల విలువ 150 శాతం పెరిగింది. గత సంవత్సరం అదానీ గ్రూప్‌లో అతి పెద్ద విదేశీ పెట్టుబడిదారుగా జీక్యూజీ నిలిచింది. అమెరికా కోర్టులో ఛార్జిషీటు దాఖలైన తర్వాత...అదానీ గ్రూప్‌లో తన పెట్టుబడులను తిరిగి మదింపు చేస్తానని జీక్యూజీ తెలిపింది. ఇది అదానీలకు ఏమంత మంచి వార్త కాదు. కెన్యా ఇప్పటికే అదానీల ప్రతిపాదిత మౌలిక సదుపాయాల ప్రాజెక్టులను రద్దు చేసుకుంది. ట్రంప్ విజయం తర్వాత అమెరికా ఇంధన రంగంలో 10 బిలియన్ డాలర్లు పెట్టుబడి పెడతానని అదానీలు ప్రకటించారు. అయితే ఈ ప్రణాళిక కూడా ప్రస్తుతానికి అటకెక్కినట్లే. ఆసక్తికరమైన విషయమేమంటే చైనాను వ్యతిరేకించే శ్రీలంక, మయన్మార్, మధ్యప్రాచ్యం లేదా ఆఫ్రికా దేశాల్లోని అంతర్జాతీయ మౌలిక సదుపాయాల ప్రాజెక్టుల్లోనే అదానీ గ్రూప్ భాగస్వామిగా ఉంటోంది.

అదానీతో ఒప్పందాల సంగతేంటి?

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

స్కిల్ యూనివర్సిటీకి అదానీ ఇచ్చిన రూ.100 కోట్లను తిరిగివ్వాలని నిర్ణయం తీసుకున్న రేవంత్ రెడ్డి దావోస్‌లో చేసుకున్న ఒప్పందాలపై సమాధానం చెప్పాలని మాజీ మంత్రి హరీశ్‌రావు ఎక్స్‌లో డిమాండ్ చేశారు. అదానీ అవినీతిపై జాయింట్ పార్లమెంటరీ కమిటీ వేయాలని రాహుల్ గాంధీ డిమాండ్ చేసిన సమయంలో దావోస్‌లో చేసుకున్న రూ.12,400 కోట్ల ఒప్పందాల సంగతేంటని ప్రశ్నించారు. అదానీకి రాష్ట్రంలోని డిస్కంలను అప్పగించడం ద్వారా వాటిని ప్రయివేటీకరించేందుకు చేస్తున్న కుట్రలపై సమాధానం చెప్పాలని నిలదీశారు. "గత సర్కార్ హయాంలో 20 వేల మెగావాట్ల థర్మల్ ప్లాంట్ పెడుతామనే ప్రతిపాదనతో వస్తే, మర్యాదపూర్వకంగా కలిసి చాయ్ తాగించి పంపించేశాం. కానీ కాంగ్రెస్ ద్వంద్వ ప్రమాణాలు పాటించింది. రాహుల్ గాంధీ అవినీతి పరుడు అన్న వ్యక్తికే గల్లీ కాంగ్రెస్ రెడ్ కార్పెట్ పర్చింది. ఢిల్లీలో రాహుల్‌కు వ్యతిరేకంగా పోరాటం చేస్తున్న అదానీతో రేవంత్ రెడ్డి దోస్తీ చేసి ఒప్పందాలు చేసుకున్నారు. ఇప్పుడు అదానీ అవినీతి బయటికిరాగానే మాట మార్చారు. రాష్ట్ర ప్రభుత్వం అదానీతో చేసుకున్న ఒప్పందాలన్నింటినీ రద్దు చేయాలి" అని హరీశ్ డిమాండ్ చేశారు.

అదానీతో విద్యుత్ ఒప్పందంపై సమీక్ష

ఢాకా : ప్రవాస జీవితం గడుపుతున్న మాజీ ప్రధాని షేక్ హసీనా హయాంలో కుదుర్చుకున్న విద్యుత్ ఒప్పందాలను సమీక్షించాలని ప్రధాన సలహాదారు మహమ్మద్ యూనస్ నేతృత్వంలో ఏర్పడిన బంగ్లాదేశ్ తాత్కాలిక ప్రభుత్వం నిర్ణయించింది. అదానీతో కుదుర్చుకున్న ఒప్పందం కూడా వీటిలో ఉంది. ఒప్పందాలను సమీక్షించేందుకు ప్రభుత్వం ఓ కమిటీని ఏర్పాటు చేసింది. అదానీ గ్రూప్ సహా వివిధ వ్యాపార సంస్థలతో మాజీ ప్రధాని షేక్ హసీనా కుదుర్చుకున్న విద్యుత్ కొనుగోలు ఒప్పందాలను సమీక్షించాలని విద్యుత్ మంత్రిత్వ శాఖ ఏర్పాటు చేసిన రివ్యూ కమిటీ సూచించింది. దీనికి అనుగుణంగా ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది.





(ఫైల్)


2010వ సంవత్సరం నాటి విద్యుత్, ఇంధన సరఫరాల చట్టం కింద సంతకాలు జరిగిన ఒప్పందాలను ప్రభుత్వం ఏర్పాటు చేసిన కమిటీ సమీక్షిస్తుంది. '2009-2024 మధ్య షేక్ హసీనా నిరంకుశ పాలనలో సంతకాలు జరిగిన ప్రధాన విద్యుదుత్పత్తి ఒప్పందాలను సమీక్షించేందుకు పేరొందిన న్యాయ, దర్యాప్తు సంస్థను నియమించాలని విద్యుత్, ఇంధన, ఖనిజ వనరుల మంత్రిత్వ శాఖకు చెందిన రివ్యూ కమిటీ సిఫార్సు చేసింది' అని ప్రధాన సలహాదారు మహమ్మద్ యూనస్ కార్యాలయం ఓ అధికారిక ప్రకటనలో తెలిపింది. విద్యుత్ మంత్రిత్వ శాఖ కమిటీ ప్రస్తుతం ఏడు ప్రధాన ఇంధన, విద్యుత్ ప్రాజెక్టులపై సమీక్ష జరుపుతోంది. వీటిలో అదానీకి చెందిన బీఐఎఫ్‌పీసీఎల్ 1234.4 మెగావాట్ల కోల్-ఫైర్డ్ ప్లాంటు కూడా ఉంది. గౌతమ్ అదానీకి చెందిన అదానీ పవర్ లిమిటెడ్ అనుబంధ సంస్థ దీనిని నిర్వహిస్తోంది. విద్యుత్ ఒప్పందాలు చేసుకున్న ఇతర సంస్థల్లో ఒకటి చైనాకు చెందినది కాగా మిగిలిన ఆరు హసీనా ప్రభుత్వానికి సన్నిహితంగా ఉండే బంగ్లాదేశ్ వ్యాపార సంస్థలకు చెందినవి.

అంతర్జాతీయ మధ్యవర్తిత్వ చట్టాలు, నిబంధనలకు అనుగుణంగా ఒప్పందాలను రద్దు చేయాలా లేక పున్లపరిశీలించాలా అనే విషయంపై రివ్యూ కమిటీ ఆధారాలు సేకరిస్తోంది. కాగా అదానీ గ్రూప్ జార్ఖండ్‌లోని గొడ్డాలో థర్మల్ ప్లాంటును ఏర్పాటు చేసింది. ప్రత్యేకించి బంగ్లాదేశ్‌కు విద్యుత్‌ను సరఫరా చేసేందుకే దీనిని ఉద్దేశించారు. అయితే ఆ విద్యుత్‌ను దేశీయంగా కూడా మార్కెట్ చేసుకోవచ్చునని కేంద్ర ప్రభుత్వం ఇటీవలే నిబంధనలు సడలించింది.

పార్లమెంట్‌ను కుదిపేసిన అదానీ లంచావతారం

(మొదటిపేజీ తరువాయి)

సమావేశాలను ఛైర్మెన్ ధన్కర్ బుధవారానికి వాయిదా వేశారు. సభకు పదే పదే అంతరాయం కలగడంపై ప్రధాని మోడీ స్పందిస్తూ కొత్త ఎంపీలు అంతరాయాలతో ఎక్కువగా ప్రభావితమవుతారని అన్నారు. ప్రజలు తిరస్కరించిన వారు రాజకీయాల కోసం సభా కార్యక్రమాలకు అంతరాయం కలిగిస్తున్నారని విమర్శించారు. "ప్రతిపక్షంలో ఉన్న కొందరు పార్లమెంటులో చర్చలు జరపాలని, మాట్లాడాలని కోరుకుంటారు. కానీ ప్రజలు పదే పదే తిరస్కరించిన కొంతమంది వ్యక్తులు ప్రతిపక్ష సభ్యుల మనోభావాలను కూడా గౌరవించరు" అని ఆయన అన్నారు. రాజ్యాంగం ఏర్పడి మంగళవారం నాటితో 75 ఏండ్లు పూర్తవుతుందని తెలిపారు. ఇటీవలి అసెంబ్లీ ఎన్నికల ఫలితాలు, 2024 లోక్‌సభ ఎన్నికల ఫలితాలకు మరింత బలం చేకూర్చాయని అన్నారు.



అవినీతి ఆరోపణలపై అదానీని అరెస్టు చేయాలని డిమాండ్ చేస్తూ యూత్ కాంగ్రెస్ చేపట్టిన 'నౌక్రీ బచావో, అదానీ నహీ' నిరసన

లోక్‌సభ స్పీకర్‌తో ప్రతిపక్ష ఎంపీల భేటీ

వక్ఫ్(సవరణ) బిల్లు-2024పై పార్లమెంటు జాయింట్ కమిటీ (జేపీసీ) సభ్యులుగా ఉన్న ప్రతిపక్ష ఎంపీలు సోమవారం పార్లమెంట్ కాంప్లెక్స్‌లో లోక్‌సభ స్పీకర్ ఓం బిర్లాను కలిశారు. తమ అభిప్రాయాలు విన్న తరువాత జేపీసీ రిపోర్టు ప్రవేశపెట్టేందుకు, అందుకోసం జేపీసీ కమిటీ పొడిగింపునకు స్పీకర్ హామీ ఇచ్చారని ఆప్ ఎంపీ సంజయ్ సింగ్ తెలిపారు. "అందరి అభిప్రాయాలు విన్న తరువాత మాత్రమే జేపీసీ నివేదికను తయారు చేయవచ్చు" అని అన్నారు. ఆదివారం ఉత్తర ప్రదేశ్‌లోని సంభాల్‌లో జరిగిన హింసాకాండపై చర్చించాలని కోరుతూ సమాజ్‌వాదీ పార్టీకి చెందిన ఎంపీలంతా సోమవారం లోక్‌సభ స్పీకర్ ఓం బిర్లాను కలిశారు. ప్రతినిధి బృందానికి అఖిలేశ్ యాదవ్ నాయకత్వం వహించారు. ఈ అంశాన్ని పార్లమెంట్ చర్చించేందుకు చర్యలు తీసుకోవాలని కోరారు.

సీఎన్‌జీ ధరల బాదుడు

న్యూఢిల్లీ : కేంద్రంలోని మోడీ సర్కార్ ఎప్పటి తరహాలోనే ఎన్నికలు ముగిసిన తర్వాత ప్రజలకు రిటర్న్ గిఫ్ట్ ఇచ్చింది. పర్యావరణ అనుకూల ఇంధనం సీఎన్‌జీపై కేంద్రం భారీగా ధరలు పెంచుతూ సోమవారం నిర్ణయం తీసుకుంది. సాధారణంగా పెట్రోల్, డీజిల్ ధరలతోనే ప్రజలకు షాక్ ఇచ్చే బీజేపీ సర్కార్ ఈ దఫా సీఎన్‌జీ ధరలను పెంచడం విశేషం. మహారాష్ట్ర, జార్ఖండ్ ఎన్నికలు ముగిసినయో లేదో సీఎన్‌జీపై ఉన్నట్టుండి కిలోకు రూ.2 పెంచింది. ఈ ప్రకటన వెలుపడగానే ముంబయితో పాటు నోయిడా, ఘజియాబాద్, గురుగ్రామ్ వంటి ప్రాంతాల్లో సీఎన్‌జీ ధరలు పెరిగాయి. మహారాష్ట్ర, జార్ఖండ్‌లో ఎన్నికల నేపథ్యంలో ధరలు పెంచకుండా ఇంతకాల వేచి చూసింది. కాగా.. త్వరలో ఢిల్లీలోనూ ఎన్నికలు జరగనున్నాయి. దీంతో ఆ రాష్ట్రంలో ధరల పెంపును మినహాయించింది. పెంచిన ధరలతో ముంబయిలో కిలో సీఎన్‌జీ ధర రూ.77కు చేరింది. నోయిడా, ఘజియాబాద్‌లలో వరుసగా రూ.81.70, రూ.82.12గా ఉండనుంది.

కాగా.. ఢిల్లీలో కిలో సీఎన్‌జీ ధర యథాతథంగా రూ.75.09గా కొనసాగనుంది.ముంబయిలోని సిటీ గ్యాస్ రిటైలర్ మహానగర్ గ్యాస్ లిమిటెడ్ సీఎన్‌జీ ధరలను కిలోపై రూ. 2 చొప్పున పెంచినట్టు ప్రకటించింది. గత రెండు నెలలుగా ధరలను పెంచని అదానీ టోటల్ గ్యాస్ కూడా సీఎన్‌డీ రేటును పెంచేసింది. ఇతర గ్యాస్ సరఫరా సంస్థలు కూడా ధరల పెంపును ప్రకటించనున్నాయి. ప్రస్తుతం హైదరాబాద్‌లో కిలో ధర రూ. 96గా ఉంది. దేశం మొత్తం మీద హైదరాబాద్‌లోనే సీఎన్‌జీ రేటు చాలా ఎక్కువగా ఉందని స్పష్టమవుతోంది. ఢిల్లీ ఎన్నికల తర్వాత మరోమారు ధరల వడ్డింపు ఉంటుందని నిపుణులు అంచనా వేస్తున్నారు. ప్రస్తుతం సీఎన్‌జీపై 14 శాతం ఎక్సైస్ సుంకం అమల్లో ఉంది. దీన్ని తగ్గించినట్లయితే, రిటైలర్లు పెరిగిన ధరను వినియోగదారులకు బదిలీ చేయాల్సిన అవసరం లేదని సంబంధిత వర్గాలు తెలిపాయి. ముంబయి, ఢిల్లీతో పాటు పలు నగరాల్లో సీఎన్‌జీపై ఆధారపడి అధికంగా వాహనాలు నడుస్తున్నాయి. ఇప్పటికిప్పుడు ఢిల్లీలోనూ ధరలు పెంచితే ఓటర్లపై ప్రభావం పడొచ్చుని.. బీజేపీపై వ్యతిరేకత పెరిగితే.. త్వరలో జరగనున్న అసెంబ్లీ ఎన్నికల్లో నష్టం జరగొచ్చనే ఉద్దేశంతో అక్కడ సీఎన్‌జీ ధరల పెంపును తాత్కాలికంగా వాయిదా వేసి ఉండొచ్చని నిపుణులు అభిప్రాయపడుతున్నారు. ఎన్నికల తర్వాత అక్కడ కూడా సీఎన్‌జీపై ధరల వడ్డింపు ఉండొచ్చని అంటున్నారు.

చపాతీ రోల్ గొంతులో ఇరుక్కుని విద్యార్థి మృతి

(మొదటిపేజీ తరువాయి)

వెళ్లిన వీరేన్ జైన్ మధ్యాహ్నం సమయంలో తోటి విద్యార్థులతో కలిసి లంచ్ చేస్తున్నాడు. లంచ్ బాక్సులో తీసుకెళ్లిన చపాతీలు మూడింటిని ఒకేసారి రోల్ చేసి తింటుండగా అవి గొంతులో ఇరుక్కుపోయి ఊపిరాడక వీరేన్ విలవిల్లాడాడు. ఇది గమనించిన తోటి విద్యార్థులు స్కూల్ టీచర్లకు చెప్పారు. వారు వెంటనే బాలుడిని మారెడుపల్లిలోని గీతా నర్సింగ్ హోమ్‌కు తరలించి, తండ్రికి సమాచారం అందించారు. బాలుడి పరిస్థితి విషమించ డంతో మెరుగైన వైద్యం కోసం అపోలో ఆస్పత్రికి తరలించగా, అక్కడ పరీక్షించిన వైద్యులు అప్పటికే మృతిచెందినట్టు నిర్ధారించారు. పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు. మృతదేహాన్ని గాంధీ ఆస్పత్రికి తరలించారు.



వికలాంగులకు రూ.6 వేలు పింఛన్ ఇవ్వాలి

(మొదటిపేజీ తరువాయి)

కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే వికలాంగులకు పింఛన్ రూ.6 వేలు చేస్తామని, వృద్ధులు, వితంతువుల ఫింఛన్ రూ.4000లకు పెంచుతామని హామీ నిచ్చారన్నారు. అధికారంలోకి వచ్చి 11నెలలు దాటినా ఎందుకు అమలు చేయడం లేదని ప్రశ్నించారు. పింఛన్ పెంపు కోసం 44 లక్షల మంది ఆసరా లబ్దిదారులు, కొత్త పెన్షన్స్ మంజూరు కోసం 24.85 లక్షల మంది ఎదురు చూస్తున్నారని తెలిపారు. వికలాంగుల సంక్షేమ శాఖను ప్రత్యేక శాఖగా కొనసాగిస్తూ గత ప్రభుత్వం జీవో 34 ఇచ్చిందని, దాన్ని ఎందుకు అమలు చేయడం లేదన్నారు. రాష్ట్రంలో ఖాళీగా ఉన్న వికలాంగుల బ్యాక్‌లాగ్ పోస్టులను గుర్తించి, వాటి భర్తీ కోసం ప్రత్యేక నోటిఫికేషన్ విడుదల చేయాలన్నారు. వికలాంగులకు ఉచిత బస్ ప్రయాణం సౌకర్యం ఎందుకు కల్పించడం లేదని ప్రశ్నించారు. జిల్లా కేంద్రాల్లో నిరుద్యోగ వికలాంగులకు స్వయం ఉపాధి కోసం ప్రత్యేక శిక్షణా కేంద్రాలు ఏర్పాటు చేయాలన్నారు. ఐకేపీ ఆధ్వర్యంలో నడుస్తున్న నైబర్ హుడ్ సెంటర్లు బలోపేతం చేసి అందులో పనిచేస్తున్న సిబ్బందిని ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని డిమాండ్ చేశారు. నామినేటెడ్ పదవుల్లో రిజర్వేషన్ అమలు చేయడానికి అసెంబ్లీలో చట్టం చేయాలని డిమాండ్ చేశారు. వికలాంగుల సంక్షేమానికి బడ్జెట్‌లో 5శాతం నిధులు కేటాయించాలని, సదరం సర్టిఫికెట్స్ రిజెక్ట్ అయిన వారికి సర్టిఫికెట్స్ పునరుద్దరించాలని డిమాండ్ చేశారు. 2016 వికలాంగుల హక్కుల పరిరక్షణ చట్టంతో పాటు నేషనల్ ట్రస్ట్, నేషనల్ పాలసీ, 2017 మెంటల్ హెల్త్ కేర్ చట్టాలను పటిష్టంగా అమలు చేయాలన్నారు. ఉపాధి హామీ పథకంలో జాబ్ కార్డ్స్ ఇచ్చి 150 రోజులు పని కల్పించాలని కోరారు. జిల్లా స్థాయిలో మూడు నెలలకు ఒక్కసారి జరగాల్సిన కో-ఆర్డినేషన్ కమిటీ సమావేశాలు ఎందుకు ఏర్పాటు చేయడం లేదని ప్రశ్నించారు. సమస్యలు పరిష్కారం చేయకుంటే ఉద్యమం ఉధృతం చేస్తామని హెచ్చరించారు. అనంతరం కలెక్టర్ క్రాంతి వల్లూరు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ స్పందించి జిల్లాలోని వికలాంగులు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కారం చేస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు యం.బస్వారాజు, జిల్లా కార్యదర్శి కొనింటి నర్సిములు, జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ టి. మల్లేశం, కోశాధికారి బుక్క ఇస్మాయిల్, ఉపాధ్యక్షులు, లలిత, రాంచందర్, సహాయ కార్యదర్శులు అశ్వక్, రాజ్ కుమార్, శోభమ్మా జిల్లా కమిటీ సభ్యులు, వివిధ మండలాల వికలాంగులు పాల్గొన్నారు.

మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా కమిటీ ఆధ్వర్యంలో కలెక్టరేట్ ఎదుట ధర్నా నిర్వహించి జిల్లా కలెక్టర్ గౌతమ్, డీఆర్‌వో హరిప్రియకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా అధ్యక్షులు కె.వెంకట్ మాట్లాడుతూ.. వికలాంగుల సంక్షేమ శాఖను బలోపేతం చేయాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వ ఉద్యోగ నియామకాల్లో శారీరక వికలాంగుల రోస్టర్ 10లోపు తగ్గించాలని డిమాండ్ చేశారు. ప్రయివేట్ పరిశ్రమల్లో నిరుద్యోగ వికలాంగులకు ఉపాధి అవకాశలు కల్పించాలని డిమాండ్ చేశారు. తీవ్ర వైకల్యం కలిగిన వికలాంగులకు రూ.25వేల ప్రత్యేక అలావెన్స్ ఇవ్వాలని డిమాండ్ చేశారు. అలాగే, సిద్దిపేట, మెదక్, వికారాబాద్, ఆదిలాబాద్, నల్లగొండ, వరంగల్, వనపర్తి, నారాయణపేట్, నిజామాబాద్, యాదాద్రి తదితర జిల్లాల్లో కలెక్టరేట్ల ఎదుట ధర్నాలు నిర్వహించారు.



బోణీ అదిరింది

పెర్త్ టెస్టులో 295 పరుగుల తేడాతో భారత్ ఘన విజయం

- ఛేదనలో ఆస్ట్రేలియా 238 ఆలౌట్
- మెరిసిన బుమ్రా, సిరాజ్, వాషింగ్టన్

టెస్టు సిరీస్‌లో 1-0తో భారత్ ఆధిక్యం

స్వదేశంలో న్యూజిలాండ్ చేతిలో అనూహ్య వైట్‌వాష్. ఇక కంగారూ గడ్డపై ఎవరికీ పెద్దగా అంచనాలు లేవు. అందుకు తగినట్టుగానే తొలి ఇన్నింగ్స్‌లో బ్యాటింగ్ లైనప్ కుప్పకూలింది. నాయకుడిగా ముందుండి నడిపించిన పేస్ దళపతి జశ్‌ప్రీత్ బుమ్రా కథ మలుపు తిప్పాడు. బంతితో పెర్త్‌లో టీమ్ ఇండియా రాత మార్చాడు. బుమ్రా బాటలో నడిచిన యశస్వి, కోహ్లి, రాహుల్ మెరుపు ఇన్నింగ్స్‌లతో భారత్‌ను తిరుగులేని స్థానంలో నిలబెట్టారు. 534 పరుగుల రికార్డు ఛేదనలో ఆస్ట్రేలియా 238 పరుగులకు కుప్పకూలింది. 295 పరుగుల భారీ తేడాతో తొలి టెస్టులో భారత్ ఘన విజయం సాధించింది. ఐదు టెస్టుల బోర్డర్ గవాస్కర్ ట్రోఫీలో భారత్ 1-0తో ముందంజ వేసింది. భారత్, ఆస్ట్రేలియా డే నైట్ పింక్ బాల్ టెస్టు అడిలైడ్ వేదికగా డిసెంబర్ 6 నుంచి ఆరంభం కానుంది.

నవతెలంగాణ-పెర్త్

పెర్త్ ది ఆప్టస్ స్టేడియంలో టీమ్ ఇండియా చరిత్ర సృష్టించింది. ఈ స్టేడియంలో ఆసీస్‌పై విజయం సాధించిన ఏకైక జట్టుగా రికార్డు నెలకొల్పింది. బ్యాట్‌తో, బంతితో ఆస్ట్రేలియాపై ఎదురులేని ఆధిపత్యం చెలాయించిన టీమ్ ఇండియా 295 పరుగుల తేడాతో ఘన విజయం నమోదు చేసింది. 534 పరుగుల భారీ లక్ష్య ఛేదనలో ఆస్ట్రేలియా ఏ దశలోనూ గెలుపు దిశగా సాగలేదు. 58.4 ఓవర్లలో 238 పరుగులకే ఆతిథ్య జట్టు కుప్పకూలింది. ట్రావిశ్ హెడ్ (89, 101 బంతుల్లో 8 ఫోర్లు), మిచెల్ మార్ష్ (47, 67 బంతుల్లో 3 ఫోర్లు, 2 సిక్సులు), అలెక్స్ కేరీ (36, 58 బంతుల్లో 2 ఫోర్లు) ఆసీస్ ఓటమి అంతరాన్ని కుదించారు. భారత పేసర్లు జశ్‌ప్రీత్ బుమ్రా (3/42), మహ్మద్ సిరాజ్ (3/51).. స్పిన్నర్ వాషింగ్టన్ సుందర్ (2/48) రాణించారు. భారత్ తొలి ఇన్నింగ్స్‌లో 150, రెండో ఇన్నింగ్స్‌లో 438/6 పరుగులు చేయగా.. ఆసీస్ తొలి ఇన్నింగ్స్‌లో 104 పరుగులే చేసింది. ఎనిమిది వికెట్లతో మ్యాచ్ ఫలితాన్ని శాసించిన జశ్‌ప్రీత్ బుమ్రా 'ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్' అవార్డు అందుకున్నాడు.


టాప్ లేపారు

ఆసీస్ టాప్ ఆర్డర్‌ను భారత పేసర్లు అలవోకగా లేపేశారు. మూడో రోజు ఆటలోనే ముగ్గురు బ్యాటర్లను అవుట్ చేసిన భారత్.. నాల్గో రోజు ఆటలో లాంఛనం కోసం ఎదురుచూసింది. మెక్‌స్వీనీ (0), పాట్ కమిన్స్ (2), మార్నస్ లబుషేన్ (3) బాటలోనే ఉస్మాన్ ఖవాజ (4) నడిచాడు. ఉదయం సెషన్ ఆరంభంలోనే ఖవాజాను సిరాజ్ అవుట్ చేశాడు. స్టీవ్ స్మిత్ (17) క్రీజులో నిలదొక్కుకునే ప్రయత్నం చేశాడు. ఎల్బీ ట్రాప్ నుంచి బయటపడేందుకు కొత్త వ్యూహంతో వచ్చాడు. కానీ సిరాజ్ ఓవర్లో వికెట్ల వెనకాల క్యాచౌట్‌గా వెనుదిరిగాడు. ట్రావిశ్ హెడ్ (89), మిచెల్ మార్ష్ (47) జోడీ ఈ మ్యాచ్‌లో ఆసీస్‌కు తొలి 50 ప్లస్ పరుగుల భాగస్వామ్యం అందించారు. హెడ్ అలవోకగా పరుగులు పిండుకోగా.. మార్ష్ అతడికి జత కలిశాడు. ఆరు ఫోర్లతో 68 బంతుల్లో అర్ధ సెంచరీ సాధించిన హెడ్ భారత బౌలర్లకు పరీక్షగా నిలిచాడు. లంచ్ సమయానికి ఆసీస్ 104/5తో నిలిచింది. హెడ్, మార్ష్ అజేయంగా ఉన్నారు.

లాంఛనం ముగించారు

లంచ్ విరామం అనంతరం హెడ్, మార్ష్‌ను స్వల్ప విరామంలో అవుట్ చేసిన భారత్ గెలుపు దిశగా వడివడిగా అడుగులు వేసింది. బుమ్రా ఓవర్లో హెడ్ నిష్క్రమించగా.. తెలుగు తేజం నితీశ్ కుమార్ రెడ్డి బంతికి మిచెల్ మార్ష్ వికెట్ కోల్పోయాడు. కానీ అలెక్స్ కేరీ (36), మిచెల్ మార్ష్ (12) జోడీ విసిగించారు. వాషింగ్టన్ సుందర్ ఒకే ఓవర్లో రెండు వికెట్లతో విజయాన్ని వేగవంతం చేశాడు. స్టార్క్, లయాన్ (0) వికెట్లతో సుందర్ ఆసీస్ కథ ముగించాడు. యువ పేసర్ హర్షిత్ రానా చివరి వికెట్ (అలెక్స్ కేరీ)తో భారత శిబిరంలో సంబురాలకు తెరతీశాడు. 58.4 ఓవర్లలోనే ఆస్ట్రేలియా రెండో ఇన్నింగ్స్ 238 పరుగులకు ముగిసింది. టెయిలెండర్లు, లోయర్ ఆర్డర్ బ్యాటర్లు రాణించకపోతే ఆసీస్ మరింత భారీ తేడాతో పరాజయం పాలయ్యేది!.

ఆసీస్ గడ్డపై భారత్‌కు టెస్టు విజయాలు కొత్త కాదు. గత రెండు పర్యటనల్లో ఏకంగా సిరీస్ విజయాలనే సాధించింది. కానీ పెర్త్ టెస్టు అందుకు భిన్నం. ఆప్టస్ స్టేడియంలో ఆసీస్‌ను ఓడించిన జట్టే లేదు. గతంలో గబ్బా కోటను బద్దలుకొట్టినట్టు.. ఇప్పుడు పెర్త్‌ను పాదాక్రాంతం చేసుకున్నారు. విదేశీ గడ్డపై భారత్‌కు ఇది మూడో అతిపెద్ద విజయం. నార్త్‌సౌండ్ 2019లో వెస్టిండీస్‌పై 318 పరుగులు, గాలె 2017లో శ్రీలంకపై 304 పరుగుల తర్వాత పెర్త్ 2024 ఆసీస్‌పై 295 పరుగుల గెలుపు అత్యుత్తమం.



'ఎంతో సంతోషంగా ఉంది. తొలి ఇన్నింగ్స్‌లో ఒత్తిడిలో పడ్డాం. అయినా, గొప్పగా పుంజుకుని నిలబడ్డాం. పెర్త్ టెస్టుకు మంచిగా సన్నద్ధమయ్యాం. యశస్వి ఉత్తమ ఇన్నింగ్స్ ఇక్కడ ఆడాడు. చక్కగా బంతులను వదిలేశాడు. కోహ్లి ఫామ్‌లో లేనట్టుగా నాకు కనిపించలేదు. అభిమానుల మద్దతను ఆస్వాదించాం'



\- జశ్‌ప్రీత్ బుమ్రా, భారత కెప్టెన్

అగ్రస్థానం కైవసం

ఐసీసీ ప్రపంచ టెస్టు చాంపియన్‌షిప్ పాయింట్ల పట్టికలో భారత్ తిరిగి అగ్రస్థానం దక్కించుకుంది. స్వదేశంలో న్యూజిలాండ్ చేతిలో 0-3తో టెస్టు సిరీస్ పరాజయంతో భారత్ అగ్రస్థానం చేజార్చుకుంది. పెర్త్‌లో ఆసీస్‌పై ఘన విజయంతో టీమ్ ఇండియా గెలుపు శాతం 61.11కు చేరింది. ఆస్ట్రేలియా 57.69 శాతంతో రెండో స్థానంలో కొనసాగుతుంది. టాప్-2లో నిలిచిన డబ్ల్యూటీసీ ఫైనల్‌కు అర్హత సాధిస్తాయి.

స్కోరు వివరాలు :

భారత్ తొలి ఇన్నింగ్స్ : 150/10
ఆస్ట్రేలియా తొలి ఇన్నింగ్స్ : 104/10
భారత్ రెండో ఇన్నింగ్స్ : 487/6 డిక్లేర్డ్
ఆస్ట్రేలియా రెండో ఇన్నింగ్స్ : నాథన్ మెక్‌స్వీనీ (ఎల్బీ) బుమ్రా 0, ఉస్మాన్ ఖవాజా (సి) పంత్ (బి) సిరాజ్ 4, పాట్ కమిన్స్ (సి) కోహ్లి (బి) సిరాజ్ 2, మార్నస్ లబుషేన్ (ఎల్బీ) బుమ్రా 3, స్టీవ్ స్మిత్ (సి) పంత్ (బి) బుమ్రా 17, ట్రావిశ్ హెడ్ (సి) పంత్ (బి) బుమ్రా 89, మిచెల్ మార్ష్ (బి) నితీశ్ 47, అలెక్స్ కేరీ (బి) రానా 36, మిచెల్ స్టార్క్ (సి) జురెల్ (బి) వాషింగ్టన్ 12, నాథన్ లయాన్ (బి) వాషింగ్టన్ 0, జోశ్ హాజిల్‌వుడ్ నాటౌట్ 0, ఎక్స్‌ట్రాలు : 24, **మొత్తం : (58.4 ఓవర్లలో ఆలౌట్) 238.**

వికెట్ల పతనం : 1-0, 2-9, 3-12, 4-17, 5-79, 6-161, 7-182, 8-227, 9-227, 10-238.

బౌలింగ్ : జశ్‌ప్రీత్ బుమ్రా 12-1-42-3, మహ్మద్ సిరాజ్ 14-1-51-3, హర్షిత్ రానా 13.4-1-69-1, వాషింగ్టన్ సుందర్ 15-0-48-2, నితీశ్ కుమార్ రెడ్డి 4-0-21-1.

ఆటలు నవతెలంగాణ
హైదరాబాద్ మంగళవారం 14
26 నవంబరు 2024

భువనేశ్వర్ @10.75 కోట్లు

- ఆర్‌సీబీ గూటికి స్వింగ్‌స్టర్
- దీపక్ చాహర్‌కు రూ.9.25 కోట్లు
- ఐపీఎల్ 2025 ఆటగాళ్ల వేలం

నవతెలంగాణ-జెడ్డా



ఇండియన్ ప్రీమియర్ లీగ్ (ఐపీఎల్) 2025 ఆటగాళ్ల వేలం సోమవారం ముగిసింది. రెండు రోజుల పాటు జెడ్డా వేదికగా జరిగిన వేలంలో వెటరన్ పేసర్ భువనేశ్వర్ కుమార్ ఐపీఎల్‌లో సొంతగూటికి చేరుకున్నాడు. 2014 నుంచి సన్‌రైజర్స్ హైదరాబాద్‌కు ఆడుతున్న భువనేశ్వర్ కుమార్.. 2008 ఐపీఎల్ సీజన్లో రాయల్ చాలెంజర్స్ బెంగళూర్ తరఫున బరిలో నిలిచాడు. పదేండ్ల పాటు సన్‌రైజర్స్ కీలక ఆటగాడి కొనసాగిన భువనేశ్వర్ కోసం ఆ ఫ్రాంచైజీ వేలంలో ఆసక్తి చూపలేదు. ముంబయి ఇండియన్స్, లక్నో సూపర్‌జెయింట్స్‌లు రూ.10.50 కోట్ల వరకు పోటీపడగా.. రాయల్ చాలెంజర్స్ బెంగళూర్ రూ.10.75 కోట్లతో భువనేశ్వర్ కుమార్‌ను సొంతం చేసుకుంది. యువ పేసర్ తుషార్ దేశ్‌పాండే రూ.6.50 కోట్లు దక్కించుకున్నాడు. సూపర్‌కింగ్స్‌తో పోటీపడి రాజస్థాన్ తుషార్‌ను తీసుకుంది. సఫారీ పేసర్ గెరాల్డ్ కోయేట్జి రూ.2.4 కోట్ల ధరకు గుజరాత్ టైటాన్స్ సొంతమయ్యాడు. ముకేశ్ కుమార్ వేలంలో రూ.8 కోట్లు దక్కించుకున్నాడు. చెన్నై, పంజాబ్ పోటీపడగా.. రూ.6.50 కోట్లతో ఢిల్లీ క్యాపిటల్స్ వేలంలో తీసుకుంది. కానీ ఢిల్లీ క్యాపిటల్స్ ఆర్‌టీఎం ప్రయోగించటంతో పంజాబ్ కింగ్స్ రూ.8 కోట్లకు ధరను పెంచింది. రూ. 8 కోట్లకు ముకేశ్‌ను క్యాపిటల్స్ తిరిగి తీసుకుంది. దీపక్ చాహర్ కోసం ముంబయి, పంజాబ్ పోటీపడ్డాయి. రూ.9.25 కోట్లకు పేస్ ఆల్‌రౌండర్‌ను ముంబయి కొనుగోలు చేసింది. ఆకాశ్ దీప్ రూ.8 కోట్ల ధరకు లక్నో సూపర్‌జెయింట్స్ గూటికి చేరాడు. 13 ఏండ్ల బిహార్ కుర్రాడు వేలంలో అందరి దృష్టిని ఆకర్షించాడు. వైభవ్ సూర్యవంశీ కోసం ఢిల్లీ, రాజస్థాన్ పోటీపడగా.. రూ.1.10 కోట్లకు రాజస్థాన్ రాయల్స్ తీసుకుంది.

28న ఫెన్సింగ్ సెలక్షన్ ట్రయల్స్

హైదరాబాద్ : తెలంగాణ ఫెన్సింగ్ సంఘం (టిఎఫ్ఏ) రాష్ట్ర స్థాయి జూనియర్, సీనియర్ జట్లకు సెలక్షన్ ట్రయల్స్ నిర్వహించనుంది. త్వరలో జరుగనున్న జాతీయ స్థాయి ఫెన్సింగ్ చాంపియన్‌షిప్ పోటీల్లో పాల్గొనే రాష్ట్ర జట్లను ఈ సెలక్షన్ ట్రయల్స్ ద్వారా ఎంపిక చేయనున్నారు. సొంత ఫెన్సింగ్ కిట్‌తో పాటు వయసు ధృవీకరణ పత్రాలతో హాజరు కావాలని తెలంగాణ ఫెన్సింగ్ సంఘం సెలక్షన్ కమిటీ సభ్యులు ఎల్. సందీప్ కుమార్ జాదవ్ సోమవారం ఓ ప్రకటనలో తెలిపారు. ఈ నెల 28న గచ్చిబౌలి స్టేడియం హాల్‌లో ఉదయం 8 గంటల నుంచి సెలక్షన్ ట్రయల్స్ జరుగుతాయి.

డింగ్ లిరెన్ జోరు

తొలి గేమ్‌లో గుకేశ్ ఓటమి
ప్రపంచ చెస్ చాంపియన్‌షిప్



సింగపూర్ : ప్రపంచ చెస్ చాంపియన్‌షిప్‌లో భారత గ్రాండ్‌మాస్టర్ డి. గుకేశ్‌కు తొలి ఆటలోనే నిరాశ ఎదురైంది. సోమవారం జరిగిన తొలి గేమ్‌లో డిఫెండింగ్ చాంపియన్ డింగ్ లిరెన్ విజయం సాధించింది. ప్రపంచ చాంపియన్‌షిప్‌లో 14 ఏండ్ల తర్వాత తొలి గేమ్‌లోనే ఫలితం రావటం గమనార్హం. ఓ దశలో సమయం మించిపోతుండగా.. వేగంగా పావులు కదిపిన లిరెన్ తన రాణితో ఫ్రెంచ్ డిఫెన్స్‌లో వేసిన ఎత్తులు గుకేశ్‌ను ఒత్తిడిలో పడేశాయి. చాకచక్యంగా గుకేశ్‌పై ఒత్తిడి పెంచిన లిరెన్ తొలి గేమ్‌లో విజయం సాధించాడు. నేడు గుకేశ్, లిరెన్ రెండో గేమ్‌లో పోటీపడనున్నారు.

అంచనాలకు మించి..



శ్రీలీల, అల్లుఅర్జున్

అల్లుఅర్జున్, డైరెక్టర్ సుకుమార్ దర్శకత్వంలో మైత్రి మూవీ మేకర్స్ బ్యానర్ పై తెరకెక్కిన చిత్రం 'పుష్ప 2..ది రూల్'. డిసెంబర్ 5వ తేదీన ప్రేక్షకుల ముందుకు రానుంది. చెన్నైలో సాయి రామ్ ఇంజనీరింగ్ కళాశాలలోని లియో ముత్తు ఇండోర్ స్టేడియం ఆవరణలో వైల్డ్ ఫైర్ ఈవెంట్‌తోపాటు అల్లుఅర్జున్‌తో శ్రీలీల చేసిన స్పెషల్ సాంగ్ 'కిస్సింగ్'ను లాంచ్ చేశారు.

అల్లు అర్జున్ మాట్లాడుతూ, 'చెన్నైతో నాకు ఎమోషనల్ ఎటాచ్‌మెంట్ ఉంది. 'పుష్ప అంటే ఫ్లవర్ అనుకుంటున్నారా, ఫైర్ అనుకుంటున్నారా, వైల్డ్ ఫైర్'. ఇలాంటి సినిమాని చేసిన మైత్రి మూవీస్ వారికి నా ప్రత్యేక ధన్యవాదాలు. ఏజిఎస్ ఎంటర్టైన్మెంట్స్ తమిళనాడులో ఈ సినిమాను డిస్ట్రిబ్యూట్ చేయడం ఎంతో సంతోషకరంగా ఉంది. నా జీవితంలో బాగా ఇంపాక్ట్ కలిగించిన ఒకే ఒక్క మనిషి పేరు చెప్పాలి అంటే అది కచ్చితంగా సుకుమార్ మాత్రమే. అభిమానుల అందరి అంచనాలను డిసెంబర్ 5వ తేదీన రీచ్ అవుతాం అనుకుంటున్నాను' అని తెలిపారు.

ఊహించని క్లైమాక్స్




నరేష్ అగస్త్య, మేఘా ఆకాష్

నరేష్ అగస్త్య, మేఘా ఆకాష్ ప్రధాన పాత్రల్లో నటించిన వెబ్‌సిరీస్ 'వికటకవి'. ప్రదీప్ మద్దాలి దర్శకత్వంలో ఎస్.ఆర్.టి.ఎంటర్‌టైన్‌మెంట్స్ బ్యానర్‌పై రామ్ తాళ్లూరి నిర్మించారు. ఈ వెబ్ సిరీస్‌ను ప్రముఖ ఓటీటీ సంస్థ జీ5 ఈనెల 28 నుంచి స్ట్రీమింగ్ చేయనుంది.

ఈ సందర్భంగా నిర్మాత రామ్ తాళ్లూరి మాట్లాడుతూ, 'ఈ కథను సాయి తేజ్ నాకు రెండేళ్ల ముందే చెప్పాడు. అప్పుడు ఫీచర్ ఫిల్మ్ అనుకున్నాం. కానీ జీ5 వల్ల ఇది వెబ్ సిరీస్‌లా మారింది. అద్భుతంగా ఈ వెబ్ సిరీస్‌ను జీ5 నిర్మించింది. కంటెంట్ చూసి నాకు చాలా గర్వంగా అనిపించింది. దర్శకుడు ప్రదీప్‌కు చాలా మంచి పేరు వస్తుంది. సాగర్, మహేంద్ర ఇలా.. అందరూ కష్టపడి చేశారు. నరేష్ చాలా మంచి వ్యక్తి. ఆయనకు మంచి విజయాలు దక్కాలి. మేఘా ఆకాష్ అద్భుతంగా నటించారు' అని అన్నారు.

'ఇంత క్వాలిటీతో తెలుగులో ఏ సిరీస్ రాలేదనిపించింది. ప్రదీప్ అద్భుతంగా తెరకెక్కించిన ఈ వెబ్ సిరీస్ మిమ్మల్ని కచ్చితంగా ఎంటర్‌టైన్ చేస్తుంది' అని నరేష్ అగస్త్య చెప్పారు. మేఘా ఆకాష్ మాట్లాడుతూ, 'సాయి తేజ అద్భుతంగా ఈ కథ రాశాను. నాకు ఇంత మంచి పాత్రను ఇచ్చిన ప్రదీప్‌కి థ్యాంక్స్. నరేష్‌తో పని చేయడం ఆనందంగా ఉంది' అని తెలిపారు. "సర్వం శక్తిమయం' తరువాత రామ్ తాళ్లూరిని కలిశాను. ఈ కథను ఆయన వినిపించారు. నాకు అద్భుతంగా నచ్చింది. ఇది చాలా పెద్ద స్పాన్ ఉన్న కంటెంట్. నరేష్ అద్భుతంగా నటించారు. లక్ష్మీ పాత్రను మేఘా ఆకాష్ చక్కగా పోషించారు' అని దర్శకుడు ప్రదీప్ మద్దాలి చెప్పారు. జీ5 బిజినెస్ హెడ్ అనురాధ గూడూరు మాట్లాడుతూ, 'సాయితేజ్ అద్భుతమైన కథ చెప్పాడు. క్లైమాక్స్‌ని ఊహించలేకపోయాం' అని అన్నారు. దర్శక, రచయిత బీవీఎస్ రవి, జీ5 కంటెంట్ హెడ్ సాయి తేజ్, మ్యూజిక్ డైరెక్టర్ అజయ్ అరసాడ, కెమెరామెన్ షోయబ్ తదితరులు ఈ సిరిస్ విజయం సాధించాలని ఆకాంక్షించారు.



'కన్నప్ప' రిలీజ్ ఎప్పుడంటే?

విష్ణు మంచు నటిస్తూ, నిర్మిస్తున్న పాన్ ఇండియా ప్రాజెక్ట్ 'కన్నప్ప'. అవా ఎంటర్టైన్మెంట్స్, 24 ఫ్రేమ్స్ ఫ్యాక్టరీ బ్యానర్లపై ఎంతో ప్రతిష్టాత్మకంగా ఈ సినిమాను తెరకెక్కిస్తున్నారు. భారీ బడ్జెట్‌తో డా.మోహన్ బాబు నిర్మిస్తున్న ఈ మూవీకి ముఖేష్ కుమార్ సింగ్ దర్శకత్వం వహిస్తున్నారు. ఇప్పటికే ఈ సినిమా నుంచి రిలీజైన పోస్టర్లు, గ్లింప్స్, టీజర్.. ఇలా అన్నీ ప్రేక్షకుల్లో అంచనాలు పెంచేశాయి. తాజాగా ఈ చిత్రానికి సంబంధించిన రిలీజ్ డేట్‌ను ప్రకటించారు. 'కన్నప్ప' టీమ్ ద్వాదశ జ్యోతిర్లింగాలను దర్శించుకుంటున్న సంగతి తెలిసిందే. ఈ సినిమా రిలీజ్ అయ్యేలోపు ఈ పన్నెండు జ్యోతిర్లింగాలను దర్శించుకుంటామని విష్ణు మంచు చెప్పారు. ఈ క్రమంలో ఉజ్జయినీ మహాకాళేశ్వర్ దేవాలయంలో ఈ సినిమా రిలీజ్ డేట్‌ను అనౌన్స్ చేశారు. వచ్చే ఏడాది ఏప్రిల్ 25న భారీ ఎత్తున అన్ని భాషల్లో రిలీజ్ చేయబోతున్నట్లుగా పేర్కొన్నారు.

ముఖేష్ కుమార్ సింగ్ దర్శకత్వంలో రానున్న ఈ చిత్రాన్ని హాలీవుడ్ టెక్నీషియన్లతో అంతర్జాతీయ స్థాయిలో రూపొందించారు. న్యూజిలాండ్ అందాలను తెరపై ఆవిష్కరించి.. కన్నప్పతో గ్రాండ్ విజువల్ ట్రీట్ ఇచ్చేందుకు ప్లాన్ చేశారు. ప్రభాస్, అక్షయ్ కుమార్, మోహన్ లాల్, శరత్ కుమార్, మధుబాల, దేవరాజ్, ముఖేష్ రిషి, మంచు అవ్రామ్, అర్పిత్ రంకా, బ్రహ్మానందం వంటి హేమాహేమీలు నటిస్తున్న ఈ సినిమా ఇప్పటికే అందరిలోనూ క్యూరియాసిటీ పెంచింది. రిలీజ్ డేట్ అనౌన్స్‌మెంట్‌తో ఆ ఆసక్తి మరింత రెట్టింపు అయ్యిందని చిత్ర యూనిట్ తెలిపింది.

అనుబంధాలకు ప్రతిబింబం



కలకొండ ఫిలిమ్స్ బ్యానర్ పై ఆకుల రాఘవ దర్శకత్వంలో కలకొండ హేమలత నిర్మిస్తున్న చిత్రం 'మన కుటుంబం'. గ్రామీణ నేపథ్యంలో సాగే ఈ చిత్రం అనుబంధాలు, అనురాగాలు, తెలంగాణ సాంప్రదాయాలకు ప్రతిబింబంగా నిలువనుంది. ఈ చిత్ర ఆడియో విడుదల సోమవారం అత్యంత వైభవంగా జరిగింది.

ఈ ఆడియోను సుమన్, అన్నపూర్ణమ్మ, సంగీత దర్శకుడు భానుప్రసాద్, దర్శకుడు ఆకుల రాఘవ, కలకొండ నరసింహ చేతుల మీదుగా విడుదల చేశారు.

'ఇందులోని పాటలు చాలా అద్భుతంగా ఉన్నాయి. సంగీత దర్శకుడు జె. భానుప్రసాద్ చాలా బాగా కంపోజ్ చేశారు. వందేమాతరం శ్రీనివాస్, నల్లగొండ గద్దర్, రోహిణి, సింధుజ శ్రీనివాస్, మారుతి అద్భుతంగా గానం చేశారు. పాటలే కాదు సినిమా సైతం ప్రేక్షకుల్ని కచ్చితంగా అలరిస్తుంది' అని సుమన్ తెలిపారు.

నిర్మాత కలకొండ హేమలత మాట్లాడుతూ,'ఈ చిత్రంలోని పాటలు ఉదయ్ కిరణ్ యూట్యూబ్ ఛానల్‌లో రానున్నాయి. మీరందరూ పాటలను చూసి అందరికీ షేర్ చేయాలని కోరుకుంటున్నా. ఓ మంచి సినిమాతో ప్రేక్షకుల ముందుకు రాబోతున్నాం' అని అన్నారు.

త్వరలోనే సెన్సార్ కార్యక్రమాలు పూర్తి చేసి, విడుదల చేస్తామని దర్శకుడు ఆకుల రాఘవ తెలిపారు. ఈ సినిమా అందర్నీ మెప్పింస్తుందనే ఆశాభావాన్ని ఈ వేడుకకు విచ్చేసిన అతిథులు ఆకాంక్షించారు.

నవచిత్రం

రామ్ సినిమాతో తెలుగులోకి ఎంట్రీ



మెర్విన్ సాల్మన్, వివేక్ శివ

తెలుగు చలనచిత్ర పరిశ్రమకు ప్రతిభావంతులను పరిచయం చేసే విషయంలో హీరో రామ్ పోతినేని ఎప్పుడూ ముందుంటారు. అగ్ర నిర్మాణ సంస్థ మైత్రీ మూవీ మేకర్స్ కూడా అంతే.

ప్రతిభకు పట్టం కడుతూ కొత్తవారికి స్వాగతం పలుకుతుంది. రామ్ హీరోగా మైత్రి మూవీ మేకర్స్ పతాకంపై మహేష్ బాబు పి దర్శకత్వంలో నవీన్ ఎర్నేని, రవిశంకర్ యలమంచిలి నిర్మిస్తున్న సినిమాతో తెలుగు పరిశ్రమకు కొత్త సంగీత దర్శకులను పరిచయం చేస్తున్నారు.

ఈ చిత్రానికి కోలీవుడ్ సెన్సేషనల్ మ్యూజిక్ డైరెక్టర్స్ వివేక్ - మెర్విన్ సంగీతం అందించనున్నట్లు ఆదివారం తెలిపారు.

ఈ సంచలన సంగీత ద్వయానికి రామ్ సోషల్ మీడియా ద్వారా స్వాగతం పలికారు. 'తెలుగు తెరపై సరికొత్త సంగీత సంచలనానికి స్వాగతం' అని రామ్ ట్వీట్ చేశారు. వివేక్ శివ, మెర్విన్ సాల్మన్... ఇద్దరూ కలిసి వివేక్ - మెర్విన్ పేరుతో మ్యూజిక్ చేయడం మొదలు పెట్టారు. తమిళంలో తొలి సినిమా 'వడా కర్రీ'తో మంచి పేరు తెచ్చుకున్నారు. అలాగే వాళ్లిద్దరూ సంగీతం అందించిన ప్రైవేట్ మ్యూజిక్ ఆల్బమ్ సాంగ్ 'ఓర్మాడా...', 'పక్కం నీయుమ్ ఇల్లై...' చార్ట్ బస్టర్లుగా నిలిచాయి.

ధనుష్ హీరోగా నటించిన 'పటాస్' చిత్రానికి సంగీతం అందించారు. ఆ సినిమాలోని 'చిల్ బ్రో...' సాంగ్, ఇంకా ప్రభుదేవా 'గులేబకావళి'లోని గులేబా సాంగ్, కార్తీ 'సుల్తాన్' సినిమాలోని సాంగ్స్... ఇలా వివేక్ - మెర్విన్ సూపర్ డూపర్ హిట్ పాటలకు మ్యూజిక్ అందించారు. ఇప్పుడీ సంగీత ద్వయాన్ని తెలుగు ప్రేక్షకులకు పరిచయం చేస్తున్నారు రామ్, దర్శకుడు మహేష్ బాబు పి. ఈ సినిమాలో రామ్ సరసన భాగ్యశ్రీ బోర్సే హీరోయిన్‌గా నటిస్తున్నారు.

యూనివర్సల్ కాన్సెప్ట్



ఆహా ఓటీటీ ఒరిజినల్స్‌గా స్ట్రీమింగ్‌కు 'వేరే లెవెల్ ఆఫీస్' వెబ్ సిరీస్ రానుంది.

వరుణ్ ఎంటర్‌టైన్‌మెంట్స్ బ్యానర్ పై వరుణ్ చౌదరి గోగినేని నిర్మిస్తున్నారు.

ఇ.సత్తిబాబు దర్శకుడు. ఆర్ జే కాజల్, అఖిల్ సార్థక్, శుభశ్రీ, మిర్చి కిరణ్, రీతు చౌదరి, స్వాతి చౌదరి, వసంతిక, మహేశ్ విట్టా ప్రధాన పాత్రల్లో నటిస్తున్నారు. డిసెంబర్ 12వ తేదీ నుంచి ఈ సిరీస్ ఆహా ఓటీటీలో స్ట్రీమింగ్‌కు రాబోతోంది. ఈ నేపథ్యంలో సోమవారం ఈ సిరీస్ ట్రైలర్‌ను రామానాయుడు స్టూడియోలో జరిగిన ఈవెంట్‌లో రిలీజ్ చేశారు. డైరెక్టర్ ఇ.సత్తిబాబు మాట్లాడుతూ, 'తమిళంలో 'వేరే మాదిరి ఆఫీస్' వెబ్ సిరీస్ పెద్ద సక్సెస్ అయ్యింది. దాన్ని తెలుగులోకి తీసుకొచ్చే ప్రయత్నంలో ఆహా టీమ్ నన్ను అప్రోచ్ అయ్యారు. తెలుగు కోసం ఒరిజినల్ నుంచి 50% మార్పు చేశాం. మన దగ్గర ఉండే కార్పొరేట్ ఫ్యామిలీస్ అందరికీ ఈ సిరీస్ బాగా కనెక్ట్ అవుతుంది. పేరుకు తగినట్లే ఈ సిరీస్ వేరే లెవెల్‌లో ఉంటుంది' అని తెలిపారు. ఆహా కంటెంట్ హెడ్ వాసు మాట్లాడుతూ, 'ఇది యూనివర్సల్ కాన్సెప్ట్. అందరికీ నచ్చుతుంది. తమిళంలో సక్సెస్ అయిన ప్రాజెక్ట్‌ను మన తెలుగు ఆడియెన్స్‌కు మరింత రీచ్ అయ్యేలా తీసుకొస్తున్నాం' అని అన్నారు.

Printed and Published by Nandayala Narsimha Reddy On behalf Of Navatelangna Printers Private Limited, Printed At M.H Bhavan, 1st Floor, Plot No. 21/1, Azamabad Near Rtc Kalyana Mandapam, Baghlingampally, Hyderabad-500020,Telangana State, Published at Navatelangana Printers Private Limited, M.H Bhavan,1st Floor No.21/1, Azamabad, Near Rtc Kalyana Mandapam, Baghlingampally, Hyderabad-500020, Telangana State, Editor : R.Sudha Bhaskar TELTEL/2014/59462.

బిజినెస్

భారత జీడీపీ6.8 శాతమే

- అంచనాలకు ఎస్అండ్‌పీ కోత




ముంబయి : భారత వృద్ధి రేటు ముందుగా అనుకున్న స్థాయిలో పెరగడం లేదని అంతర్జాతీయ రేటింగ్ ఏజెన్సీలు విశ్లేషణలు చేస్తున్నాయి. జీడీపీ అంచనాలకు ఇటీవల ఇక్రా రేటింగ్స్, మోర్గాన్ స్టాన్లే కోత పెట్టగా.. అదే బాటలో తాజాగా గ్లోబల్ రేటింగ్ దిగ్గజం ఎస్అండ్‌పీ ప్రకటన చేసింది. పట్టణ డిమాండ్ పడిపోవడం, హెచ్చు వడ్డీ రేట్లు, విత్త వ్యయాలు పెరగడంతో రాబోయే రెండు ఆర్థిక సంవత్సరాల్లో భారత జీడీపీ తగ్గనుందని ఎస్అండ్‌పీ సోమవారం ఓ రిపోర్ట్‌లో తెలిపింది. వచ్చే 2025-26లో భారత జీడీపీ 6.7 శాతానికి, తర్వాత ఆర్థిక సంవత్సరంలో 6.8 శాతానికి పరిమితం కావొచ్చని విశ్లేషించింది. ఇతక్రితం ఈ అంచనా వరుసగా 6.9శాతం, 7 శాతంగా ఉంది. ప్రస్తుత 2024-25లో 6.8 శాతంగా ఉండొచ్చని ఎస్అండ్‌పీ పేర్కొంది. "అధిక వడ్డీ రేట్లు, పట్టణ డిమాండ్ తగ్గడం, విత్త వ్యయాల్లోనూ క్షీణత, కొనుగోలు శక్తి పడిపోవడం తదితర కొన్ని ముఖ్యమైన సూచీలు ప్రతికూలతలో ఉన్నాయని.. సెప్టెంబర్ త్రైమాసికంలో నిర్మాణం రంగం వృద్ధి కూడా స్తబ్దుగా ఉంది. ఈ పరిణామాలు జీడీపీ పెరుగుదల తొలుత అంచనాలకు ప్రధాన ప్రతిబంధకంగా ఉన్నాయి." అని ఎస్అండ్‌పీ విశ్లేషించింది.

ప్రస్తుత ఏడాదిలో చైనా జీడీపీ 4.8 శాతంగా, వచ్చే ఏడాది 4.1 శాతంగా, 2026లో 3.8 శాతం చొప్పున ఉండొచ్చని తెలిపింది. అమెరికా టారీఫ్‌ల పెంపు ప్రతిపాదనలు చైనాకు ప్రధాన సవాల్‌గా నిలువొచ్చని పేర్కొంది. ప్రస్తుత ఆర్థిక సంవత్సరం సెప్టెంబర్‌తో ముగిసిన త్రైమాసికంలో స్థూల దేశీయోత్పత్తి (జీడీపీ) 6.5 శాతానికి పరిమితం కావొచ్చని రేటింగ్ ఏజెన్సీ ఇక్రా బుధవారం ఓ రిపోర్ట్‌లో విశ్లేషించింది. ఇంతకు రెండు రోజుల క్రితం మోర్గాన్ స్టాన్లే కూడా జీడీపీ అంచనాలకు ఏడు శాతం నుంచి ఏకంగా 6.3 శాతానికి కోత పెట్టింది. ఏడాది భారీ వర్షాలు, బలహీనమైన కార్పొరేట్ కంపెనీల పనితీరు, సరుకుల ఎగుమతుల్లో పతనం. పడిపోతున్న వ్యక్తిగత రుణాల వల్ల డిమాండ్ పడిపోవచ్చని ఇక్రా పేర్కొంది. ప్రస్తుత ఆర్థిక సంవత్సరం జులై నుంచి సెప్టెంబర్‌తో ముగిసిన ద్వితీయ త్రైమాసికం (క్యూ2)లో దేశ వృద్ధి 6.3 శాతానికే పరిమితం కావొచ్చని మోర్గాన్ స్టాన్లే పేర్కొంది. 2024-25లో భారత జీడీపీ 6.7 శాతానికి పరిమితం కావొచ్చని విశ్లేషించింది. ఇంతక్రితం 7 శాతంగా అంచనా వేసింది. ద్వితీయార్థంలో 6.7-6.8 శాతం వృద్ధి చోటు చేసుకోవచ్చని పేర్కొంది. వచ్చే 2026-27లోనూ భారత జీడీపీ 6.5 శాతంగా ఉండొచ్చని మోర్గాన్ స్టాన్లే గ్రూప్ రీసెర్చ్ ఇండియా చీఫ్ ఎకనామిస్ట్ ఉపాసన చర్రా పేర్కొన్నారు.

స్త్రీల జననేంద్రియా సమస్యల పరిష్కారానికి 'వి-ఫెరిన్'

- లీ హెల్త్ ఆవిష్కరణ



నవ తెలంగాణ - హైదరాబాద్

ఔషధాల తయారీలో ఉన్న హైదరాబాద్ కంపెనీ లీ హెల్త్ డొమెయిన్ తాజాగా స్త్రీల జననేంద్రియ ఇన్ఫెక్షన్ల చికిత్సకు 'వి-ఫెరిన్' ప్రోబయోటిక్ సప్లిమెంట్‌ను మార్కెట్లోకి ప్రవేశపెట్టింది. లాక్టోఫెర్రిన్ పెప్టైడ్, క్రాన్‌బెర్రీ పండ్లతో ప్రీ-ప్రోబయోటిక్స్ లాక్టోబాసిల్లస్ అసిడోఫిలస్ మిశ్రమాలతో ఈ క్యాప్సూల్స్ రూపొందించినట్టు ఆ సంస్థ తెలిపింది. ఆరోగ్యానికి తోడ్పడటానికి, మెరుగుపరచడానికి, సహజ సూక్ష్మజీవులను పునరుద్ధరించడంతోపాటు జననేంద్రయ ఇన్ఫెక్షన్లను ఇది నివారిస్తుందని పేర్కొంది. "జాగ్రత్తగా ఎంపిక చేసిన పదార్థాలతో స్త్రీల శరీరం యొక్క స్వంత రక్షణ విధానాలకు అనుగుణంగా వి-ఫెరిన్ పనిచేస్తుంది. కృత్రిమ పదార్థాలు, ప్రిజర్వేటివ్స్, కఠిన రసాయనాల లేకుండా తయారైంది. ఆరోగ్యకర, సమతుల్య జననేంద్రియ సూక్ష్మజీవులను నిర్వహించడానికి మహిళలకు ఆదర్శవంతమైన ఉత్పాదన' అని లీ హెల్త్ డొమెయిన్ డైరెక్టర్ ఆళ్ల లీలా రాణి తెలిపారు.

మారుతి సుజుకి 30 లక్షల యూనిట్ల ఎగుమతి

న్యూఢిల్లీ : దేశంలోనే అతిపెద్ద కార్ల తయారీ కంపెనీ మారుతి సుజుకి ఇప్పటి వరకు భారత్ నుంచి 30 లక్షల యూనిట్లను ఎగుమతి చేసినట్లు తెలిపింది. నాలుగు దశాబ్దాల్లో ఈ మైలురాయిని సాధించినట్టు పేర్కొంది. 2024-25 ఏప్రిల్ నుంచి అక్టోబర్ మాసాల్లో 1,81,444 యూనిట్లను సరఫరా చేసినట్టు వెల్లడించింది. గతేడాది ఇదే కాలం నాటితో పోల్చితే 17.4 శాతం వృద్ధి ఉందని పేర్కొంది. ప్రస్తుతం తమ కంపెనీ 100 దేశాలకు 17 మోడళ్లను ఎగుమతి చేస్తున్నట్టు తెలిపింది. 2030-31 నాటికి ఏడాదికి 7.5 లక్షల యూనిట్లను ఎగుమతి చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నామని మారుతి సుజుకి ఇండియా ఎండీ, సీఈఓ హిసషి టకెసి తెలిపారు.

మళ్లీ 80వేల మార్క్ దాటిన సెన్సెక్స్

ముంబయి : దేశీయ స్టాక్ మార్కెట్లు సోమవారం కూడా భారీ లాభాలను నమోదు చేసింది. మహారాష్ట్ర ఎన్నికల్లో ఎన్‌డిఎ కూటమి గెలవడం, అంతర్జాతీయ మార్కెట్ల నుంచి సానుకూల సంకేతాలతో వరుసగా రెండో రోజూ లాభపడటంతో సెన్సెక్స్ మళ్లీ 80వేల ఎగువన నమోదయ్యింది. ఇంట్రాడేలో 1300 పాయింట్లకు పైగా లాభపడి 80,473 గరిష్టాన్ని తాకిన సెన్సెక్స్.. తుదకు 993 పాయింట్ల లాభంతో 80,110 వద్ద ముగిసింది. ఎన్ఎస్ఈ నిఫ్టీ 314.65 పాయింట్ల లాభంతో 24,222కు చేరింది. సెన్సెక్స్ 30లో ఎల్అండ్‌టీ, ఎస్‌బీఐ, అదానీ పోర్ట్స్, హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్, ఐసీఐసీఐ బ్యాంక్ షేర్లు అధికంగా లాభపడిన వాటిలో ముందు వరుసలో ఉన్నాయి. జెఎస్‌డబ్ల్యూ స్టీల్, టెక్ మహీంద్రా, ఏషియన్ పెయింట్స్, ఇన్ఫోసిస్, హెచ్‌సీఎల్ టెక్నాలజీస్ షేర్లు అధికంగా నష్టపోయాయి.

హైదరాబాద్‌లో నథింగ్ సర్వీసు సెంటర్ ఏర్పాటు

హైదరాబాద్ : భారత్‌లో సర్వీసింగ్ సెంటర్లను విస్తరిస్తున్నట్లు లండన్‌కు చెందిన టెక్ బ్రాండ్ నథింగ్ ప్రకటించింది. ఇందులో భాగంగా సోమవారం హైదరాబాద్‌లో నూతన కేంద్రాన్ని తెరిచింది. మంగళవారం చెన్నయ్‌లోనూ ప్రారంభించనున్నట్లు పేర్కొంది. దీంతో దేశంలో తమ ప్రత్యేక సర్వీసు సెంటర్లు మూడు నుండి ఐదుకు చేరున్నాయని నథింగ్ ఇండియా మార్కెటింగ్ హెడ్ ప్రణయ్ రావు తెలిపారు.

92 శాతం పూర్తయిన కుటుంబ సర్వే

- 1,08,89,758 నివాసాల వివరాలు సేకరణ

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన సమగ్ర కుటుంబ సర్వే సోమవారం నాటికి 92 శాతం పూర్తయిందని ప్రభుత్వం వెల్లడించింది. సర్వేలో గుర్తించిన 1,17,58,491 నివాసాలకు గాను ఇప్పటి వరకు 1,08,89,758 కుటుంబాల వివరాలు సేకరించినట్టు సర్కార్ పేర్కొంది. 33 జిల్లాలకు గాను 13 జిల్లాల్లో 100 శాతం సర్వే పూర్తి కాగా, సంగారెడ్డిలో 88.1, మెడ్చల్‌లో 82.3 శాతం సర్వే పూర్తయింది మిగతా 17 జిల్లాల్లో 90 శాతానికి పైగా సర్వే పూర్తయింది. జీహెచ్ఎంసీ పరిధిలో గుర్తించిన 25,05,517 నివాసాలకు గాను ఇప్పటి వరకు 19,04,977 కుటుంబాల వివరాలను మాత్రమే సేకరించారు. అలాగే సర్వే పూర్తైన జిల్లాల్లో డాటా నమోదు ప్రక్రియ ముమ్మరంగా కొనసాగుతోంది. ఇప్పటి వరకు 12,85,871 నివాసాలకు సంబంధించిన కంప్యూటీకరణ పూర్తయింది.

భయపడకండి.. అండగా ఉంటాం

- ఎస్సీ, ఎస్టీ కమిషన్ చైర్మెన్ బక్కి వెంకటయ్య
- ఫార్మా విలేజ్ గ్రామాల్లో కమిషన్ బృందం పర్యటన
- బాధలు చెప్పుకున్న రైతులు
- న్యాయం చేస్తామని కమిషన్ హామీ



నవతెలంగాణ-కొడంగల్

లగచర్ల, రోటిబండ తండా, పులిచర్లకుంట తండా, హకీంపేట్, పోలేపల్లి గ్రామాల ప్రజలు భయపడొద్దని, రైతులకు ఎస్సీ, ఎస్టీ కమిషన్ అండగా ఉంటుందని కమిషన్ చైర్మెన్ వెంకటయ్య హామీ ఇచ్చారు. బాధిత రైతులకు న్యాయం చేస్తామని హామీ ఇచ్చారు. సోమవారం వికారాబాద్ జిల్లా దుద్యాల మండలం లగచర్ల, హకీంపేట్, పోలేపల్లి, రోటిబండ తండా, పులిచర్లకుంట తండాల్లో ఎస్సీ, ఎస్టీ కమిషన్ సభ్యుల బృందం పర్యటించింది. ఈ సందర్భంగా బాధిత రైతులు తమ సమస్యలను కమిషన్‌కు విన్నవించారు. పోలీసులు తమపై చేసిన దౌర్జన్యాలను స్థానికులు వివరించారు. అర్ధరాత్రి తమ ఇండ్లలోకి చొరబడి తమ వాళ్లను అరెస్టు చేసి జైలుకు తరలించారని తెలిపారు. విద్యుత్ సరఫరా నిలిపి వేసి మహిళలతో అసభ్యంగా ప్రవర్తించారని ఆవేదన వ్యక్తం చేశారు. మహిళా పోలీసులు వచ్చారా, పోలీసులు ఇండ్లకు వచ్చినప్పుడు మహిళా పోలీసులు ఉన్నారా.. అరెస్టు చేసిన వారిని కొట్టారా.. అని అధికారులు ఆరా తీశారు. తమకు న్యాయం చేయాలని బాధిత రైతులు కమిషన్‌ను వేడుకున్నారు.

ఈ సందర్భంగా కమిషన్ చైర్మెన్ బక్కి వెంకటయ్య మాట్లాడుతూ.. జిల్లా అధికారులపై జరిగిన దాడిని ఖండిస్తున్నామన్నారు. దాడికి పాల్పడిన వారిపై మాత్రమే కేసులు పెట్టి శిక్షించాలని, దాడి చేయని అమాయకులైన గిరిజనులను అరెస్టు చేసి జైల్లో పెట్టడం సరికాదని అన్నారు. దాడితో సంబంధం లేని వారిని విడిచిపెట్టి, వారిపై పెట్టిన కేసులు రద్దు చేయాలని ఎస్పీని ఆదేశించినట్టు చెప్పారు. ఇక్కడ జరుగుతున్న విషయాలపై కలెక్టర్ ప్రభుత్వానికి సమగ్ర రిపోర్టు అందజేయాలని కోరారు. భూమి పోతే ఏమి చేయాలని రైతులు ఆందోళన చెందుతున్నారన్నారు. 2013 భూసేకరణ చట్టం ప్రకారం గ్రామాల్లో నోటీసులు ఇచ్చి గ్రామ సభలు నిర్వహించి, ప్రజాభిప్రాయాలు తీసుకొని సమస్యను పరిష్కరించాలని తెలిపారు. ముఖ్యమంత్రిని కలిసి గ్రామాల్లో జరుగుతున్న పరిణామాలను, పరిస్థితులను వివరిస్తామన్నారు.రైతులు భూములు ఇచ్చే పరిస్థితుల్లో లేరని, ప్రభుత్వం ప్రత్యామ్నాయ మార్గాలను చూసుకోవాలని కోరుతామని చెప్పారు. గిరిజనులకు న్యాయం జరిగే వరకూ అండగా ఉంటామని తెలిపారు.

పోలీసులు భయభ్రాంతులకు గురి చేస్తున్నారని ప్రజలు చెబుతున్నారని, పోలీసులు దాడులు ఆపి ఇక్కడ ప్రశాంతమైన వాతావరణాన్ని కల్పించాలని తెలిపారు.ఈ పర్యటనలో కమిషన్ సభ్యులు రాంబాబునాయక్, శంకర్, నీలాదేవి, ఎస్టీ వెల్ఫేర్ అధికారి మల్లేశం, వీరేశ్ బాబు తదితరులు ఉన్నారు.

జేఎల్ ఎకనామిక్స్ పోస్టులకు అభ్యర్థుల ఎంపిక

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

రాష్ట్రంలోని ఇంటర్ విద్యాశాఖ కమిషనరేట్ పరిధిలో 1,392 జూనియర్ లెక్చరర్ (జేఎల్) పోస్టులకు సంబంధించిన తుది ఫలితాల్లో భాగంగా ఎకనామిక్స్ సబ్జెక్టుకు ఎంపికైన అభ్యర్థుల వివరాలను తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ (టీజీపీఎస్సీ) ప్రకటించింది. ఈ మేరకు టీజీపీఎస్సీ కార్యదర్శి ఈ నవీన్ నికోలస్ సోమవారం ఒక ప్రకటన విడుదల చేశారు. ఎకనామిక్స్, ఎకనామిక్స్ ఉర్దూ మాధ్యమానికి సంబంధించిన సబ్జెక్టులకు ఎంపికైన అభ్యర్థుల వివరాలను విడుదల చేశామని తెలిపారు. ఆయా పోస్టులకు ఎంపికైన అభ్యర్థుల వివరాలు www.tspsc.gov.in వెబ్‌సైట్‌లో పొందుపర్చామని పేర్కొన్నారు. 1,392 జేఎల్ పోస్టుల భర్తీకి 2022, డిసెంబర్ తొమ్మిదిన టీజీపీఎస్సీ నోటిఫికేషన్‌ను జారీ చేసిన విషయం తెలిసిందే.

నేడు ధ్రువపత్రాల పరిశీలన

జేఎల్ బాటనీ, హిందీ, తెలుగు, జువాలజీ పోస్టులు సంబంధించి మూడో విడత ధ్రువపత్రాల పరిశీలన మంగళవారం ఉదయం 10.30 గంటలకు హైదరాబాద్‌లోని నాంపల్లి పబ్లిక్ గార్డెన్‌లో ఉన్న పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయంలో జరుగుతుందని టీజీపీఎస్సీ కార్యదర్శి నవీన్ నికోలస్ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. వెబ్‌ఆప్షన్ల నమోదు లింక్‌ను మంగళవారం ఇస్తామని పేర్కొన్నారు. ఇతర వివరాల కోసం www.tspsc.gov.in వెబ్‌సైట్‌ను సంప్రదించాలని సూచించారు.

ఇంటర్ పరీక్షల ఫీజు చెల్లింపు గడువు డిసెంబర్ 3 వరకు పొడిగింపు

- ఆలస్య రుసుంతో జనవరి 2 వరకు అవకాశం
- ఇంటర్ బోర్డు వెల్లడి

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

రాష్ట్రంలో ఇంటర్మీడియెట్ ప్రథమ, ద్వితీయ సంవత్సరం విద్యార్థులు 2025, మార్చిలో నిర్వహించే వార్షిక పరీక్షల ఫీజు చెల్లింపునకు గడువును వచ్చేనెల మూడో తేదీ వరకు ప్రభుత్వం పొడిగించింది. ఈ మేరకు ఇంటర్ బోర్డు కార్యదర్శి కృష్ణ ఆదిత్య సోమవారం ఒక ప్రకటన విడుదల చేశారు. ఇంటర్ ప్రథమ, ద్వితీయ (జనరల్, ఒకేషనల్) రెగ్యులర్, ఫెయిలైన విద్యార్థులతోపాటు హాజరు మినహాయింపు ఉన్న ప్రయివేటు విద్యార్థులు కూడా ఫీజు చెల్లించాలని కోరారు. ఆలస్య రుసుం లేకుండా వచ్చేనెల మూడో తేదీ వరకు ఫీజు చెల్లించాలని కోరారు. ఆలస్య రుసుం రూ.100తో వచ్చేనెల నాలుగు నుంచి పదో తేదీ వరకు, రూ.500తో అదేనెల 11 నుంచి 17 వరకు, రూ.వెయ్యితో 18 నుంచి 24 వరకు, రూ.రెండు వేలతో వచ్చేనెల 25 నుంచి వచ్చే ఏడాది జనవరి రెండో తేదీ వరకు ఫీజు చెల్లించేందుకు అవకాశముందని పేర్కొన్నారు. విద్యార్థులు సకాలంలో ఫీజు చెల్లించాలని కోరారు.

జిల్లాలో త్వరలోనే 150 పడకల ఆస్పత్రి

సన్న వడ్లకు బోనస్‌ను రైతుల ఖాతాలో వేస్తున్నాం

- ఎన్నికల్లో ఇచ్చిన ప్రతి హామీ అమలు : సిద్దిపేట జిల్లా హుస్నాబాద్‌లో మంత్రి పొన్నం ప్రభాకర్



నవతెలంగాణ-హుస్నాబాద్ రూరల్

రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన ప్రతి హామీ అమలు చేస్తున్నదని, త్వరలోనే 150 పడకల ఆస్పత్రికి శంకుస్థాపన చేస్తామని రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు. సోమవారం సిద్దిపేట జిల్లా హుస్నాబాద్‌లోని అంబేద్కర్ చౌరస్తాలో 'ప్రజా పాలన - ప్రజా విజయోత్సవాలు'లో భాగంగా ప్రభుత్వం అమలు చేస్తున్న కార్యక్రమాలపై పాటలు, నృత్యాల ద్వారా అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ.. ప్రజల ఆశీర్వాదంతో సీఎం రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో ప్రజా ప్రభుత్వం ఏర్పడిందని, ఎమ్మెల్యేగా గెలిచి మంత్రి అయ్యాననీ అన్నారు. ఏడాది కాలంగా ప్రభుత్వం చేసిన కార్యక్రమాలను ప్రజలకు చెప్పడానికే ఈ కార్యక్రమం ఏర్పాటు చేశామని తెలిపారు. సన్నవడ్లకు రూ.500 బోనస్ ఇస్తామని చెప్పామని, రైతుల ఖాతాల్లో బోనస్ పడుతుందని చెప్పారు. రూ.2 లక్షల రుణమాఫీ పూర్తయిందనీ, రుణమాఫీ కానీ వారి కుటుంబ నిర్ధారణ జరుగుతుందన్నారు. పదేండ్లలో గురుకుల విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారని, వారందరికీ 40 శాతం డైట్, కాస్మొటిక్ చార్జీలు పెంచామని తెలిపారు. కుర్చీ వేసుకుని గౌరవెల్లి ప్రాజెక్టు పూర్తి చేస్తామని గత ప్రభుత్వం చెప్పిందని, కానీ కట్టలేదని విమర్శించారు. ఇప్పుడు కాలువల నిర్మాణం కోసం రూ. 433 కోట్లు కేటాయించి, మూడు జిల్లాల కలెక్టర్ల ఆధ్వర్యంలో భూసేకరణ జరుగుతుందని తెలిపారు. పారిశ్రామిక కారిడార్ తెచ్చి యువతకు ఉపాధి అవకాశాలు కల్పిస్తామన్నారు. హుస్నాబాద్ నుంచి కరీంనగర్, హుస్నాబాద్-జనగాం వెళ్ళే రోడ్ల విస్తరణ జరుగుతుందన్నారు. ఉపాధి అవకాశాలు మెరుగు పరచడానికి సెట్విన్ కేంద్రాన్ని తెచ్చామన్నారు. కంప్యూటర్, బ్యూటిఫికేషన్, మోటార్ రిపేర్ తదితర వాటిపై శిక్షణ ఇస్తున్నామని, అందరూ ఉపయోగించుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ఎం మను చౌదరి, మున్సిపల్ చైర్మెన్ ఆకుల రజిత, సిద్దిపేట జిల్లా గ్రంథాలయ చైర్మెన్ కేడం లింగమూర్తి, సింగిల్ విండో చైర్మెన్ బొలిసెటీ శివయ్య, కాంగ్రెస్ మండల అధ్యక్షులు బంక చందు అధికారులు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

అమ్మకాల్లో వృద్ధిని సాధించిన రామ్‌కీ ఎస్టేట్స్

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

వినియోగదారు కేంద్రీకృ త కార్యక్రమాలతో గణనీయంగా అమ్మకాల అభివృద్ధిని సాధించినట్టు రామ్‌కీ ఎస్టేట్స్ అండ్ ఫార్మ్స్ లిమిటెడ్ తెలిపింది. ఈ మేరకు సోమవారం ఆ సంస్థ ఒక ప్రకటన విడుదల చేసింది. అత్యుత్తమ బుకింగ్‌లతో దీపావళి ప్రచార విజయాన్ని వేడుకగా జరుపుకున్నట్టు పేర్కొంది. వినియోగదారుల నుంచి వచ్చిన ఈ స్పందన భారతీయ రియల్ ఎస్టేట్ రంగంలో విశ్వసనీయ నాయకునిగా రామ్‌కీ ఎస్టేట్ కీర్తిని మరింత సుస్థిరం చేసిందని హర్షం వ్యక్తం చేసింది. వినియోగదారులే కేంద్రీకృత వ్యూహాలు, ఆవిష్కరణల పట్ల రామ్‌కీ ఎస్టేట్స్ నిబద్ధతను ఈ విజయం వెల్లడిస్తుందని తెలిపింది. ఈ సందర్భంగా ఆ సంస్థ (హెడ్-సేల్స్) శరత్ బాబావు శాఖమూరి మాట్లాడుతూ లక్కీ డ్రా పోటీ ఆకర్షణీయమైన బహుమతులను అందించిందని తెలిపారు. బంపర్ బహుమతిగా మహీంద్రా ఎక్స్‌యువి 700, 100 గ్రాముల బంగారం, రెండు ఐ ఫోన్ 16లు ఉన్నాయని చెప్పారు. 2024లో హైదరాబాద్ లో ప్రాపర్టీ ధరలపరంగా స్థిరమైన వద్ధి కనిపించిందన్నారు. గేటెడ్ కమ్యూనిటీ జీవనంవైపు ఎక్కువ మంది ఆసక్తి చూపిస్తున్నారని తెలిపారు. 1995లో కార్యకలపాలు ప్రారంభించి 10 మిలియన్ చదరపు అడుగుల నివాస, వాణిజ్య స్థలాలను వినియోగదారులకు అందించినట్టు తెలిపారు. ఆ సంస్థ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ శరణ్ అల్లా మాట్లాడుతూ ఈ విజయం వినియోగదారులే కేంద్రంగా తమ నిబద్ధతను పునరుద్ఘాటిస్తున్నదని చెప్పారు.

ఢిల్లీలో గవర్నర్‌ను కలిసిన స్పీకర్

నవతెలంగాణ-హైదరాబాద్‌బ్యూరో

ఢిల్లీలోని తెలంగాణభవన్‌లో రాష్ట్ర గవర్నర్ జిష్ణుదేవ్‌వర్మను తెలంగాణ రాష్ట్ర శాసన సభాపతి గడ్డం ప్రసాద్‌కుమార్ సోమవారం మర్యాదపూర్వకంగా కలిశారు. లోక్‌సభ స్పీకర్ ఓం బిర్లా కుమార్తె వివాహానికి సీంఎం రేవంత్‌రెడ్డితో కలిసి స్పీకర్ ప్రసాద్‌కుమార్ ఢిల్లీ వెళ్లిన విషయం తెలిసిందే. ఈసందర్భంగా వికారాబాద్ నియోజకవర్గ విశేషాలను ఆయన గవర్నర్‌కు వివరించారు. తెలంగాణ కాశ్మీర్ అనంతగిరి, మూసీ నది జన్మస్థానం, అనంత పద్మనాభస్వామి దేవాలయం తన నియోజకవర్గంలోనే ఉన్నాయనీ, వాటి సందర్శనకు రావాలని గవర్నర్‌ను ఆహ్వానించారు.

బీసీ హాస్టళ్లను మెరుగుపర్చాలి

- అవి అత్యంత దారుణంగా ఉన్నాయి
- పబ్లిక్ హియరింగ్‌లో మొత్తం 1224 వినతుల స్వీకరణ : బీసీ కమిషన్ చైర్మెన్ గోపిశెట్టి నిరంజన్ వెల్లడి



నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

బీసీ వసతి గృహాలను మెరుగు పర్చాలనీ, వాటి పరిస్థితి మరింత దారుణంగా ఉందని బీసీ కమిషన్ చైర్మెన్ గోపిశెట్టి నిరంజన్ తెలిపారు.తెలంగాణ బీసీ కమిషన్ బహిరంగ విచారణలో భాగంగా ఇటీవలే పది ఉమ్మడి జిల్లాల్లో పర్యటించి తన బహిరంగ విచారణలు పూర్తిచేసుకున్నది. కొనసాగింపుగా సోమవారం హైదరాబాద్‌లోని బీసీ కమిషన్ కార్యాలయంలో కమిషన్ సభ్యులు రాపోలు జయప్రకాష్, తిరుమలగిరి సురేందర్ , బాలలక్ష్మి రంగు, డిప్యూటీ డైరెక్టర్ యు శ్రీనివాసరావు, స్పెషల్ ఆఫీసర్ జి సతీష్ కుమార్‌తో కలిసి విలేకర్ల సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా నిరంజన్ మాట్లాడుతూ మహబూబ్‌నగర్ జిల్లాలో 200మంది ఉండాల్సిన వసతి గృహంలో 300మంది విద్యార్థులు ఉంటున్నారనీ, బాత్రూమ్‌లు, ఇతర సౌకర్యాలు లేవని ప్రత్యక్షంగా పరిశీలిస్తే అర్థమైందని చెప్పారు. వసతి గృహాల్లో సమస్యలను పరిష్కరించాలని ప్రభుత్వానికి సూచించారు. ఉమ్మడి జిల్లాల్లో బహిరంగ విచారణ లో మొత్తం 1224 వినతులు స్వీకరించామని తెలిపారు. ఈ రోజు ఉదయం పదిగంటల నుంచి సాయంత్రం6గంటల వరకు వెనుకబడిన తరగతుల స్థితిగతుల గురించి రాష్ట్ర స్థాయి బహిరంగ విచారణను చేపట్టామన్నారు. సుమారు ఆరు వందల మంది వరకు పాల్గొన్నారనీ, ప్రజలు, వివిధ కుల సంఘాలు తమ తమ దరఖాస్తులను సమర్పించారని తెలిపారు. నేటి విచారణలో 58 వినతులు, సలహాలు, సూచనలు అఫిడవిట్ రూపంలో కమిషన్ కి సమర్పించినట్టు వెల్లడించారు. . ఇంకా తమ తమ వినతులను సమర్పించాలనుకున్నవారు మంగళవారం కమిషన్‌లో జరిగే బహిరంగ విచారణలో ఇవ్వాలని సూచించారు. ప్రధానంగా బీసీలకు జనాభా దామాషాలో రిజర్వేషన్లు కల్పించాలని డిమాండ్ ఎక్కువగా ఉందన్నారు. వివిధ కుల సంఘాల ప్రతినిధులు తమ సమస్యలను, వెనుకబాటుతనాన్ని కమిషన్ దృష్టికి తీసుకొచ్చారని తెలిపారు. రాష్ట్ర ఆవిర్భావం తర్వాత బీసీ జాబితాలో నుంచి తొలగించిన 26 కులాలను తిరిగి చేర్చాలనీ, గ్రూపులు మార్చాలనీ, వివిధ కులాల ఫెడరేషన్ల ఏర్పాటు, వాటి బలోపేతం వంటి పలు అంశాలను కమిషన్ దృష్టికి తీసుకొచ్చారన్నారు.

55 ఏండ్లపాటు పాలించిన కాంగ్రెస్

- దేశంలో కులగణన ఎందుకు చేపట్టలేదు : బీఆర్ఎస్ ఎమ్మెల్సీ, తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత డిమాండ్
- డెడికేటెడ్ కమిషన్‌కు సమగ్ర నివేదిక సమర్పణ



నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

బీసీ కులగణన విషయంలో ఏర్పాటు చేసిన డెడికేటెడ్ కమిషన్‌ను స్వతంత్రంగా పని చేయనివ్వాలనీ, దానికి అన్ని సౌకర్యాలు కల్పించాలని బీఆర్ఎస్ ఎమ్మెల్సీ, తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత డిమాండ్ చేశారు. బీసీ కులగణనపై బీసీ వర్గాలు అనేక అనుమానాలు వ్యక్తం చేస్తున్నాయనీ, వాటిని ప్రభుత్వం నివృత్తి చేయాలని అన్నారు. 55 ఏండ్ల పాటు దేశాన్ని పరిపాలించిన కాంగ్రెస్ పార్టీ దేశంలో కులగణనను ఎందుకు చేపట్టలేదో రాహుల్ గాంధీ చెప్పాలని డిమాండ్ చేశారు. కర్ణాటకలో చేపట్టిన కులగణన వివరాలను ఎందుకు బయటపెట్టలేదని ప్రశ్నించారు. ఆ వివరాలను బయట పెట్టించాలని రాహుల్ గాంధీకి సూచించారు. తెలంగాణ జాగతి ఆధ్వర్యంలో రూపొందించిన సమగ్ర నివేదికను సోమవారం హైదరాబాద్‌లో డెడికేటెడ్ కమిషన్ చైర్మెన్ బీ.వెంకటేశ్వర రావును కలిసి ఎమ్మెల్సీ కవిత అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రాంతీయ పార్టీల హయాంలోనే బీసీలకు న్యాయం చేసే చర్యలు చేపట్టారని తెలిపారు. కామారెడ్డి డిక్లరేషన్‌ను యథాతథంగా అమలు చేయాలని డిమాండ్ చేశారు. డెడికేటెడ్ కమిషన్‌ను నియమించ డానికి 11 నెలలపాటు ప్రభుత్వం తాత్సారం చేసిందని కవిత విమర్శించారు. డెడికేటెడ్ కమిషన్‌ను ఏర్పాటుతోనే కులగణన సాధ్యమని కాంగ్రెస్ అధికారంలోకి రాకముందే సుప్రీం రెండు తీర్పులిచ్చిందని గుర్తు చేశారు. బీఆర్ఎస్‌తో పాటు అనేక బీసీ సంఘాలు ఉద్యమించే వరకు రాష్ట్ర ప్రభుత్వం డెడికేటెడ్ కమిషన్‌ను ఏర్పాటు చేయలేదని తప్పుబట్టారు. కమిషన్ ఏర్పాటు చేసినప్పటికీ ఎలాంటి సౌకర్యాలు లేవని, ఇలాంటి పరిస్థితుల్లో నెల రోజుల్లోనే ఇంత పెద్ద అంశంపై నివేదిక ఇవ్వాలని ప్రభుత్వం ఒత్తిడి చేస్తే ఎలా సాధ్యమవుతుందని ప్రశ్నించారు. కేవలం రాజకీయ రిజర్వేషన్లకే పరిమితం కాకుండా బీసీలకు సంబంధించిన అన్ని అంశాలపై ప్రభుత్వానికి సిఫారసులు చేయాలని కమిషన్‌కు విజ్ఞప్తి చేశారు.

ఏసీబీ వలలో ఇరిగేషన్ అధికారి

- కాంట్రాక్టర్ నుంచి రూ.20 వేల లంచం



నవతెలంగాణ- పెద్దపల్లి టౌన్

పెద్దపల్లి జిల్లాలో ఎస్సారెస్పీ నీటిపారుదల శాఖలో సహాయక ఇంజినీర్‌గా పని చేస్తున్న నర్సింగరావు ఏసీబీకి పట్టుబడ్డాడు. ఓ కాంట్రాక్టర్‌కు బిల్లుల చెల్లింపు కోసం రూ.20 వేలు లంచం డిమాండ్ చేయగా, విసుగు చెందిన కాంట్రాక్టర్ ఏసీబీ అధికారులను సంప్రదించాడు. ఏసీబీ అధికారులు చెప్పిన ప్లాన్ ప్రకారం.. సోమవారం కాంట్రాక్టర్ ఆ అధికారికి లంచం ఇవ్వడానికి వెళ్లాడు. నడిరోడ్డుపై కాంట్రాక్టర్ నుంచి నర్సింగరావు నగదు తీసుకుంటుండగా ఏసీబీ అధికారులు రెడ్ హ్యాండెడ్‌గా పట్టుకున్నారు. నర్సింగరావును నీటిపారుదల శాఖ ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్ కార్యాలయానికి తరలించి విచారిస్తున్నామని ఏసీబీ డీఎస్పీ రమణమూర్తి తెలిపారు.

ప్రభుత్వ డెయిరీ టెక్నాలజీ కళాశాలకు రూ.4 కోట్ల విరాళం

- ప్రకటించిన దొడ్ల డెయిరీ యాజమాన్యం



నవతెలంగాణ-హైదరాబాద్‌బ్యూరో

పీవీ నర్సింహరావు తెలంగాణా పశువైద్య విశ్వవిద్యాలయం పరిధిలోని కామారెడ్డి డెయిరీ టెక్నాలజీ కళాశాల అభివృద్ధికి రూ.4 కోట్ల విరాళాన్ని ఇస్తున్నట్టు దొడ్ల డెయిరీ యాజమాన్యం ప్రకటించింది. దీనికి సంబంధించిన దొడ్ల డెయిరీ బోర్డు ఆమోద పత్రాన్ని సంస్థ సీఈఓ బీవీకే రెడ్డి, చైర్మెన్ సునీల్‌రెడ్డి సోమవారం సచివాలయంలో విశ్వవిద్యాలయ ఉప కులపతి, రాష్ట్ర పశు సంవర్ధక శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి సబ్యాసాచి ఘోష్‌కు అందచేశారు. ఈ విరాళం ద్వారా కామారెడ్డి డెయిరీ టెక్నాలజీ కళాశాల భవన మొదటి అంతస్తు నిర్మాణం, జాతీయ రహదారి 44 నుంచి కళాశాల వరకు సిమెంట్ రోడ్డు నిర్మాణం, కళాశాల నుండి బాలుర, బాలికల వసతి గృహాల వరకు సిమెంట్ రోడ్డు నిర్మాణం, కళాశాల భవనానికి మరమ్మత్తులు, రంగులు వేయడం, కళాశాల ప్రాంగణంలో సుందరీకరణ, మినీ డెయిరీ ప్లాంట్ ఏర్పాటుతోపాటు ఇతర అవసరమైన పరికరాలను ఏర్పాటు చేస్తామని తెలిపారు. దీనికి సంబంధించిన వివరాలను తెప్పించుకొని, విశ్వవిద్యాలయ ఆమోదాన్ని ఇవ్వాలని ఉప కులపతి సబ్యాసాచి ఘోష్ విశ్వవిద్యాలయ రిజిస్ట్రార్ డాక్టర్ శరత్‌చంద్రను ఆదేశించారు.

పరిశోధనలకు నిధుల కొరత లేదు

- సీఎస్ఐఆర్ డీడీ డాక్టర్ ఎన్.కళైసెల్వి



నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

పరిశోధనలకు నిధుల కొరత లేదని కౌన్సిల్ ఆఫ్ సైంటిఫిక్ అండ్ ఇండస్ట్రియల్ రీసెర్చ్ (సీఎస్ఐఆర్) డాక్టర్ ఎన్.కళైసెల్వి తెలిపారు. సోమవారం హైదరాబాద్‌లోని సెంటర్ ఫర్ సెల్యూలార్ మాలిక్యులర్ బయాలజీ (సీసీఎంబీ) ప్రాంగణంలో నూతనంగా నిర్మించిన పీ.ఎం.భార్గవ ఆడిటోరియంను ఆమె ప్రారంభించారు. అనంతరం మీడియా సమావేశంలో మాట్లాడుతూ సీసీఎంబీ వ్యవస్థాపక డైరెక్టర్ డాక్టర్ పుష్ప మిత్ర భార్గవ పేరును ఆడిటోరియంకు పెట్టినట్టు తెలిపారు. పరిశోధనల కోసం అడిగిన వెంటనే నిధులనిస్తున్న సందర్భాలను ఆమె ఉదహరించారు. పరిశోధనల్లో భాగంగా మారుమూల గిరిజన ప్రాంతాల నుంచి, ఎత్తైన ప్రదేశాల వరకు పరిశోధక విద్యార్థులు వెళ్లేందుకు ప్రోత్సహిస్తున్నట్టు తెలిపారు. సీసీఎంబీ ఉన్న వీధిని సైన్స్ వీధిగా నామకరణం చేస్తే బాగుంటుందని సూచించారు. పిల్లలు ఒక వయస్సు వరకు మాతభాషల్లో చదివినా, ప్రపంచం ఆమోదిస్తున్న భాషలోనూ పట్టుసాధిస్తే బాగుంటుందని తెలిపారు. సీసీఎంబీ డైరెక్టర్ డాక్టర్ వినయ్ కె.నందికూరి మాట్లాడుతూ దేశంలోనే ఆవిష్కరణల రంగంలో శరవేగంగా ఎదుగుతున్న హైదరాబాద్‌కు గొప్ప శాస్త్రీయ వారసత్వం ఉందని తెలిపారు. ఒక్క సీసీఎంబీలోనే అనేక నైపుణ్య అభివృద్ధి, అవుట్ రీచ్ కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్టు తెలిపారు.

టెండర్ల ప్రక్రియను వేగవంతం చేయండి

- సీతారామలో పూడికతీత వెంటనే ప్రారంభించాలి : మంత్రి ఉత్తమ్ ఆదేశాలు

నవతెలంగాణ-హైదరాబాద్‌బ్యూరో

సీతారామ ప్రాజెక్ట్ టెండర్ల ప్రక్రియను వేగవంతం చేసి, ప్రాజెక్టుల్లో పూడికతీత పనులను వెంటనే ప్రారంభించాలని నీటిపారుదలశాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి అధికారుల్ని ఆదేశించారు. సోమవారంనాడాయన వీడియో కాన్ఫరెన్స్ ద్వారా అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. భూసేకరణ కూడా యుద్ధ ప్రాతిపదికన పూర్తిచేయాలని చెప్పారు. ప్రాధాన్యతాక్రమంలో ప్రాజెక్టుల నిర్మాణాలపై దృష్టి సారించాలని చెప్పారు. మోదీకుంటవాగు, చిన్న కాళేశ్వరం ప్రాజెక్టుల భూసేకరణపై ఆర్ అండ్ ఆర్ కమిషనర్‌తో చర్చించాలని ఆదేశించారు. నవంబర్ 27 న సింగూరుపై సమీక్ష నిర్వహిస్తామన్నారు. డిసెంబర్ మొదటి వారంలో నల్లగొండకు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి వస్తున్నందున అప్పటికి అన్ని పనులు పూర్తిచేయాలని సూచించారు. వీడియో కాన్ఫరెన్స్‌లో నీటిపారుదల శాఖ సలహాదారు ఆదిత్యా దాస్‌నాథ్, ఈఎన్సీలు అనిల్‌కుమార్, నాగేందర్‌రావు తదితరులు పాల్గొన్నారు.